సంపుటము V
నెం. 1

28 మార్చి, 1990
బుధవారము,
(శక సం. 1912,
చైత్రం-7).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయసూచిక

| | | పేజీ. నెం. |
|---|---|---|
| | సభా కార్యక్రమము. | 1 |
| 2. | ప్రశ్నలు, వాగ్రూప సమాధానములు. | 1 |
| 3. | సభా కార్యక్రమము. | 24 |
| | రూల్-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయము. అనంతపురం జిల్లాలో నిట్టూరు, సజ్జల దిన్నె తాడిపత్రి మున్నగు గ్రామాలలో శ్లాబ్ పాలిషింగ్ యూనిట్లపై, కార్మికులపై దాడుల గురించి. | 36 |
| | సభా సమక్షమందు వుంచిన పత్రములు .. .. | 57 |
| | 1990-91 సంవత్సరానికి బడ్జెటుపై చర్చ. .. | 77 |
| | ప్రకటనలు .. | 118 |
| | 1. సమావేశపు గణాంక వివరములు. .. | 118 |
| | 2. సదుపాయముల కమిటీ ఏర్పాటు. .. | 121 |
| | సభా కార్యక్రమము. .. | 121 |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1991.

116

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ పి. రామచంద్రారెడ్డి |
| ఉపసభాపతి | : | శ్రీ ఎ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ కె. ప్రభాకరరావు |
| | : | శ్రీమతి ఎస్. ఉగాదేవి వెంకటస్వామిరెడ్డి |
| | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| | : | శ్రీ కె. కళావెంకటరావు |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : | శ్రీ జి. యాదగిరిరెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| ఉపకార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | : | శ్రీ ప్రి వి.కె ఎల్.ఎన్.వి. రాఘవ శా |
| | : | శ్రీ వి.వి. భాస్కరరావు |
| | : | శ్రీ ఎస్. సూర్యనారాయణ మూర్తి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఎస్.జి. సుమిత్రాబాయి |
| | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి |
| | : | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| | : | శ్రీ టి.వి. రామారావు |
| | : | శ్రీ జి. రంగారెడ్డి |
| | : | శ్రీ కె. శౌరిరెడ్డి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎం.హెచ్. కేశవరావు |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

తొమ్మిదవ శాసనసభ

(రెండవ సమావేశము : తొమ్మిదవ రోజు)

బుధవారము, మార్చి 28, 1990

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులకు, ప్రెస్ రిపోర్టర్సుకు, అసెంబ్లీ అధికారులకు ప్రమోదూత సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని):- అధ్యక్షా, శాసన సభ్యుల అందరి తరఫున మీకు నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

ప్రశ్నలు, వాగ్రూప సమాధానములు

నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువకు సిమెంటు ల్వైనింగు

98-

*116-శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి (ఆర్మూరు):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువకు సిమెంటు ల్వైనింగు చేయటానికి చర్యలు తీసుకొనడానికి ప్రభుత్వం నిర్ణయించిందా;

(ఆ) లేనిచో, అందుకు గల కారణాలెవ్వి?

పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఆర్. వెంగారెడ్డి):-

(అ) అవునండీ. సిమెంటు ల్వైనింగు, తదితర రకాల పనులను వివిధ కార్యక్రమాల క్రింద దశల వారిగా చేపట్టడమయింది.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- ఏ. కి సమాధానం యిస్తూ మంత్రి తదితర రకాల పనులకు వివిధ కార్యక్రమాల క్రింద దశల వారీగా చేపట్టడమయింది అన్నారు. తదితర

* An asterisk before the name indicates confirmation by the Member.

రకాల పనులు, వివిధ కార్యక్రమాలు ఏమిటో చెపితే బాగుంటుంది. నేషనల్ వాటర్ మేనేజిమెంట్ ప్రోగ్రాం క్రింద నిజాంసాగర్ ఇంప్రూవ్‌మెంట్స్‌కు వరల్డ్ బ్యాంక్ పదిహేను కోట్ల రూపాయలు ఇవ్వడానికి వప్పుకుని ఎనిమిది కోట్ల రూపాయలు రిలీజ్ చేసిన విషయం వాస్తవమా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- తదితర రకాల పనుల విషయంలో - రీమోడలింగ్ స్కీమ్ ఆఫ్ నిజాంసాగర్ తీసుకోబడింది. 15.98 కోట్ల రూపాయలతో నిజాంసాగర్ ప్రాజక్టు ఎఫ్.ఆర్.ఎల్. 4.5 ఫీట్‌కు రైజ్ చేసి 6 టి.ఎమ్.సి స్టోరు చేయడానికి తీసుకోవడం జరిగింది. రీమోడలింగ్‌లో ఇంకో రు. 32.27 లక్షలతో నాలుగు వర్కు రెగ్యులర్ గా చేసి ఇన్ మెయిన్ కెనాల్ తీసుకోవడం జరిగింది. ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ మెయిన్ కెనాల్ కూడా తీసుకోవడం జరిగింది. ఇరిగేషన్ ఎడ్వాన్స్‌మెంట్ ప్రోగ్రాం క్రింద ఇంప్రూవ్‌మెంట్స్ చేయడానికి 3 నుంచి 4.3 కిలోమీటర్ వరకు ఈ పని చేపట్టడం జరిగింది. రు. 5.10 లక్షల ఎస్టిమేటు మంజూరు అయింది. 150 లక్షల రూపాయలతో రీమోడలింగ్ తీసుకోవడం జరిగింది రు. 15.98 కోట్లు కాకుండా, రు. 17.47 కోట్లు దానిమీద ఖర్చు పెట్టడం జరిగింది. మోడర్నైజేషన్ స్కీము కూడా కొన్ని తీసుకోవడం జరుగుతోంది. 88 కోట్ల 806 లక్షల రూపాయలు సేంక్షన్ చేయడం జరిగింది. దీనిలో ఒక కమిటీని కూడా అప్పాయింట్ చేశారు - మోడర్నైజేషన్ సెల్ టు రెవ్యూ ది పెర్‌ఫారమెన్స్ అని నిజాం సాగర్ ప్రాజెక్టు క్రింద పెట్టారు. అది సరిగ్గా పనిచేయడం లేదని ఇంకొక కమిటీ ఫారమ్ చేసి ఎమ్మెల్యేల సందర్భి ఆ కమిటీలో పెట్టి రు. 88.806 కోట్ల నుంచి 90 శాతం కెనాల్స్‌కు ఉపయోగించాలని చెప్పడం జరిగింది.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- ఇరిగేషన్ ఎడ్వాన్స్‌మెంట్ ప్రోగ్రాం క్రింద నాలుగు కోట్ల రూపాయలు 1988-89 సంవత్సరానికి మంజూరయింది. అది దశలవారీ ఖర్చుపెడ్తామని అన్నారు. 1988-89లో మంజూరయితే ఆ సంవత్సరం ఎంత ఖర్చు చేశారు? మిగతా ఖర్చు కాకపోవడానికి కారణం ఏమిటి? దశల వారీ అంటే ఈ నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడానికి ఎంత కాలం పడుతుంది? నిజాంసాగర్ వల్ల తెలంగాణాకు నిజామాబాద్ జిల్లా ధాన్యాగారంగా ఉండేది. ఒరిజినల్ డిజైన్ చేసినప్పటి కెపాసిటీ తగ్గిపోయి నీటి నిల్వ శక్తి సడిపోయిన పరిస్థితి ఏర్పడింది. సిల్టు ఫారమ్ అనడంవల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. ఆ సిల్టు రిమూవల్‌కు ప్రభుత్వం ఏమన్నా చర్యలు తీసుకుంటుందా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- రు. 509 లక్షలు దీని గురించి ఎస్టిమేట్ వేయడం జరిగింది. దానిలో రు. 410 మంజూరు అయింది. రు. 151 లక్షలు రిమోడలింగ్ క్రింద ఖర్చు పెట్టడం జరిగింది. మిగతాది ఖర్చు పెట్టలేదు. షార్టేజి ఆఫ్ వర్కింగ్ పిరియడ్ వల్ల ఖర్చు పెట్టలేకపోవడం జరిగింది. వరల్డ్ బ్యాంక్ నిజాంసాగర్ మరికొన్ని నేషనల్ ప్రాజెక్టుల గురించి ప్రిలిమినరీ ఎస్టిమేట్స్ తయారు చేయడం జరిగింది. 2075 వేల ఎకరాలకు మొదట్లో మామూలుగా వంద సంవత్సరాలకు సిల్టు అవుతుందని అనుకొంటే 50, 60 సంవత్సరాలకే సిల్టు రావడం జరిగింది. సిల్టు రిమూవ్ చేయడం సులభతరం కాదు. ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసి ఆయకట్టు ఎలా పెంచాలి అని ఆలోచన చేయడం జరుగుతున్నది.

## తెలుగుగంగ ప్రాజెక్టు పనుల గురించి

99-

*230- శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తెలుగు గంగ ప్రాజెక్టు పనులలో అవకతవకలు, దుర్వినియోగాలు జరిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినట్లయితే, సంబంధిత అధికార్లపై తీసుకున్న చర్యలేమిటి;

(ఇ) తెలుగుగంగ ప్రాజెక్టు క్రింద కాంట్రాక్టర్లకు ఈనాటివరకు పడిన బకాయిల మొత్తం ఎంత?

ముఖ్యమంత్రి తరఫున పంచాయితీరాజ్ శాఖా మంత్రి (శ్రీ ఆర్. చెంగారెడ్డి):-

(అ) తెలుగుగంగ ప్రాజెక్టు పనులకు సంబంధించిన కొన్ని అవకతవకలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి. వాటిలో కొన్ని కేసులు ఏవంటే;

(1) పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి రిజర్వాయరు ఎడమకాలువ ప్రయోగాత్మక గోతుల (ట్రయల్ పిట్స్) త్రవ్వకంలో అవసరమైన వాటికి మించి అధికంగా అనుమతించడం

(2) కడపలోని మమ్మళ్లపల్లి వద్ద (ఎ) టైపు నివాసభవనాలు తక్కువ ప్రమాణాలతో నిర్మించినందువల్ల అవి కూలిపోవడం.

(3) కడపలోని బ్రహ్మంగారి మఠం మొదలైనచోట్ల ప్రాజెక్టు కాలని క్వార్టర్లు, కార్యాలయ భవనాలలో నాసిరకం కలపను వాడడం.

(4) తెలుగుగంగ ప్రాజెక్టు పనులకు సంబంధించి లెవీ సిమెంటును బ్లాకు మార్కెటులో విక్రయించడం.

(ఆ) పై (1), (2) అంశాలకు సంబంధించిన కేసులు విచారణ సంఘాల కమీషనరు విచారణ క్రింద వున్నాయి (3)వ అంశానికి సంబంధించి విచారణాధికారి సిఫారసుల ఆధారంగా, ప్రభుత్వం సంబంధిత అధికార్లకు వార్నింగు లిచ్చి, చర్యను విరమించుకొన్నది. (4)వ అంశానికి సంబంధించి, విచారణాధికారి తన నివేదికను సమర్పించారు. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది.

(ఇ) ఈ విషయమై ప్రభుత్వానికి ఎటువంటి విజ్ఞాపనలు అందలేదు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- తెలుగుగంగ ప్రాజక్టు విషయంలో ల్యాండ్ కాంపెన్సేషన్ కుంభకోణం, కాంట్రాక్టర్స్ అవలంభించే పద్ధతిలో కుంభకోణం ప్రభుత్వం గుర్తించాలి. ఈ ల్యాండ్ ఎక్విజిషన్‌లో, యీ ఖండలేరు రిజర్వాయరులో కొన్ని కోట్ల రూపాయలు జరిగిన కుంభకోణం విషయం ...

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- ఈనాడు 304 ఉంది కదా?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- ఇది తెలుగుగంగకు సంబంధించిన విషయం. ముఖ్యంగా టెండర్స్ విషయంలో అక్కడ ఉన్నటువంటి మిడిల్‌మన్ వీరికి సంబంధించిన టెండరర్స్‌నే ఎలా చేస్తున్నారు, అన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? దానిని గురించి మంత్రిగారు చెప్పాలి. ఇరిగేషన్ కార్యాలయానికి ముందు వారికి రావలసిన డబ్బులు గురించి సత్యాగ్రహాలు, ధర్నాలు చేస్తున్నారు. దానిని గురించి చెప్పాలి. తెలుగుగంగ విషయంలో మన ముఖ్యమంత్రిగారు కర్నాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులతో సమాలోచనలు జరపడానికి వెడుతున్నారు. ఎజెండా గురించి వెదర్ బెస్డ్ ఎస్యూర్డ్ వాటర్ ఆర్ సర్‌ప్లస్ వాటర్ అనే విషయం గురించి చెప్పాలి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఈ ఖండలేరుకు సంబంధించి ల్యాండ్ ఎక్విజిషన్ గురించి రెవెన్యూ మినిస్టరుగారు 304 లో సమాధానం యిస్తారు. ఇక కంట్రాక్టరు విషయంలో టెండర్స్ వేసేటప్పుడు కంట్రాక్టరు సరిగా వేయడం లేదని అన్నారు. కాబట్టి ప్రత్యేకంగా హైదరాబాదులో టెండర్ బాక్స్‌లు పెట్టడం జరుగుతోంది, దానిమీద యేదైనా నేరారోపణలు వస్తే కట్టుదిట్టమైన యేర్పాట్లు చేస్తాము. ముఖ్యమంత్రిగారు తమిళనాడు ముఖ్యమంత్రిగారితో మాట్లాడడం జరిగింది. 1994కు తెలుగుగంగ నీరు మద్రాసుకు చేరేటట్లు చూస్తామని మన ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- కర్నాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులతో మన ముఖ్యమంత్రిగారు సమాలోచన చేస్తామని, అది 5వ తారీఖున ఢిల్లీలో జరుగుతుందని అన్నారు.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- 304 ఉంది. అప్పుడది మాట్లాడవచ్చును.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- కర్నాటక ముఖ్యమంత్రితో, మహారాష్ట్ర ముఖ్యమంత్రితో మన ముఖ్యమంత్రిగారు సమావేశం అవుతున్నారు. అది ఎస్యూర్డ్ వాటర్ బేసిస్ అయి ఉందా? లేక సర్‌ప్లస్ వాటర్ బేసిస్ అయి ఉందా? అన్నది ప్రధానమైన విషయం.

మిస్టర్ స్పీకర్:- ఇది డిఫరెంట్ క్వశ్చను. తెలుగుగంగ గురించి ముఖ్యమంత్రులతో డిస్కషన్ విషయం చెప్పగల్గుతారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- మన ముఖ్యమంత్రితో డిస్కషన్ జరుగుతోంది. ఎజెండా యింకా పూర్తి కాలేదు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- అది ఖండలేరు ఎక్విజిషన్ పైన, యిది కంట్రాక్టర్లు పనుల మీద ఉంది. ఇప్పుడు మంత్రిగారు సమాధానం చెబుతూ ఇటు నెల్లూరులో ఒక భాగంలో అటు కడపలో ఒక భాగంలో కొన్ని అవకతవకలు జరిగినట్లు, కొన్ని అనవసరంగా త్రవ్వినట్లుగా, ఎక్సెస్ తీసుకున్నట్లుగా ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అట్లా దృష్టికి వచ్చిన వాటిపైన యింతవరకు తీసుకున్న చర్యయేమిటి? దీనిలో యెంత ఎమౌంట్ యిన్వాల్వ్ అయింది? మద్రాసు ప్రభుత్వం యీ తెలుగుగంగకు యెంత డబ్బు యిచ్చింది? వారి ఒప్పందం ప్రకారం రూ. 150 కోట్లలో యివ్వవలసిన డబ్బు యెంత? ఎప్పుడు చెల్లిస్తారు? యిన్ఫ్లేషన్ కేలుక్యులేట్ చేసి తీసుకుంటున్నారా? లేక ఎట్లా తీసుకుంటున్నారు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఇంతకు ముందు చెప్పిన సమాధానంలోనే కొన్ని ఆరోపణలు, ఎక్సెస్ వచ్చిన మాట చెప్పడం జరిగింది. వాటి మీద యింకా ఎంక్వయిరీ జరుగుతోంది. కొన్ని చోట్ల చర్యలు తీసుకొని సస్పెండు చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- ఈనాడు 304 ఉంది. అప్పుడు అడగవచ్చును. వారు అడిగింది డబ్బు తిన్నదానికి సంబంధం ఉంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరెకల్):- వారేమంటున్నారంటే డబ్బు తిన్నది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే యెంత మొత్తం వచ్చింది? తమిళనాడు ప్రభుత్వం యీ రాష్ట్రానికి తెలుగుగంగ కొరకు యెంత యిచ్చింది? ఇంకా యెంత యివ్వవలసి ఉంది. ఆనాడు యివ్వవలసినది యిప్పుడు యిస్తే యిన్ఫ్లేషన్ వల్ల దాని విలువ తగ్గి ఆ విలువ కట్టి డబ్బు తీసుకుంటున్నారా? ఎట్లా తీసుకుంటున్నారు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- తమిళనాడు ప్రభుత్వం రూ. 78 కోట్లు యివ్వడం జరిగింది. ఈనాడు రూ. 15 కోట్లు తీసుకుని రావడం జరిగింది. మిగిలిన వాటికి ప్రత్యేకమైన ప్రశ్నలు వేస్తే సమాధానం చెబుతాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- తమిళనాడు ప్రభుత్వం యెంత యిచ్చింది?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- తమిళనాడు ప్రభుత్వం రూ. 522 కోట్లు యివ్వాలి. దానిలో రూ. 78 కోట్లు యిచ్చినారు. ఈనాడు రూ. 15 కోట్లు యివ్వడం జరిగింది.

## తెలంగాణాలో రక్షిత నీటి సరఫరా పథకాలు

100-

*1019-శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):- పంచాయితీ రాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రక్షిత నీటి సరఫరా పథకాలకై యివ్వజూపిన రేట్లు చాలా తక్కువగా వున్నందున కాంట్రాక్టర్లు లేక సదరు పథకాలు తెలంగాణాలో నిలిచిపోయిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరు పథకాలను పూర్తిచేయడానికై తీసుకున్న చర్యలేవి?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:—

(అ, ఆ) కాంట్రాక్టర్లు లేనందున ఆ పథకాలు నిలచిపోలేదు. మొదటి దశలో, అంచనా రేట్ల పై అవసరమైన చోట టెండరులో ఎక్కువ శాతం, ఇచ్చి టెండర్లు పిలచిన తర్వాత పనులను అప్పగించడం జరుగుతున్నది. మొదటిసారి పిలచిన టెండర్లకు సరిఅయిన రీతిలో టెండర్లురానప్పుడు, గ్రామపంచాయతీలు గ్రామీణాభివృద్ధిసంఘాలు కాంట్రాక్టర్లకు నామినేషను పద్ధతి పై పనులు అప్పగించి అమలుపరచడమవుతున్నది. అట్టి పథకాలలో, పనుల అమలును వేగిర పంచటానికి, వాటి స్వభావం ఆధారంగా అన్ని ఉప పనులకు 25 శాతం వరకు ఎక్కువ పెరసెంటేజీలను అనుమతించడం జరుగుతున్నది: నామినేషను పద్ధతిపై పనులను అప్పగించటానికి ఆమోదం కోరటానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు అధికార మివ్వటం జరిగింది.

శ్రీ సి. నర్శిరెడ్డి:— అధ్యక్షా, గ్రామాలలో ఉండేటటువంటి మంచినీటి పథకాల విషయం యిది క్రొత్త సమస్యకాదు. 5, 6, 10 సంవత్సరముల ముందు నుంచి ప్రారంభించిన యీ పనులు పూర్తికాక అని ఉన్నచోటనే ఉన్నాయి. దీనికి కారణం ప్రభుత్వం కంట్రాక్టర్లకు గిట్టుబాటు రేటు యివ్వడం లేదని, అందువల్ల పనులు చేయడానికి వీలులేదని మేము ఊళ్ళలోకి వెళ్ళినప్పుడుచెప్పినారు. మంత్రిగారు 25 పర్సంటు పెంచి యిస్తామని అనడంలో అదే అర్థం అవుతున్నది. ఇప్పుడు యిచ్చేటటువంటి రేట్లు తక్కువ ఉన్నాయి, యీ పనులు పూర్తి కావడం లేదన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? 75 పర్సంటు పనులు పూర్తి కాకుండా అట్లాగే ఉన్నాయి. పైపులలో నీరు పోతున్నది యీ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? యీ పనులు పూర్తి కావడానికి ఒక ప్రత్యేకమైన పథకాన్ని చేపడతారా?

8.50 ఉ. శ్రీ ఆర్. చెంగారెడ్డి:— గౌరవ సభ్యులు చెప్పినట్లుగా — మొదట్లో పి. డబ్ల్యుడి స్కీముల్ని కొంత నత్త నడకతో జరిగినవి. ప్రభుత్వము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు 25 పర్సంటు ఎక్సెస్‌గా యివ్వాలని చెప్పడం — అక్కడున్నటువంటి పంచాయతీలలో విలేజీస్ డెవలప్‌మెంట్ కమిటీస్ ఎక్కువగా కంట్రాక్టుకు ఆయా గ్రామాలకు సంబంధించి ముందుకు వచ్చి తీసుకుంటున్నారు. యిప్పుడు పనులు చురుకుగా సాగుతున్నవి. యింకా పనులు చురుకుగా సాగడానికి పి.డబ్ల్యుడి స్కీముల్ని స్ట్రీమ్‌లైన్ చేయడం జరుగుతున్నది. ఆర్ డబ్ల్యుడి స్కీములకు సంబంధించి డిపార్టుమెంటును సపరేట్ చేసి దాని నిఘా ఉంచి యింకా క్రింది నుంచి బాగా చేయడానికి ఆలోచన గవర్నమెంటులో ఉంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):— గౌరవసభ్యులు అడిగినదానికి గౌరవనీయులైన మంత్రిగారు సమాధానం చెప్పారు. మంత్రిగారు చెప్పినట్లుగా — గ్రామ అభివృద్ధి కమిటీలు వలన అవి చురుకుగా సాగుతున్నాయనే విషయం వాస్తవం కాదు. గ్రాంట్లు చాలా ఎక్కువ ఉన్నాయి. సెంటరింగు సామానులు విషయంలో పెద్ద ప్రాబ్లెము ఉంది. మా అనుభవం చెబుతున్నాము. గత ప్రభుత్వము అధికారములో ఉండగా 40 పర్సంట్ ఉండాలని అన్ని జిల్లాల యం.యల్.ఏ లు అప్పటి పంచాయతీరాజ్ మినిస్టరు, దీనికి సంబంధించి

చీఫ్ ఇంజనీరు సమక్షములో జరిగిన నిర్ణయం శాశ్వతమా? ఆ నిర్ణయాన్ని ఎందుకు అమలుపరచరు? ఆ విషయం గురించి ఆలోచించకపోతే కష్టము. జిల్లా పరిషత్తులు సెంటరింగు సామానులు కొనాలంటే అక్కడ నిధులు లేవు. 40 పర్సంట్ వరకు ఎక్కువ యివ్వాలని నిర్ణయం జరిగింది. ఆ విషయం మంత్రిగారి దృష్టిలో ఉందా? త్వరితగతిని ఆ స్కీమును పూర్తి చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– గౌరవనీయులైన సభ్యులు సెంటరింగు సామానులు లభ్యము కావడంలేదని, యిబ్బందులు ఉన్నాయని చెప్పారు. అందువల్లనే ముందుగా పైపు లైను వేసి కనెక్షన్సు యిచ్చి తరువాత ఓవర్‌హెడ్ టాంక్సు కట్టడం జరుగుతున్నది. ఏయే గ్రామాలలో గ్రామ కమిటీలు ముందుకు వచ్చి పని చేస్తున్నాయో ఆయా గ్రామాలలో 25 పర్సంటు ఎక్సెస్ చేయడం జరుగుతున్నది. చీఫ్ ఇంజనీరు – అందరూ కలిసి – ఆలోచన చేసి 40 పర్సంటు ఎక్కువ యివ్వడానికి ప్రభుత్వం జి.ఓ. యిచ్చింది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– 40 పర్సంటు వరకు అనే నిర్ణయం అన్ని జిల్లాల యం.యల్.ఏ లు పంచాయతీరాజ్ మినిస్టరు, చీఫ్ ఇంజనీరు సమక్షములో నిర్ణయం తీసుకోవడం జరిగింది. దయచేసి ఆ పద్ధతిని అమలు చేయాలి. ఎందువలనంటే కంట్రాక్టర్సు ముందుకు రావడం లేదు కాబట్టి ఆ పద్ధతిని అమలుపరిచేటట్లు చూస్తారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఆ వర్క్సుకు – 40 పర్సంటు వరకు యివ్వడం జరుగుతున్నది.

శ్రీ యన్.టి. రామారావు (హిందుపూరు):– సిన్‌టెక్స్ సామానులు ఉన్నాయి. సెంటరింగు సామానులు అనేది చాలా ఆలోచనలతో యిబ్బందులతో కూడుకున్నటువంటి విషయం సిన్‌టెక్స్ ఓవరు హెడ్ టాంక్సు ఫిక్స్ చేయాలనే నిర్ణయాన్ని గతములో తీసుకోవడం జరిగింది. వేరే మధ్యదళారీలు లేకుండా, దగాకోరు విధానాన్ని అరికట్టే ఉద్దేశ్యముతో – ఓవర్‌హెడ్ టాంక్సు నిర్మాణములో కాలహరణ కాకుండా, కాలము వృధా కాకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో అప్పట్లో నిర్ణయం తీసుకోవడం జరిగింది. కాబట్టి సిన్‌టెక్స్ టాంక్సు నిర్మాణము గురించి మంత్రిగారు ఆలోచన చేస్తే బాగుంటుంది.

Mr. Speaker:– The previous Government evolved some methods to avoid these middlemen and other things.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ప్రతిపక్షనాయకులు సింటెక్స్ సామానులు అంటున్నారు – అంటే ఏమిటి?

శ్రీ యన్.టి. రామారావు:– ఓవర్‌హెడ్ టాంక్సు నిర్మాణము బదులు సిన్‌టెక్స్ టాంక్సు పైన ఫిక్స్ చేస్తే బాగుంటుంది. దాని గురించి మంత్రిగారు ఆలోచన చేస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– సిన్‌టెక్స్ టాంక్సు గురించి ఆలోచన చేస్తాము.

శ్రీ పి. కృష్ణారెడ్డి (నారాయణఖేడ్):– పి.డబ్ల్యు స్కీమ్సు గత 7,8 సంవత్సరాల నుంచి డిఫంక్ట్ అయినవి ఉన్నాయి. వాటి గురించి ఆలోచన చేస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– అవి ఆలోచన చేస్తాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భువనగిరి):– మంత్రిగారు సమాధనం చెబుతూ స్కీమ్సు నడుస్తున్నాయని సమాధనం చెప్పారు. ఎ.డబ్ల్యు స్కీమ్సు, ఆర్ డబ్ల్యు స్కీమ్సు మొదల్కైన స్కీమ్సు ఎన్ని శాంక్షను అయినవి? వాటిలో ఎన్నింటికి ఓవర్‌హెడ్ టాంకుస్ కనస్ట్రక్షను చేయడం జరిగింది? పంచాయతీరాజ్ మినిస్టరుగారు తమ నియోజకవర్గములో ఒక స్కీము ఇనాగరేట్ చేస్తూ నాలుగు సంవత్సరాలు ఈ స్కీము పూర్తి చేయడానికి పట్టినదని చెప్పారు. ఎన్ని స్కీమ్సు శాంక్షను అయినవి? ఎన్ని కంప్లీటు అయి నడుస్తున్నవి. మిగతా వాటిని ఎప్పటికి పూర్తి చేస్తారు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– మార్చి 1990 వరకు – పి. డబ్ల్యు స్కీమ్సు ఆంధ్రలో 2,230 రాయలసీమలో 1,577 తెలంగాణలో 2,965 మొత్తం 6,772 స్కీమ్సు ...

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఎన్ని స్కీమ్సు శాంక్షను అయినవి. ఓవర్‌హెడ్ టంకుస్ నిర్మాణము ఎన్నింటికి కంప్లీటు అయినవి.

Mr. Speaker:- The Hon'ble Member wants to know the number of total schemes sanctioned, completed and pending.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– పి.డబ్ల్యు స్కీమ్సు కంప్లీటు అయినవి – మార్చి 3 వరకు–

శ్రీ ఎ. మాధవరెడ్డి:– చాలా స్కీమ్సు ఉన్నాయి. ఎ ఆర్ డబ్ల్యు స్కీమ్సు ఆర్ డబ్ల్యు స్కీమ్సు – పి డబ్ల్యు స్కీమ్సు మొదల్కైన వాటి గురించి .....

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ప్రాబ్లెము విలేజెస్ ఐడెంటిఫైడ్ – 10,363 చేశాము. యితర స్కీమ్సు అన్ని కలిపి – మొత్తం 22,860 – దీంట్లో మార్చి 3 వరకు కవరు అయినవి ఆంధ్రలో 5,423 స్కీమ్సు రాయలసీమలో 3,319 స్కీమ్సు తెలంగాణాలో 6,427 మొత్తం 15,169 స్కీమ్సు కంప్లీటు అయినవి.

శ్రీ డి. శ్రీపాదరావు:– ఆర్ డబ్ల్యు స్కీమ్సు కొన్ని గ్రామాలకు – ప్రాబ్లెమ్సు గ్రామాలకు శాంక్షను అయినవి – అంటే 2500 రూపాయలు ముందుగా తీసుకున్నవి – అయిదు సంవత్సరాల క్రిందట వసూలు చేసినవాటికి ప్రియారటీ యిస్తామన్నారు. కాని వాటిని తీసుకోలేదు. ఆ గ్రామాలకు నీరు యివ్వలేదు. ఉదహారణకు చెబుతున్నాను. గంగారాం గ్రామానికి 2500 రూపాయలు కట్టిన స్కీము అమలు చేయాలి. కాని యింతవరకు అక్కడ అమలు చేయలేదు ...

మిస్టర్ స్పీకర్:– ప్రశ్న ఏమిటంటే పి.డబ్ల్యు.ఎస్ పథకాలకు ఇవ్వజూపిన రేట్లు చాలా తక్కువగా వుండటం వల్ల తెలంగాణా ప్రాంతంలో ఆ పథకాలను చేపట్టడానికి కాంట్రాక్టర్లు ముందుకు రానందున అవి నిలిచి పోయిన విషయం గురించి .....

శ్రీ డి. శ్రీపాదరావు:– 2500 రూపాయలు స్కీమ్సు టైము లిమిట్ పెట్టి తీసుకున్నారు. దయచేసి తమరు యిచ్చిన ఫిగరు తప్పు. అందులో డబ్బు కట్టిన విలేజెస్ రాలేదు. యిప్పుడైనా డబ్బు కట్టిన విలేజెస్ పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తారు? అటువంటి విలేజెస్ ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– 1989–90 సంవత్సరానికి 2500 రూపాయలు కట్టిన విలేజెస్ స్కీమ్సు టోటల్ – ఆంధ్రలో 1,064 –

శ్రీ డి. శ్రీపాదరావు:– 2500 రూపాయలు విలేజెస్‌లో కట్టిన స్కీమ్సు గురించి – శాంక్షను అయిన ఆ స్కీమ్సు గురించి ఏమి చేశారు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– సబ్జక్టు వేరు.

శ్రీ డి. శ్రీపాదరావు:– నేను స్పెసిఫిక్ చెబుతున్నాను.

శ్రీ ఆర్ చెంగారెడ్డి:– We will examine it, Sir.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– మంత్రిగారికి పోర్టుఫోలియోలు ఎక్కువగా ఉన్నట్లు – పంచాయతీరాజ్ డిపార్టుమెంటుకు వర్కు ఎక్కువగా ఉన్నాయి. ఆ స్కీమ్సుకు సంబంధించి – జనరల్ విభాగము నుంచి వాటిని విడదీసి వీటికి ప్రత్యేకముగా ఒక డిపార్టుమెంటు ఏర్పాటు చేస్తే ఆ స్కీమ్సు సక్సెస్‌ఫుల్‌గా అమలు చేసేందుకు అవకాశం ఉంటుంది. అటువంటి ప్రతిపాదనా గానీ, ఆలోచనగానీ ప్రభుత్వం దగ్గర ఉందా? గత ప్రభుత్వము జిల్లా పరిషత్తులు సెంటరింగు మెటరీయల్ కొనుక్కునే దాని విషయంలో నిధులు లేని కారణంగా కొన్ని యిబ్బందులు ఉన్న కారణంగా సిన్‌టెక్స్ టాంకుసు కొనుక్కోవడానికి అవకాశం యిచ్చారు. కాబట్టి వారికి ఆ అవకాశం యిస్తారా? ...

(మూడవ సప్లిమెంటరీ అడుగుతుండగా)

Mr. Speaker:– If there is no answer, better to confine to one supplementary only. It will be beneficial to you.

Sri Ch. Vidyasagara Rao:– Then, who is going to answer my specific question, Sir. 5 సంవత్సరాల నుండి ఇంతవరకు దీనికి సొల్యూషన్ లేదు. మంత్రిగారు చెప్పే ఫిగర్సులో పొరపాటు ఏమీ లేదు కానీ, ఆ గ్రామాల్లో కొంత మన్ను తీసేస్తే, స్కీము కంటిన్యూ అవుతుందని అంటారు. మూడవది స్టాండర్డ్ షెడ్యూల్డ్ రేట్సు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు వివిధ డిపార్టుమెంట్సుకు సంబంధించినవి తయారు చేస్తారు. అందులో ఆర్.డబ్ల్యు.ఎస్. స్కీమ్సు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు అప్పటికైనా వారి మనస్సులో వున్నా, ప్రత్యేకంగా గ్రౌండ్ చేయలేని ఆలోచన రావచ్చు. మంత్రిగారు దయచేసి ఛీఫ్ ఇంజనీర్సుతో, సంబంధించిన అధికారులతో ఆల్ పార్టీ సభ్యులతో మీటింగు పెడితే అందులో సలహాలు ఇవ్వడానికి అవకాశాలుంటాయి. ఒక సొల్యూషన్ అనేది వుంటుంది. నాలుగవది ఏమిటంటే, ఆర్.డబ్ల్యు.ఎస్. స్కీమ్సు విషయంలో ఇండివిడ్యువల్

టెండర్లు కన్నా, మొత్తం రాష్ట్రములో తెలంగాణా అనే కాదు, ఆంధ్రప్రాంతములో ఈ ట్రబుల్ వుంది. కొన్ని వందల స్కీమ్సుకు ఒకే టెండరు ఇస్తే, లాస్ కాకుండా వుండే అవకాశంముంది. ఇతర దేశాలకు చెందిన వార్నైనా ఇంకా టెక్నలాజికల్గా చూస్తే - ఆ ప్రపోజల్ ఇదివరకే వుంది దానిని ఆలోచన చేస్తారా? అది కూడా చెప్పమనండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- పంచాయతీ రాజ్‌లో ఆర్.డబ్ల్యు.ఎస్. స్కీమ్సు సెపరేట్ చేయమని అన్నారు. రెండు ఆర్.డబ్ల్యు.ఎస్. స్కీమ్సు సంబంధించి ఇప్పుడే సెపరేట్‌గా ఇద్దరు సి.ఇ.లున్నారు. కానీ క్రింద కూడా వారిని సెపరేట్ చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది. రెండవది సెంటరింగ్ .....

మిస్టర్ స్పీకర్:- ఈ ప్రశ్నలో ఏముందంటే తెలంగాణా ప్రాంతంలో రేట్సు గిట్టుబాటు కాకపోవడంవల్ల, కంట్రాక్టర్సు ముందుకు రావడం లేదు. దానికి చర్యలు తీసుకుంటారా అని అన్నారు. అది డిమాండ్సులో అడగవచ్చు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఎన్ని శాంక్షన్ అయినాయని అడిగారు. ఎక్కడయితే శాంక్షన్ అయి, ఇబ్బంది కలుగుతున్నదో, అక్కడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ దానికి కావలసిన సెంటరింగ్ మెటీరియల్ ప్రొక్యూర్ చేసేదానికి కావలసిన ఏర్పాటు చేయడం జరుగుతున్నది. వంద స్కీముల వరకు పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్సు తీసుకొని, ఒకే టెండరు చేయండని అన్నారు. అది ప్రభుత్వము ఆలోచన చేస్తుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఆల్ పార్టీ సభ్యులతో మీటింగు ఏర్పాటు చేసే విషయంలో ఎస్యూరెన్స్ ఇవ్వండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- (అంగీకార సూచకంగా మంత్రిగారు తలవూపారు)

శ్రీ కె. రామిరెడ్డి (పరిగి):- అధ్యక్షా తమరికి తెలుసు. ప్రాబ్లమ్స్ వున్న గ్రామాలున్నాయి. ప్రతి గ్రామంలో స్కీమ్సు 1981 సెన్సస్ ప్రకారం ఫార్ములేట్ చేయడం జరిగింది. 10 సంవత్సరాలయింది. జనాభా పెరిగింది. కెపాసిటీని పెంచే ఆలోచన ప్రభుత్వానికి వుందా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ప్రభుత్వము ఆలోచన చేస్తుంది.

శ్రీ కె. రామిరెడ్డి:- తమరికి బాగా తెలుసు. ఆలోచన చేస్తామంటే బాగుండదు. తప్పనిసరిగా చేస్తామని అంటే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్:- తప్పనిసరిగా చేస్తారా అని అంటున్నారు?

Sri R. Chenga Reddy:- We will examine it.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- తెలంగాణాలో వేలసంఖ్యలో ఆర్.డబ్ల్యు.ఎస్ ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్. క్రింద సెంట్రల్‌గవర్నమెంటు, స్టేట్‌గవర్నమెంటు శాంక్షన్ చేయడం

జరిగింది. కానీ గ్రామీణప్రాంతాలలో సిబ్బంది కొరత వుంది. నా నియోజకవర్గంలో 80 పి.డబ్ల్యు.ఎస్. స్కీములు మంజూరు అయ్యాయి. ఒకటి కూడా పని ప్రారంభం కాలేను. సిబ్బంది లేకపోవడం, వారికి వేరే కార్యక్రమాలుండడవల్ల పనులు జరగడం లేదు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను, కొంతమంది సూపర్‌వైజర్లను ప్రత్యేకంగా పి.డబ్ల్యు.ఎస్. స్కీము క్రింద ఎపాయింట్ చేసి, వారే స్వయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేటట్లు చూసే విషయంలో ప్రభుత్వము ఆలోచన చేయవలసిన అవసరముంది. అప్పుడే సాధ్యమవుతుంది. వెంటనే పునరాలోచన చేసి, ప్రభుత్వమే, చేపట్టి, సిబ్బందిని ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి నియమించేటట్లు ప్రభుత్వమే చేస్తుందా లేదా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– గౌరవ సభ్యులు చెప్పిన సలహాను పరిశీలన చేస్తాము.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):– మంత్రిగారు చెప్పిన కొన్నిసమాధానాలలో...

శ్రీ. వి. చందర్‌రావు (కోదాడ):– మొత్తం శాంక్షన్ అయినవి ఎన్నో మంత్రిగారు చెప్పారు. శాంక్షన్ అయిన తరువాత ఎన్నిటి పని పూర్తి అయింది? ఇనాగురేషన్ అయిన తరువాత కూడా పని చేయనివి ఎన్ని వున్నాయి? విఠల్‌రెడ్డిగారు చెప్పినట్లు సిబ్బంది కొరత వుంది. సేపరేట్‌గా దానికొక సెక్షన్ పెట్టి, పని పూర్తి చేసే ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఇప్పుడు శాంక్షన్ అయినవి 4,800. మొదట నుండి ఇప్పటివరకు కంప్లీట్ అయినవి 7,724, బ్యాలెన్స్ 6,284. డిఫంక్ట్ అయినవి సుమారు. ఆ ఇన్‌ఫర్మేషన్ నా దగ్గర లేదు.

శ్రీ వి. చందరరావు:– నాలుగు సంవత్సరాల క్రిందటనే స్పీకరుగారు ఇనాగురేషన్ చేశారు. పని ప్రారంభించలేదు ఇప్పటివరకు. గ్రామాల్లోకి వెళ్లితే మంచి నీరు లేదు. గోల పెడుతున్నారు. ప్రారంభించినవి అయినా పూర్తి చేసి, మంచి నీరు త్రాగే ఏర్పాటు చేస్తారు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– అవి తప్పకుండా తీసుకుంటాము.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:– దయచేసి కూర్చోండి. టైం లేదు. పంచాయతీ డిమాండు వచ్చినప్పుడు బాగా అడుగవచ్చు.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):– దీనిలో బాధాకరమైన విషయం ఏమిటంటే, ఊళ్లలోకి వెళ్లితే విపరీతంగా తిడుతున్నారు. ఆ తిట్లను పడలేకున్నాము. ఈ స్కీమున్న చోట వెళ్ళడానికి భయంగా వుంది. దీనికి సొల్యూషన్ కావాలి. ఫోర్సర్ లేదన్నతో సి.ఇ. లను ఎస్.ఇ. లను పిలిచి, ఒక మీటింగు ఏర్పాటు చేసి, పరిష్కారము కనుగొనడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– నాకు అభ్యంతరం ఏమీ లేదు.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- డిమాండ్స్ అప్పుడు బాగా మాట్లాడండి.

ఏ.జి. కార్యాలయంలోని సహకార పరపతి సంఘంలో నిధుల దుర్వినియోగం

101-

*724-సర్వశ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్):- సహకార శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎక్కౌంటెంట్ జనరల్ ఆర్థిక సహకార పరపతి సంఘంలో పెద్ద ఎత్తున లక్షలాది రూపాయల నిధులు దుర్వినియోగం జరిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు బాధ్యులైన వ్యక్తులెవరు;

(ఇ) వారిపై తీసుకున్న చర్య ఏమిటి?

సహకారమంత్రి (శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి):-(అ) అవునండి. రూ. 1,30,380.00ల మొత్తాన్ని దుర్వినియోగం చేసినట్లుగా కనుగొనడం జరిగింది.

(ఆ) సంఘం మాజీకార్యదర్శి శ్రీ డి.వి. రావు పైనపేర్కొన్న దుర్వినియోగానికి బాధ్యుడుగా గుర్తించడం జరిగింది.

(ఇ) ఆయనపై సివిలు, క్రిమినలు చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించడంతోపాటు శాఖాపరమైన చర్యను తీసుకోవడం కోసం కేంద్రప్రభుత్వానికి (అనగా అక్కౌంటెంటు జనరల్ కార్యాలయానికి (ఈ విషయాన్ని నివేదించడం జరిగింది.)

శ్రీ బి. బాల్‌రెడ్డి:- ఈ దుర్వినియోగం ఎప్పుడు జరిగింది? అది ప్రభుత్వానికి ఎప్పుడు తెలిసింది. ఇది మన రాష్ట్రప్రభుత్వంలో జరిగినది కదా. రాష్ట్రప్రభుత్వమే ఎందుకు శిక్ష విధించలేదు, కేంద్రప్రభుత్వానికి ఎప్పుడు నివేదిక పంపినారు. వారి నివేదిక అందిందా? సెక్షన్ 420 క్రింద అతని పైన ఎందుకు చర్య తీసుకోలేదు.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- ఈ విషయం 13-12-89వ తేదీ ఉదయం పేపరులో వచ్చింది. 14వ తారీఖున ఎంక్వయిరీ జరిగింది. దీంట్లో 9 ఎక్కవుంట్సులో దుర్వినియోగము జరిగింది. ఇది 1987 నుంచి 1989 వరకు జరిగినది. ఈ విషయంలో ఎంక్వయిరీ చేయడం జరిగింది. లక్షా 30 వేలు దుర్వినియోగం అయితే 30 వేలు వెనక్కి కట్టడం జరిగింది. శ్రీ డి.వి. రావుగారు ఈ దుర్వినియోగానికి బాధ్యులు అని తేలింది. దానిపైన వారికి ఉన్న ఆస్తిపాస్తుల వివరాలు సేకరించడం జరుగుతున్నది. ఈ డి.వి. రావుగారు అసిస్టెంటు ఆడిట్ ఆఫీసరుగా ఎక్కౌంటెంట్ జనరల్ ఆఫీసులో పనిచేస్తున్నందున ఎక్కౌంటెంట్ జనరల్‌గారికి వారిపైన చర్య తీసుకోమని వ్రాయడం జరిగింది.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్):- ఏదైనా దుర్వినియోగం జరిగితే ఒక్కరే ఉండరు ఇంకా వెనుక కొందరు ఉంటారు. వారిని కూడ బయటకు తీయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేసిందా? వెంటనే ఇతనిని అరెస్టు చేసి ఇతని మీద కేసు పెట్టి మిగతా

ఎమవుంటు కూడ రికవర్ చేసుకోవడానికి ఎటువంటి చర్య తీసుకుంటారు? వెంటనే ప్రాపర్టీ ఎటాచ్ చేస్తారా?

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి:– ప్రాపర్టీ ఎటాచ్ చేయడానికి వారికి ఉన్న ఆస్తిపాస్తులు మువబుల్ మరియు ఇమ్మువబుల్ ప్రాపర్టీ వివరాలు తెలుసుకోడానికి ఎంక్వయిరీ చేస్తున్నాము. ఎటాచ్‌మెంట్ కోసమే మా అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. మూడు నాలుగు రోజులలో వివరాలు వచ్చిన వెంటనే చర్య తీసుకోవడం జరిగింది. అతనితోబాటు గుమాస్తాకూడ ఉండడం జరిగింది. కాబట్టి డిపార్టుమెంటువారికి వారి పైన కూడ చర్యలు తీసుకోమని శాఖాపరముగా వ్రాయడం జరిగింది.

## నిర్బంధంగా మొక్కల పెంపకం

102–

*392–సర్వశ్రీ జి. ఎస్. ఎస్. శివాజి (సోంపేట), కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం):- వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) మొక్కల పెంపకాన్ని నిర్బంధంగా చేస్తూ ఒక చట్టాన్ని తెచ్చే ప్రతిపాదన ఏదైనా వున్నదా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి?

వ్యవసాయశాఖమంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి):– (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ జి. ఎస్. ఎస్. శివాజి:– ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నది. ఖర్చు పెట్టిన దానికి తగు ప్రతిఫలం వస్తున్నదో లేదో తెలుసునా? ఈ సామాజిక అడవులను పెంచాలని పాఠశాల పిల్లలను ప్రోత్సహించి వారిచేత చేయించే ప్రయత్నం ఏదైనా ఉన్నదా? దీంట్లో జరిగే అవనీతిని గురించి తెలుసునా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– దీంట్లో జరిగే అవినీతి నాకు తెలియదు. వారు చెబితే చర్య తీసుకుంటాను. పిల్లలు చెట్లు పెంచే విషయంలో పాఠశాలలో చెట్లు పెంచమని స్పెసిఫిక్ ఇన్‌స్ట్రక్షన్సు ఉన్నాయి. పాఠశాలలే కాదు జిల్లా కలెక్టర్లకు కూడ చెట్లు పెంచాలని ఇన్‌స్ట్రక్షన్సు ఉన్నాయి. కృష్ణా జిల్లాలో పాఠశాలల్లో చెట్లు పెంచి ఆ చెట్లను కొట్టుకొని వచ్చిన దానితో పాఠశాలకు రెండు గదులు కూడ కట్టుకోవడం జరిగింది. ఇతర జిల్లాలలో కూడ దీనిని జరుపుతాము.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం):– సోషల్ ఫారెస్ట్రీ చాల హాఫ్ హార్టెడ్‌గా జరుగుతున్నది. దానికి ఇవ్వవలసిన ఇంపార్టెన్సు ఇవ్వడంలేదు. దానికి ఒక ఏక్షన్ ప్లాను తయారు చేసుకుని సోషల్‌ఫారెస్టు ప్రోగ్రాముకి బడ్జెట్ ఎలాట్‌మెంట్ పెట్టుకుని చేయాలి. ఈమధ్య తూర్పుగోదావరి జిల్లా పరిషత్తు ఒక రిజల్యూషన్ పాస్ చేసింది. ఇది ఫేజుడు

మానరీలో వేయడానికి ప్రయత్నం చేస్తారా? మొత్తం ఫారెస్టు 23 పర్సెంటే ఉన్నది. దానిని 33 పర్సెంటుకి తీసుకురావాలి. We must have some sort of an action plan.

Sri N. Janardhana Reddy:- I am reviewing the whole thing and taking action, Sir.

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు):- ఈ ఫారెస్టుకి సంబంధించి ఇంతవరకు మొత్తం స్టేటుని ఒక యూనిట్‌గా తీసుకుంటున్నారు. స్టేటుని అగ్రోక్లయిమిటిక్ జోన్‌గా విడతీయడం జరగలేదు. కాబట్టి దీనిని సైంటిఫిక్ బేసిస్‌మీద మొత్తం స్టేటుని డివైడు చేసుకుని ఈ ఏరియాస్‌లో ఇన్ని ఫారెస్టులు అని తీసుకురావడానికి ఆలోచిస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- క్లయిమెటిక్ జోన్సుని బట్టి చేస్తున్నారు. ఇంకా ఎవరైనా సలహాలు ఇస్తే వాటిని స్వీకరిస్తాము.

మిస్టర్ స్పీకర్:- ప్రశ్నకు నెగిటివ్ ఆన్సరు ఉన్నప్పుడు ఇక దానిమీద ప్రశ్నలు ఏమిటి? తరువాతి ప్రశ్న.

## ప్రభుత్వ ఖజానాలో టి.టి.డి. నిధులు

103-

*203-సర్వశ్రీ ఎం. రామిరెడ్డి (తిరుపతి). పి. జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాద్), ఆర్. రామయ్య (ఆదోని), శ్రీమతి జి. కుతూహలమ్మ (వేపంజేరి):- దేవాదాయ శాఖ మంత్రి దయయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) టి.టి.డి. నిధులను ప్రభుత్వ ఖజానాలో డిపాజిటు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఇంతవరకు టి.టి.డి. ప్రభుత్వ ఖజానాలో డిపాజిటు చేసిన మొత్తాలు ఎంత, ఇంత వరకూ కూడకున్న వడ్డీ టి.టి.డి. కి ఎంత ముట్టవలసి వుంది;

(ఇ) ఆ పద్ధతిని విడనాడే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

దేవాదాయశాఖ మంత్రి (శ్రీ ఎం. రవీంద్రనాథచౌదరి):- (అ) అవునండీ

(ఆ) 8 కోట్ల 90 లక్షల రూపాయలు. కూడుకున్న వడ్డీ లేదు.

(ఇ) అవునండీ

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఈ తిరుపతి దేవస్థానం హుండీలో ప్రజలు దేవుని పైన ఎంతో భక్తితో వేయడం జరుగుతుంది. అటువంటిది రు. 8 కోట్ల 90 లక్షలు ప్రభుత్వం

తీసుకుని వడ్డీ ఇవ్వడంలేదు. ఈ డబ్బుని పాడుపడిన ఇతర హిందూదేవాలయాల అభివృద్ధికి వాడకుండా గవర్నమెంటు ఎందుకు తీసుకుంది? దేవస్థానం బైలాస్ ఏమిటి?

మిస్టర్ స్పీకర్:- ఇది నిధులు ట్రెజరీలో వేస్తున్నారా అన్న ప్రశ్న. అది ఎంత అన్నది. మీరు కామన్ బెనిఫిట్ ఫండు నుంచి టెంపుల్సుకి ఇవ్వడం గురించి అడుగుతున్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- దేవాలయం డబ్బు ప్రభుత్వానికి తీసుకునే హక్కు ఉందా? ఆ డబ్బుని వేరే దేవాలయాల అభివృద్ధికి ఎందుకు వాడకూడదు అని అడుగుతున్నాను.

శ్రీ ఎం. రవీంద్రనాథ చౌదరి:- ప్రభుత్వం వారు దేవస్థానం వారిని అడిగినప్పుడు కొన్ని కండిషన్సు పెట్టినారు. పదకొండున్నర పెర్సంటు ఇంటరెస్టు కావాలని కండిషన్ పెట్టి ఇచ్చారు; సర్.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇంటరెస్టు ఇవ్వలేదు. దేవాలయం డబ్బు గవర్నమెంటు తీసుకుని వాటికి సంబంధంలేని విషయానికి దానిని వాడడం మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్:- ఈ ప్రశ్నకు సంబంధించి అడగండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- 8 కోట్ల రూపాయలు దేవాలయం డబ్బు ఇతరధానికి వాడుకోవడం జరిగింది. డబ్బు ప్రభుత్వం వాడుకోవాలా, దేవాలయాలకి వాడాలా?

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న అది కాదు కదా. గవర్నమెంటు ట్రెజరీలో పెడుతున్నారా అనేది ప్రశ్న.

శ్రీ ఎం. రవీంద్రనాధ్ చౌదరి:- ట్రెజరీలో పెట్టి పదకొండున్నర పెర్సంటు ఇచ్చారు. కాని మా మిగులు నిధులు ఏ బ్యాంకులోను పెట్టము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- యాత్రికులు వస్తూ ఉంటే లడ్డు రేటు పెంచుతున్నారు కానీ సదుపాయాలు కలిగించడం లేదు.

మిస్టర్ స్పీకర్:- ఫస్టు డే ఆఫ్ ది న్యూ ఇయర్‌లో మనము ఎజెండా కంప్లీట్ చేద్దాము. మీరు దయచేసి కూర్చోండి, ఇంటరప్టు కాకండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- దేవాలయాల డబ్బు ప్రభుత్వం తీసుకంటూ ఉంటే ఇంక దేవాలయాలు ఎట్లా అభివృద్ధి అవుతాయి?

మిస్టర్ స్పీకర్:- ఏదైనా ఇంకో సందర్భములో అడగండి.

శ్రీ సి. దాస్ (సత్యవేడు):- దేవస్థానం నిధులు ట్రెజరీకి, గవర్నమెంట్‌కి ఇవ్వకూడదని చెపుతూ ఏజిటేషన్ జరిగి దీనిమీదట కోర్టుకి వెళ్ళడం, కోర్టు కూడా తీసుకోకూడదని నిర్ణయం చేసినట్లుగా తెలిసింది - అది వాస్తవమా? ముందుగా చేసిన దానిని

కూడా వారు వాపసు తీసుకోమన్నారు. ఇప్పుడు కూడా ట్రెజరీకి జమకడుతున్నారా? నేషనలైజ్డ్ బ్యాంకులలో వేస్తున్నారా?

శ్రీ ఎమ్. రవీంద్రనాధచౌదరి:– గవర్నమెంట్ ఆర్డరు ప్రకారంగా వేశారు. విద్యాసాగరరావుగారు అనే ఆయన హైకోర్టుకి వెళ్ళినప్పుడు హైకోర్టు వేయడానికి వీలు లేదన్నప్పుడు ఆపుచేసింది. తరువాత ప్రీవియస్ గవర్నమెంట్ డ్రా చేసుకోమని పర్మిషన్ ఇచ్చింది.

## కాకతీయ, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయాలలో అక్రమాలపై విచారణలు

104–

*653–సర్వశ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం), సి. విఠల్‌రెడ్డి, వి. నారాయణరావు (మునుగోడు), మహమ్మద్ రజబ్‌అలీ (సుజాతానగర్), ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్), టి. జనార్ధన్ (చెన్నూరు), డి. చిన్నమల్లయ్య (ఇందూర్తి):– ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) కాకతీయ, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలలో అక్రమాలు, అవినీతి చర్యలపై విచారణ జరపటానికై 4–1–1989వ తేదీన ఏదైనా విచారణను ఆదేశించడం జరిగిందా;

(ఆ) ఐనచో, విచారణలో తేలిన విషయాలెవ్వి, అందుపై తీసుకున్న చర్య ఏమిటి?

ఆర్థిక, విద్యుచ్ఛక్తి, ఉన్నత విద్యాశాఖల మంత్రి (శ్రీ కె. రోశయ్య):–

(అ,ఆ) 1989 సంవత్సరంలో లేదా అటుతరువాత కాకతీయ విశ్వవిద్యాలయం వ్యవహారాలలో ఎటువంటి విచారణ జరపడానికి ఉత్తరువు చేయలేదు. శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయానికి సంబంధించి వైస్ చాన్సలర్‌పై 1989 డిశెంబరులో కొన్ని ఫిర్యాదులు అందాయి. అవి పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు 4–1–1989 నాడు బహిరంగముగా నేను విచారణకు పంపిస్తాను అని ఆదేశాలు ఇచ్చారు, ప్రకటన చేశారు. తరువాత వైస్–ఛాన్సలర్ పైన కూడా 1989 డిశెంబర్‌లో కొన్ని ఫిర్యాదులు అందాయని చెప్పారు. ఆ ఫిర్యాదులు ఏమిటి? ఫిర్యాదులపైన గౌరవనీయ ముఖ్యమంత్రిగారు కమిషన్ వేస్తామని ప్రకటన చేశారు. మంత్రిగారు లేదంటున్నారు. ఇది వాస్తవం కాదు. కాబట్టి, ఆ ఫిర్యాదులు ఏమిటి, వాటిపైన ఎప్పుడు విచారణ చేస్తారు, ఈ సభాసమక్షములో ఎప్పుడు పెడతారు? మంత్రిగారు దయచేసి స్పష్టమైన సమాధానం చెపుతారా?

శ్రీ కె. రోశయ్య:– గౌరవనీయ సభ్యులు చెప్పినది నేను అర్థం చేసుకున్నంత వరకు ఇందులో రెండు ఇస్యూస్ ఉన్నాయి. (1) కాకతీయ విశ్వవిద్యాలయం, (2) శ్రీ వెంకటేశ్వరా యూనివర్శిటీ. వారు ఏ వ్యవహారం గురించి ప్రస్తావన చేస్తున్నారో నాకు తెలియదు కాని ప్రభుత్వం దగ్గర ఉన్నటువంటి సమాచారం ప్రకారంగా కాకతీయ విశ్వ విద్యాలయం వ్యవహారాలలో ఎటువంటి విచారణకు ఆదేశంలేదు. ఫిర్యాదులు కూడా

ప్రభుత్వానికి అందలేదు. నేను ఇందాకే మనవి చేశాను. శ్రీ వెంకటేశ్వరా యూనివర్శిటీకి సంబంధించి వైస్-ఛాన్సలర్‌పైన కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. అవి డిశంబరు, 1989లో వచ్చాయని చెప్పాను. ఆ ఫిర్యాదులు ఏమిటని వారు అడుగుతున్నారు.

1. Violation of rules of reservation, ignoring the qualified S.C., S.T. and B.C. candidates for appointment;
2. Selections were made without U.G.C. nominees;
3. The Vice-Chancellor was rude with Selection Committee;
4. Due to mismanagement of Vice-Chancellor, the UGC assistance was lost;
5. Selections were made without reference to the qualifications prescribed;
6. Posts were created to fill certain individuals which are not contemplated by the Act;
7. Suspensions were made without enquiry;
8. Lapse of UGC grants amounting to lakhs of rupees; and
9. Posting of Officials of a particular community to important posts.

అధ్యక్షా, ఇలాగ కొన్ని ఫిర్యాదులు - ఆరోపణల మీద ప్రభుత్వం విచారణ చేస్తూ ఉంది. దీనిపైన ఇంతవరకు ఒక ఫైనల్ నిర్ణయం అంటూ తీసుకోలేదు.

శ్రీ టి. పురుషోత్తమరావు (వరంగల్):- మన కాకతీయ విశ్వవిద్యాలయం మీద ఎటువంటి ఫిర్యాదులు రాలేదని మంత్రిగారు శెలవిచ్చారు. ఎన్నికలైన కొద్దిరోజుల తరువాత నేను ముఖ్యమంత్రిగారికి సవివరంగా నోట్ ఇస్తూ ఒక ఉత్తరం వ్రాయడం జరిగింది. దానిమీద విద్యాశాఖ కార్యదర్శిగారితో విచారణ జరిపిస్తామని, ఎగ్జామిన్ చేయమని వ్రాశారు. మరి దాని వివరాలు వారికి తెలియలేదు? రెండవది అసలు వైస్-ఛాన్సలర్ ఇంగ్లండుకు, ఆరోగ్యం నిమిత్తం విదేశాలకు పోయిన మాట వాస్తవమా? ఆయన స్థానంలో ఒక ఏక్టింగ్ వైస్-ఛాన్సలర్ ఉన్నాడా, లేక ఆరుగురు ఏక్టింగ్ వైస్-ఛాన్సలర్స్ ఉన్నారా? అక్కడ ఆరుగురు వైస్-ఛాన్సలర్స్ ఒకరితో ఒకరికి పడకుండా పోరాడుతూ ఈ ట్రాన్సిషన్ పిరేడ్‌లో ఇంటర్వ్యూలు జరుపుతూ చాలా గందరగోళం ఉన్నటువంటి విషయం వారి దృష్టికి రాలేదా?

శ్రీ కె. రోశయ్య:- గౌరవనీయ సభ్యులు చెప్పిన సమాచారం ప్రకారంగా కొన్ని ఫిర్యాదులు వారే చేశామని చెప్పారు. దానిని నేను డిస్‌ప్యూట్ చేసే దానికి అవకాశం లేదు. కాని, డిపార్ట్‌మెంట్ వారు నాకు పంపిన సమాచారం ప్రకారంగా మాత్రం కాకతీయ

యూనివర్శిటీ వైస్–ఛాన్సలర్ మీద ఫిర్యాదులు ఉన్నట్లుగా ఏమీ తెలియపరచలేదు. I stand corrected. నేను మరల కాకతీయ విశ్వవిద్యాలయం మీద కూడా థరోగా గౌరవనీయ సభ్యులు చెప్పినటువంటిది తీసుకొని నేను ఇన్‌ఫారమ్ చేసి దానికి సమాధానం చెపుతాను.

శ్రీ టి. పురుషోత్తమరావు:– విచారణ చేయించాలి.

శ్రీ కె. రోశయ్య:– విచారణ కూడా చేయిస్తాను.

శ్రీ వి. లక్ష్మయ్య (జనగాం):– ఇంతకుముందు ఎన్నికలైన తరువాత నేను ఒక రిప్రజెంటేషన్ విద్యాశాఖామాత్యులగారికి ఇవ్వడం జరిగింది. ఈ లోపల ఆ శాఖ మంత్రులు మారడముతో అధికారులు సరిగా చెప్పలేదేమో కాని గౌరవసభ్యులు చెప్పినట్లుగా చాలా అవకతవకలు ఉన్నాయి. పరిపాలనా విధానములో లోటుపాట్లు ఉన్నాయి. వైస్–ఛాన్సలర్‌గారు ఆరోగ్యం నిమిత్తం బయటకు వెళ్లడం, అక్కడ పరిస్థితులు బాగా లేనందున వెంటనే చర్య తీసుకోడానికి మంత్రివర్యులకు ఇచ్చినవి వారి దృష్టికి ఎందుకురాలేదో చెప్పమని, వాటి మీద విచారణ జరిపిస్తే బాగుంటుందని నేను చెపుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– మరొక గౌరవనీయ సభ్యులు కూడా ఫిర్యాదు చేశాను అంటున్నారు. లేప్స్ ఎలా జరిగింది నేను తప్పనిసరిగా విచారణ చేయిస్తాను.

డాక్టర్ పి. వి. రంగారావు (హనుమకొండ):– కాకతీయ విశ్వవిద్యాలయం అడ్మినిస్ట్రేషన్ గత మూడు నాలుగు సంవత్సరాల నుంచి గందరగోళ పరిస్థితిలో ఉంది. ఒక వర్గానికి చెందిన – ఇంకా పాత ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఉండగా కొత్త ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌ను నామినేట్‌చేయడమో, ఎలక్ట్‌చేయడమో–చేస్తున్న సందర్భములో ఇంత త్వరత్వరగా ఇంటర్వ్యూస్ కండక్ట్ చేయడం, అంత ఎమర్జెన్సీ ఏమి వచ్చిందో గౌరవనీయులైన విద్యాశాఖామాత్యులు పరిశీలించి ఎంక్వయిరీ చేసి, అవసరం అయితే ఈ ఇంటర్వ్యూస్‌ను ఆపు చేయవలసిందిగా నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:– ప్రత్యేకమైనటువంటి ఫిర్యాదు, ఇన్ఫర్మేషన్ లేకుండా గౌరవ సభ్యులు ఒకరుకాదు, ఇద్దరుకాదు, ముగ్గురు వరుసగా చేసినటువంటి ఆరోపణలు బేస్ చేసుకొని ఎంక్వయిరీ చేయిస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– డిశంబరు 1989లో శ్రీ వెంకటేశ్వరాయూనివర్శిటీ మీద ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. అంతకుమునుపు కొంతమంది కాంగ్రెస్ (ఐ) ఎమ్.ఎల్.ఏలు ....

మిస్టర్ స్పీకర్:– మళ్లీ ఎందుకు ఎట్‌మాస్ఫియర్ పాడు చేస్తారు, పార్టీ ఎందుకు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– కొంతమంది ఎమ్.ఎల్.ఏలని చెప్పను. కొంతమంది ఎమ్.ఎల్.ఏలు యూనివర్శిటీలో మంత్రిగారి సమక్షములో రెచ్చగొట్టే విధంగా మాట్లాడిన విషయం వాస్తవమేనా? దాని పర్యవసానంగా కొందరు విద్యార్థులు పోయి

ప్రిన్సిపాల్, ప్రొఫెసర్స్ మీద దాడి చేసిన విషయం మీ దృష్టికి వచ్చిందా? ఆ విషయం పైన కూడా ఎంక్వయిరీ చేయిస్తారా?

మిస్టర్ స్పీకర్:- ఆ ఇన్సిడెంట్ వేరు. ఇది మిస్ఎప్రోప్రియేషన్ అండ్ మిస్‌మేనేజ్ మెంట్. దటీజ్ ఏ లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్.

శ్రీ కె. రోశయ్య:- మరి వారు చేసినటువంటి ఆరోపణ, నాకు సంబంధించినంత వరకు నేను విద్యాశాఖకు బాధ్యత తీసుకున్న తరువాత నేను తిరుపతి సందర్శించలేదు. నేను వైస్-ఛాన్సలర్‌గారితో మాట్లాడడం కాని నా ఎదుట కొందరు ఆరోపణలు చేయడం కాని జరగలేదు. అయితే అంతకుముందు ఏమి జరిగిందో ఏమో నాకు ఇన్ఫర్‌మేషన్ లేదు. I shall look into it.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఎస్.వి. యూనివర్సిటీపై 8 ఆరోపణలు వచ్చాయి, విచారణలో ఉందని చెప్పారు. ఎప్పటిలోగా విచారణ పూర్తి చేస్తారు? ఏమి చర్య తీసుకొంటారు? ఇక రెండో విషయం అవినీతి, అక్రమం ఉంది అంటే సక్రమంగా లేనిది అంతా అక్రమం. యూనివర్సిటీ ప్రెమిసెస్‌లో సక్రమంగా లేకుండా కులాల పేరుమీద, మతాల పేరుమీద గందరగోళాలు జరుగుతున్నాయి. ప్రశాంత వాతావరణంలో యూనివర్సిటీ నడిచేటట్లు చూస్తే బాధ్యత మంత్రిగారిపై వుంది. అలాంటి వాటిపై కూడా ఫిర్యాదులువస్తే ఏమి చర్య తీసుకొంటారు?

శ్రీ కె. రోశయ్య:- విశ్వవిద్యాలయాల పరిసరాలలో ప్రశాంతత నెలకొల్పే బాధ్యత ప్రభుత్వంపై వుందని ప్రభుత్వం అంగీకరిస్తుంది. విచారణ సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసి చర్య తీసుకోవడం జరుగుతుంది.

**రాజకీయ పార్టీలకు వారి పార్టీ కార్యాలయాలకై భూమిని కేటాయించుట**

105-

*157-సర్వశ్రీ సిహెచ్. జయరాం బాబు (గుంటూరు), కె. లక్ష్మీనారాయణ (పెద కూరపాడు), కె.వి. నర్సిరెడ్డి (గురజాల):- రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) జిల్లా కేంద్రాలలో పార్టీ కార్యాలయాలను నిర్మించుకొనుటకు దీర్ఘకాలిక కౌలుపై విలువైన భూములను ఇచ్చిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానికి సంబంధించిన వివరాలేమి?

రెవెన్యూ శాఖామంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):- (అ) అవునండి.

(ఆ) కౌలుకు సంబంధించిన నియమములు పూర్తిచేయడం పెండింగులో వుండగా నిజామాబాదు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుల వారికి నిజామాబాదులో సర్వే నెంబరు 1687 లో ఒక యకరం విస్తీర్ణముగల భూమిని కేటాయించి ముందుగా అప్పగించడమైనది. అయితే యీ కేటాయింపు హైకోర్టు వారిచే సస్పెండుచేయడం జరిగింది.

శ్రీ సిహెచ్. జయరాంబాబు:- ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఉంటే వాటిని పేదవాళ్ళకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడంగాని, ఆసుపత్రులు, విద్యాలయాలు నిర్మించడంగాని జరుగుతుంది. కాని గత ప్రభుత్వం జిల్లా ముఖ్య పట్టణాలలో ప్రభుత్వ భూములను నామినల్ రేటుపై తెలుగుదేశం, కాంగ్రెస్, సి.పి.ఐ., సి.పి.ఎం. వంటి రాజకీయ పార్టీలకు ఇవ్వడం జరిగింది. ఏ ఏ ప్రాంతాలలో ఏ ఏ రాజకీయ పార్టీలకు ఎంతెంత భూమి ఇచ్చారు? అట్లాగే రాష్ట్ర రాజధాని దగ్గరలో వున్న గండిపేటలో తెలుగుదేశం పార్టీ ఆఫీసు 'తెలుగు విజయం' వున్న భూమిని కూడా నామినల్ రేటుకు ఇచ్చిన మాట వాస్తవమేనా? ఈ విషయాలు మంత్రి గారు ప్రత్యేకంగా చెప్పాలి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ప్రశ్నలోనేమో డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్ అని ఉంది. ఈ బేసిస్‌మీద చూస్తే టోటల్‌గా ప్రభుత్వం వద్ద 35 అప్లికేషన్స్ ఉన్నాయి. ఈ 35 అప్లికేషన్స్‌లో తెలుగుదేశం పార్టీ తరఫున 22 అప్లికేషన్స్ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ తరఫున రెండు ఇవ్వడం జరిగింది. మిగతా పార్టీలు తక్కిన 11 అప్లికేషన్లు ఇవ్వడం జరిగింది. అయితే ఏ రాజకీయ పార్టీకిగాని ముందుగా భూమిని అప్పగించారా అంటే ఒక్క తెలుగుదేశం పార్టీకి తప్ప మిగతా వాళ్ళకు ఇవ్వడం జరగలేదు. తెలుగుదేశం పార్టీ వారికి నాలుగు జిల్లాలలో భూములు ఇవ్వడానికి ఉత్తర్వులు ఇచ్చినా ఒక్క నిజామాబాదులోనే ముందుగానే భూమిని ఇవ్వడం, దానిని హైకోర్టువారు రిట్ పిటిషన్‌లో సస్పెండ్ చేయడం జరిగింది. రిట్ పిటిషన్ ఈజ్ స్టిల్ పెండింగ్. అట్లాగే కృష్ణా జిల్లాలో కూడా ఎడ్వాన్స్ పొసెషన్ ఇవ్వమని ఉత్తర్వులు ఇవ్వడం, పొసెషన్ ఇవ్వకముందే కొందరు హైకోర్టులో రిట్ వేస్తే దానిని స్టే చేయడం జరిగింది. ప్రభుత్వం ఈ పద్ధతిలో ఉంది. పోతే ఈ జి.ఓ.ను 1987 ఆగష్టు 31వ ప్రభుత్వము ఇష్యూ చేసింది. ఇక మొయినాబాద్ మండలంలో గౌరవ సభ్యులు అడిగినట్లు 'తెలుగు విజయానికి' భూమి ఇవ్వడం వాస్తవమే. ఆ భూమి వారి పొసెషన్‌లో ఉంది. వాస్తవానికి అది జి.ఓ.కు విరుద్ధంగా వున్నట్లు అర్థమవుతోంది. దానిపై పూర్తి వివరాలు సేకరించిన తరుపరి ఏమి చేయాలో ప్రభుత్వం ఆలోచిస్తుందని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:- The next question is postponed at the request of the Minister.

(Question No. 106 was postponed)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఆయన తప్పు సమాచారం చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- అనంగానే ఎందుకు లేస్తారు? తప్పు చెప్పారో లేదో మీరు తెల్సుకోండి. ఇక్కడ ఎందుకు? After 9.30 there is no question of allowing more than one supplementary. Please stick on to that. Kindly co-operate with the Chair.

(అంతరాయము)

శ్రీ సి. రామచంద్రారెడ్డి:- క్వశ్చన్ నెం. 849 ఎందుకు పోస్ట్‌పోన్ చేయబడింది?

మిస్టర్ స్పీకర్:- మినిస్టరుగారి రిక్వెస్టుపై పోస్ట్‌పోన్ చేయబడింది.

శ్రీ సి. రామచంద్రారెడ్డి:- ప్రశ్నవేసిన గౌరవ సభ్యుల అనుమతి తీసుకొని గౌరవ సభ్యులు ఒప్పుకొంటే పోస్ట్‌పోన్ చేయాలి.

Mr. Speaker:- We will gear up next time. I have noted your point. I will consider.

## మురళీధరరావు కమీషన్ నివేదిక అమలు

107-

*142-శ్రీ వై. రామకృష్ణుడు (తుని).- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మురళీధరరావు కమీషన్ నివేదికలోని సిఫారసులను అమలు చేయటానికి ప్రభుత్వం యోచిస్తున్నదా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి?

Minister for Social Welfare (Dr. J. Geetha Reddy):-

(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్. అంతేకాకుండా మినిస్టరుగారి రిప్లయిచూస్తే ఈ ప్రభుత్వానికి మురళీధర్‌రావు కమీషన్ రిపోర్టును ఇంప్లిమెంట్ చేయాలని లేనట్లు కనిపిస్తోంది. ఇంత ప్రాముఖ్యమైన అంశం ఒకటి, రెండు ప్రశ్నలతో సరిపోదు. దీనిని పోస్ట్‌పోన్ చేసి డిస్కస్ చేయాలి. ఎందుకంటే ఇది దాదాపు 40 శాతం ప్రజలకు సంబంధించిన సమస్య, దాదాపు 110 కులాలకు సంబంధించిన సమస్య, కాబట్టి దీనిని పోస్ట్‌పోన్ చేయాలి.

Mr. Speaker:- Why don't you take the opportunity on Demands. The first Demand to be discussed is on Social Welfare.

Sri Y. Ramakrishnudu:--But a conscious decision has to be taken by the Government.

Mr. Speaker:- Question No. 108 is postponed at the request of the Minister.

గౌరవ సభ్యుడు:- 107వ ప్రశ్న ఇంకా అవలేదు.

మిస్టర్ స్పీకర్:- నేను డిస్కషన్‌కు ఒప్పుకోలేదు. సోషల్ వెల్ఫేర్ డిమాండ్స్ మాట్లాడేటప్పుడు మురళీధర్‌రావు కమిషన్ రిపోర్టు గురించి మాట్లాడమన్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయము)

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అయిపోలేదు. ఇంకా వున్నాయి. ఇంతమంది ఒకేసారి మాట్లాడితే చేసేది లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మంత్రిగారి రిక్వెస్టుప్కై ప్రశ్న నెం. 108 ని పోస్ట్‌పోన్ చేశామని చెప్పారు. మెంబర్ కోరితో ప్రశ్నను వాయిదావేసే సాంప్రదాయం ఉంది కాని మంత్రిగారు కోరితే వాయిదావేసే సాంప్రదాయంలేదు.

Mr. Speaker:- I have noted your point. I will try to gear them up.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- కనీసం మంత్రిగారు మెంబర్‌కు వ్రాయాలి. మెంబర్‌గారు ఒప్పుకోవాలి. మంత్రిగారి ఇష్టంవచ్చినట్లు ఎజెండాలో వచ్చాక పోస్ట్‌పోన్ చేయమన్నారు.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ నెం.108 (*925)కు సంబంధించి టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిస్టరుగారికి ఎందుకు పర్మిషన్ ఇవ్వవలసివచ్చిందంటే, గత మూడు రోజులనుంచి సెలవులు వుండె, ఆయన ఎక్కడో స్టకప్ అయ్యారని చెప్పారు. అందువల్ల పర్మిషన్ ఇచ్చాను. ఇకముందు అట్లా కాకుండా చూస్తాను.

(ఈ సందర్భంలో శ్రీ వై. రామకృష్ణుడు మాట్లాడేందుకు ప్రయత్నించారు)

Mr. Speaker:- Mr. Ramakrishnudu, the answer was negative. There cannot be any supplementaries on it.

(Interruptions)

Hon'ble Members will agree with me that when there is a negative answer, where is the question of further supplementary? తక్కువ సప్లిమెంటరీస్ అడిగితే మొత్తం ప్రశ్నలు కవర్ అవుతాయి. ఈ కన్వెన్షన్ పీరియడ్‌లో టైం వేస్ట్ చేయకుండా - ప్లీజ్ ఒబ్లెయిజ్ మీ.

ఏకమొత్తపు జీతంపై పని చేస్తున్న ఉపాధ్యాయుల సర్వీసుల క్రమబద్ధీకరణ

109-

*853-సర్వశ్రీ పి. శివారెడ్డి (జమ్మలమడుగు), జి. నాగిరెడ్డి (ధర్మవరం), జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):- మహిళాభ్యుదయ, శిశు సంక్షేమశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

---

Q.No. 108 (*925) was postponed.

(అ) ఏకమొత్తపు జీతం మీద పని చేస్తున్న ఉపాధ్యాయులకు పూర్తి వేతనం యిచ్చి వారి సర్వీసులను క్రమబద్ధం చేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా;

(ఆ) అయినచో, అది ఎప్పటికి అమలుజరుగుతుంది?

స్త్రీ, శిశు సంక్షేమం, ఉన్నత విద్యాశాఖమంత్రి (శ్రీమతి పి. శమంతకమణి):– (అ) ఖాళీల లభ్యతనుబట్టి ప్రత్యేక ఉపాధ్యాయుల సర్వీసులను క్రమబద్ధం చేయడ మవుతుంది. ఏకమొత్తపు వేతనంపై పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులకు పూర్తి వేతనం యిచ్చే ప్రతిపాదన ఏదీలేదు.

(ఆ) ఉత్తరువులను ఇదివరకే జారీచేయడమయింది. అమలు జరుగుతున్నది.

శ్రీ టి. నాగిరెడ్డి:– అధ్యక్షా, నెలకు 398 రూపాయల వేతనంతో రాష్ట్రంలో ఎంతమంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు? ఆ ఉపాధ్యాయులకు యు.కె. అసిస్టెన్స్ క్రిందగానీ, ఆపరేషన్ బ్లాక్ పథకం క్రిందగానీ రెగ్యులర్ వేకెన్సీలను భర్తీ చేసేటప్పుడు ప్రయారిటీ ఇస్తారా? వారిని ప్రస్తుతం వున్న వేకెన్సీలలో అబ్జార్బ్ చేశాకే మిగతావారిని ఉద్యోగాలలో తీసుకొంటారా?

శ్రీమతి పి. శమంతకమణి:– అధ్యక్షా, ఎవరిని అయితే స్పెషల్ టీచర్గా ఏర్పాటు చేసుకుని ఉన్నారో వారికి 3 సంవత్సరాల వరకు అనే పద్ధతి లేకుండా వారిని మామూలుగా సెకండ్ గ్రేడ్ బేసిక్ ట్రయినింగు టీచర్గా అబ్సార్బు చేయడం జరుగుతుంది. స్పెషల్ లాంగ్వేజి పండిట్గా కూడా ఓరియంటేషన్ ట్రయినింగుకు వెళ్ళిన వారిని కూడా ఎప్పాయింటు చేయడం జరుగుతుంది.

## గుంటూరు ఛానెల్లోకి మురుగు నీరు ప్రవహించుట

110–

*580–శ్రీ మాకినేని పెదరత్తయ్య (పత్తిపాడు):– మార్కెటింగు శాఖ మంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గుంటూరు పట్టణంలోని మురుగునీరు కొన్ని చోట్ల గుంటూరు ఛానెల్లోకి ప్రవహిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) దానిని ఆరకట్టడానికై తీసుకున్న చర్యలేవి?

మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ మొక్కపాటి వేంకటేశ్వరరావు):–(అ) అవునండీ. భారీ వర్షాల సమయంలో 31.70 కి.మీ. వద్ద గల ప్రధాన మార్గం (మామూలుగా మురుగు నీరు ప్రవహించే మార్గం) పేరుకుపోయినప్పుడు, గుంటూరు పట్టణంలోని మురుగునీరు, వర్షపునీటితో కలిసి 31.20 కి.మీ. వద్ద గల తూము ద్వారా గుంటూరు కాలువలో ప్రవేశిస్తుంది.

(ఆ) జల్లవాగు మురుగు కాల్వలోనికి మురుగునీటిని, వరద నీటిని వదులుటకు గుంటూరు కాలువ 37·85 కి·మీ· వద్ద గల కుడి వైపు ఒడ్డున అధికపు నీటిని వదల డానికోసం నిర్మాణపు పనులు జరుగుతున్నాయి·

శ్రీ ఎమ్· పెద్ద రత్తయ్య:- అధ్యక్షా, గుంటూరు నుంచి వచ్చే మురుగు నీరు 31·2 కి·మీ· దగ్గర కాలువలో చేరితే 37·25 కి·మీ· దగ్గర ఎస్కేప్ ప్రొవైడ్ చేస్తున్నారు· దానికంటే, కాలువకు ఆ దరిన 100 కి·మీ· ఉంటే మీటర్ వాగులోకి పర్మనెంటుగా అండర్ టన్నెల్‌ను నిర్మిస్తే అసలు కాలువలోకి ఇది ఎంటర్ అయ్యే ప్రశ్న ఉండదు· దీని గురించి మంత్రివర్యులు ఆలోచిస్తారా? అది ఎప్పుడు పూర్తి చేస్తారు?

శ్రీ మొక్కపాటి వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, గూడెంపాడు వద్ద 3 ఫర్లాంగుల నుంచి పీకల వాగు ఉన్నది· దానికి 4 లక్షల 50 వేలు ఖర్చుఅవుతుంది· ఇది 8వ ప్లానులో చేయడం జరుగుతుంది·

Mr. Speaker:- Questions and answers are over. Now, notices under rule 304.

## సభాకార్యక్రమము

శ్రీ డి· శివరామరాజు (అత్తిలి):- అధ్యక్షా, పశ్చిమగోదావరి జిల్లాలో రెండవ పంట బాగా పుష్కలంగా పండిన మాట వాస్తవమే· మరి 25వ తారీఖున అనుకోకుండా-

Mr. Speaker:- (Looking to the Minister for Legislative Affairs) The zero hour mention relates to Minister for Agriculture. The Minister is not here. A note may be made of what the Member says.

Sri D.K. Samara Simha Reddy:- We will make a note. If there is anything, we will fulfil.

Mr. Speaker:- Try to call the Agriculture Minister.

శ్రీ డి· శివరామరాజు:- మినిస్టరుగారు వచ్చాక మాట్లాడుతాను·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- అధ్యక్షా, మాట్లాడమనండి? నోట్ చేసుకుంటాము·

శ్రీ డి· శివరామరాజు:- అధ్యక్షా, పశ్చిమగోదావరిజిల్లాలో రెండవ పంట చాలా బాగా పండింది· సుమారు 40 బస్తాలవరకు పంట చేతికి వచ్చే సందర్భంలో కోతలు మొదలు పెట్టారు· మొన్న 25వ తారీఖున అనుకోకుండా ఒక పథకం ప్రకారం వడగళ్లు మరియు విపరీతమైన వర్షం కురిసింది·

మిస్టర్ స్పీకర్:- దేవుడు కూడా పథకం ప్రకారం చేస్తున్నాడా? ....

శ్రీ డి. శివరామరాజు:- పొద్దున ఒకచోట, మధ్యాహ్నం మరొకచోట, సాయంత్రం మిగిలిన ప్రాంతాలలో వర్షం కురిసి మొత్తం జిల్లాలో కురిసింది. మొత్తం జిల్లా అంతటా నాలుగు దిక్కుల నుంచి 5 దిక్కుల నుంచి విపరీతమైన వర్షం కురిసింది. దానికి సాక్ష్యం కావాలంటే, మా జిల్లా మంత్రిగారు, శ్రీ రవీంద్రనాథ్ చౌదరిగారు ఉన్నారు. వారికి కూడా తెలుసు. కోతలు కొన్ని కోశారు. కొన్ని కోయలేదు. కొన్ని కోయకుండా మొదలు పెట్టే స్థితిలో ఉన్నారు. ఈ స్థితిలో సర్వ నాశనం అయిపోయింది. ఇప్పుడు మళ్ళీ సెకెండు క్రాప్‌లో కూడా పంట మొలకలు మొలిచే పరిస్థితి ఏర్పడింది. ధాన్యం తడిస్తే వాలు మొలకలు వస్తాయి. ఇదివరకు 1989 జూలై, సెప్టెంబరు వరదలకు కంప్లీట్‌గా నాశనం అయింది. ఈ అకాల వర్షంవల్ల రైతులు సర్వనాశనం అయిపోయారు. దానికోసం ఆ తడిసిన ధాన్యాన్ని ఎఫ్.సి.ఐ. కొనడానికి ప్రయత్నం చేయాలి. దానికి రంగు మారిందని ఇది మిల్లర్లకు ఒక పెద్ద అవకాశం ఏర్పడింది. ఆ ప్రకారంగా పశ్చిమ గోదావరి జిల్లాలో రైతు, నేను రైతును అని చెప్పుకోవడానికి సిగ్గుపడే పరిస్థితి ఏర్పడిందని తమద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- శివరామరాజుగారు చెప్పుతూ సాక్ష్యం కావాలంటే జిల్లా మంత్రి గారిని అడగమంటున్నారు. వారు చెప్పేది వారికి నమ్మకం లేదా మరి అర్థం కావడం లేదు. సాక్ష్యం ఎందుకు అడుగుతున్నారు?....

మిస్టర్ స్పీకర్:- సాక్ష్యం అక్కరలేదు. సాక్ష్యం అంటే వారు అంగీకరించనప్పుడు ఉత్పన్నం అవుతుంది. కూర్చోండి మీరు .....

శ్రీ డి. శివరామరాజు:- వారు కూడా ఉన్నారు; వారికి కూడా తెలుసునని చెప్పాను. దాని కోసం ఎఫ్‌సిఐ వారిని ఇన్‌ఫ్లూయెన్సు చేసి గాని, సివిల్ సప్లయిస్ వారి చేతగాని మీరు వెంటనే కొనిపించే ఏర్పాటు చేయకపోతే ఆ మిగిలినది యీ ఖర్చులకు చాలదు. దానికి తోడు యీ రెవిన్యూ వారు పన్నుల కోసం బాధపెడుతున్నారు. పన్నులు, రుణాలకు మాఫీ చేసి వెంటనే ఆ ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనే ఏర్పాట్లు చేయాల్సిందిగా ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. దానిని వెంటనే ఎగ్రికల్చరు మినిస్టరుగారు రైతులను ఎలా కాపాడతారో, ఎలా ఆదుకుంటారో వివరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, దాని పూర్తి వివరాలు తెప్పించుకోవడానికి ప్రయత్నం చేస్తాను. తరువాత, గతంలో ఇటువంటి సందర్భాలలో ఏమి చేశారో అంతకంటే అదనంగా సహాయం చేయడానికి ప్రయత్నంచేస్తాను. వారు ఎఫ్‌సిఐకి ఇన్‌ఫ్లూయెన్సు చేయ మంటున్నారు. మాయిస్చర్ కంటెంటు 80 శాతం ఉంది అది నిన్నటివరకు 20 నుంచి 18 శాతం వరకు తగ్గింది - రాష్ట్రంలో తగ్గింది అధ్యక్షా, ఇప్పుడే నాకు సమాచారం అందింది. అయితే, ఇంతకు ముందుకన్నా ఎక్కువ సహాయం చేయడానికి ఎంత అవకాశం ఉందో అంత చేస్తాను. రైతుగా చెప్పుకోవడానికి సిగ్గుగా ఉందన్నారు, దాని అధిగమించ డానికి ప్రయత్నం చేస్తాను. .....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ఎం. నర్శిములుగారు యిప్పుడు మాట్లాడతారు.

శ్రీ ఎం. నర్శిములు (ఆలేరు):- అధ్యక్షా, మీకు నా మీద అంత అభిమానం ఉన్నందుకు ధన్యవాదాలు. ముఖ్యంగా, మొన్న కూడా మీ దృష్టికి తెచ్చాను. కులాల వారీగా హరిజనులను, గిరిజనులను, బలహీనవర్గాల వారిని, ఒకచోట మిగతా అగ్రకుల వర్గాల వారిని మరొక చోట కూర్చోపెట్టి పరీక్షలు వ్రాయిస్తున్నారు. పిల్లలు మానసికంగా బాధపడి ఎగ్జామినేషన్ వ్రాయలేకపోతున్నారు. పిల్లలు అల్లల్లాడిపోతున్నారు. ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నది? ఎవరు అయితే బాధ్యులో వారి మీద ఏమి చర్య తీసుకున్నది? ఇంకొకటి కంచికచెర్లలో ఒక హరిజనుడిన్ని చంపివేసి, మర్డర్ చేసి....

Mr. Speaker:- Only one issue for each party and one minute.

(Interruptions)

The first one which you have mentioned is a very serious one. Let us consider it. Please co-operate with me. You can raise it to-morrow. Now, the Minister for Social Welfare.

శ్రీమతి పి. శమంతకమణి:- గౌరవసభ్యులు, చెప్పిన రోజు, మొన్ననే వనపర్తి గ్రామంలో యీ విధంగా జరుగుతుందనే తెలిసింది. కాని యీ కులాలవారీగా కాకుండా ఫీజు కట్టే పద్ధతిలో వారికి నంబర్సు ఇవ్వడం జరిగింది. ఆ ప్రకారంగా అక్కడ కూర్చోపెట్టడం కూడా జరిగిందని తెలిసింది. ఇంకా పరిశీలనలో ఉన్నది. ఆ పరిశీలనలో యీ కులాలవారిగా జరిగితే మాత్రం తప్పకుండా చర్య తీసుకుంటాము. ఇకముందు ఈ విధంగా జరగకుండా చర్య తీసుకుంటాము.

Mr. Speaker:- I request you to make a detailed report to-morrow with authentic report from the D.E.O.

Sri K. Prabhakara Rao:- Sir, why this discrimination? ఫీజు కట్టిన వారిని ఒకచోట, ఫీజు కట్టని వారిని ఇంకోచోట కూర్చోపెట్టడం .......... why this discrimination ........

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, నా రోదన అరణ్య రోదనే అవుతుంది. 304 క్రింద నోటీసు ఇచ్చి 14 రోజులు అయింది. ఇంతవరకు రెండు సార్లు రైజ్ చేశాను. హుస్నాబాద్ పోలీసుస్టేషన్ పరిధిలో, పోలీసుస్టేషన్‌లో 9-3-90న అకస్మాత్తుగా లాకప్‌లో డెత్ జరిగింది. లాకప్ డెత్ తెల్లవారే అక్కడి ప్రజలు స్పందించి డెత్‌ను చూడడానికి పోగా వారిపై కాల్పులు జరిగాయి. ఒకరికి గాయం....

.50 మిస్టర్ స్పీకర్:- 304 రూల్ క్రింద అడ్మిట్ అయి వుంటుంది. దానికి డేట్ యిచ్చి వుంటారు. ఇప్పుడే సమాధానం రావాలా? గౌరవసభ్యులు రూల్ 74 కూడా కవర్ చేస్తే యిదివరకు ఎక్కువ సమాచారం వచ్చేది.

శ్రీ డి చినమల్లయ్య:– మేము కవర్ చేస్తున్నాము· గందరగోళపరచడం లేదు· ఇన్ని రోజులయినా రాకపోతే ఏమి చేయాలి?

మిస్టర్ స్పీకర్.– 304 అడ్మిట్ అయివుంది· మీకు యిప్పుడే సమాధానం కావాలా?

శ్రీ డి· చినమల్లయ్య:– అధ్యక్షా, వివరణ కావాలి కదా

మిస్టర్ స్పీకర్:– అడ్మిట్ చేశాము· ఏరోజు వస్తుందో తరువాత చెబుతాము రండి, చెబుతాను· లేదా మా ఆఫీసులో కంటాక్ట్ చేయండి· చెబుతారు·

శ్రీ పి రామయ్య (నిడుమోలు).– అధ్యక్షా, కృష్ణా జిల్లా కంచికచెర్ల మండలం లోని సెక్కలం పేట గ్రామంలో చింతా వెంకటేశ్వరరావుగారి కమతంలో పనిచేస్తున్న బత్తినపాడు హరిజన యువకుడు బళ్ల హర్లప్ప యొక్క హత్య జరిగింది· అతడు పాలేరుగా పని చేస్తున్నాడు· ఆయన హత్యగావించబడ్డాడు· ఆ ఇంటిలోని వారు ఆ హత్య చేసినట్లుగా ఆ గ్రామంలోని చుట్టుప్రక్కల వారు అనుకుంటున్నారు· ఆ హత్యను ఆత్మహత్యగా మార్చాలని కుట్రలు పన్ని, పోలీసులను లొంగుబాటు చేసుకొని, ఆత్మహత్యగా మార్చడానికి ఆ కుటుంబ సభ్యులు ప్రయత్నం చేస్తున్నారు· చనిపోయిన యువకునిది పేద హరిజనకుటుంబం· ఈ సంఘటన వల్ల, చుట్టుప్రక్కల వున్న హరిజనుల్లో కూడా ఆందోళన, అలజడి ఏర్పడింది ఇప్పటివరకు ప్రభుత్వం ఏమయినా చర్యలు తీసుకుందా? ఇప్పటికీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అధికారులు వచ్చి చూసిన పాపాన పోలేదు· ఆ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు కూడాలేదు· ఈ విషయాలన్నింటినీ ప్రభుత్వం పరిగనలోనికి తీసుకోవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ డి·కె·సమరసింహారెడ్డి:-గ్రామం పేరు, జిల్లా, సంఘటన జరిగిన తేదీ చెప్పండి

శ్రీ పి· రామయ్య:– ఈ సంఘటన ఈ నెల 20వ తారీఖునాడు జరిగింది·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి – అధ్యక్షా, నోటీసు యివ్వమనండి ఎంక్వయిరీ చేస్తాను·

శ్రీ పి· రామయ్య:– రూల్ 304 క్రింద నోటీసు యిచ్చి వున్నాను·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి – వారు చెప్పింది ఆల్‌రెడీ నోట్ చేసుకున్నాము నోటీసు యిచ్చినట్లుగా వారు చెబుతున్నారు కనుక ·····

శ్రీ యన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, నోటీసు యిచ్చినవన్నీ అడ్మిట్ కావు కనుక వాటన్నింటినీ నోట్ చేసుకొని సమాధానం యివ్వవలసిందిగా కోరుతున్నాను·

మిస్టర్ స్పీకర్:– వారు నోట్ చేసుకొని సమాచారం తెప్పిస్తామంటున్నారు·

శ్రీ యన్· రాఘవరెడ్డి:– వారు అలా అనడం లేదు· నోటీసు యివ్వండి అని అంటున్నారు·

శ్రీ యం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, రేపు స్టేట్‌మెంటు యివ్వమనండి.

మిస్టర్ స్పీకర్:- నోటీసు విషయం ఏమయిందో మా ఆఫీసులో కనుక్కోండి. లేదా నన్ను కలవండి, చెబుతాను.

శ్రీ పి. రామయ్య:- ఆలశ్యం అయిన కొద్దీ నిందితులు తప్పించుకోవడానికి ప్రయత్నం చేసుకుంటున్నారు. మంత్రిగారు, వెంటనే అరెస్టు చేయించడానికి ప్రయత్నం చేస్తారా?

Sri D.K. Samarasimha Reddy:- Sir, I have noted what all they have said. I will immediately get the necessary information from the concerned Officials. If necessary, I will make a statement to-morrow.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు శాసనసభలో ఒక ప్రకటన చేశారు.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, ముందుగా మాకు అవకాశం రావాలి. మేము ఎక్కువమంది సభ్యులు వున్నాము.

మిస్టర్ స్పీకర్:- శివరామరాజుగారు, దయచేసి టైమ్ వేస్టు చేయకుండా కూర్చోండి నేను సీరియల్ ఆర్డర్‌లో అవకాశం యిస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు శాసనసభలో మాట్లాడుతూ.....

(ఇంటరప్షన్స్)

శ్రీ యన్. శివరామకృష్ణప్రసాద్ (మాచెర్ల):- అధ్యక్షా, మాకు ఛాన్స్ కావాలి. మీరు ముందుగా మాకు మాట్లాడడానికి ఛాన్స్ యివ్వాలి.

Mr. Speaker:- No, No. It will not go on record. ఈ విషయంలో మీ లీడర్‌ను కలవండి. దయచేసి కూర్చోండి. యింటరప్టు కావద్దు.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు:- వివాదాస్పదమైన భూమిలో గుడిసెలు వేసుకుంటే వారి ముంగిటికి మంచినీరు, విద్యుచ్ఛక్తి సౌకర్యాలను కల్పిస్తామని, పక్కాయిళ్లను కట్టిస్తామని ముఖ్యమంత్రిగారు ఒక వైపు చెబుతూనే, హైదరాబాదులోని బతకమ్మగుంటలోని గుడిసె వాసులను వెకేట్ చేయించడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- కృష్ణయ్యగారి నుండి ఈ విషయంలో నోటీసు వచ్చింది. అది అతి త్వరలోనే వస్తుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పోలీసు ప్లాటూన్సును పెట్టి 4 వేలమంది గుడిసె వాసులను వేకేట్ చేయించారు. వీరిని రిహాబిలిటేట్ చేయడానికి ఏమి చర్యలు తీసుకున్నారు? వారు ఎక్కడ తల దాచుకోవాలి? రెవిన్యూ మంత్రిగారు సిటీలోనే వుంటారు కనుక వారికి విషయాలు బాగా తెలుస్తాయి. What are the steps taken by the Government to rehabilitate them? In the meanwhile, they have to be rehabilitated.

మిస్టర్ స్పీకర్:- కృష్ణయ్యగారు నోటీసు యిచ్చారు. అది వుంది.

Sri Ch. Vidyasagar Rao:- It is the bounden duty of the Minister for Revenue to say something. నోటీసు యింకొక రెండు, మూడు రోజుల్లో వచ్చే లోపల వారు శాసనసభలో వుండాలా, మరెక్కడ వుండాలి?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు ఆల్‌రెడీ నోటీసు యిచ్చారు. అది డిస్కషన్‌కు వచ్చినప్పుడు ఏమి చెప్పాలో, చెబుతాను గౌరవసభ్యులు, యిమీడియేట్‌గా రిలీఫ్ మెజర్స్ కావాలంటే కుదరదు. వాస్తవంగా అర్హత కలిగిన వారు ఎంతమంది? There is a big racket going on in the city.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీమీద నమ్మకంతో కూర్చుంటున్నాము. దయచేసి సరి అయిన జవాబు యిప్పించండి.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారి నుంచి పూర్తి జవాబు రానివ్వండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- గౌరవసభ్యులకు బాగా తెలుసు. ప్రతిఒక్కరికి తెలుసు. ఇళ్ళ స్థలాల విషయంలో హైదరాబాదు చుట్టుప్రక్కల ఎంత పెద్ద రాకెట్ పని చేస్తున్నదనేది అందరికీ తెలుసు. ఆ రాకెట్‌లో భాగంగా కొందరు కొలాబరేటర్స్‌గా జాయిన్ అయి చేస్తున్నారు. ఇప్పుడు ఈ పద్ధతిలో చేశారని నేను అనడం లేదు. వారందరినీ తెచ్చి రిహాబిలిటేట్ చేయాలంటే, రాజభవన్, అసెంబ్లీ ప్రెమిసెస్ కూడా చాలదు. గవర్నమెంట్ ల్యాండ్ అంతా కూడా సరిపోదు. నిజంగా అర్హత కలిగి ఏమీ లేనటువంటివారి విషయంలో ప్రభుత్వం ఆల్‌రెడీ శ్రద్ధ తీసుకుంటోంది. తొలగింపబడిన వారిలో అర్హత కలిగిన వారు వుంటే, ప్రభుత్వ భూమిలో రిహాబిలిటేట్ చేయడానికి చర్యలు తీసుకుంటాము.

శ్రీ యన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):- అధ్యక్షా, నేను నోటీసు యిచ్చి వున్నాను.

మిస్టర్ స్పీకర్:- నేను కన్సిడర్ చేస్తాను. ఒక గంట తరువాత కలిస్తే డేట్ తెలుస్తుంది.

శ్రీ యన్.వి. కృష్ణయ్య:- అధ్యక్షా, సభను తప్పు దారి పట్టిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- మీ నోటీస్ ఎజండాలో వచ్చిననాడు మాట్లాడండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ బోర్డువారు ఒక నిర్ణయం తీసుకున్నారు ఫస్టు ఏప్రిల్ నుండి ఎగ్రికల్చర్‌కు, పంప్‌సెట్స్‌కు కరెంట్ సప్లయిని ఆపివేయడం కొరకు

నిర్ణయం తీసుకున్నారు. ఇంకా ఏన్నో పంటలు పూర్తి కాలేదు. వాటికి యింకా నీటి అవసరం వుంది. అంతేకాకుండా ఏప్రిల్ నుండి నూతనంగా పంటలు వేసుకోవలసిన అవసరం కూడా వుంది. రైతులకు ఎంతో నష్టం కలుగుతుంది. ఈ నిర్ణయం ఆపి వేసే అవకాశం వుందా అని తమ ద్వారా అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- విద్యుచ్ఛక్తి శాఖా మంత్రిగారు ఈ విషయంలో ఏమయినా చెప్ప దలచుకున్నారా?

విద్యుచ్ఛక్తి శాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య):- అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలో విద్యుత్తుకు తీవ్రమైన కొరత వున్న దృష్ట్యా, రైతులు స్టాండింగ్ క్రాప్స్ వేసుకొని బాధ పడకుండా, యిబ్బందులు పడకుండా వుండడానికి, మిగిలిన సెక్టర్స్, డొమెస్టిక్ సెక్టర్స్‌కు యిబ్బంది కలిగినప్పటికీ, దాన్ని సర్దుబాటు చేసుకొని, వున్న స్టాండింగ్ క్రాప్స్ సేవ్ చేసు కోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. పెద్దలు శ్రీ రాఘవరెడ్డి, శ్రీ నర్సిరెడ్డి, శ్రీ విద్యాధరరావు వీరందరూ వుండగానే ఆలోచన చేయడం, వారి సలహాలు కూడా తీసుకోవడం జరిగింది. మూడవ పంటను ఎంకరేజ్ చేయవద్దనే మాట సూచనప్రాయంగా చెప్పడం జరిగింది. దీనికి వారుకూడా అంగీకరించాలని కోరుతున్నాను. అంతే కాకుండా కొన్ని క్రాప్ పేట్రన్స్ వుంటాయి మూడవపంట కాకపోయినప్పటికీ కంటిన్యూవస్‌గా వుండి మధ్యలో ఆపడానికి వీలులేని క్రాప్స్ వుంటే, దానికి ప్రత్యేకమైన ఏర్పాటు చేయాలని, ఎన్ని యిబ్బందులు వున్నప్పటికీ ప్రత్యేక ఏర్పాటు చేయాలనే ఆలోచన చేయడం జరిగింది. ఇంకా శ్రీ నర్సిరెడ్డి చెప్పినటువంటిది అదనంగా వుంటే, నేను బోర్డు అఫిషియల్స్‌తో డిస్కస్ చేస్తాను.

00 శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- నేను అంగీకరించాను అని చెబుతున్నారు సర్.

మిస్టర్ స్పీకర్:- రాఘవరెడ్డిగారు కూడా సహకరించకుంటే ఎట్లా చెప్పండి.

شری سید سجاد:- فائر سروس میں دھاندلیاں چل رہی ہیں - مکہ مسجد کے نمبر پر بھگوان آئیل مل چل رہا ہے- فائر سروس کا عملہ بوگس ووچر بنا کر لاکھوں روپیہ کھا جا رہے ہیں - مزدوروں کو امپلائمنٹ دلانے کے نام پر لاکھوں روپیے غریب لوگوں کے کھا رہے ہیں - ڈائرکٹر صاحب وظیفہ پر سبکدوش ہو رہے ہیں لیکن وہ ایکسٹینشن کے لئے سکریٹریٹ کے چکر لگا رہے ہیں - میں گورنمنٹ سے درخواست کرتا ہوں کہ انھیں ایکسٹینشن نہ دیں اور وہاں پر ایک آئی۔اے۔ایس آفیسر کا تقرر کریں -

Sri D.K. Samarasimha Reddy:- We will look into the matter.

శ్రీ ఎన్.పి. కృష్ణయ్య:- అధ్యక్షా, బతకమ్మకుంట విషయం గురించి నేను ఒక నోటీసు ఇచ్చాను. దానిలో వివరంగా వస్తుంది. అయితే రెవిన్యూ మినిస్టరుగారు ఒక విషయం చెప్పారు.- హైదరాబాదులో పెద్ద రాకెట్ జరుగుతోంది అన్న విషయం అందరికీ తెలిసినదే. అయితే ఈ బతకమ్మ కుంటలో దాదాపు రెండువేల గుడిసెవాసులు పేదవారున్నారు 10 వేల మంది నిరాశ్రయులయ్యారు. మొత్తం వీధుల పాలయ్యారు. అక్కడున్న గుడిసెలు మొత్తం కూల్చడమే కాక, కాల్చి బూడిద చేసారు. ఎవరయినా ఈ అసెంబ్లీ నుంచి వెళ్లి

చూసినట్లయితే, ఆ దుర్మార్గం ఇంకా అక్కడ రగులుతున్నది చూడవచ్చు. రెవిన్యూ మినిస్టరుగారు ఆ రాకెట్‌ను ఏరి వేసి, వాస్తవ పరిస్థితులను చూసి ఎవరయితే అర్హులున్నారో వారికి ఇవ్వవలసింది పోయి, అందరినీ తొలగించి అక్కడ రాకెట్ ఉందని చెప్పడం మాత్రం రెవిన్యూ మంత్రిగారు సభను తప్పు దోవ పట్టించడమే తప్ప ఇంకొకటి కాదు. ఈ ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే ఆ రాకెట్‌ను వేరు చేయండి. నిజాయితీ పరులయిన వారికి ఇళ్ళు కల్పించండి. ఈ రోజు 10 వేల మంది నిరాశ్రయులయ్యారు. వారందరికీ భోజన వసతి తాత్కాలిక ఏర్పాటు చేయకపోతే అనేక మంది చచ్చిపోయే పరిస్థితి ఉంది. ఆకలితో చస్తున్నారు. అక్కడ ఏ డెకాయిట్ జరిగినా కూడా ఈ ప్రభుత్వానిదే బాధ్యత తప్ప ఇంకొకటికాదు. కనుక ప్రభుత్వం వెంటనే బాధ్యత తీసుకోవాలి. నోటీసు వచ్చినప్పుడు ఇంకా కొన్ని విషయాలు చెబుతాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, నేను మొదటనే మనవి చేసాను. గౌరవ సభ్యులు అర్హత కలవాళ్ళు, మిగతా వాళ్ళు అని లైన్ ఆఫ్ డెస్టినేషన్ డ్రా చేసారు. That has been exactly what we thought. We share the feelings of the Hon'ble Members. అర్హత ఉన్నవాళ్ళు, అర్హత లేనివాళ్ళు ఎవరూ అని ప్రయత్నం చేయాలన్నప్పుడు, సంఖ్య కూడా ముందు నుంచీ వెనుకకు పోయే సరికి పెరిగిపోతూ ఉంది. ఇద్దరూ గౌరవ సభ్యులే - ఒకరు 4 వేలమంది అన్నారు. మరొక సభ్యుడు 10 వేల మంది అన్నారు. ఒక్కసారే 6 వేలకు పెరిగింది. అక్కడ రెండు సొసైటీల మధ్య సుప్రీంకోర్టు జడ్జిమెంటు రావలసి ఉంది. ఆ మ్యాటర్ ఇంకా కోర్టులో పెండింగ్ ఉంది. నోటీసు వచ్చినప్పుడు ఇన్ డీటెయిల్ ఆన్సర ఇస్తాను. Let a Notice come in the proper form.

Mr. Speaker:- Are you providing any interim relief for them?

Sri D.K. Samarasimha Reddy:- We are totally protecting them. We will definitely rehabilitate really deserving people. We will not allow the trade to go on like this.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఎంతమంది ఉన్నారు రియల్ పీపుల్?

(శ్రీమతి జి. కుతూహలమ్మ, శ్రీమతి మేరీ రవీంద్రనాథ్, శ్రీ పి. జనార్ధనరెడ్డి, డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డిగారు లేచి నిలబడినారు)

మిస్టర్ స్పీకర్:- పార్టీకి ఒక్కరు చొప్పున జీరో అవర్‌లో మెన్షన్ చేయాలి అన్నారు. సంఖ్య ఎంత ఉన్నా, పెద్ద పార్టీ ఉన్నా పార్టీకి ఒక్కరే అన్నారు. మీరు నిర్ణయం చేసుకొని ఎవరయినా ఒక్కరు రెయిజ్ చేయండి.

డాక్టర్ జి. కుతూహలమ్మ:- ఆడవాళ్ళను కూడా దృష్టిలో పెట్టుకొని అవకాశం ఇవ్వాలి కదా?

Mr. Speaker:- Yes, I will give you a chance. Please resume your seat.

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ (సికింద్రాబాద్):- అధ్యక్షా, మీకు కూడా తెలిసిన విషయమే సిటీలో ల్యాండ్ గ్రాబర్స్ చాలామంది అడ్వాంటేజ్ తీసుకుంటున్నారు. ఈ విషయం మీద మంత్రిగారు ఏమి చర్య తీసుకుంటారో చెప్పాలి. కొంతమంది ల్యాండ్ గ్రాబర్స్ ఫ్లయింగ్ స్క్వాడ్‌లాగా కొంతమందిని సిటీకి తీసుకువస్తున్నారు. ప్రతి ప్రాంతంలోనూ వారిని ఉంచడం, ల్యాండ్ మొత్తం అమ్మేసుకొని వేరే ప్రాంతానికి మారుస్తున్నారు. నా కాన్‌స్టిట్యూయన్సీలో కూడా జరుగుతోంది. కనుక మంత్రిగారు ఏ విధమయిన చర్య తీసుకొంటున్నారో తెలపాలి. సడెన్‌గా కాన్‌స్టిట్యుయన్సీ నుంచి వెళ్లిపోమని చెబితే చాలా బాధ పడతారు. వారికి వేరే త్రోవ చూపించకుండా జరపడం కానీ, తొలగించడం కానీ వీలులేదు కాబట్టి మంత్రిగారు దీనిని ఏ విధంగా టేకప్ చేస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

Mr. Speaker:- I am not compelling the Minister to answer but if he wants, he may answer her.

Sri D.K. Samarasimha Reddy:- Sir, you are putting me in such a position.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, వారు మీ ప్రశ్నకే జవాబు ఇవ్వలేదు. మా ప్రశ్నకు ఏమి జవాబు ఇస్తారు?

Mr. Speaker:- Let us hear from him.

Sri D.K. Samarasimha Reddy:- Even the situation is very complex. I know the difficulties. I quite appreciate his difficulties also. గౌరవ సభ్యురాలుగారు వారి ప్రశ్నకు సమాధానం రాలేదని కొంత బాధ పడుతున్నట్లున్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, బతకమ్మ కుంటలో ఎవరికయినా పట్టాలు ఇచ్చారా? ఇదివరకు కలక్టరుగారు కొంతమందికి పట్టాలు ఇప్పించారు. అవి ఇచ్చారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- మీరు కూడా నోటీసు ఇవ్వండి. అది కూడా చూస్తాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇచ్చాను సర్.

మిస్టర్ స్పీకర్:- ఒక్కొక్కరే ఒక్కో పార్టీ నుంచీ అడగాలని డిసైడ్ చేసాము

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- 200 మందిమి ఉన్నాము. ఒక్కరే అడగాలంటే ఎలా? సిటీ సమస్య వచ్చినప్పుడు సిటీ మెంబర్లకు అవకాశం ఇవ్వకుంటే ఎలా?

మిస్టర్ స్పీకర్:– మీ ఇబ్బంది నేను గమనిస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఎవరయినా ఉంటే శిక్షించమనండి. జనం రోడ్ల మీద తిరుగుతున్నారు.

మిస్టర్ స్పీకర్:– మీరు సీనియర్ లెజిస్లేటర్. నా మాట కూడా వినండి. చైర్ చెబుతుంటే అక్కడే ఆగిపోవాలి. అది సాంప్రదాయం. నేను మిమ్మలను ఎలౌ చేస్తే మొత్తం ప్రొసీజరు మారిపోతుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్:– మీరు మాట్లాడేది రికార్డులోకి పోదు. మీరు నోటీసు ఇచ్చారు. నేను డేట్ ఫిక్స్ చేస్తాను. మళ్లీ బిజినెస్ అడ్వయిజరీ కమిటీ కూర్చొని సిద్ధాంతం మారితే తప్ప – అంతవరకూ పార్టీకి ఒక్కరే.

(శ్రీ పి. జనార్ధన్‌రెడ్డిగారి నుంచి అంతరాయం)

మీరు నాతో సహకరించే ధోరణిలో లేరు. జనార్ధనరెడ్డిగారూ అది మళ్లీ చర్చ చేద్దాము. నేను ఇప్పుడేమీ చేయలేదు. అది బి.ఏ.సి.లో చర్చిద్దాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– 180 మంది ఉన్నారు.

మిస్టర్ స్పీకర్:– బి.ఏ.సి. డెసిషన్ చెప్పాను. అంతవరకూ దీనిని పాటించవలసి ఉంటుంది. మళ్లీ మాట్లాడిన తరువాత మరళా యోచించవలసి ఉంటుంది. మీ ఒక్కరికీ పర్మిషన్ ఇస్తే మళ్లీ అందరూ మాట్లాడాలీ అంటారు. నా దురదృష్టం ఏమిటీ అంటే ఈ హౌసు కానీ, బి.ఏ.సి కానీ ఏ కార్యక్రమం ఇస్తున్నారో దానిని ఆచరణలో పెట్టేది మాత్రమే ఉంది. నా స్వంత హక్కులు లేవు. దయచేసి నాతో కోఆపరేట్ చేయండి. బి.ఏ.సి లో చర్చ చేద్దాము.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, తమ దురదృష్టంగా భావించవద్దు. తమ అదృష్టంగా భావించండి. ఎందుకంటే బి.ఏ.సి తమ అధిపత్యంలోనే నిర్ణయాలు చేస్తున్నాము. దయచేసి నా మనవి ......

మిస్టర్ స్పీకర్:– నా మనసులో ఉన్న ఒక మాట చెబుతాను. వినండి. ఇదే శాసన సభలో పోయిన సారి ఒకరో ఇద్దరో ఉండి – ఇటువంటి రూల్సుకు వ్యతిరేకంగా జరుగుతుంటే ఆ ప్రక్కకు పోయి నచ్చచెప్పి కూర్చోపెట్టేవారు. అట్లా కూర్చోబెట్టే వారి అవసరం ఇప్పుడు కూడా ఉంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– నేను చూస్తాను.

మిస్టర్ స్పీకర్:– నిర్ణయాలు ఏవయితే తీసుకొంటారో అవి మా పార్టీ సభ్యులకు చెప్పడం భావ్యం. ఆ నిర్ణయాలు ఆచరణలో పెట్టే బాధ్యత నాది. మీరు చూసే ఉంటారు –

పేపర్లలో చాలా సీరియస్ ఎడిటోరియల్స్ వచ్చాయి. మన ఫంక్షనింగ్ మీద. మనం టైం వేస్టు చేస్తున్నామనీ, టైం సేవ్ చేయడం లేదనీ. సాధ్యమయినంతవరకూ అందరికీ అవకాశాలు ఇస్తూ – స్పీకర్ డిస్‌క్రిషనర్ ఎక్కడ ఉన్నదీ – సప్లిమెంటరీస్ దగ్గర ఉంది తప్ప – అంతకంటే లేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– తమరు వ్యక్తపరచిన అభిప్రాయాలతో నేను సంపూర్ణంగా, పరిపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. మనం రెగ్యులేట్ చేసుకొందాము. ఇప్పుడు ....

(ఇంటరప్షన్)

గౌరవ సభ్యులు వ్యక్తపరచిన అభిప్రాయం – ఈ విధంగా కొందరు తీసుకుపోయి ఏదో షామియానా వేయించి ఒక బిజినెస్ మాదిరిగా చేసి మరల అక్కడి నుంచి ఎత్తుకుపోయి ఇంకొకచోటకు పోవడం అనే పద్ధతి నిజంగా సిటీలో ఆ ట్రేడ్ జరుగుతూ వున్నది కాబట్టి to put an end to such a trade we have been taking up some measures. దానిలో కొన్ని, కొన్ని చోట్ల కొన్ని సక్సెస్ అవుతున్నాయి, కొన్ని చోట్ల ఇబ్బందులు వస్తాయి. We have been on that job. We will consider it.

మిస్టర్ స్పీకర్:– నెక్స్టు 304 .....

(ఇంటరప్షన్)

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– జీరో అవర్ .....

Mr. Speaker:– I want to take up 304. No zero hour. Please do not deviate. I request Mr. Mysoora Reddy to resume his seat. Let me take up 304. ఇప్పుడు జీరో అవర్ కంటిన్యుయేషన్‌లో మీరు ఏమి చెప్పినా .....

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– తమరు 304 .....

మిస్టర్ స్పీకర్:– మీది విన్నానంటే ప్రొసీజర్ అంతా డీవియేట్ అయిపోతుంది.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– ప్రొసీజర్ డీవియేట్ కావడం కాదు సార్. నేను ప్రొసీజర్ గురించే అడుగుతున్నాను. 304 పోస్ట్‌పోన్ అయినది మొదటలో రావలసింది సెకెండ్‌లో వచ్చింది ఎందుకని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– ఎవరు ముందు నోటీస్ ఇస్తే వాళ్ల పేరు ముందు వస్తుంది. మా దగ్గర తేదీలు వున్నాయి.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– నేను 304 క్రింద నా నోటీస్‌ను మొట్టమొదట ఇచ్చాను. అలాంటిది పోస్ట్‌పోన్ అయి ముందుకు రావలసినది వెనక్కు పోయింది. ఎందుకు అలా జరిగింది?

Mr. Speaker:- I will see that both are taken up, provided you co-operate.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- నా నోటీస్ తీసుకోవడం జరుగుతుంది. సంతోషమే. రాకపోతేనే ఇబ్బంది గదా సార్. అసలు ఎన్నో పోస్ట్‌పోన్ అవుతున్నాయి.

మిస్టర్ స్పీకర్:- నేను ఫస్ట్‌ది పిలిచాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- గౌరవ సభ్యుల అభిప్రాయం ఏమంటే ఫస్ట్ 304 నోటీస్ that appeared in the last. ఇప్పుడు ఫస్ట్‌కు అప్పియర్ అవుతున్నది తరువాత యాడ్ అయినది. It must gain precedence.

మిస్టర్ స్పీకర్:- దయచేసి వినండి. మేము ఒక వారం రోజులలో డేట్ ఫిక్స్ చేస్తాము. పోస్ట్‌పోన్ అయినవన్నీ - ఏదన్నా రిప్లయ్ లేకుంటే, ప్రభుత్వం దగ్గర రడీగా లేకుంటే అలాంటివి సెకెండ్‌కు పెడతాము కానీ ఫస్ట్‌కు కాదు. దాని మీద ఆర్గ్యుమెంట్స్ మరల ఎందుకు?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఆర్గ్యుమెంట్ ఏమీ లేదు సార్. వారి అభిప్రాయం చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- ప్రింట్ అయిన లిస్ట్‌లో మీ పేర్లు వున్నాయి. I have some more names. Please listen. Sri K. Vidyadhara Rao, Sri M. Raghuma Reddy, Sri Baddam Bal Reddy, Sri Venkateshwara Rao, Sri Mysoora Reddy.

Mr. Nagi Reddy this is a little emotional issue and a controversial for that. Let us restrain ourselves so that debate may go on smoothly but not a speech.

Sri D.K. Samarasimha Reddy:- If the Hon. Members agree I will first make the statement.

Sri K. Vidyadhara Rao:- No, not necessary.

Mr. Speaker:- Let one Member speak from each party Mr. Nagi Reddy will speak first.
and ad[illegible]

రూల్ 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయము అనంతపురం జిల్లాలో నిట్టూరు, సజ్జలదిన్నె, తాడిపత్రి మున్నగు గ్రామాలలో శ్లాబ్ పాలిషింగ్ యూనిట్లపై కార్మికులపై దాడుల గురించి.

శ్రీ జి. నాగిరెడ్డి (ధర్మవరం):- తాడిపత్రి ప్రాంతంలో ప్రజాస్వామ్యం సమాధి చేయబడింది. సర్కార్ గుండాల విశృంఖల విహారంతో అక్కడి ప్రజల భయం నీడల వెనుకబితుకు, బితుకుమంటూ బ్రతుకుతున్నారు. ప్రకోపించిన పశుత్వం అక్కడ విలయ తాండవం చేస్తూ దారుణ మారణకాండను కొనసాగిస్తున్నది. ఎందరో నేత కార్మికులు గ్రామాలను వదిలిపెట్టిపోతున్నారు. ఎన్నో శ్లాబ్ పాలిషింగ్ యూనిట్లు ధ్వంసం అయిపోయాయి. ఎన్నో లారీలు, జీపులు కాల్చబడ్డాయి. ఎందరినో తాడిపత్రి నడి వీధులలో హత్య చేయడం జరిగింది. అక్కడ రక్తం కాల్వలు అయి పారుతున్నది. ముఖ్యంగా ఎలంకూర్ గ్రామానికి చెందిన రంగారెడ్డి, వెంకటరెడ్డి పల్లెకు చెందిన రంగారెడ్డిని, ఆలేరుకు చెందిన వాసుదేవరావును, అలాగే తిమ్మెపల్లి గ్రామానికి చెందిన 16 సంవత్సరాల పిల్లవాడిని బాంబులు వేసి చంపడం వలన ఆ ప్రాంతం ఏ విధంగా అతులాకుతలం అయిందో తప్పనిసరిగా తెలుసుకోవాలి. బయ్యపురెడ్డి, పుల్లారెడ్డి, రామచంద్రారెడ్డి, నాగేశ్వర రావుగార్ల కాళ్ళు, చేతులు విరగొట్టడం జరిగింది. ఎర్రగుంటపల్లి, సోమనపల్లి, బొందల దిన్నె, పెద్ద పడమల, చిన్న పడమల, సజ్జలదిన్నె గ్రామాలలో ఎందరివో ఇండ్లు పడగొట్టడం జరిగింది. ఆడవాళ్ల మానాలను దోచుకోవడం జరిగింది. అక్కడి ప్రజలను వూళ్లనుండి వెళ్లగొట్టడం జరిగింది. వాళ్ల దగ్గర వున్న డబ్బులు దోచుకొని ఖాలీ ప్రాంసరీ నోటులపై వాళ్లతో సంతకాలు పెట్టించుకొని మొగవాళ్లను అక్కడి నుంచి తరిమి, తరిమి కొట్టడం జరిగింది. ఆ మొగవాళ్లు ధర్మవరం పట్టణానికి వచ్చి అక్కడ వారి ఆడవాళ్ల శీలం ఏమి అవుతుందో అని ఏడుస్తూ వుంటే ఆ ఆడవాళ్లకు రక్షణ కల్పించి వాళ్లను ధర్మవరం పట్టణానికి తీసుకురావడం జరిగింది. వ్యవసాయ కూలీలు కూడా ఇతర గ్రామాలకు వలస పోతున్నారు. ఇది అక్కడ నెలకొనివున్న తీవ్రమైన పరిస్థితి. దివిటీ దొంగలలా కార్యకర్తలు లారీలలో వెళ్లి వూళ్లకు, వూళ్లు లూటీ చేస్తున్నారు. దివిటీ దొంగలన్నా రాత్రిపూట లూటీలకు వెళతారు. వీళ్లు మాత్రము పగలుకు పగలే గ్రామాల మీద దాడి చేస్తున్నారు. అనేక ఇండ్లు పడగొట్టడం జరిగింది. ఈ విషయంలో అనంతపురం జిల్లాకు చెందిన అఖిలపక్ష కమిటీ కానియ్యండి, విలేఖరుల బృందం కానియ్యండి, నిన్న గాక మొన్న మేము ఆరుగురం శాసన సభ్యులము ఆ ప్రాంతాలను సందర్శించడం జరిగింది. అక్కడి ప్రజలు ఏడుపు ముఖాలతో ఆడవాళ్ళు కన్నీళ్లతో తమ గోడును వినిపించడం జరిగింది. ఇదేమని మేము అక్కడున్న పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సబ్ ఇన్‌స్పెక్టర్‌ను అడిగితే మేము చూస్తాము, చేయడానికే వున్నాము. మీకు చేతనయితే ట్రాన్స్‌ఫర్ చేయించండి అంతే కానీ మా మీద వత్తిడి తీసుకురావద్దని సబ్ ఇన్‌స్పెక్టర్ శాసన సభ్యులకు చెప్పిన ఉదంతం ఎక్కడా జరిగి వుండదని మనవిచేస్తున్నాను. పోలీసులు స్వయంగా వ్యవసాయ కూలీల దగ్గరకు వెళ్లి మీరు తెలుగుదేశం పార్టీకి వోటు వేశారని చెప్పి వాళ్లను పోలీసు స్టేషన్‌లో పెట్టి వేధించిన సంఘటనలు ఎన్నో వున్నాయి. ఉదాహరణకు సింహం నారాయణరెడ్డి అనే ఎర్రగుంటపల్లికి సంబంధించిన రైతును అనేక సార్లు అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్‌లో పెట్టి చిత్రవధ చేసి, చివరకు మూడు నెలల తరువాత అతనితో 60 వేల రూపాయలకు బాండ్ వ్రాయించుకొని,

కొని, ఆ 60 వేల రూపాయల డబ్బును వసూలు చేసి, సరెండర్ కమ్మని అతనిమీద వత్తిడి తెచ్చి, సరెండర్ అయిన తరువాత······

—(అధికార పక్షం నుండి అంతరాయం)

Mr. Speaker:- Please resume your seat. I have already given my ruling that no names shall be mentioned and these names will not go on record, whether it is while mentioning in 304, calling attention or speeches.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- సార్, సార్ ·····

మిస్టర్ స్పీకర్:- దయచేసి అందరు సీట్లలో కూర్చోండి. నాగిరెడ్డిగారు మాట్లాడడం చాలించండి. మీరు ఎన్ని పేర్లు చెప్పినా రికార్డులోకి వెళ్లవు.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- రూల్ 304 క్రింద అక్కడ జరిగిన సంఘటనలను చెబుతూ వుంటే పేర్లు రికార్డులోకి పోవనడం న్యాయం కాదు.

Mr. Speaker:- I have got a right to request you. Do not become emotional in view of your health. The entire House was calm hitherto. Let us try how to avoid provocations - this is applicable to all.

శ్రీ కె. విద్యాధరరావు:- రూల్ 304 క్రింద వాస్తవాలు చెబుతూ వుంటే అభ్యంతరం చెప్పడం న్యాయం కాదు. హౌస్‌ను ప్రక్కదోవ పట్టిస్తున్నారు.

Mr. Speaker:- Since morning the House functioned in a very good atmosphere.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, మీరు మొట్టమొదట ఏ అభిప్రాయం వ్యక్తపరిచారో, దానికి వారు కట్టుబడి అదే పద్ధతిలో నడిపిస్తే సక్రమంగా వుంటుంది. 10 ఉ

Mr. Speaker:- I am trying.

శ్రీ జి. నాగిరెడ్డి:- అధ్యక్షా, ఈ మాట నేను చెబుతున్నది కాదు. అనంతపురము జిల్లాలో వున్న అఖిలపక్ష కమిటీ ఆ ప్రాంతాన్ని విజిట్ చేసి దివాకరరెడ్డి గారి రాజీనామాను డిమాండు చేసింది. అది మేము చేస్తున్నది కాదు, ప్రజలు చేస్తున్నది ముక్త కంఠముతో···

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- If any member from this side raises issue and addresses, you are not supposed to answer it.

శ్రీ జి. నాగిరెడ్డి:- మీకే అడ్రసు చేస్తున్నాను.

Mr. Speaker:- You may continue your speech. Better to avoid insinuations or charges ... It is a serious subject.

శ్రీ జి. నాగిరెడ్డి:- నిన్న గాక మొన్న కలక్టరు దగ్గర వెంకటేశ్వర్లు అనే పెద్ద పదమలకు చెందిన ఒక గ్రామస్థుడు వచ్చి ఆరుగురు లెజిస్లేటర్ల ముందు.....

Mr. Speaker:- You have already taken six minutes.

శ్రీ జి. నాగిరెడ్డి:- 60 వేల రూపాయలు నేను, వారికి యిచ్చి లొంగిపోవడం జరిగిందని కలక్టరుకు చెప్పడం జరిగింది - ఆరుగురు లెజిస్లేటర్ల ముందు - దానిని బట్టి పరిస్థితి ఎంత సీరియస్‌గా వుందో అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ ప్రభుత్వం యిచ్చిన రిప్లయికి సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. ప్రభుత్వం యిచ్చిన రిప్లయిలో రామలింగయ్యపల్లి, యెల్లనూట్ల, జంగం రెడ్డిపల్లి గ్రామాలలో పోలీసు పికెట్లు ఏర్పాటు చేసి అక్కడి పరిస్థితిని చక్కబరచడం జరిగిందని చెప్పడం జరిగింది.

Mr. Speaker:- Please conclude.

శ్రీ జి. నాగిరెడ్డి:- నేను ఆ జిల్లా వాడిని, మూడు నిమిషాలు టైము యివ్వండి. ఈ గ్రామాలలో, మేము ప్రశాంతతను నెలకొల్పడం జరిగిందని రిప్లయిలో చెప్పడం జరిగింది ప్రభుత్వ పరంగా - మేము ఉత్పన్నం చేసింది తాడిపత్రి సమస్య, తాడిపత్రి నియోజకవర్గం సమస్య. ఈ గ్రామాలు ధర్మవరం నియోజక వర్గములోనివి. ధర్మవరం నియోజకవర్గంలో ప్రశాంతంగానే వుంది పరిస్థితి. అక్కడి పల్లెల గురించి ఎందుకు యిక్కడ మెన్షన్ చేయవలసి వచ్చింది? సభను ఎందుకు తప్పుదారి పట్టిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. మీరు వెరిఫై చేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా పుట్లూరు గ్రామానికి చెందిన రామిరెడ్డి అనే అతనిని చంపాడు వీరం నాగిరెడ్డి అని చెప్పడం జరిగింది. పుట్లూరు నా నియోజకవర్గములో వుంది, నా నియోజకవర్గములో నాగిరెడ్డి ఓటు వేశారు నాకు ఓట్లు వేయించారు. తెలుగు దేశము పార్టీకి సంబంధించిన వ్యక్తి చంపితే - అక్కడ అరెస్టు చేసిన ముద్దాయి - అతనిని చంపిన ముద్దాయి - పుల్లారెడ్డి - పోలీసు కస్టడిలో వున్నాడు. అతను చెబుతున్నదేమంటే - మా నాన్న గారిని చంపారు గాబట్టి పాత కక్షతో ఇతనిని చంపాను అని అతనే కమిట్ అవుతూ వుంటే, ప్రభుత్వం వీరం నాగిరెడ్డి చంపాడని చెప్పడం ఎంత హాస్యాస్పదమో ఆలోచించండి. ప్రసాదు అనే వ్యక్తిని వీరం నాగిరెడ్డి చంపుతున్నట్లు వారు చెబుతున్నారు, యిందులో, ఆ ప్రసాదు అనే వ్యక్తి మూడు జూద గృహాలు, వ్యభిచార గృహాలు, మట్కా నడుపుతున్నాడు. ఇతనిని చంపారన్నప్పుడు, యీ వీరం నాగిరెడ్డి తిరుపతిలో వున్నాడు. తిరుపతిలో వున్న నాగిరెడ్డి పైన నేరం మోపడం జరిగింది. అది విలేఖరులు ఎస్.పి. దృష్టికి తెచ్చినప్పుడు వెంటనే తెరుకొని

కాన్సిపెరసిలో వున్నాడని చెప్పడం జరిగింది. దానికి సంబంధించిన వివరాలు, డాక్యుమెంట్సు పంపిస్తున్నాను. అదే విధంగా 16 సంవత్సరాల ఒక అబ్బాయిని ఏ విధంగా దారుణంగా బాంబు వేసి చంపారో ఈ ఫోటో పరిశీలించాలని కోరుతున్నాను. ఈ పరిస్థితిలలో సర్కారీ గూండాలుగా వ్యవహరిస్తున్న ఆ యిద్దరు సబ్-ఇన్స్పెక్టర్సును వెంటనే ట్రాన్స్ఫర్ చేయడమో లేకపోతే సస్పెండు చేయడమో జరగకపోతే అక్కడ పరిస్థితి ఏ విధంగాను చక్కబడదని మీ దృష్టికి తెస్తున్నాను. అక్కడ న్యాయం జరిపించడానికి సభా సంఘాన్ని వేసి – అఖిలపక్ష సభా సంఘము అక్కడ విజిట్ చేసి – పరిస్థితి క్షుణ్ణంగా పరిశీలించవలసిన అవసరం వుంది. అదే విధంగా దీనిమీద జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయాలని కోరుతున్నాను.

Mr. Speaker:- I was too lenient. I gave extension of time two times. మీరు సభా సంఘం అడిగారు. అక్కడ ఆపుజేయండి.

శ్రీ జి. నాగిరెడ్డి:- అట్లాగే జ్యుడిషియల్ ఎంక్వయిరీకి డిమాండు చేస్తున్నాను. తాడిపత్రిలో పోలీసులను మార్చకపోతే పరిస్థితి ఏ విధంగాను చక్కబడదు. దాని కొరకు గట్టిగా డిమాండు చేస్తున్నాను. తమరు చొరవ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కార్వాన్):- అధ్యక్షా, అనంతపురం జిల్లాలోని తాడిపత్రి విషయానికి వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వము అధికారములోకి రావడం .....

మిష్టర్ స్పీకర్:- బాల్‌రెడ్డి గారు, మీరు సీనియర్ లెజిస్లేటరు. ఏదో సెంటెన్స్ చెప్పి ప్రొవోక్ చేయకండి.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- నేను ఏమాత్రం అబద్ధం మాట్లాడడం లేదు. మేము చెప్పేది వినండి.

మిష్టర్ స్పీకర్:- మంచిది, నేను ఆపడం లేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- మా రైట్ మాకు యివ్వండి.

Mr. Speaker:- Mr. Naidu, Please don't interrupt. ప్రభుత్వం స్టేటుమెంటు యిచ్చిన తరువాత మళ్ళీ అడుగుదురు గాని కూర్చోండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- అధ్యక్షా.....

Mr. Speaker:- Mr. Naidu. This is not the way to express and interrupt.

 రూల్ 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయము: అనంతపురం జిల్లాలో నిట్టూరు, సజ్జలదిన్నె, తాడిపత్రి మున్నగు గ్రామాలలో శ్లాబ్ పాలిషింగ్ యూనిట్లపై కార్మికులపై దాడుల గురించి.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మీరు అధ్యక్షస్థానములో వున్నారు. రాష్ట్రంలో ఎక్కడెక్కడ అన్యాయాలు జరుగుతున్నాయనే విషయాలు మీ దృష్టికి తీసుకురావడము మా కర్తవ్యమని భావిస్తున్నాము.

మిష్టర్ స్పీకర్:- నేను ఆపలేదు బాల్‌రెడ్డి గారు. అక్కడ వయలెన్స్‌తో కొట్లాడు కున్నారు, యీ హౌస్‌లో వయలెన్స్ కావద్దని చెబుతున్నాను. ఆ వయలెన్స్‌ను ఇక్కడకి షిఫ్ట్ చేయవద్దని చెప్పాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- నేను ఉద్రేకముగా కూడ మాట్లాడం లేదు. అనంతపురము జిల్లాలో వున్న పాలిషింగ్ యూనిట్స్‌లో కార్మికులు పని చేస్తున్నారు. అనవసరంగా, ఆ కార్మికుల పైన విచక్షణ లేకుండా దౌర్జన్యం, హత్యాకాండలు జరుగుతున్నాయంటే - కాంగ్రెస్ ప్రభుత్వము వచ్చిన తరువాత స్థానిక మంత్రిగారు వున్నారు గాబట్టి అతని ప్రోత్సాహముతో జరుగుతున్నాయనే అనుమానం మాకు వుంది. ఎందుకంటే అక్కడ మిత్ర పక్షాలుగా వున్నటువంటివారు - అక్కడ అఖిలపక్ష కమిటీవారు ఒక నిర్ణయానికి వచ్చి యీ దౌర్జన్యానికి స్థానిక మంత్రిగారి చేయూత, శక్తి, బలం వున్నాయని పోలీసులు తప్పుడు కేసుల్లో యిరికించి, హత్య చేయనటువంటి వారిని హత్య చేసినట్లుగా క్రిమినల్ కేసులు బుక్ చేయడం జరుగుతోంది. స్థానికంగా వున్నటువంటి పోలీసులు కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క చెప్పుచేతల్లో వున్నారనే అనుమానం వుంది. వారిని వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయాలి. తప్పుడు కేసులను వెంటనే తొలగించాలని మా పార్టీ తరఫున డిమాండు చేస్తున్నాను. అక్కడ అఖిలపక్ష పార్టీలు నిర్ణయం చేసిన ప్రకారము - మన సభలో మాట్లాడిన దానినిబట్టి - సభా కమిటీని వేయాలని మీ ద్వారా కోరుతున్నాను. సభా కమిటీని తప్పకుండా వేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఇక్కడ ఒక సమస్య. వివరాలు - అక్కడ ఇండ్లు ధ్వంసం చేయబడుతున్నాయి, ఆస్తులు ధ్వంసం చేయబడుతున్నాయి, మనుష్యులు చంపబడుతున్నారు. దెబ్బలు కొట్టడం, వూరి నుండి వెళ్లగొట్టడం, గ్రామాలు వదలిపెట్టి పారిపోయే పరిస్థితి కల్పించడం జరుగుతున్నది. ఇంత ఘోరం జరుగుతుంటే - యిది ఒక విధంగా చూస్తే, అక్కడ రాజ్యం లేదు, ఆటవిక రాజ్యం అమలు జరుగుతుందనిపిస్తున్నది. అటువంటి స్థితి వున్నప్పుడు నేను అడిగేది ఒకటి - మంత్రిగారు చెప్పినటువంటి సమాధానంలో కన్పిస్తున్నది - అల్లర్లు జరుగుతున్న ప్రాంతం వుందని చెప్పారు, యీ వాగిరెడ్డి గారు ఒక మర్డరు కేసును ప్రోత్సహించారు, యింకొక ఎటెంప్ట్ టు మర్డరు కేసులో యిన్‌వాల్వ్ అయినారని, వారి ఆన్సర్‌లో చెప్పారు. ఇవన్నీ నిజమే అనుకున్నా కనీసం కావలసిన బందోబస్తు ఆ గ్రామాలలో జరగాలి కదా. కనీస బందోబస్తు లేకుండా మళ్లీ వచ్చి చేయవలసిన ధ్వంసం అంతా చేసిన తరువాత - ఆ గుంపు వచ్చి వారి లారీ, వారి ఇళ్లు, వారి జీపు తగులబెట్టిన తరువాత, వారి ఆస్తులు ధ్వంసం చేసిన తరువాత పోలీసు స్టేషనుకు రిపోర్టు చేస్తే అప్పుడు పోలీసు వస్తుందని చెప్పే పద్ధతి ఏమి పద్ధతి?

అనంతపురం జిల్లాలో నిట్టూరు, సజ్జలదిన్నె, తాడిపత్రి
మున్నగు గ్రామాలలో శ్లాబ్ పాలిషింగ్ యూనిట్లపై
కార్మికులపై దాడుల గురించి.

అటువంటి గ్రామాలలో పోలీసు ఎందుకు ముందు భద్రతా చర్యలు తీసుకోరు? దీనికి బాధ్యులైనటువంటి వారిని ఎందుకు బైండోవర్ చేయరు? ఊరికే దారినపోయే కూలీనాలీ జనాన్ని అయితే మందలకు మందలమీద 107 సెక్షను లేక ఇంకొక సెక్షనుపెట్టి తిప్పే పరిస్థితులలో ఇటువంటి చోట ఎందుకు కఠినమైన చర్యలు తీసుకోరని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇక్కడ ఓటు వేయడానికి స్వేచ్ఛ లేదు, పోలింగు ఏజంటుగా కూర్చొనడానికి లేదు. అసలు ఇక్కడ ఏ రూపంలో కూడా ఉండే పరిస్థితి లేదన్నప్పుడు ఇక్కడ రాజ్యం ఉందా లేకపోతే అది వారికి జాగీర్‌గా ఏమైనా అప్పగించారా అని అనుకోవలసి వస్తున్నది. అందుచేత ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ ఆస్తులు విధ్వంసం చేయలేదని వీరు చెబుతున్నారు. లక్షన్నర విధ్వంసం అయిందని టిప్పణిలో ఉంది. అది ఇప్పుడు మంత్రిగారు చదువుతారు. హౌసు కమిటీ వేసి అది వెళ్లి పరిశీలించే పని అయినా చేయండి. ఒకవేళ మీరు హౌసు కమిటీకి సిద్ధంగా లేకపోతే కనీసం ఎన్నికల నాటినుంచి ఈనాటివరకు జరిగిన ఘటనలన్నింటిపైన జుడీషియల్ ఎంక్వయిరీ అయినా వేయండి. ఈ రెండింటిలో ఏదైనా ఒకటివేసి మీ నిష్పాక్షికతను నిరూపించుకోవాలని నేను ప్రభుత్వాన్ని సవాలు చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఈ వాదోపవాదాలు వింటే అక్కడ చాలా వైషమ్యాలు పెరిగి ఉన్నట్లుగా కనిపిస్తున్నది. కాంగ్రెస్, తెలుగు దేశంవారి మధ్య చాలా ఉద్రేకత పెరిగినట్లుగా కనిపిస్తున్నది. గవర్నమెంటువారు ఇచ్చిన సమాధానంలోనే అది వుంది. శ్రీ దివాకర రెడ్డిగారి బాడీ గార్డును చంపారు. ఆ తరువాత ఈ నాగిరెడ్డిగారి ఆస్తులు అన్నీ ధ్వంసం చేయడం జరిగింది అంటే వీరిద్దరు బాగా తగాదా పడుతున్నట్లు క్లియర్‌గా కనిపిస్తున్నది. ఇట్టి సందర్భంలో కాంగ్రెస్‌వారు ప్రభుత్వంలో ఉండి తెలుగు దేశం పార్టీవారికి న్యాయం చేస్తారనే నమ్మకం సాధారణ జనానికి కలుగజేయవలసిన అవసరం ఉంటుంది. కనుక ఆవిధంగా వారు ప్రవర్తిస్తే తప్ప ప్రభుత్వ నిర్వహణ సక్రమంగా జరగడానికి వీలుండదు. ఒక న్యాయ విచారణ జరిపిస్తే తప్ప, వారు ప్రభుత్వంలో ఉండి విచారణ జరిపిస్తామని అంటే వారి అధికారులతో న్యాయ విచారణ జరపమంటే వారికి అనుకూలంగా జరుపుతారనే అనుమానం ఉండకపోదు, తప్పకుండా ఆ అనుమానం ఉంటుంది. న్యాయం జరగదనేటటువంటి భావం ఏర్పడుతుంది. అందువల్ల న్యాయం జరిపించాలని అంటే వారి పరిపాలనలో ఉండేటటువంటి అధికారులను కాకుండా ఒక న్యాయమూర్తిని నియమించి ఈ విచారణ జరిపిస్తే - జుడీషియల్ ఎంక్వయిరీ జరిపిస్తే కొంత న్యాయం జరుగుతుంది. ఇదంతా సర్దుమనగడానికి అవకాశం ఉంటుంది. ఒక మంచి వాతావరణం ఏర్పాటు చేయడానికి వీలౌతుంది. అందువల్ల దీనికి న్యాయ విచారణ జరిపించాలని తమద్వారా కోరుతున్నాను. వారు ఇచ్చిన దానిలో కాంగ్రెస్‌వారు ఇదంతా కాల్చారని వారే వ్రాసారు. శ్రీ దివాకర రెడ్డిగారి బాడీగార్డును వారు చంపారని - ఈ రెండు అందులో ఉన్నాయి. కనుక అది మంచి పద్ధతి కాదు. ఇది నిష్పక్షపాతంగా ఉండాలని అంటే తప్పకుండా న్యాయ విచారణ జరిపించాలని తమను కోరుతున్నాను.

 రూల్ 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయము: అనంతపురం జిల్లాలో నిట్టూరు, సజ్జలదిన్నె, తాడిపత్రి మున్నగు గ్రామాలలో స్లాబ్ పాలిషింగ్ యూనిట్లపై, కార్మికులపై దాడుల గురించి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– అధ్యక్షా తాడిపత్రి అనంతపురం జిల్లాలో ఉంది. అక్కడ రాజకీయ కక్ష, విధ్వంసకాండలు జరుగుతున్నాయి ఇది మనం సహించరాని విషయం. ఎందుకంటే – హత్యలు జరిగాయి, తరువాత లూటీలు జరుగుతున్నాయి, దోపిడీలు జరుగుతున్నాయి. అక్కడ రాజ్యం లేదు, పరిపాలన లేదు, మంత్రులు లేరు, పోలీసులు లేరు. మంత్రిగారు అసెంబ్లీలో ఉన్నారు. నేను 2, 3 విషయాలు చెబుతాను. 21–3–1990వ తేదీనాడు అక్కడ ఛైర్మన్ శ్రీ ప్రభాకర రెడ్డి నాయకత్వాన సుమారు 500, 600 మంది నాగిరెడ్డిగారి ఇంటిముందు ఉన్న లారిని తగలబెట్టడం, కొన్ని వస్తువులు దోపిడి చేయడం జరిగింది. సుమారు లక్ష రూపాయలు నష్టం చేసారు. అట్లాగే శ్రీ నాగిరెడ్డిగారికి సంబంధించిన అనుయాయులు శ్రీ చెన్నారెడ్డిగారి స్టోన్ పాలిషింగ్ ఫ్యాక్టరీమీద దాడి చేయడం, మోటార్లు ఎత్తుకొని పోవడం జరిగింది. జీపును తగలబెట్టడం జరిగింది. సుమారు 50 వేల రూపాయల ఆస్తిని నష్టం చేసారు. అదేవిధంగా శ్రీ ప్రతాపరెడ్డి స్టోన్ పాలిషింగ్ ఫ్యాక్టరీమీద దాడి చేసారు, మోటార్లను ఎత్తుకొని పోయారు, తగలబెట్టారు. 3 లక్షల 5 వేల రూపాయల నష్టం చేసారు. తరువాత శ్రీ నాగిరెడ్డి స్టోన్ పాలిషింగ్ ఫ్యాక్టరీపైన దాడి చేశారు. అక్కడ విపరీతంగా నష్టం చేసారు, 4 లక్షల రూపాయల నష్టం చేసారు. ఇంత తీవ్రమైన దాడులు జరిపారు. ఇది ప్రధానంగా రాజకీయ విధ్వంసకాండ. రాజకీయాలతో సంబంధించిన విధ్వంసకాండ. దీనిలో ప్రభుత్వం మౌనం వహించడానికి వీలులేదు – అది ఏ పార్టీ అయినా, ఏ పార్టీకి సంబంధం ఉన్నా. శాంతిభద్రతలను కాపాడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపైన ఉంది. లేకపోతే ఈ ప్రభుత్వం అప్రతిష్టపాలు అవుతుందనేది గమనించవలసిన అవసరం ఉంది. వారు ఎవరైనా ఖచ్చితమైన చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. వారిని అరెస్టు చేయవలసిన అవసరం ఉంది, న్యాయ విచారణ చేయవలసిన అవసరం ఉంది. అది కూడా ఇప్పుడున్న హైకోర్టు న్యాయమూర్తిని నియమించి విచారణ చేయించవలసిన అవసరం ఉంది. దోషులందరినీ వెంటనే అరెస్టు చేయవలసిన అవసరం ఉంది. ఇన్ని లూటీలు, ఇన్ని దారుణమైన హత్యలు జరిగిన తరువాత ఎవో మామూలు కేసులు పెట్టి రిమార్కు చేస్తే వారు విడుదలైనవారు. ఇది పెద్ద కుట్ర. కనుక ఈ రాజకీయ కుట్రలను మనం నిర్మూలించవలసిన అవసరం ఉంది. మనకు రక్షణ కావలసిన అవసరం ఉంది. హోం మినిస్టరుగారు పక్షపాతం లేకుండా, విచక్షణ లేకుండా వెంటనే న్యాయ విచారణకు అంగీకరించవలసిన అవసరం ఉంది. దీనిమీద తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని తమద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట):– అధ్యక్షా, మంత్రిగారు చేయబోయే స్టేట్‌మెంటు మాకు సప్లయి చేసారు. ఆ సప్లయి చేసిన స్టేట్‌మెంటులో మనుషుల పేర్లు ఉన్నాయి. పార్టీల పేర్లు ఉన్నాయి, దాపరికం ఏమి లేదు అందులో జరిగినదంతా గౌరవ సభ్యులు వివరించారు. ఒక బాధకరమైన విషయం ఏమిటంటే – ఎక్కడైనా ఒక జిల్లాలో ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ఆ జిల్లానుంచి వచ్చిన మంత్రి ఉంటే ఆ మంత్రి చాలా

అనంతపురం జిల్లాలో నిట్టూరు, సజ్జలదిన్నె, తాడిపత్రి
మున్నగు గ్రామాలలో శ్లాబ్ పాలిషింగ్ యూనిట్లపై
కార్మికులపై దాడుల గురించి.

విచారిస్తాడు. దానికి బాధ్యత వహిస్తాడు, చక్కదిద్దడానికి ప్రయత్నం చేస్తాడు, కాని ఇక్కడ ఒక మంత్రిగారి కుటుంబానికి సంబంధించినవారు ఈ పని చేసినప్పుడు మంత్రిగారి మీద ఎంత బాధ్యత ఉంటుందో నేను చెప్పవలసిన అవసరం లేదు. ఆ గ్రామంలో శ్రీ జె.సి. దివాకరరెడ్డిగారు, శ్రీ నాగిరెడ్డిగారు -వీరిద్దరు పోటీ చేశారు. దాని వల్ల వీరిద్దరి మధ్య స్పర్థలు వచ్చాయి. వీరిలో ఒకరు తెలుగు దేశం, ఒకరు కాంగ్రెస్ అనేది ఈ స్టేట్‌మెంట్‌లో ఉంది. ఇటువంటి ఉద్రేకతలు ఉన్నప్పుడు పోలీసులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. శ్రీ రాఘవరెడ్డిగారు చెప్పినట్లు వారు ముందు జాగ్రత్తలు తీసుకొని ఇటువంటి సంఘటలను జరగకుండా చూడాలి. దానికి బదులు సంఘటనలు జరగడానికి ఒక గ్రూపును పోలీసులు కావాలని-కాంగ్రెస్ వారికి మద్దతు ఇచ్చినట్లు కనిపిస్తున్నది. దీనిలో నిజానిజాలు తెలియాలంటే, న్యాయం జరగాలని అంటే హౌసు కమిటీ అయినా వేయండి లేకపోతే సిట్టింగు జడ్జితో జుడీషియల్ ఎంక్వయిరీ అయినా చేయించాలని కోరుతున్నాను.

శ్రీ టి. నారాయణరెడ్డి (అనంతపూర్):- అధ్యక్షా, అనంతపురం జిల్లాలో తాడిపత్రి శాసనసభ్యులుగా ఉన్నటువంటి శ్రీ జె.సి. దివాకరరెడ్డిగారు నేడు శాసనసభలో మంత్రిగా ఉన్నారు. ఇంతకుముందు శాసనసభలో ఆయన శాసనసభ్యుడుగా ఉన్నప్పుడు ఆయన అనుచరులు కాని స్నేహితులు కాని కొంతమంది ఆయనను సపోర్టు చేసినప్పుడు అప్పటి ప్రభుత్వం ఆయన అనుచరులపైన, స్నేహితులపైన ఎన్నో దురాగతాలు.......

(తెలుగు దేశం పార్టీ గౌరవసభ్యులనుంచి ఇంటర్‌ప్షన్సు)

Mr. Speaker:- Nothing objectionable is said. Unless point of Order is there, ఇంటరప్షన్సు వద్దు, టైము సేవ్ చేయండి. There is no deviation from the rules. మధ్యలో ఇంటర్‌ప్షన్సు ఎందుకు, మీరు సహనంతో, ఓపికతో వినండి.

శ్రీ డి. నారాయణరెడ్డి:- ఆయనకు ఉన్నటువంటి స్నేహితులు, బంధువులు, అనుచరులు ఆయనపై ఉన్న అభిమానంతో ఎన్నికలలో ఆయనను గెల్పించినందుకు - అప్పుడు ప్రభుత్వంలో ఉన్న - నాయకులుగా ఉన్న వారే కాకుండా ఆ ప్రభుత్వానికి హెల్ప్ చేసేటువంటి తాడిపత్రి నియోజకవర్గంలో ఉన్నటువంటి పోలీసులు గాని అక్కడ ఉన్న తెలుగుదేశం అనుచరులు గాని అప్పుడు దివాకర్‌రెడ్డి అనుయాయులపై ఎన్నో దురాగాతాలు జరిపి, ఆయనపై ఎన్నో కష్టాలు ఏర్పర్చి తప్పుడు కేసులు బనాయించి - నిన్న తాడిపత్రి గ్రామానికి - ఇప్పుడు ఉన్న శాసన సభ్యులు ఆరు మంది ఆ గ్రామానికి వెళ్లి ఎంక్వయిరీ చేసుకోడానికి ఈ రోజు అవకాశం కలిగింది - అయితే ఆ రోజు మాకు ఇట్లా అన్యాయం జరిగిందని చెప్పుకోడానికి వెళితే ప్రభుత్వ ప్రతినిధులతో గాని ప్రభుత్వంలో ఉన్న స్టేషన్సులో గానీ వినే నాథుడు లేడు. ప్రజలు ఏమీ చేయలేక దిక్కు తోచక ఇంటిలోనే అణగి మణగి

పోయి నానా బాధలకు గుర్తై ఇబ్బందుల పాలై ఎవరికి చెప్పకొలేక భీభత్సంగా బ్రతుకుతూ జీవనానికి కష్టంగా ఉండే పరిస్థితి ఆరోజుల్లో ఉండేది......

మిస్టర్ స్పీకర్ :- ఈ ఇన్సిడెంట్ మీద చెప్పండి.

శ్రీ బి. నారాయణరెడ్డి:- ఈ ఇన్సిడెంట్కు కారణాలు చెప్పుతున్నాను. శాసన సభ్యుల్లో ఈ విధంగా ఎంతోమంది నామినేషన్స్ వేసే రోజు 30-10-89వ తేదీన నామినేషన్ వేయడానికి వచ్చినప్పుడు లారీ రాళ్లు తీసుకువచ్చి దివాకర్రెడ్డి అనుయాయుల మీద కాంగ్రెసు అనుయాయులు మీద రాళ్లు వేయడం.......

మిస్టర్ స్పీకర్ :- ఈ సంఘటన మీద ఏమి జరిగింది చెప్పండి.

శ్రీ బి. నారాయణరెడ్డి :- ఆ రోజు రెండు లారీలు సీజ్ చేయడం జరిగింది. హరిజన కౌన్సిలర్ లక్ష్మమ్మ అనే అనంతపురం నుంచి తాడిపత్రి వచ్చేటప్పుడు ముచ్చుకోట దగ్గిర కాల్చి - ఈరోజుకు అక్కడే ఆగి వుంది ఆ వ్యాన్ - ఆమె కొడుకు కాళ్లు చేతులు విరవడం జరిగింది. మెట్టూర్ గ్రామంలో ఐ.డి.సి. వారు వేసిన బోర్ పూడ్చివేసి చెట్ల సరికి ఆ చెట్లకు నీరు లేని పరిస్థితి ఏర్పడింది. తాడిపత్రి రామిరెడ్డి అనే దివాకర్రెడ్డి అనుచరుణ్ణి పుట్లూరు గ్రామంలో హత్య చేయడం జరిగింది. ప్రభాకర్రెడ్డిగారు దివాకర్రెడ్డిగారి తమ్ముడు నామినేషన్ వేసే రోజున బాంబులు వేసి హత్య చేసే ప్రయత్నం జరిగింది. ఇట్లాంటి సంఘటనలు ఎన్నో జరిగి తాడిపత్రి నియోజకవర్గ ప్రజలు పై దాడి వల్ల అందరు కలిసి అవకాశం కోసం ఎదురు చూసేప్పటి పరిస్థితిలో ప్రభాకర్రెడ్డి, దివాకర్రెడ్డి చేశారు అనే నేరారోపణ కొందరు శాసన సభ్యులు చేస్తున్నారు. ఇంతకు ముందు అయిదేళ్ల టరమ్లో జరగినటువంటి కేసులు దానిలో ఉన్న రికార్డు అయిన కేసులు ఇక్కడ ఉన్నాయి. వారు అందరు కలిసి నాగిరెడ్డి పైన చేశారు అనడానికి వారి పాలిష్ బండలు పగలకొట్టారు అని చెప్పడానికి - అవి చేసింది దివాకరరెడ్డి కాదని ప్రభాకర్రెడ్డి కాదని నేను ఘంటాపథంగా చెపుతున్నాను.

---(ఇంటరప్షన్స్)---

Mr. Speaker:- No interruptions please.

Shri Mohd. Amanullah Khan:- One clarification Sir.

Mr. Speaker:- Yes, after the reply please.

శ్రీ టి. నారాయణరెడ్డి :- మనుగూరులో దివాకర్రెడ్డి అప్పుడు ఉన్న ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారిని క్వశ్చన్ వేసినందువల్ల ఆయనపైన నాగిరెడ్డిగారు

నేరారోపణ చేసి, దివాకర్‌రెడ్డి పైన నాగిరెడ్డిని పురిగొల్పి దివాకర్‌రెడ్డిని హత్య చేసే ప్రయత్నం చేశాడు అని చెప్పినప్పుడు – దివాకర్‌రెడ్డి అనుయాయులు మాత్రమే ఏమీ చేయలేకుండా ఉన్న పరిస్థితిలో దివాకర్‌రెడ్డిని ఏమీ చేయలేకపోయాడు. అయితే ఇప్పుడు దివాకర్‌రెడ్డిగాని దివాకర్‌రెడ్డి అనుయాయులు గాని వేరే కాకుండా ఎవరైనా గాని ఇటువంటి దురాగతాలు జరిపితే మేము గాని ఎవరు కూడా సమర్థించే ప్రశ్న లేదు. మేము తాడిపత్రి వెళ్లడం జరిగింది – ఫలానా వారు చేశారని ఎవరూ చెప్పడం జరగలేదు. ఆయనకు ఉన్న విరోధులు మెట్టూరు గ్రామంలో బాధపడ్డ వారు ఏమాన్న చేసి ఉండవచ్చు అని చెప్పారు అడిగినప్పుడు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :– అధ్యక్షా, ఇది నిజంగా ఆ ప్రాంతంలో నెలకొన్న పరిస్థితి ఎంతో దురదృష్టకరమైన పరిణామం దానికి మనమందరం బాధపడక తప్పదు. నా బాధ కూడా వ్యక్తం చేస్తున్నాను నిజంగా ఇది దురదృష్టకరమైన విషయం. నేను ఇచ్చిన వివరాలు సభ ముందు ఉంచాను– దాని మూలంగా ప్రభుత్వ చిత్తశుద్ధి అర్థం అవుతుంది. We are not interested in shielding or protecting any-body Sir. వాస్తవాలను వాస్తవంగా పెట్టాను తప్ప ఏదీ మభ్య పెట్టడానికి ప్రయత్నం జరగలేదని గౌరవ సభ్యులు అందరి దృష్టికి తెస్తున్నాను. పోలీసులు కూడా నిష్పాక్షికంగానే వ్యవహరిస్తున్నారు. పోలీసులు అప్పుడు మేము ప్రభుత్వంలోకి రాకముందు ఎవరైతే ఉన్నారో వారే ఇప్పటికీ ఉన్నారు – ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఇది అయ్యాక ట్రాన్స్‌ఫర్ ఆయ్యాడు, మిగతా ఎవరిని షిఫ్ట్ చేయలేదు, అదే పద్ధతిలో ఉంది తప్ప మేము ఏ మార్పు చేయలేదు. నేను ఇచ్చిన వివరాలు గౌరవ సభ్యులకు మనవి చేస్తాను.

(1) తాడిపత్రి పట్టణంలో ముఠాతగాదా ఏర్పడింది. దరిమిలా ఇది రాజకీయకక్షలకు దారితీసింది. సింగిల్‌విండో ఎన్నికలు, మండల ఎన్నికలలో తను బలం పెంచుకోవడానికి ప్రయత్నించడంలో ఇరువర్గాల మధ్య వైషమ్యాలు విపరీతంగా పెరిగిపోయాయి. తాడిపత్రి ఒక వ్యాపారకేంద్రంగా కూడా ఉంటున్నది. అక్కడ అనేక కాటన్ జిన్నింగ్ ఫ్యాక్టరీలు, ఆయల్ మిల్లులు, రైస్ మిల్లులు ఉన్నాయి.

(2) 1989, శాసనసభ ఎన్నికలలో శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి, శ్రీ పేరం నాగిరెడ్డిల మధ్య పోటీ జరగగా, తాడిపత్రి శాసనసభ నియోజకవర్గం నుండి శ్రీ జె.సి. దివాకరరెడ్డి ఎన్నికైనట్లు ప్రకటించారు.

(3) శ్రీ పేరం నాగిరెడ్డి తాడిపత్రిలోని లారీ యజమానుల సంఘానికి, స్టోన్ పాలిషింగ్ ఇండస్ట్రీకి అధ్యక్షులుగా ఉన్నారు. ఆయన తాడిపత్రిలో స్థిరనివాసం ఏర్పరచుకొని గాజుల కిష్టప్ప వీధిలో ఉంటున్నారు. ఆయనకు శ్రీనివాసపురంలో స్టోన్ స్లాబ్ పాలిషింగ్ పరిశ్రమ ఉంది. నెల్లూరులోని ఆయన అనుచరులు కొంతమంది తాడిపత్రికివచ్చి అతని పాలిషింగ్ పరిశ్రమలో కూలీలుగా పనిచేస్తున్నారు.

(4) 1989 మధ్యకాలం నుండి ఈ ఇరువర్గాల మధ్య జరిగిన కొట్లాటకు, విపరీతంగా పెరిగిపోయిన రాజకీయ వైషమ్యాలే కారణం అని సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ ఇరువార్గాలు ఒకరిపై ఒకరు అనేక కేసులను పెట్టుకున్నారు. రామలింగయ్యపల్లి, యెల్లూట్ల, జంగం రెడ్డిపల్లి గ్రామాలలోని ముఠాదారులపై సెక్యూరిటీ ప్రొసీడింగులను ప్రారంభించడమయింది. ........

(ఇంటరప్షన్సు) —

శ్రీ కె. విద్యాధర్‌రావు :- ఆ గ్రామాలు ఏ నియోజకవర్గంలోనివో చెప్పమనండి.

Mr. Speaker:- No Interruptions please.

Shri D.K. Samarasimha Reddy:- Sir, I owe an answer to the entire House. I will come to you, later on. I will complete.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారిని పూర్తిగా చెప్పనివ్వండి ....

శ్రీ కె. విద్యాధర్‌రావు:- వారు చెప్పిన రెండు గ్రామాలు ఏ మండలానికి ఏ నియోజకవర్గానికి చెందినవి చెప్పమనండి.

Shri D.K. Samarasimha Reddy:- sir, I agree with the Hon'ble Member. The villages which I have mentioned, they do not belong to Tadipatri Constituency. I have got the courage to answer it. ఒక విషయం మనవి చేస్తున్నాను - అవి పాత తాడిపత్రి తాలూకాలో ఉన్న గ్రామాలు the effects of these have been there in the villages. పుట్లూరు మండలంలో వస్తాయి అవి -

(5) ఎన్నికలైన వెంటనే పుట్లూరు గ్రామంలో శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి ప్రయివేటు బాడీగార్డు అయిన పి. రామిరెడ్డిపై పేరం నాగిరెడ్డి అనుచరులు 29-12-1989న దాడి జరిపి, ఆయనను హత్య చేశారు. ఇది నేరం నెం. 74/89గా నమోదు అయింది. మళ్లీ 4-3-1990 తేదీన శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి ముఖ్య అనుచరుడు అయిన పి.ప్రసాదనాయుడు అనే వ్యక్తిని హత్య చేయడానికి పేరం నాగిరెడ్డి మరో ప్రయత్నం చేశాడు. దీనిపై కూడా కేసులు నమోదు అయ్యాయి.

(6) 21-3-90 తేదీన, కాంగ్రెస్ కార్యకర్తలు మారణాయుధాలతో గుమిగూడి పేరం నాగిరెడ్డి ఇంటికివెళ్లి అప్రక్కసందులో నిలిపి ఉంచిన ఆయనలారీకి నిప్పంటించినట్లు రిపోర్టు యివ్వడం జరిగింది. అటు పిమ్మట నిందితులు డి. చిన్న చెన్నారెడ్డికి చెందిన స్టోన్ పాలిషింగ్ ఇండస్ట్రీకి వెళ్లి ఎలక్ట్రిక్ మోటార్లను పాక్షికంగా నష్టపరచి ఆ ప్రక్కనే ఉన్న గుడిసెకు నిప్పు అంటించారు. గుడిసెలో ఉంచిన ఫాలిష్డ్ గ్రెనేట్ రాళ్లు కూడా

దెబ్బతిన్నాయి. ఆ ఫ్యాక్టరీ ఆవరణలో నిద్రపోతున్న కార్మికులు ఈ నేరాన్ని చూసి భయపడి ఆ ప్రదేశం నుండి పారిపోయారు. అటు పిమ్మట నిందితులు సజ్జల దిన్నె గ్రామానికి వెళ్లి స్టోన్ పాలిషింగ్ ఫ్యాక్టరీలోనికి అక్రమంగా ప్రవేశించి ఎలక్ట్రిక్ మోటార్లు, ఆరు ట్యూబులైట్లు, ఐదు స్టార్టర్లు, స్టోన్‌లకు పాక్షికంగా నష్టం కల్గించినట్లు రిపోర్టు యివ్వడం జరిగింది. వారు పూరి గుడిసెకు కూడా నిప్పంటించినట్లు రిపోర్టు యివ్వడం జరిగింది. అనేకమంది నిందితులు ఇ. ప్రతాపరెడ్డి స్టోన్ పాలిషింగ్ ఫ్యాక్టరీకి వెళ్లి ఎలక్ట్రిక్ మోటార్లను పాక్షికంగా నష్టపరచారు. సజ్జల దిన్నె శివార్లలో ఉన్న చెవ్వా ఈశ్వరమ్మ ఇంటికి నిప్పంటించారు. ఫలితంగా ఆ ఇంటి పై కప్పు, ఇంటిలోని వస్తువులు పూర్తిగా కాలిపోయినట్లుగా రిపోర్టు యివ్వడం జరిగింది.

(7) ఈ సంఘటన గురించి తెలియగానే తాడిపత్రి పోలీస్ ఇన్స్పెక్టరు, తాడిపత్రి టౌను/తాలుకా పోలీసు స్టేషన్ల సబ్ ఇన్స్పెక్టరు సంఘటన జరిగిన ప్రదేశానికి హుటాహుటిన వెళ్లారు. తదుపరి సంఘటనలు జరుగకుండా వివిధ ప్రాంతాలలో పోలీస్ పికెట్లను ఏర్పాటు చేశారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలలోను, శివార్లలోను నిందితుల కోసం గాలించడం జరగుతున్నది.

(8) రాజకీయ కక్షలు, వ్యాపారంలో స్వలాభా పేక్షలు ఈ నిందితులు నేరాలకు పాల్పడడానికి దోహదకారి అయ్యాయని దర్యాప్తులో వెల్లడి అవుతున్నది.

(9) అనంతపురం పోలీస్ సూపరింటెండెంటు కూడ అదే రోజున అంటే 21-3-90 తేదీన సంఘటన జరిగిన ప్రదేశాన్ని సందర్శించారు. తాడిపత్రి తాలూకా పోలీస్ స్టేషనులో నేరం నె. 13, 14, 15/90గా క్రిమినలు కేసులు రిజిష్టరు అయ్యాయి. దర్యాప్తు చేపట్టడం జరిగింది. సెక్షన్ 144ను అమలు పరిచి, తదుపరి సంఘటనలు జరుగకుండా నివారించారు. ఇప్పటివరకు 16 మందిని అరెస్టుచేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపడం జరిగింది. జుడీషియల్ కస్టడీకి పంపగా కొందరు బెయిలు మీద రావడం జరిగింది. మిగిలిన నిందితులను అరెస్టు చేయడానికి చర్యలు కొనసాగుతున్నాయి. ఆస్తులను దోచుకోవడం, వ్యక్తులు మరణించడం లేదా గాయపడడం వంటి సంఘటనలు ఏవీ జరుగలేదు. ఈ ప్రదేశంలో తదుపది సంఘటనలు జరుగకుండా పోలీస్ పికెట్, పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. పరిస్థితి అదుపులో ఉంది. పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తూ ఉన్నారు.

(ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

అంతేకాక యీ మధ్యనే మొన్న ప్రతిపక్షానికి, మిత్రపక్షానికి చెందిన కొందరు నాయకులు యీ తాడిపత్రి పట్టణాన్ని సందర్శించినారు. అక్కడ పోలీసు స్టేషన్‌కు పోయిన పిదప ఆ పరిస్థితులలో వారు ప్రవర్తించే తీరులో ప్రవర్తించారు. నేను యెవరినీ తప్పు పట్టడం లేదు. కాని ఒక విషయం వారికి మనవిచేస్తున్నాను. ఏమిటంటే పరిస్థితిని బట్టి మనందరం కలిసి దానిని చక్కదిద్దడానికి శాంతిభద్రతలు కాపాడడానికి సమిష్టిగా కృషి చేద్దాము.

ప్రభుత్వం నుంచి యెటువంటి పక్షపాత దృష్టితో మాడకుండా దాని విషయంలో కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని, నిందితులను అరెస్టు చేయడంలో వారు వీరు అని మేము యెప్పుడూ చూడలేదని, ఆఖరికి దివాకరరెడ్డిగారి సోదరుడు పేరు ఫిర్యాదులో వచ్చింది అంటే వారిని కూడా అరెస్టు చేసి రిమాండుకు పంపించడం జరిగిందని యీ సందర్భంగా మా ప్రభుత్వం నుంచి సగర్వంగా చెబుతున్నాను· We are not sparing any efforts to arrest the culprits and we will not spare. We donot mind to keep anybody inside if they are found guilty. We will maintain law and order firmly. అని యీ సందర్భంగా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకు వస్తున్నాను· అందువల్ల గౌరవ సభ్యులకు మనవిచేసేదేమిటంటే Let us not create such a situation to add fuel to the fire. Let us see that peace is maintained. That is my earnest appeal to all the Hon'ble Members.

(Interruptions)

Mr. Deputy Speaker:- One from each party.

శ్రీ కె· విద్యాధరరావు:- ప్రిసిడెంట్స్ తీసుకుని చూడండి· Every signatory should get an opportunity.

Mr. Deputy Speaker:- There is no such precedent to allow all the Members. Each party may have one.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, వెలమకూర్ గ్రామస్థులు అయినటువంటి రంగారెడ్డిని యీ సందర్భంగా యింతకు ముందు హత్య చేసిన విషయం వాస్తవమేనా? అదేవిధంగా తాడిపత్రి పట్టణంలో అలూరు గ్రామస్థులయిన అలూరు వాసుదేవ రావుని మర్డర్ చేసిన విషయం వాస్తవమేనా?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- గౌరవ సభ్యులకు మనవిచేసేది ఒకటే· అదేమిటంటే There is pre-election scenario and post election scenario అని రెండు ఉన్నాయి· ప్రి ఎలక్షన్ సేనరీయోలో యెక్కడెక్కడివో డేటు చెప్పాలంటే కొస్త యిబ్బందికరంగా ఉంటుంది· పోస్టు ఎలక్షన్ సేనరీయో లోపల జరిగినటువంటివి యేమైనా ఉంటే చెబుతాను· In the pre-election scenario, there have been cases and counter-cases on both sides. That is why, I earnestly appeal to all of you to kindly co-operate with us to maintain law and order.

అనంతపురం జిల్లాలో నిట్టూరు, సజ్జలదిన్నె, తాడిపత్రి
మున్నగు గ్రామాలలో శ్లాబ్ పాలిషింగ్ యూనిట్లపై
కార్మికులపై దాడుల గురించి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మేము కోరేది, మంత్రిగారు అడిగింది సబబుగా ఉంది. కాని మంత్రిగారు, పోలీసు స్టేషన్‌కు వెళ్ళి వేరే విధంగా ప్రవర్తించడం జరిగిందని అన్నారు. అది వాస్తవం కాదు. మేము కూడా అక్కడ లా అండ్ ఆర్డరు మెయిన్‌టైన్ చేయడం కోసం, ప్రశాంత వాతావరణం నెలకొల్పడం కోసం కృషి చేస్తాము, అని చెప్పడం జరిగింది. కాని పరిస్థితులు ఆ విధంగా లేదు. అందువల్ల యింతకు ముందు 5 మర్డర్స్ జరిగినాయి. ఆ పేర్లు కూడా ఉన్నాయి. అదేవిధంగా కొన్ని గ్రామాలలో లూటీ జరిగింది. గ్రామాలలో యిళ్ళు స్మాష్ చేయడం జరిగింది. కొన్ని గ్రామాలలో వారి పొలాల్లో ఉడ్పులు వేసుకునే పరిస్థితి లేదు. అదేవిధంగా నాగిరెడ్డి కొడుకుని పోలీసులే కిడ్‌నేప్ చేసిన ఉదంతం ఉంది. 10 రోజులు తర్వాత ఆయన ఎక్కడ ఉన్నాడో తెలియకపోతే కలక్టరు యిన్ఫర్మేషను యిస్తే ఆయన అతనిని తెప్పించిన సంఘటన ఉంది. అదేవిధంగా ఇద్దరు ఎస్.ఐ.లు ఒక డి.ఎస్.పి. వీరు అందరూ కొల్యూడ్ అయి అది చేయడం జరిగింది. యిల్లీగల్ డెటెన్షన్స్ కొన్ని వందలమందిని పోలీసు స్టేషన్‌లో పెడితే మేము పోలీసు స్టేషన్‌కు వెడుతున్నామని, ఆ రోజున వారిని వదిలిపెట్టినారు. అదేవిధంగా యింకా కొన్ని గ్రామాలలో పరిస్థితి చాలా అన్యాయంగా ఉంది. లా అండ్ ఆర్డరు లేదు. అక్కడ టెన్షన్ యెట్లా ఉంది అంటే, మేము పోలీసు స్టేషన్‌కు వెడితే 5 నిముషములలో 5,000 మంది గుమిగూడితే వారిని శాంత పరచడానికి కష్టతరమైన పరిస్థితి ఉంది. మీరు న్యాయంగా ఆ యిద్దరు ఎస్.ఐలను సస్పెండు చేయడం లేక మార్చడం, డి.ఎస్.పి. ని మార్చడం ఫేయిర్ ఆఫీసరును వేసి అక్కడ లా అండ్ ఆర్డరును మెయిన్‌టైన్ చేయడం జరగాలి. నాగిరెడ్డిగారిని ప్రొటెక్షన్ యివ్వలేదని మంత్రిగారే ఒప్పుకున్నారు, అవతల వర్గానికి చాలామందికి ప్రొటెక్షన్ యిచ్చినారు, దివాకరరెడ్డిగారి మనుష్యులకు ప్రొటెక్షన్ యిచ్చినారు, అదేవిధంగా యీ వర్గం వారికి యివ్వాలి. నెల్లూరులో ముఖ్యమంత్రిగారే ఆనాడు చెప్పినారు. అదనంగా వెంటనే గన్‌మెన్‌ను యిస్తాను, ఫుల్ ప్రొటెక్షన్ యిస్తాను అని అంటే పోలీసులు యివ్వలేదు. ఆ విషయం ఎస్.పి. ని అడిగితే ఫుల్ చార్జ్ చేయాలంటే ఒక వ్యక్తి మిడిల్‌మేన్, వ్యవసాయం చేస్తున్న వ్యక్తి యే విధంగా పే చేస్తారు? ఇవన్నీ వాస్తవాలు బయటకు రావాలి. రాబోయే రోజులలో లా అండ్ ఆర్డరు మెయిన్‌టైన్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది, మా మీద ఉంది. మేము కూడా సహకరిస్తాము. ఇటువంటి వాతావరణం కల్పించాలంటే మంత్రిగారు ఒక సిట్టింగ్ జడ్జిని నియమించి జుడీషియరీ ఎంక్వయిరీ చేయించమనండి. ఆ విధంగా అయితే యెప్పటికప్పుడు వాస్తవ పరిస్థితులు మీ దృష్టికి తీసుకుని వస్తాము. ఒకవేళ మంత్రిగారు దీనికి వెనకుపోతే రాబోయే రోజులలో వచ్చే తీవ్ర పరిణామాలకు మీరే బాధ్యత వహించవలసి ఉంటుంది. ప్రశాంత వాతావరణం కల్పించడానికి జుడీషియరీ ఎంక్వయిరీ చేయించండి. మీవాళ్ళు చెప్పారు యిప్పుడు. అది వాస్తవం. ఒకప్పుడు మీరు చేశారు కాబట్టి యిప్పుడు మాకు అధికారము వచ్చింది కాబట్టి తిరిగి మేము చేస్తామని చెప్పడం జరిగింది. అది మంచిది కాదు. అది ఎండ్ కాదు. దయచేసి మంత్రిగారు ఆలోచించవలసిందిగాను, జుడిషియరీ ఎంక్వైరీ చేయవలసిందిగాను కోరుతున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:- తమరికి ఒక మనవి. సభ్యులు చెప్పని దానిని చెప్పినట్లుగా చెప్పి వాటిని రికార్డులోకి పోవడం అనేది ఎంతవరకు .....

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- వారు చెప్పారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- మీరు అట్లాగు చేశారు కాబట్టి, మేము యిట్లాగు చేస్తామని సభ్యులు చెప్పారా?

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- మీ సభ్యులు చెప్పారు.

Sri D.K. Samarasimha Reddy:- He never said it. That is not a good practice. It should not go into the records.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- ప్రజలు రెచ్చిపోయి యివన్నీ చేశారని చెప్పారు. మీరు రికార్డ్సు చూడండి. మీరు యిచ్చిన సమాధానంలోనే కాంగ్రెసు వారు అని చెప్పారు. మీ నారాయణరెడ్డిగారు చెప్పారు. రికార్డ్సు కావాలంటే వెరిఫై చేయండి.

Sri D.K. Samarasimha Reddy:- I thought he is susceptible to reasoning.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లా అండ్ ఆర్డరు విషయంలో - శాంతిభద్రతలు చక్కగా ఉండాలనే చేసే ప్రయత్నంలో మనమే ఈ విధంగా స్పీచెస్ యిస్తూ ఉంటే - ప్రొవోక్ చేసినట్లుగా అవుతుంది.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. న్యాయంగా ముందుకు రండి. మమ్మల్ని అనవలసిన పని లేదు. ఈ ఇష్యూను క్లోజ్ చేద్దాము.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- గౌరవ సభ్యులు చాలా విషయాలు చెప్పారు. నాగిరెడ్డిగారికి సంబంధించిన విషయంలో స్టెన్ గన్‌తో అయనకు సెక్యూరిటీ యిచ్చారు. అది యిప్పటికి కంటిన్యూ అవుతున్నది Added to that యింటి దగ్గర ఒక గార్డును ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- పేమెంట్ బేసిస్ మీద అని చెప్పారు చెకప్ చేసి చెప్పండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేను చెక్ అప్ చేసి చెబుతున్నాను.

Sri K. Vidyadhara Rao:- He is misleading the House.

Sri D.K. Samarasimha Reddy:- I am not saying it for the first time today. Even on the other day, when I made a statement on the floor of the House, I made it categorically clear to everybody that we have given a guard to his House.

(Interruptions)

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- ప్రశాంత వాతవరణం నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో అది దృష్టిలో పెట్టుకుని మాట్లాడుతున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- నేను పోయి చూశాను. యస్.పి. గారితో చెప్పాను. బాడీగార్డును పెట్టమని చెప్పాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నాయుడుగారు మంత్రిగారిని చెప్పనివ్వండి - తనుకి తెలిసిన ఫ్యాక్ట్సు తమరు చెప్పండి - కాని మంత్రిగారిని ముందుగా చెప్పనివ్వండి. గవర్న మెంటు ఇన్ఫర్మేషను చెప్పనివ్వండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేను స్టేటుమెంటు చెక్ అప్ చేసుకుని సమాధానం చెబుతున్నాను. నేను ఊరికినే చప్పడం లేదు. నూటికి నూరు పాళ్ళ వాస్తవం. ఈ రోజుకు ఆయన యింటిదగ్గర గార్డు ఏర్పాటు చేయడం జరిగింది. ఆయనకు స్టెన్ గన్ కంటిన్యూ అవుతున్నది. దీనితో పాటుగా వారు పోలీసు వారి గురించి చెప్పారు.

(ఇంటరప్షన్స్)

మేము పోలీసు వారిని మీ ప్రభుత్వము ఉన్నప్పుడు ఎవరు అయితే ఉన్నారో వారిని ఉంచాము. ఎవరిని మార్చలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- యస్.పి. ని మార్చారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- యస్.పి. కూడా ఆయనే ఉన్నారు.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- అది వాస్తవం కాదు..

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- నాయుడుగారూ మంత్రిగారిని చెప్పనివ్వండి. వారిని స్టేటుమెంటు ప్రొసీడు కానివ్వండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- అవి వాస్తవాలు కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మంత్రిగారు గవర్నమెంటు తరఫున రికార్డ్సు చూసి చెబుతున్నారు. మీరు చెప్పినది వాస్తవం; వారు చెప్పినది వాస్తవం కాదు అంటే ఎట్లాగు? If it is not true, you have got other remedies to proceed.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- మంత్రిగారు యస్.పి.ని మార్చలేదు అని చెప్పారు.

Sri D.K. Samarasimha Reddy:- Let me complete. You are not hearing me. My statement may be a qualified statement. He must here me completely and then say without hearing me completely, how can he say?

Sri K. Vidyadhara Rao:- If it is correct, I am prepared to apologize. If it is not correct, is he prepared to apologize? యస్.పి. ని మార్చలేదు అని చెప్పి ఉంటే .... Is he prepared to stand the question of privilege?

Mr. Deputy Speaker:- He has not completed his statement.

శ్రీ కె. విద్యాధరరావు:- తమరు ఆ కుర్చీలో కూర్చున్నంతవరకూ మా రెస్క్యూకు రావాలి. యస్.పి. ని ట్రాన్సుఫరు చేయలేదు అన్నారు, టేప్ వెరిఫై చేయండి.

Sri D.K. Samarasimha Reddy:- The whole statement should be read, but not in a disjointed manner. Let him read the whole statement and say whether I am stating facts or not. నేను మొదటనే మనవి చేశాను. ఎన్నికలు అయిపోయిన తరువాత మా ప్రభుత్వం వచ్చిన తరువాత మీరు యిదివరలో ఏర్పాటు చేసిన పోలీసు యంత్రాంగాన్ని అట్లాగే అక్కడనే ఉంచాము మేము మార్చలేదు. ఈ నెల 10వ తేదీన మార్పులు చేయడం జరిగింది. అదివరకే దివాకర్‌రెడ్డిగారికి సంబంధించిన బాడీ గార్డును ఖూనీ చేయడం జరిగింది. ఆయనకు సంబంధించిన ముఖ్యమైన వ్యక్తులు మీద ఎటెంప్టు టు మర్డరు చేయడం జరిగింది. ఎన్నో క్రైమ్స్ పెరిగినవి. వీటన్నింటికి ఓపికతో చూసినాము. మేము ఏమీ చేయలేదు. When the situation was slipping out of control, we wanted to have a firm control on the law and order. ఈ సిట్యుయేషను వచ్చినప్పుడు కొంత షేక్ చేయవలసిన అవసరం వచ్చింది. అది కూడా ఈ నెల 10 లోపల జరుగలేదు. ఆ జిల్లాలో అంతకు ముందు చేయాలంటే చేయవచ్చు, చేయలేదు. ఆ పని చేయలేదు.

అనంతపురం జిల్లాలో నిట్టూరు, సజ్జలదిన్నె, తాడిపత్రి
మున్నగు గ్రామాలలో శ్లాబ్ పాలిషింగ్ యూనిట్లపై,
కార్మికులపై దాడుల గురించి.

మేము అధికారములోనికి వచ్చాము. కాని ఆ పని చేయలేదు. క్రైమ్స్ పెరిగినవని చెప్పారు. ప్రీ ఎలక్షను సినేరియోలో 50 మర్డర్సు వరకు జరిగినవి. We are not interested in it. పోస్టు ఎలక్షను సినేరియోలో జరిగిన మర్డర్సు విషయంలో ఎవరు దెబ్బ తిన్నారో చూస్తే – దివాకరరెడ్డిగారికి సంబంధించిన వాళ్ళు చచ్చారు, దెబ్బ తిన్నారు, వారి మీద హత్యా ప్రయత్నాలు జరిగినవి. వీరు పోయి వారిని ఏమీ చంపలేదే, వీరి మీద ఏమీ వారు హత్య ప్రయత్నం చేయలేదే, దివాకరరెడ్డిగారికి సంబంధించిన మనుష్యులకు గాయం తగిలింది. అన్ఫ లూటీ జరిగింది. దురదృష్టకరమైన విషయం. I am not trying to support this incident. What I would like to state is that the victims have been more on the side of Mr. Divakar Reddy. Actually, he has been the victim. Still, they have acted with great restraint. అక్కడ ఆ పరిస్థితులు ఉన్నప్పుడు గౌరవసభ్యులు యిటు నుంచి మాట్లాడినప్పుడు నిట్టూరు, సజ్జలదిన్నె గ్రామాలలో విక్టిమ్స్ ఎవరు అయితే ఉన్నారో – There was a limit అనే భావము ధ్వనించేటట్లు మాట్లాడినారు. మీరే చేసినట్లుగా ఒప్పుకున్నారని చెప్పారు యిందాక.

శ్రీ మహ్మద్ రజబ్అలి:– క్రమం తప్పుతూంది. ఈ పార్టీ వారు ఆ పార్టీ 50 మర్డర్సు చేసినారని. వారు ఏమో భౌతిక మర్డర్సు జరిగినాయని – యిటువంటి అన్సరు కాదు కావలసింది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– రజబఅలీగారూ, "యిందుకు నాకు బాధగానే ఉంది. నా స్టేటుమెంటును చదవనివ్వండి. దానిలో ఎంతో క్లియరుగా – టెన్షను పెరగకుండా ఉండే పద్ధతిలో – డ్యూట్ అయ్యేలాగున – మేము అరెస్టు చేయడంలో వారు వీరు అని కేర్ చేయలేదు. ఫర్మ్‌గా లా అండ్ ఆర్డరు మెయిన్‌టెయిన్ చేయమని ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వడం జరిగింది. వారు విజిట్ చేసినప్పుడు వారితో పోలీసు అధికారులు వివరంగా చెప్పడం జరిగింది. యీ పరిస్థితిలో ఉత్తర్వులు యివ్వడం జరిగింది. సభ్యులందరికి హామీ యిస్తున్నాను. No effort will be spared to maintain law and order.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మంత్రిగారి స్టేట్‌మెంట్ చూసిన తరువాత, బ్యాలెన్సింగ్‌గా జవాబు ఇస్తున్నారని నేను భావించాను. తరువాత గౌరవ సభ్యులు నారాయణరెడ్డిగారు కేసును వాదించారు. ఒకసారి దివాకరరెడ్డిగారికి ఏమయినా ఇబ్బందిగా వుంటుందేమో? నేను నిష్పక్షపాతంగా చెప్పదలచుకొన్నాను. గన్‌న్యూసెన్‌ని ఇచ్చామని అన్నారు. పేమెంట్ మీద ఇచ్చారా అని అడుగుతున్నాను? లేక పేమెంట్ లేకుండా ఇచ్చారా? ఇప్పుడు 10వ తేదీన ఎస్.పి.సి.బదిలీ చేశామని అన్నారు. నాకు అనిపిస్తున్నది – మొన్నటిదాకా మీ స్టేట్‌మెంట్‌లో ఆగామని అన్నారు. ఇప్పుడు 10వ తేదీన ఎస్.పి.ని మార్చి, ఈ క్రతువును నడపడానికి చేశారా అండీ? మీకు ఏమీ ఆపాదించడానికి కాదు. If you are really sincere,

let us have a judicial enquiry. బోత్ స్పైడ్స్ వున్నాయని అంటున్నారు. Let us have judicial enquiry. Let us be impartial. దివాకరరెడ్డి గారి ప్రాణానికి ముప్పు ఏర్పడినా, నాగిరెడ్డిగారి ప్రాణానికి ముప్పు ఏర్పడినా, నా ప్రాణానికి ముప్పు ఏర్పడినా మనము రక్షించుకోవలసిన అవసరముంది. బోత్ స్పైడ్స్ కంట్రోల్డ్‌గా వుండాలి. లెటజ్ ఇంపార్షియల్. ఇందులో ఏమీ అనుమానించకుండా, గతంలో జరిగిన వాటికి, ఇప్పుడు జరిగిన వాటికి సంబంధించి న్యాయ విచారణకు ఆదేశిస్తారా? ఆదేశిస్తే చాలా విషయాలు ఇంకా బయటకు వస్తాయి. ఇటు వైపు తప్పులుంటే బయటపడతాయి. Are you prepared for judicial enquiry. దానితోపాటు గార్డ్ ఆన్ పేమెంట్ అనే దాని విషయంలో వెరిఫయి చేయించమని కోరుతున్నాను.

Sri D.K. Samarasimha Reddy:- No doubt, tempers are running high there. ఆ పరిస్థితిలో కూల్‌డవున్ చేయడానికి ప్రయత్నం చేశామని మొదటనే మనవి చేశాను. వారు గార్డును ఇచ్చింది పేమెంట్ మీదనా కాదా అని అడిగారు. ఏ టరమ్స్ కండిషన్స్ మీద ఇదివరకు ఇవ్వడం జరిగిందో అదే టరమ్స్ మీద కంటిన్యూ అవుతుంది తప్ప The gunman was provided to him.

(ఇంటరప్షన్స్)

నో, నో, అన్యాయం కాదు. వారికి పోయిన ప్రభుత్వము వారు గన్‌మ్యాన్ ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వము ఏ కండిషన్స్‌మీద ఇచ్చిందో అదే టరమ్స్ మీద మేము కంటిన్యూ చేస్తున్నాము. మేమేదీ మార్పు చేయలేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అవసరమయినప్పుడు మీరు మార్చారా? ఇంత అన్యాయం ఏమిటి? పేమెంట్ లేకుండా ఇవ్వరా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- That is not the question. The point is very simple. పేమెంట్ తీసివేస్తే ఇన్సిడెండ్స్ తగ్గుతాయా?

శ్రీ పి. నాగేశ్వరరావు:- తగ్గుతాయని నేను అనడం లేదు. ఒకవేళ అవసరం వస్తే రూల్సును మార్చారా? గత ప్రభుత్వము ఏ పరిస్థితిలో వుంటే అదే పరిస్థితిలో వుంచుతారా? మీరు చెప్పేది మమ్ముల్ని కూడా శాటిస్‌ఫయి చేయాలి వారినే కాదు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:- అతను ఇండస్ట్రియలిస్టు. బాగా డబ్బు వున్నవాడు. ఆయనొక గన్‌మ్యాన్‌ని తీసుకొన్నారు. అప్పటి ప్రభుత్వము కొన్ని టరమ్స్ ఎండ్ కండిషన్స్‌ని పెట్టి గన్‌మ్యాన్‌ని ఇచ్చింది. ఆయన ఆర్థిక పరిస్థితి If he is such a poor man ...

శ్రీ పి. నాగేశ్వరరావు:- డబ్బున్న వారందరకూ ఆన్ పేమెంట్ గన్‌మాన్ ఇస్తే. Are you going to provide gunman to poor? There are monied people. They are getting gunmen. కొందరికి ఇచ్చి, కొందరికి ఇవ్వకపోవడం ఈ డిస్క్రిమినేషన్ వద్దని అంటున్నాను. డిస్క్రిమినేషన్ లేకుండా చేస్తే, We are ready to accept it.

Sri D.K. Samarasimha Reddy:- No discrimination. Other than Legislators and Parliament Members nobody will be provided with gunman free of cost. అనేది ఒక నిర్ణయం పెట్టుకొన్నాము. నాగిరెడ్డిగారు వారు 'ఆర్థిక పరిస్థితి నాకు బాగా లేదు. నా పరిస్థితి ఈ విధంగా వుంది. నేను గన్‌మ్యాన్‌కు పేమెంట్ చేయలేదు' అని వారిని అప్లికేషన్ పెట్టుకోమనండి. That is the thing. That is going on. Other then Legislators and Members of Parliament. We will consider it. We will think about it. These are the cases which are registered under the Criminal Procedure Code and investigations are going on. The regular trial has to take place according to the Criminal Procedure Code before the regular court. It is not a case which warrants any judicial enquiry. That is my submission.

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రశాంత వాతావరణం కావాలని మంత్రిగారే చెప్పారు. అనేక హత్యలు జరిగాయి. దివాకరరెడ్డిగారిపైన కూడా హత్యా ప్రయత్నం జరగడం వాస్తవమే అయితే, ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే రుజువు చేసుకోవాలంటే You order for judicial enquiry if this regime is not a Nazi regime and opposed to annihilation of political opponents. గత ప్రభుత్వము హయాములో దివాకరరెడ్డిగారి మీద వారి అనుచరుల మీద దాడులు, హత్యలు జరిగాయని అన్నారు. We agree whatever date you decide. You go in for a judicial enquiry, if you have got the guts. You go in for judicial enquiry if your real intention is maintaining peace and law and order. I do not understand why the Hon'ble Minister is hesitating.

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు).

Mr. Speaker:- The budget is an all important business. This is 304 No. 1. There is another issue under 304. Matter under Rule 74 is there. Reply by the Minister is there.

Conclusion is there. Regarding Tadipatri I am not trying to reduce its importance. Sufficient focus and time are given.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు జడ్జిటు అంటారేమిటి?

Mr. Speaker:- Let others also say. తక్కిన వాళ్ళను కూడా చెప్ప నివ్వండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- నాతోటి సభ్యులు నాగేశ్వరరావుగారు చెప్పారు. మంత్రి గారు వాస్తవాలను అంగీకరించే విషయంలో మేము ధైర్యంగా, బోల్డ్‌గా అంగీకరిస్తామని చెప్పారు. సరే తోటి సభ్యులు వివరణ ఇచ్చినప్పుడు, అధికార పక్షము నుండి వివరణ వచ్చినప్పుడు, ఇవి చూస్తే, గతములో జరిగాయని, ఇప్పుడు జరుగుతున్నాయని ఇది నేను అర్థము చేసుకున్నంతవరకు – అదీ వేరే విషయం. మంత్రిగారి సోదరుడు అయినప్పటికీ, కేసులో పెట్టారు కాబట్టి, మేము అరెస్టు చేసి, రిమాండుకు పంపించామని అన్నారు. వారు పార్టిసిపేట్ చేశారా లేకపోతే వారి పేరు వుంది కాబట్టి పంపించారా? ఈ మొత్తం ఘటనలు విన్నతరువాత అక్కడ ఆటవిక రాజ్యము వుంది కానీ, శాంతి భద్రతలు కాపాడే రాజ్యము వుందని నేను అనుకోవడం లేదని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. అక్కడే ఎక్కువగా హత్యలు జరిగాయని అంటున్నారు. మొత్తం రికార్డు – కావాలంటే న్యాయ విచారణకు ఎందుకు ఆదేశించకూడదు? న్యాయ విచారణకు ఆదేశించి, మీ నిజాయితీని రుజువు చేసుకో వచ్చు కదా? అందులో మంత్రుల చుట్టాలు ఇన్వాల్వయి వున్నారు. యదార్థము. గతములో ఇటువంటివి జరిగాయి కాబట్టి ఈవాళ దాదాపు పెద్దెత్తున దొరికితే చంపేవారేమో- ఆ ఇంటికి నిప్పు పెట్టియో, ఇండ్లకు నిప్పు పెట్టో, లేదా లారీకి నిప్పు పెట్టో దొరికితే చంపెయవచ్చు. అందువల్ల మొత్తం ఘటనలన్నీ బయటపడాలంటే, నిష్పక్షపాతంగా మీరు వున్నారంటే, జుడీషియల్ ఎంక్వయిరీకి ఆదేశిస్తారా?

Sri.D.K. Samarasimha Reddy:- May I answer Sir. ఇటువంటి ఫాక్షన్ ఫైట్స్ వున్నచోట అంతా జుడీషియల్ ఎంక్వయిరీని వేయడం సమంజసం కాదు. నిష్పక్షపాతంగా పరిశీలన చేయిస్తానని హామీ ఇస్తున్నాను. చర్యలు తీసుకోవడంలో వెనక్కి పోవడం అంటూ జరుగదు. This is an off-shoot of factional feud. These factional-fights are there in the district for more than fifty years and even before independence. ఫ్యాక్షనల్ ఫైట్స్ వున్నచోట జుడీషియల్ ఎంక్వయిరీ అన్నది సాంప్రదాయంగా వుండదు. I regret that I am not able to accede to his request. అని సవినయంగా మనవి చేస్తున్నాను.

(Sarvasri K. Vidyadhara Rao, N. Chandra Babu Naidu and G. Nagi Reddy were on their legs)

Mr. Speaker:- Stop it there. We have to do other business. I have given sufficient time. I am sorry. Sufficient time is given. The case is not fit for judicial enquiry.Be prepared to co-operate with the Chair. Business of the Budget it there. Statutory obligation is there. We have to complete it. There are two more speeches and the reply of the Minister is there.

(Interruptions from Sri. G. Nari Reddy)

Mr. Speaker:- Mr. Nagi Reddy please resume your seat. There are other occasions to discuss this.

(Interruption)

Mr. Speaker:- Please resume your seat. I have to make an accnouncement. 304 No. 2 is postponed. Matter under Rule 74 is postponed.

## సభా సమక్షమందు వుంచిన పత్రములు

1. **Report of the Commission of Inquiry on the death of Peetla Narasimha Rao while in Police custody:**

"A copy of the Report of the a Commission of Inquiry on the death of Peetla Narasimha Rao while in Police custody of III Town Police Station, Vijayawada on 2.10.1988 together with the Memorandum of action taken thereon, as required under sub-section (4) of Section 3 of the Commission of Inquiries Act, 1952."

2. **A.P. Public Service Commission Regulations, 1963:**

"A copy of amendment to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963 issued in G.O. Ms.No. 299, G.A. (Ser.A) Dept., dt. 2.6.1989, as required under Clause (5) of Article 320 of the Constitution of India."

3. **Annual Accounts and Audit Report of the A.P. State Road Transport Corporation for 1987-88:**

"a copy of the Annual Accounts and Audit Report thereon, of the Andhra Pradesh State Road Transport Corporation

for 1987-88, as required under sub-section (4) of Section 33 of the Road Transport Corporations Act, 1950. (Central Act 64 of 1950)."

4. <u>27th Annual Report and Accounts of A.P.Small Scale Industrial Development Corporation Ltd., for 87-88:</u>

"A copy of the 27th Annual Report and accounts of Andhra Pradesh Small Scale Industrial Development Corporation Limited for 1987-88 together with the Audit Report and Comments of Comptroller & Auditor-General of India, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956."

Mr. Speaker:- The House is adjourned for tea break for 15 minutes.

(The House then adjourned at 11.21 A.M.)

సభ తిరిగి ఉదయం 11-46 గం॥లకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

<u>సభా కార్యక్రమము</u>

r. Speaker:- Now, Discussion on Budget please.

(Interruptions)

One of you. Remaining, all resume your seats.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, మాకు కూడా అవకాశం ఇవ్వాలి. దీనికి జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తారా? వేయరా? వేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

Mr. Speaker:- Mr. Raju, from 1985 till this day, after tea break we never had such items except the official business. Why do you want to deviate and create new traditions? we never had it.

(Interruptions)

Let Mr. Ashok Gajapathi Raju say. Have you ever seen such items being taken up after tea-break?

Sri P. Ashok Gajapathi Raju:- The situation now is very unusual. We are being butchered there. Genocide is going on there.

Mr. Speaker:- You can raise it at the .....

(Interruptions)

Do not break the traditions. It amounts to adjournment of the business. Last five years we never had such occasion. Why break it? It will create a problem for you, and for me. You can raise it at the appropriate time. Not to-day.

(Interruptions)

Seeing the importance of the issue, I have given ample time; be satisfied with that.

(Shouts of 'We are not satisfied')

We are not responsible, whether you are satisfied or not. Three times the Minister has replied.

(Interruptions)

'టీ' బ్రేక్ తరువాత రెగ్యులర్ బిజినెస్‌కి వచ్చాము. ఇంక 304 లేదు. రాఘవరెడ్డిగారు మీరు చెప్పండి.

(ఇంటరప్షన్స్)

(కొందరు తెలుగుదేశంపార్టీ గౌ.సభ్యులు నుంచొని ఏదో చెప్పడం ప్రారంభించారు)

Mr. Speaker:- Nothing will go on record including my speech. రాఘవరెడ్డిగారిని పిలిచాను, మీరు కూర్చోండి - వారిగారు కూర్చోండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- గతములో మీరు అన్నట్లుగా ఎక్కువ భాగం రాలేదు కాని ఒకటి రెండు సందర్భాలలో జరిగాయి. టీ బ్రేక్ తరువాత తిరిగి అదే చెప్పడం, వాకౌట్, ధర్నాలు చేయడం ఇలాంటివి ఒకటి రెండు సందర్భాలలో జరిగాయి. ఎక్కువ భాగం మీరన్నట్లుగా జరగలేదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- బడ్జెట్ ఎంత ప్రాధాన్యమో మీకు తెలుసు. శెలవుల వల్ల చాలా ఇబ్బంది పడ్డాము.

(ఇంటరప్షన్స్)

Nothing will go on record. If I permit, it literally means adjournment of the business.

(తెలుగుదేశం పార్టీ గౌ.సభ్యులచే అంతరాయము)

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- శాంతిభద్రతల సమస్య ప్రధానమైంది. గత ప్రభుత్వం కూడా ఎన్నోసార్లు న్యాయ విచారణకుగాని .....

మిస్టర్ స్పీకర్:- ప్రభుత్వం ఒప్పుకోను అన్నది కదా?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ఇంత తీవ్రమైన విషయం కాబట్టి న్యాయ విచారణకు ఒప్పుకోనందుకు మా పార్టీ తరపున తీవ్రనిరసనను తెలియజేసి కూర్చుంటున్నాం.

Sri P. Ashok Gajapathi Raju:- This is an unusual situation in the sense that lot of things are going on. There is no law and order and a single minded ..... one political party has chosen to put a victim there .....

(Interruptions)

That is why we are very much agitated on this issue. In fact, the Minister also when he was replying .....

(Interruptions)

Sri P. Ashok Gajapathi Raju:- We demand judicial enquiry.

Mr. Speaker:- They are not agreeing. You might say "We demand judicial enquiry" protest and sit down.

Sri P. Ashok Gajapathi Raju:- We do want to protest but we will not sit down.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- తీవ్రమైన ఆరోపణలు వున్నాయి. వారు ఒక విధంగా చెప్పారు. అక్కడ ఫాక్షన్స్ వల్ల ఇలాంటి పరిస్థితి వస్తోందని అంటున్నారు.

మిస్టర్ స్పీకర్:- దీనిమీద చర్చకు అనుమతిస్తే రోజూ ఇలాగే జరుగుతుంది. బిజినెస్ నడవద్దు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- విఠల్‌రెడ్డిగారు చెప్పినట్లు నన్ను కూడా చెప్పనివ్వండి. అవకాశం ఇవ్వకపోతే ఎట్లా? ఇంత తీవ్రమైన పరిస్థితులలో న్యాయ విచారణకుగాని, హౌస్ కమిటీని వేయడానికిగాని ప్రభుత్వం అంగీకరించినట్లయితే తప్పు ఎవరిదో తేలుతుంది.

అంతేకాని ఈ విధంగా అంగీకరించడం జరగదని ప్రభుత్వం మొండికేసి కూర్చుంటున్నందుకు మా పార్టీ తరఫున తీవ్రమైన నిరసనను తెలుపుతున్నాను. గతంలో ప్రతిపక్షంగా వున్నప్పుడు ఇలాంటి పరిస్థితులలో అన్ని రకాలుగా అనుభవించి ఈవేళ నిరాకరించడం ఎట్టి పరిస్థితులలోనూ తగదని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మాకు బాధ కలుగుతోంది. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమై 15 రోజులైనా మాది ఒక్క షార్ట్ నోటీస్ క్వశ్చన్‌గాని, కాల్ ఎటెన్షన్‌గాని రావడంలేదు. 304 మేటర్స్‌తోనే కాలయాపన జరుగుతోంది. ఒక్క నోటీసుపైకూడా చర్చ పూర్తిచేయాలని సందర్భం ఎదురవుతుంటే మాకు చాలా బాధ కలుగుతున్నది.

మిస్టర్ స్పీకర్:- ఎవరు బాధ్యులో చెప్పండి.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- ఎవరు బాధ్యులు అని నేను అనడం లేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఈ రోజు 'ఈనాడు' పేపర్ ఎడిటోరియల్ చూడండి, ఎవరు బాధ్యులో తెలుస్తుంది.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- మా బాధ ఏమిటంటే మేము ఇచ్చిన కాల్‌ఎటెన్షన్ నోటీసు ఒక్క దానిపై కూడా మాట్లాడే అవకాశం లేదు. అత్యవసర విషయాలపై చర్చించకుండా కాలయాపన ఎందుకు జరుగుతోందనే విషయమై ఇటు తెలుగుదేశం పార్టీవారినిగాని, అటు పాలక పక్షం వారినిగాని మీరు కూర్చుండబెట్టి మాట్లాడాలి. ఈ సభ సవ్యంగా జరగాలని ముఖ్యమంత్రిగారు ఏదైతే కోరుకొంటున్నారో అలా జరగడానికి మేము అడిగిన అంశాలపై సరైన సమాధానాలు వచ్చేటట్టు చేయడానికి ఎందుకు కల్పించుకోవడంలేదని అడుగుతున్నాను. టీ బ్రేక్ తరువాత రూల్ 304 క్రింద అంశాలను చర్చించడానికి అనుమతి ఇవ్వడం జరగదంటున్నారు. తాడిపత్రి సంఘటన విషయంలో ప్రభుత్వం ఎందుకు మొండి వైఖరి అవలంభిస్తున్నదో అర్థం కావడంలేదు. ఈ సంఘటనపై విచారణ జరపడానికి హౌస్ కమిటీనిగాని, జుడిషియల్ ఎంక్వయిరీనిగాని వేయమన్నాం. కాని అందుకు అంగీకరించనందుకు భారతీయ జనతా పార్టీ తరఫున నిరసన తెలియజేస్తూ కూర్చుంటున్నాను.

శ్రీ జి. నాగిరెడ్డి:- అనంతపురం జిల్లాలోని తాడిపత్రిలో జరిగిన సంఘటన విషయం.

మిస్టర్ స్పీకర్:- చైర్ మాట్లాడేటప్పుడు నిలబడకండి. మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి కాని When the Chair is addressing, you are not supposed to stand. Mr. Nagi Reddy garu, please resume your seat. Do not make this Assembly as meant for Tadipatri only. I have given sufficient time.

(ఈ సందర్భంలో శ్రీ పి. పెంచలయ్య మాట్లాడేందుకు ప్రయత్నించారు)

పెంచలయ్యగారూ, దయచేసి కూర్చోండి. మీ పార్టీకి ఛాన్స్ ఇచ్చాను.

شری ابراہیم بن عبداللہ مسقطی :- تاڈپتری کا واقعہ ایک شرمناک واقعہ ہے۔ تلگو دیشم اور کانگریس کے جھگڑے میں مسلمانوں کے ساتھ ظلم و زیادتی ہو رہی ہے۔ ہماری دوکانوں کو جلایا جارہا ہے اور مسلمان بچوں کو گرفتار کیا جارہا ہے۔ پولیس مسلمانوں کو ہراسمنٹ کررہی ہے۔ غیر ضروری مسلمانوں کو مارا پیٹا جارہا ہے۔ انصاف کا تقاضہ ہے کہ اس واقعہ پر ایک جوڈیشنل انکوائری یا ہاؤز کمیٹی کے ذریعہ اسکی انکوائری کروائی جائے۔ کیونکہ تاڈپتری میں لا اینڈ آرڈر نہیں ہے۔ مسلمان لوگ حیدرآباد کی طرف آرہے ہیں۔ کیا اگر آندھرا پردیش میں کانگریس پارٹی برسر اقتدار آجائے تو اقلیتی لوگوں پر ظلم و زیادتی ہوتی رہیگی تو بتائیے یہ کہاں تک انصاف ہو سکتا ہے۔

Mr. Speaker:- I would like to impress on this House that Budget is the statutory duty. After tea-break as Mr. Raghava Reddy has said rarely had we the occasion to stage a walk out on anything. But that cannot be an example. Many a times ....

(Interruptions)

take serious objection to this. It is a breach of privilege.

شری ابراہیم بن عبداللہ مسقطی :- میری گذارش ہے کہ کم سے کم ہاؤز کمیٹی بنانے کے تعلق سے آپ آرڈر دیں۔ تاڈپتری میں کوئی لا اینڈ آرڈر نہیں ہے۔ وہاں پر کون لوگ قصور وار ہیں اور کن لوگوں کو گرفتار کیا جارہا ہے۔ کیا کانگریس کے راج میں اگر کوئی منسٹر بنا اور لوگوں کو کاٹ دے اور لوگوں کے سامان پھینک دے ایسا نہیں ہو سکتا۔ چاہیے وہ منسٹر صاحب کا بھائی کیوں نہ ہو۔

مسٹر اسپیکر :- گورنمنٹ ہاؤز کمیٹی بنانے کے لئے تیار نہیں ہے۔

شری ابراہیم بن عبداللہ مسقطی :- اسپیکر صاحب۔ میری گذارش ہے کہ کم سے کم آندھرا پردیش میں کانگریس حکومت بننے کے بعد مسلمانوں پر ظلم و زیادتی ہو رہی ہے۔ آخر گورنمنٹ کیا کررہی ہے۔ تاڈپتری کا مسئلہ منسٹر صاحب کے داماد اور بھائی کا مسئلہ ہے۔

مسٹر اسپیکر :- آپ کے خیالات تو اچھے ہیں.......

శ్రీ డి. శివరామరాజు:- వారు తయారుగా లేరు.

మిస్టర్ స్పీకర్:- ఎన్నిసార్లు అడిగినా, ఎంతమంది అడిగినా ప్రభుత్వం జుడిషియల్ ఎంక్వయిరీకి సిద్ధంగా లేదు, హౌస్ కమిటీని వేయడానికి సిద్ధంగా లేదు. అందుకు కారణం నేను కూడా విన్నాను, మీరు కూడా విన్నారు – ఇలాంటి కమిటీలు వేయడం వల్ల ఇన్వెస్టిగేషన్ ఎఫెక్ట్ అవుతుంది అన్నారు. మీరు తృప్తి పడ్డారో లేదో నాకు తెలియదు కాని వేరే బిజినెస్‌ను ఆపువేసి మళ్ళీ దానిమీద చర్చించడం మంచి సాంప్రదాయం కాదు.

شری ابراہیم بن عبداللہ مسقطی :- اسپیکر صاحب ہمارا قصور کیا ہے پھر ہمارے ساتھ کیوں ظلم ہو رہا ہے۔ مسلمانوں کے خلاف پولیس کیوں ظلم کر رہی ہے۔

(ఈ సందర్భంలో శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు మరియు శ్రీ జి. నాగిరెడ్డిగారలు లేచి నిలబడ్డారు)

మిస్టర్ స్పీకర్:- మీరు కోఆపరేట్ చేయాలి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- చేస్తాము.

Mr. Speaker:- You are a senior Member of this House. you must co-operate with the Chair. I have given ample time for discussion.

(Interruptions)

Have you not learnt from the last five years? You must at least learn from now on.

(Interruptions)

No I have not permitted.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- మీరే మాట్లాడుతున్నారు. ప్రతి పర్యాయం మీరే మాట్లాడండి, మేము కూర్చుంటాం.

Mr. Speaker:- Under the rules unless I call your name, you cannot speak. Mr. Nagi Reddy, sit down.

(Interruptions)

Do whatever you like. You cannot obstruct the proceedings.

(Interruptions)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- మీరు దబాయిస్తున్నారు.

Mr. Speaker:- You cannot obstruct the proceedings. I won't allow you. No, no.

(Interruptions)

I am sorry that is not the way of co-operating with the Chair. Do not obstruct standing in the House. You can adopt other measures. You are shirking the responsibility of passing the Budget which is a statutory obligation on all of you.

(Interruptions)

Do not stand and obstruct the business. I called Mr. Ramabhupal Chowdary. Let him speak. Let us do business other than the Tadipatri.

(Interruptions)

Do not repeat. Please do whatever you like.

(ఇంటరప్షన్స్)

(తెలుగుదేశంపార్టీ గౌ. సభ్యులు నిలబడ్డారు)

30 Mr. Rambhupal Chowdary, you may speak on the Budget.

Sri V. Rambhupal Chowdary:- Mr. Speaker, Sir.

(All the T.D.P. Members rose to speak)

(Interruptions)

Mr. Speaker:- I once again appeal you not to obstruct the proceedings. Let the debate on the Budget go on. I will not allow any Member by standing here and obstructing the proceedings. Please continue Mr. Chowdary.

(Interruptions)

డా. ఎస్. వేణుగోపాలచారి:- మైకులు విరగగొట్టడం లేదు ... న్యాయమైన హక్కు కోసం ....

(తెలుగుదేశంపార్టీ గౌ. సభ్యులు మాట్లాడడానికి ప్రయత్నించారు)

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- యు కంటిన్యూ చౌదరిగారు .....

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- అధ్యక్షా, మన ఆర్థిక శాఖామాత్యులు శ్రీ రోశయ్య గారు ప్రవేశపెట్టబడిన బడ్జెట్‌ను బలపరుస్తూ, ముఖ్యంగా....

(ఇంటరప్షన్స్)

(శ్రీయుతులు పి. ఇంద్రారెడ్డి, నాగిరెడ్డి, వేణుగోపాలచారి, డి. వెంకటేశ్వరరావు, ముద్దుకృష్ణమనాయుడు తదితరులు స్పీకర్‌గారి స్థానానికి వెళ్ళి మాట్లాడడం ప్రారంభించారు)

(ఇంటరప్షన్స్)

(కాంగ్రెసు పార్టీ గౌ. సభ్యులు శ్రీ జీవన్‌రెడ్డి, శ్రీ దామోదరరెడ్డి మాట్లాడడానికి ప్రయత్నం చేశారు)

మిస్టర్ స్పీకర్:- దయచేసి ఇప్పుడు మాత్రం బడ్జెట్ జరగనివ్వండి? ... దయచేసి కూర్చొండి ...... ఐ రెక్వెస్టు ఆల్ ఆఫ్ యు .....

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ ... వాట్ కాన్స్పిరసి యీజ్ గోయింగ్ ఆన్ ...... మిస్టర్ చౌదరి యీజ్ ఆస్కేడ్ టు .....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- దయచేసి గౌరవసభ్యులు తమ స్థానంలోకి పోతే .. వివిల్ ఏబుల్ టు .....

శ్రీ ఎ. మాధవరెడ్డి:- సమరసింహారెడ్డిగారు మినిష్టరుగారు కాంగానే అన్నీ మరచి పోయారు .....

శ్రీ ఎన్. యతి రాజారావు:- వీరు ఎవరు? .... ఏమి మాట్లాడుతున్నారు?

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- If you all go back and resume your seats, I once again appeal and suggest the Minister to consider it. మీరు కూర్చొని ఎవరైనా ఒకరు అడగండి? తరువాత మినిష్టరుగారు ఏమైనా చెప్ప దలచుకుంటే చెప్పండని నేను అడుగుతాను. తక్కిన వారు కూర్చోండి? ఎవరైనా ఒకరు అడగండి? ఎవరు మాట్లాడతారో చెప్పండి? ..... ప్లీజ్ కోపరేట్ ... దయచేసి, ఆచరించండి.....

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- చౌదరిగారిని ప్రసంగించాలని కోరారు ... ఇది సంప్రదాయం కాదు .....

శ్రీ మహ్మద్ షాకీర్:- అధ్యక్షా, .....

మిస్టర్ స్పీకర్:- షాకీర్ ప్లీజ్ రెజ్యూమ్ యువర్‌సీట్ ..... యస్. వన్ ఆఫ్ యు .....

శ్రీ ఎన్. యతిరాజారావు:- అధ్యక్షా, ఇప్పటిదాకా తమరు మా ఆందోళన, మాతో పాటు మిత్రపక్షాల నాయకుల ఆందోళన గమనించారు. మరొకసారి ప్రభుత్వంతో మనవి చేస్తున్నాను. మేము కోరేదల్లా, అక్కడ ఉండే ఎస్పిని, అక్కడ ఉండే డిఎస్‌పిని ట్రాన్స్‌ఫర్ చేయాలి, జుడిషియల్ ఎంక్వయిరీ వేయాలి, ఈ మూడు కోరికలు కోరుతున్నాము. తరువాత, ప్రతిపక్షనాయకులు అంతా అక్కడ ముఖ్యమంత్రిగారితో మాట్లాడుతున్నారు. నాయకులు వేరు, డిప్యూటీ లీడరు, తరువాత హౌసులీడర్స్ వీరుఅంతా ముఖ్యమంత్రిగారితో మాట్లాడుతున్నారు...

మాట్లాడుతున్నారు. ఈ సమయంలో తమ గుడ్ ఆఫీసెస్‌ను యూజ్‌చేసి ముఖ్యమంత్రిగారికి, లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిష్టర్‌గారికి తమరు సూచనలు కానివ్వండి, సలహాలు కానివ్వండి, యిచ్చి, ఈ సూచనలను అంగీకరించడానికిగాను వారికి తగు సలహా యిస్తే బాగుంటుందని మా అందరి తరఫునా కోరుతున్నాను.

Mr. Speaker:- (With Revenue Minister) Do you want to say anything?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, నా యొక్క మనవి ఒక్కటే. I have been saying and I will once again reiterate it. This is in offshoot of factional force. Whenever there is any incident occured due to factional force, it will not be an apropriate case to order for an Judicial Enquiry. This will be a bad precedent. I earnestly appeal all the Members, let them not ask for any enquiry. I had also expressed my regrets because I will not be able to conceed to their request. I have put it in a most humble way. This is not the case either for House Committee, or for a Judicial Enquiry. That is my submission to the House.

మిస్టర్ స్పీకర్:- హౌస్ కమిటీ విషయం చెప్పండి.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I have already submitted that it is not a fit case either for Judicial Enquiry or for a House Committee. Some Hon'ble Members have stated that action should be taken against the erring officials. We are examining that issue. Appropriate action will be taken against those who found to be guilty.

డాక్టర్ యస్. వేణుగోపాలాచారి:- అధ్యక్షా, సంబంధిత అధికారిని ట్రాన్స్‌ఫర్ చేయాలి.

శ్రీ పి.పెంచలయ్య(సుల్యూరుపేట):- అధ్యక్షా, అక్కడ లా అండ్ ఆర్డర్ పరిస్థితి పూర్తిగా వ్యర్థం అయిపోయింది. ఇదివరకు చెప్పినటువంటి అటవిక రాజ్యం, గూండాల రాజ్యం అయిపోయింది. ఇటువంటి పరిస్థితులకు కారణాలు ఏమిటి? పోలీసు యంత్రాంగం పూర్తిగా విఫలమై లా అండ్ ఆర్డర్ వేరే వాళ్ళు తమ చేతుల్లోకి తీసుకున్నారు. ఈ విషయంలో జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేయడానికి అభ్యంతరం ఏమిటి?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని సమాధానం చెప్పమనండి.

Mr. Speaker:- Government is not obeying. What is that I can do.

(Interruptions)

శ్రీ పి. పెంచలయ్య:- అక్కడ పోలీస్ యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. జుడిషియల్ ఎంక్వయిరీ వేయవలసిందిగా మరొకసారి కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

(తెలుగుదేశంపార్టీ గౌ. సభ్యులు లేచి నిలబడ్డారు)

Mr. Speaker:- Government is not conceeding your demand. Do not obstruct the proceedings. It is unfair on your part. Passing of budget is a statutory duty.

(Interruptions)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఇందులో ఒక మంత్రి కూడా యిన్వాల్వ్ అయి వున్నాడు.

మిస్టర్ స్పీకర్:- బడ్జెట్ కంటే యిదే ముఖ్యమయిందని మీరు అనుకోవచ్చు. కానీ యిప్పటికే చాలా సమయం తీసుకున్నారు. This is not the way. Please do whatever you want, under the Rules.

(Interruptions)

I cannot compel anybody to answer. I have given you an opportunity to express your views. No more discussions on that.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయాలి.

(Interruptions)

Mr. Speaker:- Let us go to the Budget. I earnestly appeal all the Members. Please go to your seats. Mr. Rambhupal Chowdary, please continue..

(All T.D.P. Members demanded judicial enquiry)

(Interruptions)

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- అధ్యక్షా, .....

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- It is very bad. Please resume your seats. You may adopt any other method other than obstructing the proceedings.

డాక్టర్ యస్. వేణుగోపాలచారి:- ఎంఎల్ఏలకే రక్షణ లేదు. We demand ...
(All other T.D.P. Members demand Judicial Enquiry)

(Interruptions)

(తెలుగుదేశం పార్టీ సభ్యుల తీవ్ర అంతరాయాల మధ్య శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి మాట్లాడడం మొదలు పెట్టారు)

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- అధ్యక్షా, ఈ బడ్జెటును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను.

(ఇంటరప్షన్స్, ప్రతిపక్ష సభ్యుల నుండి షేమ్, షేమ్ అంటూ కేకలు)

డాక్టర్ యస్. వేణుగోపాలాచారి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి. చౌదరిగారూ, మీరు కూర్చోండి.

Dr. R. Ravindranath Reddy:- Sir, I may be permitted to .....

Mr. Speaker:- Let us all hear Dr. Ravindranath Reddy. He will give some prescription.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్):- అధ్యక్షా, తాడిపత్రిలో ఎన్నో దౌర్జన్యాలు, రక్తపాతం జరిగాయని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు అన్నారు. నేను ఒక చిన్న సజెషన్ చేస్తున్నాను. జ్యుడిషియల్ ఎంక్వయిరీ ఒప్పుకోవడం లేదని అంటున్నారు. గత ప్రభుత్వంలో కూడా జ్యుడిషియల్ ఎంక్వయిరీకి ఒప్పుకోకపోయినా, హౌస్ కమిటీలు వేసిన సందర్భాలు వున్నాయి. తెలుగుదేశం వారు తమ పార్టీ కార్యకర్తల మీద 17 ఎట్రాసిటీస్ జరిగాయి అని అంటున్నారు. కోఆపరేటివ్ మినిష్టర్‌గారి మీద సీరియస్ ఎలిగేషన్ వచ్చింది, ఇందులో వారి ప్రెస్టేజ్ కూడా యిన్‌వాల్వ్ అయి వుంది. వారు అమాయకులు, నిర్దోషులు అని నిరూపణ చేసుకోవడానికి, హౌస్ కమిటీ వేయవలసిన అవసరం వుంది. మీరు సూవో మోటోగా వేయవచ్చు. ఇటువంటి సంఘటనలు ఎన్నో సార్లు జరిగాయి. గత అసెంబ్లీ సమావేశం చివరి కాలంలో రెండు కమిటీలను స్పీకర్‌గారూ సూవోమోటోగా వేశారు. ఇప్పుడూ అదే విధంగా వేస్తే బాగుంటుంది. మంత్రిగారి యిన్‌వాల్వ్‌మెంట్ వున్నట్లుగా తెలుగుదేశం

పార్టీ వారు నేరారోపణలు చేశారు కనుక, హౌస్ కమిటీ వేస్తే వాస్తవాలు బయటకు వస్తాయి కనుక, హౌస్ కమిటీ వేయవలసిందిగా కోరుతున్నాను.

(Interruptions)

(T.D.P. Members said- "We want House Committee.")

Mr. Speaker:- If you want to obstruct the proceedings, I have nothing to say.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- మంత్రిగారి మీద సీరియస్ ఎలిగేషన్ వుంది. ఆయన కుటుంబ సభ్యుల మీద ఎలిగేషన్స్ వున్నాయి. అవన్నీ ప్రూవ్ చేయాలంటే, యింపార్షియల్ ఎంక్వయిరీ చేయాలంటే హౌస్ కమిటీని వేయవలసిందిగా కోరుతున్నాను. తమరిని ఈ విషయంలో నిర్ణయం తీసుకోవలసిందిగా (ఛైర్‌మెన్‌గా) కోరుతున్నాను.

Mr. Speaker:- The Government is not prepared either for a House Committee or for a Judicial Enquiry.

(Interruptions)

(శ్రీ పి. ఇంద్రారెడ్డి నిలబడి మాట్లాడడానికి ప్రయత్నించారు)

Mr. Indra Reddy, you must have patience and tolerence. You must behave like a very responsible opposition, for that tolerence is necessary. If you go on talking like this...

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- రెస్పాన్సిబుల్‌గా వున్నాము కనుకనే యిట్లా వున్నాము.

Mr. Speaker:- There is no remedy. As far as the Chair is concerned, the Chair is not going to appoint any House Committee. I remember in one or two cases, in the previous days, but those also on different grounds. It concerned to the total society. Here it is a faction. In such a case, do not put me in an embarassing situation.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- ఇందులో మంత్రిగారి యిన్‌వాల్వ్‌మెంట్ వుంది.

Mr. Speaker:- There is a limit for the Chair also to tolerate. I request the Floor Leaders to convince their Members to see that the business is continued.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- హౌస్ కమిటీని వేయమనండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఇందులో మంత్రిగారు, వారి తమ్ముడు, యింకొక మంత్రిగారి అల్లుడు యిన్‌వాల్వ్ అయి వున్నారు.

Mr. Speaker:- I request the Floor Leader to convince their Members to see that the business is continued.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- గతంలో హౌస్ కమిటీలు వేసిన సందర్భాలు వున్నాయి.

Mr. Speaker:- Yes. They pertained to non-controversial issues like cement pollution, we agreed. We also agreed for A.P. Dairy Development Corporation. There it pertained to Society.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, గవర్నమెంటు పట్టుదలకు పోకుండా హౌస్ కమిటీకి అంగీకరించి, దీనిని ముగించమనండి. ఎందుకంటే బడ్జెటు చాలా ఇంపార్టెంటు. చర్చించవలసిన అవసరం ఉంది. అందరమూ నష్టపోతాము. హౌస్ కమిటీ వేయడం వల్ల వారికేమీ నష్టం లేదు. ఎలాగూ ట్రెజరీ బెంచెస్ వారు ఎక్కువగా ఉంటారు. వాళ్లే అధ్యక్షులుగా ఉంటారు. హౌస్ కమిటీ వేసి వాస్తవాలు రానివ్వండి.

మిస్టర్ స్పీకర్:- చాలా సార్లు అడిగారు. పలుసార్లు వారు రిప్లయి ఇచ్చారు. హౌస్ కమిటీకానీ, జుడిషియల్ ఎంక్వయిరీకానీ వేయమని నేను కంపెల్ చేయలేను. కనుక మీరు ఒక సజెషన్ ఇవ్వండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మీరు వేయాలని నేను అడగడం లేదు. ఎందుకంటే గతంలో ఒకటి, రెండు సంప్రదాయాలు ఉన్నాయి వాస్తవంగా.

మిస్టర్ స్పీకర్:- పలుసార్లు నిరాకరించిన తరువాత మళ్లీ మళ్లీ అడగడంలో ప్రయోజనం లేదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- ఇటువంటి పరిస్థితులలో హౌసును కూడా నడపవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? జుడిషియల్ ఎంక్వయిరీ వేయమనండి.

మిస్టర్ స్పీకర్:- విఠల్‌రెడ్డిగారూ ఏదయినా మార్గం చూపించండి.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి:- గవర్నమెంటు ఎందుకు ఇంత మొండి పట్టుదల పడుతోందో నాకు అర్థం కావడం లేదు. హోం మినిస్టరుగారు స్పష్టంగా చెప్పారు. ఇద్దరి మధ్య తగాదాలు జరుగుతున్నాయి అన్నారు. కాబట్టి వారు వెనుకకు పోవలసిన అవసరం ఏముంది? ఎవరు దోషులు, ఎవరు నిర్దోషులో తెలుసుకోవడానికి కనీసం హౌస్ కమిటీకి అంగీకరించడానికి ఎందుకు వెనుకాడుతున్నారు? కాబట్టి నేను ప్రత్యేకంగా

హోం మినిస్టరుగారిని కోరేది ఇందులో ప్రెస్టేజీ సమస్య లేనే లేదు. మీరు మీ పైన వచ్చే ఎలిగేషన్స్ ఏమి ఉన్నాయో నిరూపించుకోవడానికి, ఎలాంటి నేరారోపణ లేదని నిరూపించు కోవడానికి హౌసు కమిటీ వేయండి. పాలక పార్టీ హౌస్ కమిటీలో మెజారిటీ ఉంటారు. చైర్మన్ వాళ్ళే ఉంటారు. వాళ్ళు భయపడవలసిన అవసరం లేదు. మొండిపట్టు పట్టవలసిన అవసరం లేదు. చిత్తశుద్ధితో మంత్రిగారు అంగీకరించవలసిన అవసరం ఉంది. న్యాయమయిన కోరిక ఉందని నేను కోరుతున్నాను. కాబట్టి అంగీకరించండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి "షేమ్, షేమ్" అన్న మాటలు)

(అంతరాయం)

శ్రీ ఏ. పురుషోత్తమరావు:- అధ్యక్షా, మీరు బడ్జెటు డిస్కషన్ తీసుకొన్నారు. రూల్సు ప్రకారం బడ్జెటుకు టైం ఫిక్స్ చేశారు. టైం ఫిక్స్ చేసిన తరువాత... It is specified in Rule 131, that no other business other than Budget will be taken up. I will read 131.

"131. (1) During the days appointed under rule 130 for general discussion of the Budget, the Assembly shall be at liberty to discuss the Budget as a whole or any question of policy involved therein but no motion shall be moved at this stage.... కాబట్టి ఇప్పుడు అసలు ఇంకో విషయానికి పోవడానికి వీలు లేనప్పుడు – ఇట్లా అయితే హౌసు ఎట్లా నడుస్తుంది సర్?

(అంతరాయం)

Mr. Speaker:- I once again appeal all the members - you do anything else, but not the obstruction of proceedings. You may do what is permitted under rules. ఇందులో ఉండి ప్రొసీడింగ్స్ ఆపడం భావ్యం కాదు. బడ్జెటు చాలా ఇంపార్టెంటు అయినది. రాష్ట్రానికి సంబంధించినది. స్టాట్యూటరీ ఆబ్లిగేషన్ మనం పాస్ చేయవలసిన అవసరం ఉంది. దయచేసి కూర్చోండి. Please adopt any method allowed under rules, except obstruction.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- వాళ్ళలాగా మైకులు విరగకొట్టమంటారా అధ్యక్షా?

Mr. Speaker:- Will you suggest something Mr. Mysoora Reddy.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, మీరు బడ్జెటుకు సమయం కేటాయించారు. స్టాట్యూటరీ కాబట్టి, రాష్ట్రానికి సంబంధించిన సమస్య. ప్రజా సంక్షేమం దృష్ట్యా ఇది చర్చకు తీసుకోవలసిన అవసరం ఉంది. ఇప్పటికే ఇటువంటి సమస్య మీద చర్చ

జరగకుండా – తాడిపత్రి సమస్య ముందు వేసుకొని చాలా మందిమి అవకాశం కోల్పోయాము. మేము సజెస్టు చేసేది ఏమంటే–రాయలసీమలో ముఠా తగాదాలన్నటువంటివి దినచర్య, రోజూ ఉండేవే. ప్రతి గ్రామంలోనూ ఉన్నాయి. ఇటువంటి చర్య గురించి జుడిషియరీ ఎంక్వయిరీ అంటే పోలీసుల డీమోరలైజ్ క్రింద కేవలం ఇది వస్తుంది కనుక, కేవలం పోలీసులను బ్లాక్‌మెయిల్ చేయడం క్రిందకు వస్తుంది. కాకపోతే ఇక్కడ ఇంకొకటి చేస్తారు. సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ అని వేస్తారు, వాళ్ళకు నమ్మకం లేకపోతే. లోకల్‌గా వాళ్ళకు నమ్మకం లేకపోతే, లోకల్ పోలీసుల మీద అనుమానం ఉంటే – తెలుగు దేశం పార్టీవారు నియమించిన పోలీసులే కాబట్టి, కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన తరువాత వారినెవరినీ బదిలీ చేయలేదు కాబట్టి, వారు నియమించిన వారి మీద వారికి అనుమానం ఉంటే సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేస్తే సరిపోతుంది. ముఠా తగాదాలలో, పోలీసులు చేసేది తప్పు ఉంటే కనుక సి.బి.సి.ఐ.డి. కానీ లేకపోతే డి.ఐ.జి.సి.ఐ.డి. కానీ పంపించి చేయించండి. ఇందులో న్యాయ విచారణ జరిపించడం కానీ, సభా సంఘం వేయడానికిగానీ ఏమీ లేదు. ఇది కేవలం ముఠా తగాదాలకు సంబంధించిన సమస్య. ఈ సమస్యలను తీసుకు వచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన సమస్యలను వెనుకకు నెట్టి దానికోసం, ప్రొసీడింగ్స్ స్టాల్ చేయడం మంచిది కాదు. ఎంతో ఓపికతో కూర్చొని ఉన్నాము. మేము మాట్లాడినా కానీ గోలచేసారని మాట్లాడే వాళ్ళు చాలా మంది ఉన్నారు. ఇవ్వాళ గోల చేసారు. మొన్న గోల చేసారు. రెండు రోజుల నుంచీ బడ్జెటు మీద చర్చ జరగకుండా చేస్తున్నారు. కనీసం ఈరోజయినా బడ్జెటు మీద చర్చ జరగడానికి, సి.బి.సి.ఐ.డి. ద్వారా ఎంక్వయిరీ చేసి చేయించండి.

Mr. Speaker:- One suggestion has come from the Hon. Member. He has suggested C.B.C.I.D. Enquiry, if you do not trust the local police there. Do the T.D.P. members agree?

Sri P. Ashok Gajapati Raju:- The demand is either for a Judicial Enquiry or a House Committee and nothing else.

Mr. Speaker:- If you have not faith in local police let there be C.B.C.I.D. Enquiry.

Mr. P. Ashok Gajapati Raju:- We want Judicial Enquiry or in the alternative the House Committee, because the Government cannot influence either.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, చర్చ ఇంత దూరం పొడిగించకుండా – అధికార పక్షం వారేమో రెండు గ్రూపుల మధ్య గ్రడ్జెస్ ఉన్నాయని అంగీకరిస్తున్నారు. దానిని క్లోజ్ చేసుకొందామూ అన్న దానికి ఉభయ పక్షాలకూ అంగీకారం ఉంది. మొత్తం ఆలోచిస్తే స్పష్టంగా బయటి పడుతుంది. గతంలో వారు చేసారు, ఇప్పుడు మేము చేసాము కనుక పరస్పరం దీనిలో ఏమయినా మా మీదికి వస్తుందేమో అన్న అనుమానం ఉండవచ్చు.

కనుక గతంలోవీ, ఇప్పటివీ రెండూ క్లబ్‌చేసి, రెండూ పరిశీలించి హౌస్ కమిటీ వేసి, ఆనాటి తప్పులూ, ఈనాటి తప్పులూ రెండిటినీ పరిశీలించిన తరువాత, ఇక మీదట రాకుండా ఉండడానికి హౌస్ కమిటీ ద్వారా పరిష్కారం చేయడం మంచిదని నా అభిప్రాయం. కనుక గతం నుంచీ తీసుకోండి. మళ్ళీ ఆ ప్రాంతంలో ఇటువంటి వాతావరణం లేకుండా క్లోజ్ చేయడానికి, ధైర్యంతో హౌస్ కమిటీకి అంగీకరించడం బాగుంటుందని నా మనవి.

మిస్టర్ స్పీకర్:- బాపిరాజుగారూ మీరేమయినా చెబుతారా?

శ్రీ ఏ. మాధవరెడ్డి:- న్యాయం మాట్లాడండి బాపిరాజుగారూ, మీకు పదవి రాదని భయపడవద్దు.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్. మీరు అలా నిలబడితే ఎలా? అందరూ దయచేసి కూర్చోండి. (టి.డి.పి. సభ్యుల నుద్దేశించి)

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, నేను ఏ రకంగా చేయెత్తి అడగకపోయినా, విశ్వాసంతోటి అడిగారు కనుక I will not misuse the opportunity given by Hon. Speaker. I happen to go once before the High Court and Supreme Court in an election petition. I have seen best of the lawyers like Raj Narayan Sinha and others. But in my opinion advocates cannot be judges. అప్పుడు మనం పరిసరాలు...

(అంతరాయం)

మీ పేషెన్స్ తగ్గిపోయిందా నాయనా?

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి:- చెప్పండి. చెప్పండి.

శ్రీ కె. బాపిరాజు:- కావలసినంత చెప్పగలను. నిద్రపోయేదాకా చెప్పగలను. ఇప్పుడు మనం అందరమూ కూడా బి.ఏ.నో, ఎస్.ఎస్.ఎల్.సీ.నో చదివి ఉండవచ్చు. ఎంతో కొంత చదువుకొని వచ్చాము. మనం అందరమూ కూడా పరీక్ష వ్రాసిన వాళ్ళమే. పరీక్ష వ్రాసేది ఒకరు. దిద్దేది వేరొకళ్ళు. పరీక్ష వ్రాసిన వాళ్ళే దిద్దే పరిస్థితిలో ఉంటే అందరికీ 100 మార్కులు వస్తాయి. కాబట్టి దయ ఉంచి అవకాశం ఇచ్చారని చెప్పి పెద్ద మాటలు చెప్పడానికి ప్రయత్నం చేయను. నా కంటే చాలా సీనియర్స్ ఉన్నారు. పెద్దవాళ్ళు చాలా మంది డిసిప్లిన్ గురించి మాట్లాడే వాళ్ళు ఉన్నారు. సగం మంది అటు వెళతారు. మిగతా సగం మంది ఇటు ఉంటారు. డిసిప్లిన్ గురించి మాట్లాడుతూ ఉంటారు. అలా నేను కూడా చేసి ఉన్నాను. చాలాసేపు వెనకాళ్ళే వుండేవాడిని. ఇప్పటిదాకా మనం అందరి టైమ్ గురించి ఎడిటోరియల్‌లో వ్రాసినది చెప్పుకొన్నాము. చాలా రకాలుగా మనం టైమ్ వేస్ట్ చేస్తున్నామని చెబుతున్నారు. అదృష్టముకొద్దీ మనకు ఒక ఎక్స్‌పీరియన్స్‌డ్ హౌస్ లీడర్ వున్నారు. ఆయన అన్ని రకాలుగా అనుభవం వుండి, పెద్ద మనసుతో తీసుకొని వుంటే జరిగేదంతా డెమక్రాటిక్‌గానే కనిపిస్తుంది. ఏదో తొందరగా మొన్న విద్యాసాగరరావుగారు

మాట్లాడినప్పుడు పాత ప్రభుత్వం ఏదో చేస్తే దానిని మార్పులు చేసే పరిస్థితి అని ఆయన అన్నప్పుడు కూడా నేను అలా వింటూనే వున్నాను. దయచేసి ఇప్పటిదాకా నాకు వున్న అనుభవంతో చెబుతున్నాను. వాళ్ళు చెప్పవలసిన దానికంటే చాలా చెప్పగలిగి వున్నారు. తమరి మంచితనాన్ని చాలా ఎక్స్‌ప్లాయిట్ చేసినట్లుగా నేను భావిస్తున్నాను.

(అధికారపక్షం వైపు నుండి గౌరవ సభ్యులు బల్లలు చరిచారు)

అలా దెబ్బలు కొట్టవద్దు. వాళ్ళు దెబ్బలు కొట్టే అవతలి వైపుకు పోయారు. (తెలుగుదేశం వారు) దయచేసి నా దృష్టిలో అలా ఎప్పుడు కూడా......

(అంతరాయం)

Sri A. Madhava Reddy:- You tell something about Judicial Enquiry.

Sri K. Bapi Raju:- You have been a responsible ministser rather Home Minister in a very short span of time. Unfortunately your Government is not now there. అక్కడి నుంచి కూడా సజషన్స్ చెబుతూ వుండేవారు. పౌరపాటున వారు బల్లలు గుద్దినా, సపోర్టు చేసినా ఈ సీటు కూడా......

(తెలుగుదేశం పార్టీ స్థానాల వైపు నుండి తీవ్ర అభ్యంతరం)

అదృష్టం కొద్దీ కనీసం అటు నుంచి ఈ సీటు వచ్చింది. ఇప్పటికయినా మంచిగా వుండండి. లేకపోతే ఆ సీటు కూడా వుండదేమో అని చెబుతున్నాను.

(అంతరాయం)

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- మరల ఎన్నికలు పెట్టండి, చూద్దాము. ఎవరు ఎక్కడ వుంటారో తెలిసిపోతుంది.

మిస్టర్ స్పీకర్:- యస్, యస్. కన్‌క్లూడ్ ప్లీజ్, ప్లీజ్ సమ్ సొల్యూషన్. మిస్టర్ బాపిరాజుగారు కన్‌క్లూడ్ చేయండి. నాయుడుగారు ప్లీజ్.....ప్లీజ్....

శ్రీ కె. బాపిరాజు:- ముద్దుకృష్ణమ నాయుడుగారికి నా మీద కోపము వచ్చినట్లు వున్నది. చాలా మంది శాసన సభ్యులు వున్నారు. కేవలం ముద్దుకృష్ణమ నాయుడికే నా మీద కోపము వచ్చినట్లు వున్నది. 'గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుము కున్నట్లు వున్నది. నేను పెద్ద మాటలు చెప్పను. నా దృష్టిలో రెచ్చిపోయిన వాడు ఎప్పుడూ బలహీనుడు. కోపం వచ్చినవాడు బలహీనుడు. కాబట్టి ఇంత మంది శాసన సభ్యులు - పెద్దలు, యువకులు, ఉత్సాహవంతులు వున్నారు. నాకు అన్నీ తెలుసు. పర్సనల్‌గా వాళ్ళకు తెలుసు. వాళ్ళలో ఇంకా క్రెడిబులిటీ వుంది కాబట్టి పైకి వచ్చి బ్రతికి వున్నారు.

కాబట్టి వాళ్లను ఎప్రిషియేట్ చేస్తున్నాను. ఆ క్రెడిబిలిటీలో ముద్దుకృష్ణమనాయుడు గారు ఎందుకు ఇంత ఆవేదన చెందుతున్నారో అర్థంకావడం లేదు. నేను ఎప్పుడు ఎలక్షన్లు .....

మిస్టర్ స్పీకర్:- ఇక్కడ సొల్యూషన్ చెప్పండి. కన్‌క్లూడ్ చేయండి.

(అంతరాయం)

శ్రీ కె. బాపిరాజు:- దయచేసి మా ముద్దుకృష్ణమనాయుడుగారిని నాతో సహకరించమని, మన అసెంబ్లీ కోసం ప్రత్యేకంగా ఆయన ఎలక్షన్స్ గురించి చెబుతున్నారు. ఎలక్షన్ గురించి డిక్లేర్ చేసే శక్తి నాకు లేదు. కాబట్టి ఆయనకు అంత విశ్వాసం వుంటే ముద్దుకృష్ణా నువ్వంటే నాకు చాలా ముద్దు.

(నవ్వులు)

ముద్దుకృష్ణా I am prepared Speaker Sir. ముద్దు కృష్ణమనాయుడుగారికి ఇంకా అలాంటిది ఏమయినా నిరూపించుకోవాలని వుంటే నేను నా ఎం.ఎల్.ఎ. పదవికి రాజీనామా చేస్తాను. ఇష్టం వచ్చిన చోట ఆంధ్రరాష్ట్రంలో ఎక్కడి నుంచి అయినా ఆయనను పోటీగా నిలబడమనండి నేను ఓడిపోతే నా రాజకీయ చరిత్ర నుంచి ఇంటికి వెళ్లిపోతాను.

(కేకలు)

(పోడియం ఎదురుగా నిలచిన పలువురు టి.డి.పి. సభ్యులు రాజీనామా చేయమనండి, రాజీనామా చేయమనండి.....)

శ్రీ పి. సాంబశివరాజు:- ఛాలెంజ్ చేస్తున్నాను. రాజీనామా చేయమనండి.

మిస్టర్ స్పీకర్:- మిస్టర్ రాజుగారు దయచేసి మీ సీటులో కూర్చోండి. ప్లీజ్ ఆర్డర్, ఆర్డర్ .....

(కేకలు)

Mr. Speaker:- The House is adjourned for 10 minutes.

(The House then adjourned at 12-35 p.m.)

సభ తిరిగి మ. 1-18 గం.లకు సమావేశమైనది

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

సభా కార్యక్రమం

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, ఇందాక డిస్కషన్ మధ్యలో వుండగా .....

Mr. Speaker:- Mr. Bapiraju, I request you to please resume. Shall we go to Budget discussion now?

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మేమంతా ఛీఫ్ మినిస్టరుగారి రూమ్‌లో వున్నప్పుడు హౌస్‌లో కొంత డిస్‌ఆర్డరు అయినట్లు తెలిసింది. మేమంతా డిస్కస్ చేశాము. ఛీఫ్ మినిస్టరుగారు స్టేటుమెంటు యిచ్చి హౌస్‌ను ఆర్డరులో పెట్టడానికి దోహదం చేయమని మీ ద్వారా కోరుతున్నాను - తాడిపత్రి యిన్సిడెంటు - యివన్నీ - ఫర్దర్‌గా హౌస్‌లో హార్మోనియస్ రిలేషన్సు బడ్జెటు మీద డిస్కషన్‌కు, ఓటు ఆన్ ఎకౌంటు పాసు చేయడానికి వుపయోగపడుతాయి. I request the Hon'ble Chief Minister through you, to make a statement.

Mr. Speaker:- Yes, the Hon'ble Chief Minister please.

డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి:- అధ్యక్షా, ఈ సందర్భంలో సుదీర్ఘమైన చర్చ వివాదాలకు చోటు ఏర్పాటు చేసుకున్నందుకు చాలా బాధగా ఉంది. దీనిని సుహృద్భావంతో పరిష్కారం చేసుకునే మార్గాలు మనం చేసుకోనడం అవసరమని భావిస్తూ, నేను ప్రతిపక్ష నాయకులందరితో మాట్లాడాను. ఈ సందర్భంలో అప్పుడే డిస్ట్రిక్టు కలెక్టరుకు రెండు రోజులలో ఉభయ పార్టీల ప్రతినిధులను పిలిపించుకొని సామరస్యంగా పరిష్కారంచేసి, వ్యవహారంచేసి రిపోర్టు ఇమ్మని - ఎల్లుండి సాయంత్రం వరకు నాకు రిపోర్టు ఇవ్వాలని టెలిఫోనులో ఆదేశం ఇవ్వబడింది. దాని తరువాత ఏమైనా అవసరమైన చర్య ఉంటే ప్రభుత్వం తప్పకుండా తీసుకొంటుంది. గౌరవసభ్యులు పోయినప్పుడు అక్కడ సరైన పద్ధతిలో అధికారులు వ్యవహారం చేయలేదనే మాట చెప్పారు. అది కూడా వారి దృష్టికి తీసుకొని రావడం జరిగింది. దానితరువాత తగినచర్య తీసుకోబడుతుందని మనవిచేస్తున్నాను. కనుక అధ్యక్షా, ఇప్పుడు బడ్జెటు డిస్కషను తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కొంచెము అంగీకరిస్తే బాగుంటుంది. ఆ టరమ్సు ఆఫ్ రిఫరెన్సులో - అక్కడ సబ్‌ఇన్స్పెక్టరు మెయిన్?

Mr. Speaker:- Those who have not behaved well and those who have not done their job ... (it is covered)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, వారిమీద మీరు చేస్తే బాగుంటుంది. అది ఎస్యూరెన్సు ఇస్తే బాగుంటుంది. వారు బయోస్కుగా ఉన్నారు. Police Officers have misbehaved against them.

Mr. Speaker:- That is covered Mr. Midyasagar Rao. Let us observe some statutory obligation.

شری محمد امان اللہ خان:۔ جب ڈیلیگیشن آپ بھیج رہے ہیں تو ہماری پارٹی کا بھی ایک ممبر اسمیں شامل کیا جائے۔

مسٹر اسپیکر:۔ اب آپ مہربانی کرکے بجٹ پر بات کرنے دیجئے۔

شری محمد امان اللہ خان:۔ جب ڈیلیگیشن میں تلگودیشم پارٹی اور کانگریس پارٹی کے ممبرس چھوڑ کر دوسری پارٹیاں ملکر جارہی ہیں تو اسمیں ہماری پارٹی کے ممبر کو بھی شریک کیا جائے۔

ڈاکٹر ایم چنا ریڈی:۔ جانے کا سوال نہیں ہے۔ وہیں کے ڈسٹرکٹ کلکٹر اور متعلقہ ایس پی کی موجودگی میں تصفیہ کرنیکے لئے کہا ہوں۔ جب کبھی بھی جانیکا سوال ہوگا تو ضرور آپکی تجویز کو برابر ملحوظ رکھا جائیگا۔

Mr. Speaker:- Let us go to the business please. Please refer the rules and follow it. I have postponed all the matters.

## 1990-91 సంవత్సరం బడ్జెటుపై చర్చ

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- అధ్యక్షా, మన ఆర్థికశాఖామాత్యులు ప్రవేశపెట్టినటువంటి ఈ బడ్జెటును నేను బలపరుస్తున్నాను. గత 7 సంవత్సరాలుగా అన్ని రంగాలలో వెనుకబడి అధోగతికి వెళ్ళిపోయిన మన రాష్ట్రాభివృద్ధిని తిరిగి అభివృద్ధి పంథాలో చేర్చడం కోసం అభివృద్ధి పంథాలో తీసుకొని వెళ్ళడానికి ఈ బడ్జెటు చాలా ఉపయోగపడుతుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ముఖ్యంగా శ్రీ ఎన్.టి. రామారావుగారు సినేమా డైలాగుస్తో అయితేనేమి, నాటకీయ ఉపన్యాసాలతో అయితేనేమి సమాజంలోని అన్ని రంగాలవారిని రెచ్చగొట్టి జనాకర్షణ పథకాలద్వారా ఈ రాష్ట్రాభివృద్ధిని ఏవిధంగా తీసుకొని వెళ్ళారనే విషయం మనకందరికీ తెలుసు. దీర్ఘకాలిక ప్రయోజనాలిచ్చే ప్రాజెక్టులకన్నా తాత్కాలిక ఉపశమానాలిచ్చే పథకాలే మిన్న అని శ్రీ ఎన్.టి. రామారావుగారు పదేపదే చెప్పేవారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచి వారి కాళ్ళమీద వారు నిలబడేట్లు చేసేదానికన్నా, వారి ఆత్మగౌరవాన్ని ఆవిధంగా పెంచేదాని కన్నా నిత్యం రాష్ట్ర ప్రభుత్వాలపై ఆధారపడే విధంగా బడ్జెటులో ప్రతిపాదనలు పెట్టి ఈ రాష్ట్రాభివృద్ధి కుంటుపడే విధంగా చేసారు. ప్రపంచంలో తనకన్నా పెద్ద సామ్యవాది లేడని శ్రీ ఎన్.టి. రామారావుగారు ప్రతిసారి చెప్పుకునేవారు. ఆయన దృష్టిలో దీర్ఘకాలికంగా ప్రయోజనాలిచ్చే ప్రాజక్టులకన్నా తాత్కాలికంగా ఉపయోగపడే ప్రాజక్టులే అవసరమనే తీరుతో వారు గొప్ప సామ్యవాది అని చెప్పుకొంటున్నారేమో మనకు తెలియదు. బడ్జెటు ప్రొవిజన్సు మనం ఒకసారి ఆలోచిస్తే మనకున్నటువంటి వనరులు ఏమిటి, మనకున్నటువంటి వనరులతో ఈ రాష్ట్రాన్ని ఎలాగ అభివృద్ధి పథంలోకి తీసుకొని వెళ్ళాలి అంటే – రెవిన్యూ రిసీట్స్ అయితేనేమి, పబ్లిక్ డెట్స్ అయితేనేమి, డిపాజిట్సు అయితేనేమి – అన్ని వనరులు కలిపి ఈ రోజు కేవలం రు. 5996.34 కోట్లు ఉంది. ఎరౌండు రు. 6 వేల కోట్లు మాత్రమే అన్న విషయం పరిగణనలోకి తీసుకున్నపుడు మనముందున్న ప్రధానమైన సమస్య ఈనాడు ఏఏ రంగాలకు ప్రయారిటీ ఇవ్వాలనే విషయంమీదే ముఖ్యంగా సభ్యులంతా తమ అభిప్రాయాలను వెలిబుచ్చవలసిన అవసరం ఉంది. రు. 6 వేల కోట్లు బడ్జెటులో ప్రాధాన్యతలనుబట్టి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొని వెళ్ళడానికి – పవర్ సెక్టారు అయితేనేమి, ఇరిగేషను సెక్టారు అయితేనేమి – అన్ని సెక్టార్సుకు, అదేవిధంగా సంక్షేమ పథకాలకు తగినంతగా కేటాయింపులు మన ఆర్థికశాఖామాత్యులు బడ్జెటులో పొందుపరిచారు. అందుకు వారిని

అభినందించవలసిన అవసరం ఎంతైనా ఉంది. గతప్రభుత్వం యొక్క పెర్ఫార్మెన్సు మనం చూడాలి. 1990-91 ఆంధ్రప్రదేశ్ బడ్జెటు బుక్‌లో ప్రభుత్వం ఇచ్చినటువంటి రెవిన్యూ అక్కౌంట్సులో టేబుల్ 9, పేజీ 19 చూస్తే తెలుస్తుంది. 1979-80లో రు. 1136 కోట్లు రెవిన్యూ రిసీట్స్ అయితే ఎక్స్‌పెండిచరు రు. 1014 కోట్లు అన్న విషయం గుర్తించాలి. అదేవిధంగా 1980-81లో రు. 1264.54 కోట్లు రెవిన్యూ రిసీట్సు అయితే ఎక్స్‌పెండిచరు రు. 1161.13 కోట్లు మాత్రమే. 1981-82లో రు. 1466.29 కోట్లు రెవిన్యూ రిసీట్సు అయితే ఎక్స్‌పెండిచరు రు. 1386.29 కోట్లు. అదేవిధంగా 1982-83లో అంటే తెలుగు దేశం గవర్నమెంటు వచ్చేప్పటికి రు. 1639.07 కోట్లు రెవిన్యూ రిసీట్సు అయితే ఎక్స్‌పెండిచరు రు. 1506.50 కోట్లు. అంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రానప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఏ సంవత్సరం చూసినా ఎక్స్‌పెండిచరు కన్నా రెవిన్యూ రిసీట్స్ ఎక్కువ ఉన్నాయని, ఈ లెక్కలద్వారా తెలుస్తున్నది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 1983-84లో చూస్తే రెవిన్యూ రిసీట్సు రు. 1953.36 కోట్లు అయితే రెవెన్యూ ఎక్స్‌పెండిచరు రు. 2041.93 కోట్లు అయింది. 1984-85లో రెవిన్యూ రిసీట్సు రు. 2293.78 కోట్లు అయితే రెవిన్యూ ఎక్స్‌పెండిచరు రు. 2462 కోట్లు అయింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రెవిన్యూ రిసీట్సు కన్నా రెవిన్యూ ఎక్స్‌పెండిచరు ఎక్కువ అయిందన్న విషయం ఈ టేబుల్‌ద్వారా అర్థం అవుతున్నది. ఈ బడ్జెటులో వీలైనంతవరకు రెవెన్యూ ఎక్స్‌పెండిచరును తగ్గించుకొని రెవెన్యూ రిసీట్సును పెంచుకోవలసిన అవసరం ఎంతో ఉంది. ఈ బడ్జెటులో కేటాయింపులను మనం ఒకసారి పరిగణనలోకి తీసుకొని చూడాలి. 1987-88లో రు. 1200 కోట్లు ప్లానింగు కమిషను ఎప్రూవ్ చేస్తే అప్పటి బడ్జెటు ప్రొవిజనులో రు. 1539.96 కోట్లు పెట్టడం జరిగింది. అంటే మన ప్లాన్‌లో రు. 1539.96 కోట్లు ఆ రోజున కేటాయిస్తే ప్లానింగు కమిషను ఎప్రూవ్ చేసినటువంటిది 1200 కోట్లు. మనం ఎక్కువ కేటాయింపులు చేసాము కాని రిసోర్సెస్ లేక ఖర్చు పెట్టుకోలేక పోయామనే విషయం కూడా గుర్తించుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజు 1990-91 లో ప్లాన్ కోసం రు. 1300 కోట్లు, ట్రైబల్ కంపోనెంట్ రు. 23 కోట్లు కలిపి మొత్తం రు. 1323 కోట్లు ప్లాన్ ఔట్‌లేకు ప్లానింగ్ కమీషన్ అప్రూవల్ ఇస్తే బడ్జెటులో రు. 1445 కోట్లు పెట్టుకొన్నాము. ప్లాన్ ఔట్‌లే క్రింద. గత ప్రభుత్వం కూడా 1987-88 లో బ్రహ్మాండంగా ప్లాన్ ఔట్‌లే పెట్టుకొని బడ్జెటు కేటాయింపు చేయడం జరిగింది. ఆరోజు మేము కూడా రాష్ట్రానికి పెద్ద ప్లాన్ ఔట్‌లే ఉందని బల్లలు చరిచి సంతోషం వ్యక్తపరిచిన సందర్భం ఉంది. కేవలం కేటాయింపులే జరిగాయి గాని ఆ డబ్బు ఖర్చుపెట్టలేదని తెలుసుకోవాలి. సర్వే ఆఫ్ ఎకనమిక్ ట్రెండ్స్ ఇన్ 1987-88 ఒకసారి తీసుకుని చూడండి. ఆ రోజు రాష్ట్ర ప్రభుత్వం 1987-88 లో ఇరిగేషన్ రంగానికి రు. 512.50 కోట్లు - హయ్యెస్టు ఇన్ ది హిస్టరీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ - కేటాయించడం జరిగింది. తెలుగుగంగకు, శ్రీశైలం లెఫ్ట కెనాల్‌కు నూరు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. కేటాయింపులకే పరిమిత మైన ఆ ప్రభుత్వం వాస్తవంగా ఖర్చు చేసింది ఏమీ లేదు. ఎక్కువ కేటాయింపులు చూపి ఖర్చు పెట్టకుండా బడ్జెటు కేటాయించడం మాత్రమే సరిపోదు. మన ఆర్థిక మంత్రి బడ్జెటు ప్రసంగంలో ఈ సంవత్సరం 196 కోట్ల రూపాయల లోటు ఉందని చెప్పారు. I can say our Finance Minister is a little more conservative. వారు కన్‌జర్‌వేటివ్‌గా కాలక్యులేట్ చేశారు. వాస్తవంగా మన బడ్జెటు

రిఫోర్సెస్ - మన ఆర్థిక మంత్రి కేంద్రం నుంచి రావలసిన - మన పన్నుల ద్వారా రావలసిన ఎమౌంటును తక్కువగా అంచనా వేసికొన్నారు. మొన్న పార్లమెంటులో సమర్పించిన బడ్జెటు బుక్స్‌లో రెవిన్యూ రిసీట్స్ బడ్జెటులో మన రాష్ట్రానికి రావలసిన షేర్ మన ఆర్థిక మంత్రి తీసుకున్న దాని కంటే కొంచెం ఎక్కువ ఉంది. ఈ నెల 19న పార్లమెంట్‌లో సమర్పించిన బడ్జెటులో మనరాష్ట్రానికి వచ్చే మన కోటా రు. 1086.21 కోట్లు - ఇన్ దిఫారమ్ ఆఫ్ టేక్సెస్ - మన రాష్ట్రానికి వస్తుంది. కానీ మన రాష్ట్ర ప్రభుత్వం షేర్ ఆఫ్ సెంట్రల్ టేక్సెస్ క్రింద రు. 989.35 కోట్లు తీసుకోవడం జరిగింది. దాదాపు రు. 96.86 కోట్లు తక్కువగా బడ్జెటులో తీసుకోవడం జరిగింది. కనుక లోటు రు. 196 కోట్ల కంటే తక్కువ ఉంటుంది - ఆర్థిక మంత్రి దీని గురించి వివరణ ఇవ్వాలి. ప్రాధాన్యతా రంగంలో - ముఖ్యంగా విద్యుచ్ఛక్తి గురించి - విద్యుచ్ఛక్తికి ఎంతో ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది. 1985-86 లో I have gone on record in the same House that by 1990 we will be having acute scarcity of power. అని ఇదే హౌస్‌లో అప్పుడు ఉన్న ఆర్థికమంత్రి మహేంద్రనాథ్ గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. అప్పటి ప్రభుత్వాన్ని కాషన్ చేసినా రానున్న పవర్ క్రయిసిస్ గురించి తెలియపరిచినా ఏమీ ఫలితం లేకపోయింది - Power has been totally neglected in the 7th Five Year Plan, అని ఆ ప్రభుత్వం గుర్తించాలి. ఈ ప్రభుత్వం 8వ ప్రణాళికలో విద్యుచ్ఛక్తికి మంచి కేటాయింపులు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రతి సంవత్సరం కేటాయింపులు ఎక్కువ చేయవలసిన అవసరం ఉంది. పవర్ జనరేషన్ అండ్ డిమాండ్ చూసినప్పుడు 7వ ప్రణాళికలో దాదాపు Power has been brought down to 20 per cent. 20 శాతం తక్కువ చేయగలిగాము - This sector has been totally neglected. ముఖ్యంగా ఎలక్ట్రిసిటీ బోర్డును రీకానిస్టిట్యూట్ చేయవలసిన అవసరం ఉంది. ఎంతో ప్రావీణ్యం ఉన్న ఇంజనీర్లు ఉండగా ఒక ఐ.ఏ.ఎస్. ఆఫీసర్‌ను ఛైర్మన్‌గా ఎందుకు పెట్టుకోవాలని అడుగుతున్నాను. థర్మల్ పవర్‌లో ఎంతో అనుభవం ఉన్న ఇంజనీర్లు ఉన్నారు, వారితో బోర్డును రీకానిస్టిట్యూట్ చేయవలసిన అవసరం ఉంది. థర్మల్ పవర్ స్టేషన్లు ఉత్పాదన గణనీయంగా పడిపోయిందని ప్రభుత్వం గుర్తించాలి. ఇప్పుడు ఉన్న కేటాయింపులు అట్లాగే ఉన్నా I request the Finance Minister to take note that even in the 8th Plan, we will be short of 18 per cent. అని మనవి చేస్తున్నాను. I have gone through the press statement of the Minister, whether it is correct or not the Minister has to clarify, that within four years he is going to eliminate power shortage. Is it possible with this meagre allocation? It may not be possible with this even in the 8th Five Year Plan. I request the Finance and Power Minister to verify this and take appropriate steps to solve this problem. ఈరోజు ఉన్న పరిస్థితిలో ప్రతి సంవత్సరం దాదాపు 450 మెగావాట్స్ గ్రిడ్‌కు ఏడ్ చేయాల్సిన అవసరం ఉంది - In the 8th Plan, we will be short of 18 per cent of power generation. పరిస్థితి అట్లా ఉన్నప్పుడు సంవత్సరానికి వెయ్యికోట్ల రూపాయలైనా

విద్యుచ్ఛక్తి మీద పెట్టే పరిస్థితి ఉంది. లేకపోతే పవర్ క్రయిసిస్ ఎలా పరిష్కరిస్తాము? ఇలాంటి పవర్ విషయంలో రాష్ట్ర పరిస్థితి, రాష్ట్ర పవర్ పరిస్థితి దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఈ విషయాలు కుప్తంగా చెప్పాలి. By 2,000 AD we can generate upto 15,000 MW of power based on gas కనీసం 8వ ప్రణాళికలో 2000 మెగావాట్ల విద్యుచ్ఛక్తి టార్గెట్‌గా పెట్టుకోవలసిన అవసరం ఉంది – మనకు ఉన్న రిసోర్సెస్ పరిగణనలోకి తీసుకోవలసిన అవసరంఉంది. 70 per cent of coal reserves are in the eastern region whereas in the southern region we have to depend more on the hydel power. We are facing the shortage of coasl in Singareni Collieries. The thermal stations based on the Singareni coal are facing shortage. కనుక గ్యాస్ బేసిస్ మీద విద్యుత్ ఉత్పత్తికి ఎక్కువ ఆధారపడవలసిన అవసరం ఉంది Nearly 12 to 13 million cubic metres of gas is being wasted at Bombay High. ఇంత గ్యాస్ వేస్టు అవుతున్నప్పుడు – I request the Hon'ble Minister for Power and Finance to get that gas to the national grid in the Southern region. సదరన్ గ్రిడ్‌ను నేషనల్ గ్రిడ్‌తో కలపవలసిన అవసరం ఉంది. మనము ఇప్పుడున్నటువంటి పరిస్థితి నుంచి బయటపడాలంటే గ్యాస్ బేస్ పైన యెక్కువ ఆధారపడవలసి వస్తుంది. కాబట్టి థర్మల్ పైన యెక్కువ ఆధారపడవలసి వస్తుంది కాబట్టి బొంబే హై లో 12,13 మిలియన్ క్యూబిక్ మీటర్స్ ఆఫ్ గ్యాస్ పర్ డే అవుతున్నది కాబట్టి దానిని మన సదరన్ గ్రిడ్‌కు కలపవలసిన అవసరం ఉంది. దీని మీద రాష్ట్రప్రభుత్వం తీవ్రంగా ఆలోచించి సెంట్రల్ గవర్నమెంటును కన్విన్స్ చేసి మన రాష్ట్రానికి బొంబే హై నుంచి గ్యాస్‌ను తీసుకుని రావలసిన అవసరం ఉంది. For Hyderabad City, I can propose one thing. One proposal is pending with the Government to generate 30 MW of power in gas based thermal station using municipal solid waste. It is Rs. 50 crores. It is lying with the Government. Government should review this project. ఈ పవర్ క్రైసెస్‌ను ఓవర్‌కమ్ కావడానికి మున్సిపల్ సాలిడ్ వేస్టు నుంచి పవర్‌ను జనరేట్ చేసే దానికి ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవలసిన అవసరంఉంది. ఇరిగేషన్ రంగానికి వచ్చినప్పుడు గత సంవత్సరం రాయలసీమ శాసనసభ్యులము అంతా 13 రోజులు నిరాహారదీక్ష చేసిన విషయం మన రాష్ట్రానికి తెలిసిన విషయమే. మేము చేసిన 13 రోజుల నిరాహార దీక్ష వేస్టు కాకుండా కొంత ఫలితం రావలసిన అవసరం యెంతైనా ఉంది. ఈ రాయలసీమ ప్రాంతానికి యిరిగేషను విషయంలో ప్రాముఖ్యం యివ్వాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఇప్పుడున్న పరిస్థితులను బట్టి రూ. 350 కోట్లు యిరిగేషన్‌కు కేటాయించడం జరిగింది. 1987-88లో తెలుగుదేశం ప్రభుత్వం రూ. 512 కోట్లు కేటాయించినారు కాని దానిని పూర్తిగా ఖర్చు పెట్టక కేవలం రూ. 290 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. కనీసం మీరు రూ. 350 కోట్లు కేటాయించినారు. దానిని ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంది. రాయలసీమకు ప్రధానమైన ప్రాజెక్టులలో తెలుగుగంగ ప్రాజక్టు ఒకటి. ఆ ప్రాజక్టుకు కేవలం రూ. 50 కోట్లు మాత్రమే కేటాయించి దానిని స్పీడప్ చేయాలంటే యెట్లా వీలు అవుతుంది? ఎందుచేతనంటే గత ప్రభుత్వ తెలుగుగంగకు రూ. 100 కోట్లు కేటాయించిన

రోజులలో దానిని ఖర్చు పెట్టలేకపోయింది. కనుక యీ ప్రభుత్వం కేటాయించిన రూ. 50 కోట్లు అయినా ఖర్చుపెట్టవలసిన అవసరం ఉంది. అంతేకాకుండా రాయలసీమకు ప్రధానమైనటువంటి శ్రీశైలం రైట్ బ్రాంచ్ కెనాల్ వరల్డ్ బ్యాంకు ఎయిడ్‌తో కవర్ అవుతుంది. కాబట్టి దీనిని యుద్ధప్రాతిపదిక మీద టేకప్ చేయాలి. సుంకేశుల బేరేజ్ గురించి మన బడ్జెటు ప్రసంగంలో చెప్పడం జరిగింది. యాక్చువల్‌గా సుంకేశుల బేరేజ్‌కు గల ప్రభుత్వం రూ.5 కోట్లు కేటాయించినారు. ఈ ప్రభుత్వం కేటాయించింది రూ.4 కోట్లు మాత్రమే. గత ప్రభుత్వం కేటాయించిన దానికన్నా తక్కువే ఉంది. కనీసం ఆ బేరేజ్‌కు కేటాయించిన మొత్తం ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంది. మా రాయలసీమలో కర్నూలు పార్లమెంటరీ నియోజకవర్గంలో ప్రధానంగా ఉన్న తుంగభద్ర లోలెవెల్ కెనాల్ బ్రీచెస్‌కు యీ బడ్జెటులో ఒక పైసా కూడా కేటాయింపు లేదు. ఆర్థికశాఖామంత్రిగారు యీ యిరిగేషన్ రంగంలో తుంగభద్రలోలెవెల్ కెనాల్ బ్రీచెస్‌కు కొంత డబ్బు కేటాయించాలి. ముఖ్యంగా గత ప్రభుత్వం యీ ప్రభుత్వం పైన కొంత భారాన్ని మోపిన విషయం వాస్తవమే. ఎందుచేతనంటే గాలేరు నగిరి సుజల స్రవంతి ప్రాజక్టు టేకప్ చేశారు. వెదర్ యిట్ ఈజ్ వయబుల్ అన్నది చెప్పలేదు. కాని వయబుల్ అనే ఉద్దేశ్యంతోనే తెలుగుదేశం ప్రభుత్వం ఆ ప్రాజక్టుకు కొంత డబ్బును కేటాయించడం జరిగింది. ఇప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వానికి చెబుతున్నాను. కనీసం తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన గాలేరు నగిరి సుజల స్రవంతిని మీరు యే మాత్రం అశ్రద్ధ చేయకుండా ! పర్మంటుకు అవకాశం ఉన్న వయబుల్ కోసం దీనిని తప్పకుండా టేకప్ చేసి వచ్చే బడ్జెటులో అయినా కొంత నిధిని కేటాయించవలసిన అవసరం ఉంది. అంతేకాకుండా యీ హంద్రీ నగిరి సుజల స్రవంతికి సంబంధించి గత ప్రభుత్వం కొంత భారాన్ని మనపైన పెట్టినా ముఖ్యంగా యెప్పుడూ కరువుకాటకాలకు నిలయమైన కర్నూలు జిల్లాకు రాయలసీమ ప్రాంతానికి యిది యెంతో ఉపయోగపడుతుంది. కాబట్టి దీనిని తప్పకుండా సర్వే చేయించి ప్రభుత్వం టేకప్ చేయాలి. గాలేరు, నగరి హంద్రీ సుజల ప్రాజక్టు, తెలుగుగంగ ప్రాజక్టు, శ్రీశైలం రైట్ కెనాల్ బ్రాంచ్ వీటి వర్క్ టేకప్ చేయాలి. మున్సిపాలిటీ విషయానికి వచ్చినప్పుడు యీ పరిస్థితి యెట్లా ఉంది అంటే మన ముఖ్యమంత్రిగారు మన సిటీలో పాదయాత్ర చేస్తూ అందులో కొన్ని సమస్యలు ఉన్నప్పుడు ఆ పనులు చేయించడానికి ముఖ్యమంత్రిగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్సు పాస్ చేసినారు. శాసన సభ్యులుగా మేము మీ నియోజకవర్గాలలో తిరుగు తున్నప్పుడు మాకు ఉన్న అధికారాలు యేమిటి? కనీసం ఒక బోర్‌వెల్ అయినా శాసన సభ్యుడు తన నియోజకవర్గంలో వేయించుకోలేని ఆర్థిక పరిస్థితి యీ రాష్ట్రంలో యెందుకు ఉంది? అని అడుగుతున్నాను. కనీసం శాసన సభ్యుడు తన నియోజకవర్గంలో మంచినీటి కొరతను తీర్చడానికి 10 బోర్‌వెల్స్ వేయించుకునే అవకాశం కల్పించడానికి ప్రభుత్వం కలక్టర్లకు ఆదేశాలు యివ్వాలి. మున్సిపాలటీస్ ఉద్యోగస్థులకు జీతాలు పే చేసే పరిస్థితి లేదు.— అంతేకాకుండా యీ నాడు మున్సిపాలిటీస్ శానిటేషన్‌ను మెయిన్‌టైన్ చేసే పరిస్థితి ఉందా? అని అడుగుతున్నాను. అట్లాగే యీ రాష్ట్రంలో ఉన్నటువంటి మున్సిపల్ కార్పొరేషన్స్‌కు యీనాడు యిదే పరిస్థితి ఉంది. ఈ ప్రభుత్వం యుద్ధప్రాతిపదికమీద యేదో ఒకటి ఆలోచించి ఆ సమస్యను తీర్చడానికి తప్పకుండా చర్యలు తీసుకోవాలి. అట్లాగే About 30 per cent of the population is living in urban areas యీనాడు. అర్బన్ యేరియాస్‌లో ఎం.ఎల్.ఏలు వారి నియోజకవర్గాల్లో తిరిగే పరిస్థితిలేదు.

అక్కడ వారి సమస్యలు తీర్చే పరిస్థితిలో లేము. అక్కడ ప్రధానంగా డ్రింకింగు వాటర్ సమస్య ఉంది. మా కర్నూలు జిల్లాలో డ్రింకింగు వాటర్ సమస్య ఉంది. గత ప్రభుత్వం క్లోసెల్ బాలెన్స్ ఫండ్స్ క్రింద జిల్లాకు రూ. 1 కోటి కేటాయించింది. మొత్తం రూ. 15 కోట్లు, రూ. 10 కోట్లు రిలీజ్ చేయలేదు. ఈ ప్రభుత్వం ఆ రూ. 10 కోట్లు మార్చి లోపల రిలీజ్ చేయడానికి తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా అయితే మేము మా నియోజకవర్గాలకు వెళ్లి కొన్ని పనులు చేయించడానికి అవకాశం ఉంటుంది.

ముఖ్యంగా యీ రాష్ట్రంలో దాదాపు ఒక కోటి మంది మైనారిటీస్ బిలో పావర్టీ లైన్‌లో బీదరికంలో ఉన్న విషయం మనందరికీ తెలుసు. ఈ మైనారటీ వారికీ ఆర్థిక సహాయం కల్పించడానికి ఖచ్చితంగా యెక్కువ మొత్తం కేటాయించవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

(కొంతమంది గౌ. సభ్యులు లంచ్ టైము అని సూచన చేశారు)

మిస్టర్ స్పీకర్:- టిఫిన్ ఏర్పాట్లు ఉన్నాయి. బడ్జెట్ లేదు. డబ్బు యివ్వాలంటున్నారు.

శ్రీ కె. రోశయ్య:- బడ్జెట్ అని కాదు - నర్సిరెడ్డిగారు, మరి మిత్రులు ఎవరికైనా కావాలంటే ఎరేంజ్ చేస్తాను.

శ్రీ యన్. వి. కృష్ణయ్య:- నాకు మాట్లాడడానికి అవకాశం యివ్వండి. నేను ఖచ్చితంగా మాట్లాడాలి.

మిస్టర్ స్పీకర్:- యిందాక మీరు హౌస్‌లో ఉన్నారా? చాలా సమయం అయిపోయింది.

శ్రీ యన్. వి. కృష్ణయ్య:- నాది ప్రత్యేకమైన స్పీచ్. అందరి శాసనసభ్యుల స్పీచ్ లాంటిది కాదు.

మిస్టర్ స్పీకర్:- టైము లేదు కదా'

శ్రీ యన్. వి. కృష్ణయ్య:- ఎట్లాగైనా నాకు మాట్లాడడానికి అవకాశం యివ్వాలి. ఏదైనా ఆల్టర్నేటివ్ ఏర్పాటు చేయాలి.

మిస్టర్ స్పీకర్:- ..... చంద్రశేఖర్‌గారూ మాట్లాడండి.

శ్రీ కె. చంద్రశేఖరరావు (సిద్ధిపేట):- 1990-91 సంవత్సరానికి ఆర్థికశాఖా మాత్యులు ప్రతిపాదించిన బడ్జెట్ ఈ రాష్ట్రములోని ప్రజానీకాన్ని నిరాశకు గురి చేసిందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని నేను మనవిచేస్తున్నాను. ప్రధానంగా వ్యవసాయ రాష్ట్రమైన మన ఆంధ్రప్రదేశ్‌లో మన రాష్ట్రంలో ప్రవేశపెట్టినటువంటి రాష్ట్ర బడ్జెట్‌ను చూసినప్పుడు రాష్ట్రములోని రైతులోకం గొప్ప నిరాశకు గురి అయిందని చెప్పక తప్పదని

మనవి చేస్తున్నాను. కార్మిక లోకము, విద్యార్థి లోకము, మైనారిటీస్‌ను ఎవరిని పెద్దగా పరిగణనలోనికి తీసుకోకుండా ప్రధాన రంగాలు ఈ మూడింటినీ- ఈ బడ్జెట్ నిర్లక్ష్యం చేసిందని మనవి చేస్తున్నాను. వారు చేసిన బడ్జెట్ ప్రసంగంలో 1989-90 సంవత్సరానికి వారు అంకెలు ఉల్లంఘించినప్పుడు ప్రణాళికా సంఘం 1300 కోట్ల రూపాయలకు ఈ బడ్జెట్‌ను ఆమోదించిందని చెప్పారు. ఆ ప్రభుత్వము 1400 కోట్ల రూపాయలకు ఖరారు చేశారు. తరువాత తప్పనిసరి పరిస్థితుల వలన దానిని 1251 కోట్ల రూపాయలకు కుదించబడిందని చెప్పారు. నికరమైన ఫిగరుగా కుదించబడిందని చెప్పారు. అది సరియైనది కాదు. వారికి సరియైన ఫిగర్సు అందలేదు. 1300 కోట్ల రూపాయలు అని ఏవైతే ఫిగర్సు వచ్చాయో ఆ ఫిగర్సు సరియైనవి కాదని మనవి చేస్తున్నాను. 1990-91 సంవత్సరానికి ప్రవేశ పెట్టిన 1445 కోట్ల రూపాయలు అని బడ్జెట్ ప్రసంగములో వారు చెప్పడం జరిగింది. అది కూడా వాస్తవం కాదని మనవి చేస్తున్నాను. అంకెల్ల గారడీ. అది విషయ వక్రీకరణ విషయంగా మీకు తెలియచేస్తున్నాను. వారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 196.56 కోట్ల రూపాయలు లోటు బడ్జెటుగా పరిగణిస్తున్నారు. యిటీవలనే ప్రభుత్వం ఎనౌన్సు చేసిన రద్దు చేసిన ఎంట్రీ టాక్సు 40 కోట్ల రూపాయల వరకు ఉంటుంది. 196.56 కోట్ల రూపాయలు ప్లస్ 40 కోట్ల రూపాయలు కలిపితే మొత్తం 236-56 కోట్ల రూపాయల వరకు లోటు ఉంటుంది. బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వము ప్రత్యేకముగా గిరిజన అభివృద్ధికి యిచ్చినది 23 కోట్ల రూపాయలు చేరి ఉంది. మొత్తం అంతా 250 కోట్ల రూపాయలకు చేరి ఉంటుంది. 1440 కోట్ల రూపాయలలో 250 కోట్ల రూపాయలు తీసి వేసే 1200 కోట్ల రూపాయలు వారు అందించి బడ్జెట్ పుస్తకాల వలన తెలుస్తున్నది. దీని వలన గత సంవత్సరాల ప్రణాళికా ఫిగర్సే యీ సంవత్సరము కూడా ఉంటున్నాయని ఏమీ పెరగలేదని సుస్పష్టముగా తెలుస్తున్నది. అంతేకాకుండా ప్రొఫెసరు, ప్రముఖ ఆర్థిక శాస్త్ర నిపుణులు బ్రహ్మానందంగా లెక్కల ప్రకారం 8 నుంచి 10 శాతము ఇన్‌ఫ్లేషను ఉంటుందని చెప్పడం జరిగింది. దానిని పరిగణనలోనికి తీసుకుంటే 100 కోట్ల రూపాయలు తక్కువ అయినప్పుడు రాష్ట్రములో ఏవిధంగా అభివృద్ధి సాధ్యమవుతుందని అడుగుతున్నాను. ప్రణాళికలో ఎంత ఖర్చు చేస్తున్నారనేది స్పష్టముగా గమనించవలసి ఉంది. స్పష్టముగా తెలిసిందే - గత సంవత్సరములో ప్రతిపాదించబడిన ప్రణాళిక బడ్జెట్ కంటే - అమలు జరిగిన ప్రణాళిక కంటే 1990-91 సంవత్సరములో అంతకంటే ప్రణాళిక పెట్టుబడి తగ్గితే రాష్ట్ర ప్రగతి పెరుగుతుంది, తగ్గుతుందని మనవి చేస్తున్నాను. అది వాస్తవం కాకపోతే మంత్రిగారు సమాధానంలో స్పష్టముగా చెప్పవలసి ఉంటుందని డిమాండు చేస్తున్నాను. 1440 కోట్ల రూపాయలు అమలు జరుపుతామని వారు ప్రతిపాదిస్తే - ఒకవైపు చూపించిన లోటు, కేంద్ర ప్రభుత్వం యిచ్చినటువంటిది గిరిజనుల కోసము ఖర్చు పెట్టకుండా ఉన్న మొత్తం 23 కోట్ల రూపాయలు, ఎంట్రీ టాక్సు రద్దు వలన ఏర్పడిన 40 కోట్ల రూపాయలు, యీ లోట్లన్నీ ఏ విధంగా తీరుస్తారు అని నేను ప్రశ్నించుతున్నాను. మీరు క్రొత్తగా టాక్సెస్ వేస్తామని బడ్జెట్‌లో చూపించలేదు. దొడ్డి దారిని, ఆర్డినెన్సులు ద్వారాను పన్నులు వేయవలసిన పరిస్థితి ఉందని, అంతకంటె గత్యంతరం ఏమీ ఉంటుందో గమనించవలసిందిగా కోరుతున్నాను. ఆర్థిక మంత్రిగారు రేపు క్రొత్త పన్నులు విధించ బోవడం లేదని శాసనసభకు గాని, రాష్ట్ర ప్రజలకు కాని వారు హామీ యివ్వ ఉండలేదు. వనరుల గురించి పన్నులు వేయకుండా, వనరుల ఏవిధంగా సమకూర్చుకుంటారో తెలియ చేయకుండా సభను ఆర్థిక మంత్రిగారు తప్పు త్రోవను పట్టించాలని చూస్తున్నారు.

9వ ఫైనాన్స్ కమీషను యిటీవల కాలంలో ఒక సూచన చేశారు. వచ్చే పంచవర్ష ప్రణాళికలలో రాష్ట్రాలకు వచ్చే వాటాల పెంపుదలకు చేసిన సూచనను కేంద్ర ప్రభుత్వం ఉన్నది ఉన్నట్లుగా ఏక్సెప్ట్ చేసినారు. ప్రణాళికా సంఘం ముందు మన ప్రభుత్వము వనరుల్ని ఎట్లాగు సమకూర్చుకుంటామో చెప్పకుండా ప్రణాళికా సంఘంతో వాదోపవాదాలు చేయకుండా దడ దడ లాడి, గడ బిడకు లోనై వారు చెప్పిన ఫిగర్సు ఒప్పుకుని వచ్చినట్లుగా ఉంది కాని ఫిగర్సు పెంచడానికి ఏమీ ప్రయత్నాలు చేసినట్లు లేదని మనవి చేస్తున్నాను. ఆర్థిక మంత్రిగారు ఒక అడుగు ముందుకు వేసి ఒక గొప్ప విషయాన్ని చెప్పారు. బడ్జెట్ ప్రసంగంలో వారు ఒక గొప్ప విషయం చెప్పారు. "1990–91 పెట్టుబడిని 1989–90 సంవత్సరపు పెట్టుబడితో పోల్చేటప్పుడు గౌరవనీయులయిన సభ్యులు ఒక విషయం దృష్టిలో వుంచుకోవాలి. అదేమిటంటే, ఏడవ ప్రణాళిక కాలంలో ఏర్పాటయిన ఆస్తులు – అంటే యిదివరకే క్రితము ప్లానులో క్రియేట్ చేసిన ఎస్సెట్స్ అన్న మాట – చేపట్టిన సర్వీసుల నిర్వహణకు గాను, ప్రస్తుత వార్షిక ప్రణాళిక రెవెన్యూ ఖాతాలోని కేటాయింపులను వచ్చే సంవత్సరపు బడ్జెట్‌లో ప్రణాళికేతర పద్దులకు కేటాయించడం జరిగింది. దీని ననుసరించి రాష్ట్ర ప్రణాళిక పథకములకు సంబంధించి నిర్ధారిత ఖర్చుల కొరకు 172 కోట్ల రూపాయలు 1990–91వ ప్రణాళికేతర బడ్జెట్‌లో చేర్చడం జరిగింది. 1990–91 సంవత్సరం గనుక నూతన పంచవర్షప్రణాళిక ప్రథమ సంవత్సరం కాకుండా వుంటే, ఈ 172 కోట్ల రూపాయలు కూడా ప్రణాళికా పెట్టుబడిలో కలిసి వుండేది. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకుంటే 1990–91 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వపు ప్రణాళిక పెట్టుబడి ప్రయత్నం 1617 కోట్ల రూపాయలని భావించవచ్చు." అని ఆ విధంగా భావించి తరించండి అని మన ఆర్థిక మంత్రిగారు చెప్పారు. 172 కోట్ల రూపాయలు కలిపి 1612 కోట్ల రూపాయలు అనే భ్రమలో పడి బ్రతకండి అని మన ఆర్థిక మంత్రిగారు భ్రమలో పడేశారు. అవి పాత ఎస్సెట్స్ మెయిన్‌టెనెన్సు కోసము యిచ్చారు. కాని క్రొత్త వాటికి ఖర్చు పెట్టడానికి వీలు
10 లేదని మనవి చేస్తున్నాను. ఈ రకంగా వారు వారి యొక్క విషయ వికేంద్రీకరణను ఈ సభలో ఏ విధంగానైతే చేశారో, అది బ్రహ్మాండమైన అభినందించేస్థాయిలో చేశారు. వారి ఆలోచనకు నా జోహార్లు అర్పిస్తున్నాను. ఈ బడ్జెటులో పేద ప్రజల గురించి గాని, రైతుల గురించి గాని ఆలోచన సరిగ్గాలేదు. చాలా మంది వక్తలు మాట్లాడుతూ, తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో తక్కువగా జరిగింది అభివృద్ధి. ఏదో రాష్ట్రము మోసపోయింది. రాష్ట్ర ప్రజలు మోసపోయారని ఇప్పుడే రామభూపాలచౌదరిగారు అన్నారు. ఈ సందర్భంగా కొన్ని విషయాలను మనవి చేస్తున్నాను. వీల్లు చేసింది ఏమిటి? దయచేసి ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగానికి సమాధానము చెబుతూ, మేము అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతయితే ప్రాధాన్యత ఇస్తామో, సంక్షేమ కార్యక్రమాలకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. బడ్జెటును ప్రవేశపెట్టే సమయంలోనే వారి యొక్క నీతి, వారి యొక్క విధానము పేద ప్రజల పట్ల హరిజన, గిరిజన బలహీన వర్గాల పట్ల వారికి ప్రేమ, అభిమానము ఎంత వుందో వారి గుట్టు బయట పడిపోయింది. సంక్షేమ కార్య క్రమాలకు, రెండు రూపాయల కే.జి. బియ్యం పథకానికి గండి కొట్టడం జరిగింది. గవర్నరుగారి ప్రసంగములో చెప్పింది ఒక విధంగా వుంటే, బడ్జెటును ప్రవేశ పెట్టినప్పుడు యింకో విధంగా చెబుతూ, సభను తప్పు త్రోవన పట్టించడం జరిగిందని నేను స్పష్టంగా ఆరోపణ చేస్తున్నాను. చాలామంది వక్తలు మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వహయాంలో

జరిగిన కార్యక్రమాలను సమీక్ష చేశారు. ఆర్థిక మంత్రిగారు కూడా బడ్జెటు సమర్పణకు ముందుగా, శ్వేత పత్రముద్వారా వారు కొన్ని విషయాలను వారికి తోచిన మేరకు తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా దాన్ని గురించి చెప్పవలసిన బాధ్యత మా మీద వుంది. ఒక విషయం స్పష్టంగా వుంది. కేటాయింపుల విషయంలో గవర్నరుగారి ప్రసంగములో ఒక విధంగా వుంటే, దానికి భిన్నంగా బడ్జెటులో చూపడం జరిగింది. పేద ప్రజలకు, రైతులను, శ్రామికులను,మైనారిటీ వర్గాలను పూర్తిగా నిర్లక్ష్యము చేశారు. గతములో 7 సంవత్సరాలు నిరంతర కృషితో, క్రమశిక్షణతో, రాష్ట్రము యొక్క అభివృద్ధినే ఏకైక ధ్యేయంగా పెట్టుకొని, పనిచేసి, రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పథములో పెట్టిన తెలుగుదేశ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈనాడు అభివృద్ధి తిరోగమనం మొట్టమొదటి సంవత్సరంలోనే అధికారం చేపట్టిన తరువాత ఈ ప్రభుత్వము అమలు పెట్టిందని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వము ప్రవేశపెట్టిన శ్వేత పత్రము యొక్క వాలిడిటీని, శాంక్టిటీని గురించి మీరు ఆలోచన చేయండి. ప్రతిపక్ష నాయకులందరూ బడ్జెటు ప్రసంగములో చెప్పారు. శ్వేత పత్రములో చెప్పిన సంఖ్యలకు బడ్జెటులో చెప్పిన సంఖ్యలకు తారతమ్యం వుంది. కేవలం రాజకీయ పరమైన ఉద్దేశముతో దాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని స్పష్టంగా తెలుస్తున్నది. తెలుగు దేశ ప్రభుత్వపు 7 సంవత్సరాల కాలంలో ఎటువంటి అభివృద్ధి సాధించబడిందో, ఎటువంటి కార్యక్రమాలు జరిగాయో రోశయ్యగారు అందించిన పుస్తకంలోనే సుస్పష్టంగా అద్దం పట్టినట్లు కనబడుతున్నది. నేను వేరేగా ఎక్కడనుండో చెప్పడం లేదు. వారు అందించిన పుస్తకం నుండే కొన్ని చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను.

1982-83 సంవత్సరంలో ఆంధ్రరాష్ట్రములో అధికారంలోకి వచ్చిన కాంగ్రెసేతర ప్రభుత్వము తెలుగుదేశం ప్రభుత్వము. ఇది ఏరకంగా కృషి కొనసాగించిందో, రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిందో కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను.

ఆనాడు కేంద్రములో అధికారంలో వున్న కాంగ్రెసు ప్రభుత్వము తెలుగుదేశం ప్రభుత్వానికి ఎన్ని ఆటంకాలు, అడ్డంకులు, అవరోధాలు కల్పించిందో అవన్నీ జ్ఞాపకం చేసుకోవలసిన అవసరముంది. ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వము ఎన్నో భారీ నీటిపారుదల ప్రాజెక్టులకు, ఎన్నో పరిశ్రమలకు, రాష్ట్ర ఆర్థిక అభ్యున్నతికి పాటుపడి రాష్ట్రాన్ని ముందుకు తీసుకొని పోవాలనే ఉద్దేశముతో, రూపకల్పన చేసి, కేంద్రానికి క్లియరెన్స్ కోసము పంపితే, ఏ ఒక్కదానికి అయినా క్లియరెన్స్ అవకాశం వచ్చిందాయని ప్రశ్నిస్తున్నాను. ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వము పంపిన తెలుగు గంగ ప్రాజెక్టుగాని, శ్రీరాంసాగర్ 2వ దశగాని, శ్రీశైలం లిఫ్టు ఇరిగేషన్ కెనాల్‌గాని, పోలవరం ప్రాజెక్టు గాని, వంశధార స్టేజి 2 కాని, మనుగూరు కోల్ లింకేజి ప్రాజెక్టు గాని, ఏ ఒక్కదానికి కూడా కేంద్రములో వున్న ప్రభుత్వము అనుమతి ఇవ్వడానికి, క్లియరెన్స్ ఇవ్వడానికి అనేక ఇబ్బందులకు గురిచేసింది. తెలుగుదేశం ప్రభుత్వము వచ్చీరాగానే అప్పటివరకు లేని దాన్ని, ఒక కొత్తదనాన్ని సృష్టించి, రాష్ట్ర ప్రభుత్వానికున్న ఓవర్‌డ్రాఫ్టు సౌకర్యాన్ని వెంటనే నిలుపుదల చేయాలని రిజర్వు బ్యాంకు ఉత్తరువులు ఇచ్చేలాగా చేసి, ఆ ఫెసిలిటీని త్రొక్కేశారు. భారీ పరిశ్రమల విషయం చూస్తే, మన రాష్ట్రానికి చెందిన ఇ.సి.ఐ.ఎల్. ద్వారా కలర్ ట్యూబ్ ప్రాజెక్టును రాష్ట్రాభివృద్ధి కోరకు కేంద్రానికి పంపితే, అనుమతి యిచ్చిన సందర్భం రాలేదు.

అదేవిధంగా అల్యూమినియం ప్లాంట్‌గాని, విశాఖపట్టణం దగ్గర ప్రతిపాదించిన పెట్రో కెమికల్ ప్లాంట్‌గాని కేంద్ర ప్రభుత్వము ఉద్దేశపూర్వకంగా ఆనాడు పర్మిట్ గాని, లైసెన్స్ క్లియరెన్స్ గాని ఇవ్వని పరిస్థితి అందరకు తెలుసు. ఇవ్వకపోగా, వ్యక్తిగతంగా తమరికి బాగా తెలుసు. తమరిది మెదక్ జిల్లా. నాది కూడా అదే జిల్లా. మన జిల్లా నుండి అప్పటికే మంజూరయిన ఆర్డెన్స్ ఫ్యాక్టరీలో కేవలం రాజకీయ కారణాలతో ఒక ముఖ్యమైన ఇంజిన్స్ తయారు చేసే భాగాన్ని, రాజకీయ దురుద్దేశముతో ఆనాడు జనము, నిరుద్యోగులు గందరగోళం చేస్తున్నా, పట్టించుకోకుండా తమిళనాడు స్టేట్‌కు తరలించడం అందరికి తెలుసు. ఆనాటి కేంద్ర ప్రభుత్వము ఈ విధంగా ఎన్నో ఆటంకాలు, అడ్డంకులు పెట్టడం జరిగింది. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోరకు ఏకైక లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వము ఏవిధంగా అభివృద్ధిని సాధించింతో ఈ సందర్భంగా చెప్పవలసిన అవశ్యకత వుందని మనవి చేస్తున్నాను. ఎవరు కాదన్నా, ఔనన్నా, రోశయ్యగారు ఇచ్చిన పుస్తకంలోని ఫిగర్స్-82-83 సంవత్సరంలో వారిచ్చిన ఫిగర్స్ నుండే చెబుతున్నాను. వేరే ఎక్కడ నుండో కాదు. మనసులో ఆలోచించుకొని చెప్పిన కట్టుకథ కాదు. రాష్ట్ర వార్షిక ఆదాయం రు. 1,639 కోట్లు వుండేది. 1989-90 సంవత్సరానికి వచ్చేటప్పటికి, వార్షిక ఆదాయం రు. 4861.50 కోట్లకు పెరిగింది. ఇది అభివృద్ధి అంటారా కాదంటారా? ఆర్థిక మంత్రిగారి భాషలో దీన్ని ఏమంటారు? మా భాషలో మేము అభివృద్ధి అంటాము. మూడు రెట్లు వార్షిక ఆదాయం కేవలం 5-6 సంవత్సరాల స్పాన్‌లో, చిన్న సమయంలోనే అంత త్వరగా పెంపొందించడం జరిగిందని అంటే, ఎంత డిసిప్లిన్‌తో, ఎంతో పట్టుదలతో, ఎంతో క్రమ శిక్షణతో చేసివుంటే తప్ప, ఇది సాధ్యమయ్యేది కాదు. దయచేసి సభవారు ఆలోచించాలని మనవి చేస్తున్నాను. మొన్ననే పంచాయతీరాజ్ మంత్రిగారు ప్రకటన చేస్తూ, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 30-36 సంవత్సరాల కాలం ఈ రాష్ట్రాన్ని సుదీర్ఘంగా కాంగ్రెసు పార్టీ పరిపాలన చేసిన విషయం అందరికి తెలుసు. పేద ప్రజల సంక్షేమం పట్ల వారు ఏమి చేశారో దయచేసి గమనించాలని మనవి చేస్తున్నాను. కాంగ్రెసు ప్రభుత్వకాలంలో 46,630 ఇండ్లను మాత్రమే కట్టారు. తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో 11,70,271 ఇండ్లను చేపట్టి, అందులో 9,58,943 ఇండ్లను పూర్తి చేసి, హాండోవర్ చేయడం జరిగింది. ఇప్పుడే ప్రజలు దానిలో నివశిస్తున్నారని చెప్పారు. అంటే బలహీన వర్గాల వారి కోసము జరిగిన సంక్షేమం కాదా ఇది అని అడుగుతున్నాను. సంవత్సరానికి లక్ష 45 వేల యిండ్ల చొప్పున 7 సంవత్సరాలలో 9,58,943 ఇండ్లను కట్టించి ఇస్తే, ప్రజల సంక్షేమం జరగలేదని అంటే ఏవిధంగా అర్థం చేసుకోవలెనో మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. అంతేకాకుండా గతములో 36 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో వ్యవసాయం చేసుకునే రైతులకు ముఖ్యంగా మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ అట్లాంటి వెనుక బడినటువంటి అప్ లాండు ఏరియాలకు ఈనాడు ఎలక్ట్రిసిటీ కనెక్షన్లు ఎంతో అవసరం అధ్యక్షా. వ్యవసాయదారులకు గతములో 35 సంవత్సరాల కాలములో ఐదు లక్షల ఇరవై వేల కనెక్షన్లు వ్యవసాయ పంపుసెట్లకు ఇస్తే తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో కేవలం 7 సంవత్సరాల కాలంలో 5 లక్షల 7 వేల వ్యవసాయ పంపుసెట్లకు కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఇది ఒక రకంగా పేద రైతుల కోసం, చిన్న సన్నకారు రైతులకోసం ఈనాడు అప్‌లాండు ఏరియాలో ఉండే రైతులకోసం చేసినటువంటి ఎక్స్‌పాన్షన్ కార్యక్రమం సౌకర్యం కాదా, ఇది డెవలప్‌మెంటు కాదా అని చెప్పి నేను

ఈనాడు మన ఆర్థిక శాఖా మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. మరి అదే విధంగా గతములో మంచి నీటి సదుపాయము, అధ్యక్షా, 35 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో కేవలం 5,698 గ్రామాలలో మంచి నీటి సదుపాయము ఉంటే మంచి నీటి సమస్య తీర్చబడి ఉంటే మరి కేవలము 7 సంవత్సరాల తెలుగుదేశం పరిపాలనలో 19,448 గ్రామాలకు ఈనాడు మంచి నీటి కొరతను తీర్చి వేసి మంచి నీటి సమస్యను పరిష్కరించడం జరిగినటువంటి సత్యం రోశయ్యగారు చెప్పిన రికార్డులో మరి ఈ రోజు పొద్దున పంచాయతీరాజ్ మినిష్టరు చెంగారెడ్డిగారు చెప్పినటువంటి ప్రకటనలో స్పష్టంగా తెలియజేయడం జరిగింది. మరి ఇది అభివృద్ధి కాదు అంటారా అని, ప్రజా సంక్షేమం కాదా, అది ప్రజల కోసం చేయబడ్డ కార్యక్రమం కాదా అని నేను అడుగుతూ ఉన్నాను. మరి గత ప్రభుత్వము కాలములో వెనుకబడిన విద్యార్థుల కోసము నిర్మించబడినటువంటి వసతీ గృహాలు కేవలము 610 మాత్రమే ఉండేవి. తెలుగుదేశం ప్రభుత్వం 657 వసతి గృహాలను నిర్మించి వారికి అందచేయడం జరిగింది. మరి అది కూడ అభివృద్ధి కాదు అంటారా? అదే విధంగా గతములో ఎప్పుడూ లేనంతగా రాష్ట్రములో ఉండేటటువంటి ఎవరూ పట్టించుకోకుండా దిక్కులేకుండా ఉండేటటువంటి పేద వితంతువులు 54 వేల 500 మంది వితంతువులకు వ్యాపితంగా పెన్షన్ సౌకర్యం కల్పించింది తెలుగుదేశం ప్రభుత్వం కాదా అని నేను అడుగుతూ ఉన్నాను. అదే విధంగా 6.03 లక్షల వ్యవసాయ కార్మికులకు ఈనాడు నెలకు ఇంత జీవన భృతి పెన్షన్ ఇచ్చింది తెలుగుదేశం ప్రభుత్వం కాదా అని ఒకసారి ఆలోచించాలని కోరుతూఉన్నాను. అదే విధంగా గతములో ఎప్పుడూ లేని విధంగా, గతములో పని చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీసం ఆలోచనకు కూడ రాని వాస్తవ విషయాన్ని తీసుకుని గ్రామీణ పారిశుధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని 35 వేల 333 మరుగు దొడ్లను నిర్మించి గ్రామీణ ప్రాంతంలో తెలుగుదేశం ప్రభుత్వం అందించిన విషయం గమనించాలని చెప్పి మనవి చేస్తున్నాను. అదే విధంగా విద్యా రంగంలో మూడు విశ్వవిద్యాలయాలను స్థాపించి 144 రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రారంభించి విద్యా విధానంలో కొత్త విధానాన్ని ప్రోత్సహించాలి అనే ఉద్దేశంతో మరి వొకేషనలైజేషన్‌ను వృత్తి విద్యా కోర్సులను ప్రారంభించి అదే విధంగా దృశ్యశ్రవణ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి తెలుగుదేశం ప్రభుత్వం పని చేయలేదా ఈ కార్యక్రమాలు రాష్ట్రంలో జరగలేదా అని అడుగుతున్నాను. అదే విధంగా గతములో అసలే లేనటువంటి వాటిని గ్రామీణ ప్రాంతం రైతులకు సౌకర్యం కల్పించే విధంగా 73,371 బయోగాస్ ప్లాంటులను అందించింది అని కూడ ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఇటువంటి మంచి కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతంలో ఉండే వ్యవసాయక జనానికి, పేద జనానికి బలహీన వర్గాల జనానికి ఈనాడు చక్కని పద్ధతులలో క్రమశిక్షణలో తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తే మరి మన ఆర్థిక మంత్రిగారు వచ్చి ఒక శ్వేత పత్రాన్ని ప్రకటించి అయ్యా మొత్తం ఖజానా ఖాళీ చేసి పోయింది నేను ఖర్చు పెట్టుకోడానికి డబ్బులు లేవు అని చెప్పి ఒక రకమైనటువంటి రాజకీయ దురుద్దేశంతో, అధ్యక్షా, నేను ఈ మాట వాడుతూ ఉన్నాను. రాజకీయ దురుద్దేశంతో గత ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలి ప్రజలలో అన్‌పాపులర్ చేయాలి అని ఏకైక లక్ష్యముతో వారు ఒక వైట్ పేపరు ప్రకటించినారు అధ్యక్షా. వైట్ పేపరులో వచ్చినటువంటి సత్యాలను గురించి నేను చర్విత చరణం చేయదలచుకోలేదు. నిన్న మొన్న ప్రతిపక్ష నాయకులందరు ఆ ఫిగర్సు అన్ని బాగా టాలీ చేసి కూడ చెప్పడం జరిగింది, మరి గాని [illegible] నిలువన ఏమిటి. శాన్‌క్టిటీ ఏమిటో మనకు తెలిసి పోయింది. సభకు

తెలిసిపోయింది. ఈనాడు రాష్ట్ర ప్రజానీకానికి కూడ తెలిసిపోయింది. ఇక్కడ ఇంకో విషయం మీకు చెప్పవలసి ఉంది. కేంద్రం అందించినటువంటి స్టాటిస్టిక్సు అధ్యక్షా, ఇవి ఎక్కడనుంచో తెచ్చినవి కావు, కేంద్రప్రభుత్వము, మొన్నటి వరకు అధికారంలో ఉన్న కేంద్రప్రభుత్వము ఇచ్చినటువంటివి. మొట్టమొదటి వార్షిక ప్రణాళిక అమలులో ఉన్నప్పుడు ఈ దేశంలో 15 మేజరు స్టేట్సులో మన ఆంధ్రప్రదేశ్ అప్పటి స్థితిగతులు పర్ కాపిటా ప్లాన్ అవుట్‌లే ప్రకారం 9వ ప్లేసులో ఉండేది. మరి దాని తరువాత, మొదటి పంచవర్ష ప్రణాళిక తరువాత మిగతా పంచవర్ష ప్రణాళికలు అమలు జరిగినప్పుడు ఆటోమాటిక్‌గా మన రాష్ట్రం యొక్క స్థానం 13వ స్థానానికి పడిపోయింది. 1983వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చిన తరువాత ఆ స్థానం పునరుద్ధరించబడి 1989 వరకు అది 9వ స్థానానికి వాపసు రావడం జరిగింది. దానిని బట్టి మనకు స్పష్టంగా తెలిసేది ఏమిటంటే మరి గతములో కాంగ్రెస్ పరిపాలన ఏవిధంగా ఉన్నది కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఫిగర్సు అధ్యక్షా, వారు పబ్లిష్ చేసినటువంటి స్టాటిస్టిక్సుతో నేను చెబుతూ ఉన్నాను కావాలంటే తమకు కూడ పంపిస్తాను. మరి అప్పుడు వారిది ఏ విధంగా జరిగింది, ఖజానా దివాళా తీసింది అనే దానికి అది నిదర్శనమా అని అడుగుతున్నాను. ఎవరు దివాళా తీయించినారు ఖజానాను, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి వాస్తవంగా ఎవరు ప్రయత్నం చేసినారు? ఈ కల్లబొల్లి మాటలతో అసత్య ప్రకటనలతో ఎందుకు అందరిని మోసము చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు అని చెప్పి నేను ఈ సందర్భంగా మన ఆర్థిక మంత్రిగారిని ప్రశ్నిస్తూ ఉన్నాను. వాస్తవాలు ఈ విధంగా ఉంటే ఈ వాస్తవాలను వక్రీకరించి ఏదో శ్వేత పత్రాలు ప్రకటించి రాజకీయ లబ్ధి పొందాలి అంటే అది సాధ్యము కాదు. వారి ఆలోచన భ్రమగానే మిగిలిపోతుంది అని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ఈనాడు పర్ కాపిటా డెట్ గురించి ఆలోచన చేస్తే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న సందర్భంలో కేంద్రప్రభుత్వం వారు ప్రకటించినటువంటి స్టాటిస్టిక్సు ప్రకారం ఇంకా కొన్ని వివరాలను తెలియజేస్తాను. ఆంధ్రప్రదేశ్ 970 రూపాయలు పెర్‌కాపిటా డెట్ అవుట్‌లే ఉంది. అదే విధంగా గుజరాత్ 1352, కర్నాటక 978, కేరళ 1226, మధ్యప్రదేశ్ 981, మహారాష్ట్ర 1170 అదే విధంగా ఒరిస్సా 1272 ఈవిధంగా ఎన్నో రాష్ట్రాలలో కాంగ్రెస్ పరిపాలన ఉన్నటువంటి రాష్ట్రాలలో మరి కొన్నిచోట్ల మనరాష్ట్రంకంటే ఎక్కువగానే పర్ కాపిటా డెట్ అవుట్‌లే ఎందుకు ఉన్నది అది ప్రగతికి నిదర్శనమా లేదా మరి ప్రగతి లేని దానికి నిదర్శనమా దయచేసి ఒకసారి ఆలోచించాలని నేను మనవిచేస్తున్నాను. మరి అటువంటి పద్ధతిలో అటువంటి పరిస్థితిలో వాస్తవాలు ఉన్నప్పుడు శ్వేతపత్రాలు ప్రకటించి ఆ ఖజానా ఖాళీ అయిందని ప్రకటించడం మరి ఏదైనా ఖాళీ ఉంటే అది మన ఆర్థిక మంత్రిగారి అవగాహన ఖాళీ గాని వాస్తవంగా ఖజానా ఖాళీ లేదని చెప్పి మనవి చేస్తున్నాను. ఖజానా గురించి ఖాళీ గురించి ప్రస్తావించవలసి వచ్చినప్పుడు ఇంకొక విషయం కూడ ఇప్పుడు చెప్పవలసి వస్తున్నది అధ్యక్షా. ప్రభుత్వం అనేది మారువాడి కొట్టు, చిల్లరకొట్టుకాదు, పచారీ కొట్టు కాదు అధ్యక్షా. గవర్నమెంటు ఈజె ప్రొసెస్ ఆఫ్ డెవలప్‌మెంటు. వచ్చినటువంటి డబ్బును ప్రజల నుంచి వివిధ రకాల ద్వారా పద్ధతుల ద్వారా స్వీకరించినటువంటి డబ్బును ప్రభుత్వం ఒక ధర్మ కర్తగా తిరిగి ప్రజాభ్యుదయం కోసం ఖర్చు పెట్టేటటువంటి సంస్థగాని ఎన్ని వచ్చినాయి, ఏ బ్యాంకులో పెట్టినాము, ఎక్కడ వడ్డీకి ఇచ్చినాము ఎంత

పెంచుకున్నాము అనేటటువంటి లెక్కలు తీసుకోవడం కాదు ఎప్పుడూ కూడ అటువంటి ఆలోచన సమంజసమైనటువంటిది కాదు సరి అయినటువంటిది కాదు అని తెలియజేస్తున్నాను ఇటువంటి ఆలోచనలను ఇకనైనా ఆర్థికమంత్రిగారు విరమించి వాస్తవాలను వారియొక్క సమాధానంలో నేను ఇచ్చిన ఈ రెండు స్టాటిస్టిక్సు వాస్తవమా కాదా వారు మనవి చేయాలని నేను సూటిగా అడుగుతున్నాను. 1990–91 సంవత్సరానికి వారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ యొక్క ఘనత అధ్యక్షా, వారు చెబుతూ ఉన్నారు, బ్రహ్మాండమైనటువంటి బడ్జెట్‌లో రాష్ట్రాన్ని మేము బ్రహ్మాండముగా ముందుకు తీసుకుని పోతాము, చాలా అభివృద్ధి చేస్తాము అని చెబుతూఉన్నారు. నేను మొదలే మనవిచేసినట్టు ఇది రైతులోకాన్ని, కార్మిక లోకాన్ని రాష్ట్రంలో ఉండే విద్యార్థిలోకానికి, మైనారిటీలను అందరిని నిరాశకు గురి చేసిన బడ్జెట్ వారు యిచ్చిన బడ్జెట్ ఇన్ బ్రీఫ్ అనే పుస్తకములోనుంచి కొన్ని సంఖ్యా వివరాలు నేను ఉటంకిస్తున్నాను. ఎందుకంటే మన రాష్ట్రం వ్యవసాయ రాష్ట్రం అని చెబుతున్నారు, వ్యవసాయదారుల పట్ల వారి వైఖరి ఏమిటో మనకు స్పష్టంగా తెలుస్తూ ఉంది. ఎన్ని బాధలు వ్యవసాయదారులకు వున్నాయో మనకు తెలుసు. వ్యవసాయ రంగాన్ని మనం తీసుకున్నప్పుడు ఈనాడు మీకు తెలుసు ఎన్నో సంవత్సరాలు ఎంతో ఆవేదనతో ఎంతో కుమిలిపోతూ ఎంతో బాధలలో ఉన్నటువంటి రుణముతో ఆవేదనతో ఉన్నటువంటి రైతులకు ఈనాడు అంధకారంలో ఆశాకిరణంగా ఈనాడు కేంద్రంలో అధికారంలోనికి వచ్చినటువంటి నేషనల్ ఫ్రంటు ప్రభుత్వము చాల పెద్ద ఎత్తున బృహత్తరమైనటువంటి కార్యక్రమాన్ని తీసుకున్నది. ఇక్కడ నేను ఒక మాట అడుగుతూ ఉన్నాను; స్పష్టంగా దయచేసి ఆర్థిక మంత్రిగారు చెప్పవలసి ఉంది. ఎందుకంటే మన ముఖ్యమంత్రిగారు గాని రాష్ట్ర సహకార శాఖ మంత్రి దివాకరరెడ్డిగారు వివిధ సందర్భాలలో బహిరంగ సభలో వివిధ వేదికల ద్వారా చాలా ఇన్‌కన్‌సిస్టెంటు స్టేటుమెంట్సు ఇస్తూ ఉన్నారు. ఈవేళ కేంద్ర ప్రభుత్వం రైతులకు అప్పులను మాఫీచేయాలి అని చెప్పి ఒక సంకల్పం చేసింది. చిన్న సన్నకారు రైతులకు చేతి వృత్తులవారికి చేయాలని చెప్పి చేసింది. అది తప్పా, మంచిదా, కాదా, వెదర్ యూ ఆర్ వెలకమింగిట్ ఆర్ నాట్. ప్లీజ్ మేక్ కాటగారికల్ స్టేటుమెంటు. ఆ పథకం ఉండాలని మీరు కోరుకుంటున్నారా దయచేసి మీరు స్పష్టం చేయాలని నేను కోరుతూ ఉన్నాను. కేంద్రం ఒక సూచన మీకు ఇచ్చింది, ఏదైనా పెట్టమంటే పది కోట్లు పెట్టమంటే పెట్టమనవచ్చు. లేకపోతే వద్దు అని కూడ చెప్పవచ్చు. అధ్యక్షా, కాని అది స్వాగతం పలకవలసినటువంటి కార్యక్రమానికి ఎంతో దానికి ఉప్పొంగి ఉత్తేజపడి వెలకం చేయవలసినటువంటి కార్యక్రమాన్ని వీరు వక్రభాష్యం చెబితే నానా రకాలుగా మరి ముఖ్యమంత్రిగారు, సహకార శాఖ మంత్రిగారు రైతులు అదిరిపోయే విధంగా రైతులు బెంబేలు పడే విధంగా మీరు అప్పులు కట్టండి కట్టి తీరాలి అని ఒకరు ఒక రకముగాను ఇంకొకరు ఇంకో రకముగాను ప్రకటన చేస్తున్నారు. మరి ఇదేనా అధ్యక్షా, వారికి రైతుల పాలిట ఉన్న ప్రేమ. దయచేసి ఆర్థిక మంత్రిగారు వారి ఖజానా పర్మిట్ చేసినా చేయకపోయినా ఎదో ఒక పద్ధతిని మీరు సూచించండి. మీరు ఆ కార్యక్రమం కేంద్రప్రభుత్వం ప్రతిపాదించినటువంటి పది వేల అప్పు మాఫీ అనే కార్యక్రమం ఏ విధంగా మీరు అన్వయించుకుంటారు. మీరు వనరులను దృష్టిలో పెట్టుకుని మీకు ఉండే పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఏ విధంగా మీరు దీనిని అన్వయించుకుని చేయగలుగుతారు ఆలోచించండి గాని దీనిని వద్దు అనే విధంగా ఆ వైఖరి మాత్రం చాల దురదృష్టకరం, ఈ రాష్ట్ర రైతుల పాలిట శాపము అని చెప్పి నేను

మనవి చేస్తున్నాను. దయచేసి ఆ వైఖరిని వెంటనే విడనాడి ముఖ్యమంత్రిగారు కాని, ఆర్థిక శాఖామంత్రిగారు కాని స్పష్టముగా దీని మీద ప్రకటన చేయవలసిన బాధ్యత వారి మీద ఉందని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ఈనాడు మీకు తెలుసు. భూమి మాదే - నా భూమి కూడా అట్లాగే ఉంది వ్యక్తిగతంగా మా వారికి సంబంధించినది నాకు వారసత్వములో వచ్చిన భూమి - ఏదైనా బ్యాంకుకు పోవాలంటే, అప్పు కావాలంటే జరగదు. ఎక్కే గుమ్మం దిగే గుమ్మం, ఆ నకళ్లు పట్టుకురా, ఈ నకళ్లు పట్టుకురా డాక్యుమెంట్స్ పట్టుకురా అనే పద్ధతిలో కోట్లాది రైతులు ఈ రాష్ట్రములో ఎంతో సతమతమవుతున్న విషయాన్ని గమనించి గతములో తెలుగుదేశం ప్రభుత్వము పట్టాదారు పాస్‌బుక్స్‌ను పటిష్టముగా అందించడానికి ప్రయత్నం చేసిన విషయం మీకు తెలుసు. గతములో ఏ కార్యక్రమం తీసుకోబడిందో మీకు తెలుసు. మరి అటువంటి కార్యక్రమాన్ని ఏమి చేయబోతున్నారో అనే దానిని గురించి బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావన లేదు. దాని విషయములో స్పష్టముగా ఆర్థిక శాఖామంత్రిగారు తెలియజేయవలసిన అవసరం ఉంది. నేను ఒక ప్రశ్న అడుగుతున్నాను. భూమి నాది, ఎక్కడి నుంచో తెచ్చుకున్నది కాదు. నాది అని సర్టిఫై చేస్తూ ఒక కాగితం ముక్క ఇవ్వలేని ప్రభుత్వం ఒక ప్రభుత్వంకాజాలదు. కాబట్టి, దయచేసి ఆ కార్యక్రమాన్ని చేపట్టవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది. ఇప్పటికే అది. బాయిలింగ్ స్టేజ్‌లో ఉంది. తమకు బాగా తెలుసు, తమరు అడ్వకేట్. ఈ భూములకు సంబంధించిన కేసులు ఎన్ని వివాదాలలో కోర్టులలో ఎన్నో స్థానాలలో పెండింగులో ఉండడం వల్ల రైతులోకం ఎంత బాధాకరంగా ఉందో చెప్పవలసిన అవసరం లేదు. దయచేసి దీనిని ముఖ్యమైన అవసరంగా గుర్తించి వెంటనే ఈ కార్యక్రమం చేపట్టాలని, వారు తమ సమాధానంలో ఏమి చెపుతారో స్పష్టముగా సభకు హామీ ఇవ్వాలని నేను ఈ సందర్భముగా కోరుతున్నాను.

అదే విధంగా వారు చేసినటువంటి ఎలొకేషన్స్. 1989లో తెలుగుదేశం దివాళా తీయించిందని చెప్పారు. శ్వేతపత్రములో ప్రకటించారు. ఇదే ఆర్థికశాఖామంత్రిగారు ఏమి ప్రతిపాదించారో తమరు గమనించండి. 1989-90 సంవత్సరములో వ్యవసాయం మరియు తత్సంబంధిత సర్వీసులకు తెలుగుదేశం ప్రభుత్వం రు. 170.58 కోట్లు కేటాయిస్తే ఈనాడు 1990-91వ సంవత్సరములో మన రోశయ్యగారు ప్రతిపాదించినది కేవలం రు. 154.93 కోట్లు. ఇదే వ్యవసాయరంగము మీద మొన్ననే మన ఉపప్రధానిగారు ఒక ప్రకటన చేశారు - నేను పత్రికలలో చదవడం జరిగింది. ఈ వ్యవసాయ యూనివర్శిటీలకు గాని, వ్యవసాయ సంబంధమైనటువంటి రీసెర్చి ఇనిస్టిట్యూషన్స్‌కు గాని రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఇస్తే అంత నేను దానికి మేచింగ్ గ్రాంట్‌గా ఇస్తాము కాని గతములో ఇచ్చిన మాదిరిగా నూటికి నూరు శాతం ఇవ్వమని అక్కడ వారు చెబుతున్నారు కాబట్టి మరి అటువంటి పరిస్థితులలో ముఖ్యమైనటువంటి వ్యవసాయక రాష్ట్రంగా ప్రకటించుకున్న ఈ రాష్ట్రములో వ్యవసాయ రంగానికి ఇంత నిర్లక్ష్యం చేయడం ఎందుకని నేను అడుగుతున్నాను. మరి రైతులోకం పట్ల, వ్యవసాయ రంగం పట్ల వారికి ఉన్న అభిమానం, ప్రేమ ఏపాటిదో ఈ కేటాయింపుల ద్వారా తేటతెల్లమవుతోందని నేను ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. మరి అదే విధంగా బలహీనవర్గాల పట్ల మాకు ఎంతో ప్రేమ ఉంది వారి వికాసం కోసం, చైతన్యం కోసం పని చేస్తున్నామని వారు చెప్పడం జరిగింది వారి బడ్జెట్ ప్రసంగములో, బలహీనవర్గాల కోసం ముఖ్యమైనటువంటి

విషయముగా వారికి కూడు, గూడు, గుడ్డ కల్పించే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం మా డైరక్షన్‌లో చాలా చక్కటి కార్యక్రమాలు రూపొందించి ఎన్నో మంచి ఫలితాలను సంపాదించింది. అది ఆ ప్రభుత్వములోని మంత్రులే ఎడ్మిట్ చేశారు. మరి నేను ఈనాడు సూటిగా ఒక మాట అడుగుతున్నాను. గ్రామీణ గృహనిర్మాణంలో చాలావరకు నిధులు తగ్గిపోయాయి. వారు ఒప్పుకున్న విధంగా, శాసన సభ ఫ్లోర్ మీద వారు చెప్పిన విధంగా 9.58 లక్షల ఇళ్ళు గతములో పేదవారికి కట్టిస్తే - సుమారు ఇంచుమించు సంవత్సరానికి 1.40 లక్షల చిల్లర ఇళ్ళు గత ప్రభుత్వం కట్టిస్తే మరి ఈనాడు ఈ ప్రభుత్వం 75 వేలకు కుదించింది. అంటే బలహీనవర్గాల మీద వారికి ఉండే ప్రేమ, బలహీనవర్గాల ప్రజల పట్ల వారికి ఉన్న అభిమానం ప్రస్ఫుటంగా ఈ కేటాయింపుల ద్వారా, ఈ కార్యక్రమం ద్వారా తెలిసిపోయింది. దాని గురించి వారు తమ సమాధానములో ఏమి చెపుతారో నేను వేచి చూస్తానని మనవి చేస్తున్నాను. మరి అంతే కాకుండా డ్రింకింగ్ వాటర్. గతములో తెలుగు దేశం ప్రభుత్వం, నేను ఇంతకుముందే మనవి చేసిన విధంగా సుమారు 15 వేల చిల్లర గ్రామాలకు కేవలం ఏడు సంవత్సరాల కాలంలో ఎన్నో నిధులు వెచ్చించి తీసుకున్న సమస్య, ప్రధానమైన సమస్యగా, ప్రాథమికమైన అవసరంగా మనిషికి ఉంది కాబట్టి దీని ప్రాధాన్యతను గుర్తించి ఈనాడు ఎన్నో గ్రామాలకు ఈ సౌకర్యం కల్పించడం జరిగింది. మరి ఈనాడు అర్బన్ వాటర్ సప్లయిలో కూడా తగ్గించారు. అర్బన్ వాటర్ సప్లయికి గత సంవత్సరం రు. 30.88 కోట్లు ఖర్చుపెడితే ఈ సంవత్సరం దానిని రు. 26.95 కోట్లుగా చెప్పారు. మరి ఏ విధంగా ఈ సమస్యను పరిష్కరించబోతున్నారు? ఇంతకుముందు మిత్రులు రాంభూపాల్‌చౌదరిగారు చెప్పారు. అర్బన్ వాటర్ సప్లయిలో మున్సిపాలిటీల యొక్క మంచినీటి సమస్య చెప్పుకుంటే అది రామాయణం కథ. చాలా భయంకరమైనది. అటువంటి చోట్ల అక్కడి ప్రజలు అనుభవిస్తున్న సమస్యలు చెప్పడానికి అలవికాని సమస్యలు ఉన్నాయి. ఈ సందర్భముగా ఆర్థికశాఖామాత్యులను ఒక ప్రశ్న అడగదలచుకొన్నాను. గత తెలుగుదేశం ప్రభుత్వం కాలములో కొన్ని మున్సిపాలిటీలను తీసుకొని ఒక మాస్టర్ ప్లాన్ - బృహత్తర పథకం రూపొందించడం జరిగింది. ఆ బృహత్తర పథకములో ఫేజ్‌డ్ మేనర్‌లో 19 మున్సిపాలిటీలు - ఒక సంవత్సరానికి గాని ఆ తరువాత మిగతా వాటిని తీసుకొని పథకాలు రూపొందించడం జరిగింది. అదే విధంగా గత ఆర్థిక సంవత్సరములో రాయచోటి, కదిరి, కొత్తగూడెం, సిద్దిపేట, కాగజ్‌నగర్ - ఈ మున్సిపాలిటీలను ఫైనలైజ్ చేస్తే ఫీజిబిలిటీ రిపోర్టులు తెప్పించి, సర్వే రిపోర్ట్లు తెప్పించి అవి మంజూరు కాబోతున్న దశలో ఎలక్షన్స్ రావడం జరిగింది. ఈ 5 మున్సిపాలిటీలకు గత ప్రభుత్వం కంప్లీట్ చేసి ఫీజిబిలిటీ రిపోర్ట్లు వచ్చి డి.పి.ఎ.సి.లో అవి అప్రూవ్ అయిపోయి వాటిని తీసుకోవాలని చెప్పడం జరిగింది. దానిని నేను ఫాలో అప్ చేశాను. నా నియోజకవర్గంలో ఒక మున్సిపాలిటీ ఉంది కాబట్టి నేను ఫాలో అప్ చేశాను. ఈ ఇన్ఫర్మేషన్ ఇస్తున్నాను. అప్పుడు ఆర్థికశాఖ కార్యదర్శిగా ఉన్న నారాయణన్‌గారికి ఈ విషయం తెలుసును. ఈ అయిదు మున్సిపాలిటీలను ఏమి చేయబోతున్నారు. ఈ సంవత్సరం అయినా వాటి సాంక్షన్ గురించి దయచేసి మీ సమాధానంలో స్పష్టంగా తెలియజేయాలని చెప్పి నేను మనవి చేస్తున్నాను. ఇక గ్రామీణ మంచినీటి సదుపాయానికి మరి ఎన్నో కార్యక్రమాలు అనాడు తెలుగుదేశం ప్రభుత్వం కాలములో ప్రజలకు అందించిన విషయం మీకు తెలుసు. రక్షిత మంచినీటి సరఫరా పథకాలు ద్వారా గాని, లక్షలాది బోర్‌వెల్స్ ద్వారా గాని, మినీ రక్షిత మంచినీటి సరఫరా

ద్వారా గానీ, నెదర్లాండ్ మొదలైన విదేశాల నుంచి ఆర్థిక సహాయంతో గానీ చాలా ఉద్విఘ్నంగా, ఉద్వేగంగా మంచినీటి సమస్య తీర్చడం కోసం తెలుగుదేశం ప్రభుత్వం పని చేసిన విషయం మీకు తెలుసు. మరి ఈనాడు దానిని కూడా నెగ్లెక్ట్ చేస్తూ, నిర్లక్ష్యం చేస్తూ గ్రామీణ నీటి సరఫరాకు ఈనాడు మన ఆర్థికశాఖామంత్రిగారు చాలా ఘోరంగా తగ్గించివేయడం జరిగింది. గత సంవత్సరములో రు. 62.34 కోట్లు ఉంటే ఈ సంవత్సరం రు. 59.01 కోట్లకు పడిపోయిందని నేను ఈ సందర్భముగా మనవిచేస్తున్నాను. మరి ఒకవేళ ఈ సమస్యను పరిష్కారం చేయాలన్న చిత్తశుద్ధి ఉంటే, ఈ సమస్యపట్ల వాస్తవ దృక్పథం ఉంటే మరి ఎందుకు ఇంత ఘోరంగా ఈ ప్రాధాన్యతా రంగాలకు కేటాయింపులు తగ్గించారని నేను ప్రశ్నిస్తున్నాను? అదే విధంగా ఆరోగ్య రంగానికి కూడా గత సంవత్సరం రు. 59.16 కోట్లు ఎలొకేషన్ ఉంటే ఈ సంవత్సరం దానిని కూడా తగ్గించి వేసి రు. 54.22 కోట్లు చేయడం జరిగింది. మరి ప్రజారోగ్యం పట్ల, ఆరోగ్య విధానం పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత నిర్లక్ష్యం ఉన్నదనేది ఈవిధంగా తెలిసిపోతోంది. సోషల్ సర్వీసెస్‌లో కూడా తగ్గించారు. ఇది చాలా ముఖ్యమైన విషయం. గత సంవత్సరం ఎలొకేషన్ రు. 413.24 కోట్లు ఉంటే మరి ఈ సంవత్సరం రు. 230.66 కోట్లకు సోషల్ సర్వీసెస్‌లో కూడా తగ్గించడం జరిగింది. విద్యాశాఖలో కూడా తగ్గించడం జరిగింది. మరి దేనిలో తగ్గించలేదో అన్నది మాకు అసలు అర్థం కావడం లేదు. ఒకటి రెండు రంగాలలో మాత్రం ఏదో కాస్తోకూస్తో పెంచినా దానిలో కూడా అంకెల గారడీ ఉంది. నేను ముందుకు వచ్చి మనవి చేస్తాను. అందులో కూడా పెంచి మేము ఏదో చేశామని చంకలు గుద్దుకుంటే అది సరయిన విషయం కాదని మనవి చేస్తున్నాను. విద్యాశాఖలో కూడా యూనివర్శిటీ - హయ్యర్ ఎడ్యుకేషన్‌లో గత సంవత్సరం రు. 221.93 కోట్లు ఉంటే ఈ సంవత్సరం రు. 184.47 కోట్లకు తగ్గించివేయడం జరిగింది. మరి ఏ విధంగా అభివృద్ధి చేస్తామో దయచేసి ఆలోచించమని నేను కోరుతున్నాను. ఇక వయోజన విద్య, ఇది చాలా ఘోరమైన విషయం. ఇది కేంద్రం సబ్జక్టు, మన రాష్ట్ర సబ్జక్టు కాదు. మనము ఎంత ఇస్తే అంత మాచింగ్ గ్రాంట్ అంతకు ఎన్నో రెట్లు ఎక్కువగా అక్కడి నుంచి ఇస్తున్నారు. మరి ఆ ఆలోచన కూడా లేకుండా వయోజన విద్యకు గతములో రు. 9.41 కోట్లు ఉంటే ఇప్పుడు దానిని రు. 9.35 కోట్లకు తగ్గించడం జరిగిందని చెప్పి మనవి చేస్తున్నాను. ఈ విధంగా సానిటేషన్, పశుసంవర్థకశాఖ క్రింద, ఫారెస్ట్స్ క్రింద - అన్ని రంగాలలో తగ్గింపులు ఈనాడు మనకు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఇవి వారు అందించిన ఫిగర్స్‌లోనే ఉన్నాయి. వారి సమాధానంలో స్పష్టంగా వారు ఏ విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తారో, ఈ తగ్గింపులు ఎందుకు జరిగాయనేది ఆర్థికశాఖామంత్రిగారు వివరించ వలసిందిగా నేను కోరుతున్నాను. ఇకపోతే మిగతా వాటి పరిస్థితి గురించి ఆలోచించినప్పుడు ఈ ప్రభుత్వం యొక్క వైఖరిని స్పష్టం చేయవలసిన బాధ్యత ఆర్థికశాఖామంత్రిగారి మీద ఉందని మనవి చేస్తున్నాను. ఇక అవినీతి నిర్మూలన గురించి వారు అసలు ఎక్కడా కూడా ప్రసంగించలేదు - ప్రస్తావించిన విషయం కూడా ఎక్కడా లేదు. 100-రోజుల పరిపాలనలో ఈ రాష్ట్రానికి ఈ ప్రభుత్వం అందించిన కానుక 33 షైట్లు, ఒక కోటి రూపాయలు, ఒక వికెట్ నష్టం - బౌల్డ్ బై మిస్టర్ దత్తాత్రేయ. ఇది రాష్ట్ర ప్రజానీకం చెప్పుకుంటున్న విషయం.

అదేవిధంగా మంత్రులు తమ ఆస్థుల ప్రకటనలు చేశారు. అది ఒక పెద్ద ప్రహసనంగా మారిపోయి రాష్ట్ర వ్యాపితంగా ప్రజలు జోక్స్ కట్‌చేస్తున్నారు. మంత్రుల ఆస్థుల ప్రకటన రాష్ట్ర వ్యాపితంగా ఒక జోక్ అయిపోయింది. ఈనాడు పేపర్స్‌ను తిరగవేస్తే మంత్రుల ఆస్థుల ప్రకటనలమీద జోక్స్, కార్టూన్స్ వస్తున్నాయి. నేను చెప్పడం కాదు, మీరు కూడా చూస్తున్నారు. అదేవిధంగా అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో జరిగిన అవనీతి కుంభకోణాలమీద గుట్టు రట్టుచేయడంకోసం గత ప్రభుత్వం జస్టిస్ చల్లా కొండయ్య కమిషన్‌ను వేయడం జరిగింది. ఈ ప్రభుత్వానికి అవినీతి నిర్మూలనచేయాలనే చిత్తశుద్ధి వుంటే, ఇంతకు ముందు సమరసింహారెడ్డిగారు చెప్పినట్టు భూమి భాగోతాలను, భూ కుంభకోణాలను బట్టబయలుచేయాలనే ఆలోచన వుంటే జస్టిస్ చల్లా కొండయ్య కమిషన్ నివేదికను శాసన సభలో టేబుల్ మీద పెట్టవలసిందిగా ఈ సందర్భంలో డిమాండ్ చేస్తున్నాను. ఇక పంటల భీమా పథకం విషయానికి వస్తే, గతంలో ప్రతి రైతుల ఆత్మహత్యలను ప్రస్తావించి ప్రధానమంత్రి గారి సహాయ నిధినుంచి నిధులు మంజూరుచేయించి, నానా గందరగోళం చేసిన కాంగ్రెస్ నాయకులు – అప్పుడు ప్రతిపక్షంలో వున్నవారు ఈనాడు ప్రభుత్వంలో వుండి పంటల భీమా పథకం గురించి ఏమాత్రం ప్రస్తావించలేదు. దానిగురించి ప్రభుత్వ వైఖరి ఏమిటో స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. ఇంకో ముఖ్యవిషయం నక్సలైట్ల సమస్యను మేము పరిష్కరిస్తామని చెన్నారెడ్డిగారు చెపుతున్నారు. నక్సలైట్ల సమస్యతో ముఖ్యంగా ముడిపడి వున్న సమస్య భూ సంస్కరణల సమస్య. మొన్న కమ్యూనిస్టు పార్టీవారు స్పష్టంగా చెప్పారు. వాస్తవంగా ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో పటిష్టంగా ప్రభుత్వం అమలుపరచదలచుకొంటే ఈనాడు లక్షలాది ఎకరాల భూమిని పంపిణీచేసే అవకాశం ఉంది. దాని విషయం ఏమాత్రం బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం, నిధులు ఏమాత్రం కేటాయించకపోవడం దురదృష్టకరమైన విషయమని మనవిచేస్తూ, భూ సంస్కరణల పట్ల ప్రభుత్వ వైఖరి ఏమిటో స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

ఇక ముఖ్యమైన విషయం ఏమిటంటే–ప్రజాస్వామ్యం గురించి బహు గొప్పగా చెప్పిన పెద్దలు, పెద్ద ఎత్తున దాని గురించి మాట్లాడే పెద్దలు ఈనాడు పంచాయతీరాజ్ వ్యవస్థలో అనుసరిస్తున్న వైఖరి ఏమిటని ప్రశ్నిస్తున్నాను. లక్షలాది మంది ఓటర్లచే ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన జిల్లాప్రజాపరిషత్‌ల చైర్మన్‌ల అధికారాలను కుదించి కలెక్టర్లకు అధికారాలు ఇవ్వడమేనా ప్రజాస్వామ్యం? ఇది ఏ మార్కు ప్రజాస్వామ్యం? ఇది కాంగ్రెస్ మార్కు ప్రజాస్వామ్యమని ప్రచారం చేసుకొంటే మాకు అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను. ప్రజాస్వామ్య పద్ధతిలో లక్షలాది మంది ప్రజలచే ఎన్నుకోబడిన జిల్లా ప్రజా పరిషత్‌ల ఛైర్మన్లు తెలుగుదేశం పార్టీకి చెందిన వారు అనే భయంతో – ఇంత పెద్ద ఎత్తున ప్రజలు మీకు అధికారాన్ని కట్టబెట్టిన తరువాత, ఒక బాధ్యతాయుతమైన వ్యవస్థగా తాము రూపొందించబడిన తరువాత కూడా సంకుచిత భావంతో, తెలుగుదేశం పార్టీకి చెందిన వారు అక్కడ వున్నారనే ఉద్దేశంతో, వారి అధికారాన్ని తీసుకోవాలనే నిరంకుశ విధానంతో జిల్లా ప్రజా పరిషత్‌ల ఛైర్మన్ల అధికారాలను కుదించి కలెక్టర్లకు అప్పజెప్పడం ప్రజాస్వామ్యానికే అవమానకరమైన విషయం, దురదృష్టకరం, శోచనీయమని స్పష్టంగా మనవిచేస్తున్నాను. అదేవిధంగా ప్లానింగ్ బోర్డుల విషయానికి వస్తే ప్రభుత్వ వైఖరి ఇన్‌కన్సిస్టెంట్‌గా వుంది. వాటిని ఆనాటి ప్రధాన మంత్రిగారు సూపర్ బాడీస్‌గా వ్యాఖ్యానించారు. అవి సూపర్‌బాడీస్ అని ఆనాటి ప్రధానమంత్రిగారు ఈ రాష్ట్రానికి వచ్చినప్పుడు ఎన్నో బహిరంగసభలలో వ్యాఖ్యానించడం

జరిగింది. ప్లానింగ్ బోర్డ్సును సూపర్ బాడీస్‌గా చిత్రీకరించి, వాటిద్వారా పంచాయతీ రాజ్ వ్యవస్థ మీద కర్రపెత్తనం కొనసాగిస్తున్నారు, ఇది నిరంకుశ విధానం అని చెప్పినవారు ఈరోజు ప్లానింగ్ బోర్డ్సును ఎందుకు పెట్టారో దయచేసి వెనక్కు తిరిగిచూసి ఆత్మ విమర్శ చేసుకోవాలని మనవిచేస్తున్నాను. మండలాల గురించి చాలా ఇన్‌కన్సిస్టెంట్ స్టేట్‌మెంట్స్ వస్తున్నాయి. మండలాలగురించి మీ వైఖరి ఏమిటో స్పష్టం చేయండి. గతంలో తెలుగు దేశం ప్రభుత్వం ప్రజల ముంగిలికి పరిపాలనను తీసుకుపోవాలనే ఉద్దేశంతో, అడ్మినిస్ట్రేషన్‌ను డిసెంట్రలైజ్ చేసి పేద ప్రజలకు అందుబాటులో వుంచాలన్న ఉద్దేశంతో 1104 మండలాలను ఏర్పాటుచేయడం జరిగింది. కాని ఆ మండలాలను ఈనాడు ముంచుతారా, తేలుస్తారా, ఏమి చేయదలచుకొన్నారో స్పష్టంగా చెప్పండి. అధికారంలోకి రాకముందు ఒక విధంగాను, అధికారంలోకి వచ్చాక మరొక విధంగానూ, మాట్లాడడం, ఒకరేమో మండలాలను ఉంచుతామని చెప్పడం, మరొకరు తీసివేస్తామని చెప్పడం – ఈ రకంగా ప్రభుత్వం ఇన్‌కన్సిస్టెంట్ వైఖరిని ప్రదర్శిస్తోంది. మీరు ఏమి చేయబోతున్నారో చెప్పండి. ఒకవేళ దానిని మార్చదలచుకుంటే అందుకు మీరు ఫలితం అనుభవించవలసివస్తుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ఇక గతంలో మా ప్రభుత్వం వుండగా సిక్ ఇండస్ట్రీస్ పైన కాంగ్రెస్‌వారు చేసిన రభసతో పోలిస్తే ఈనాడు తాడిపత్రి సంఘటన విషయంలో మేము చేసిన గొడవ ఏపాటిది కాదు. గతంలో సర్‌సిల్క్, డి.బి.ఆర్. మిల్స్ సమస్యలు వచ్చినప్పుడు ఈ బెంచెస్‌నుంచి ఎంత రభస జరిగిందో, ఈ మైక్స్ ఎన్నిసార్లు విరిగిపోయాయో చెప్పలేము. అలా గొడవ చేసిన పెద్దలు ఈనాడు అధికారంలోకి వచ్చారు కదా? సిక్ ఇండస్ట్రీస్ గురించి మీ వైఖరి ఏమిటి? కార్మిక సంక్షేమం పట్ల మీ వైఖరి ఏమిటి? 13 వేల సిక్ ఇండస్ట్రీస్ గురించి ప్రభుత్వం ఏమి చేయబోతున్నది? మీరు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తారా? పారిశ్రామిక రంగంలో మీ విధానం ఏమిటి అనేది స్పష్టంగా చెప్పాలి. బడ్జెట్‌లో ఎక్కడా కార్మికుల గురించి చెప్పలేదు. ఎలక్షన్ల ముందు ఉపన్యాసాలు దంచి, కార్మికులు, కర్షకులు, పేద వర్గాల ప్రజలకోసం ఏదో చేస్తామని చెప్పి కార్మికుల గురించి బడ్జెట్ ప్రసంగంలో ఒక్క మాట కూడా ప్రస్తావించకపోవడం దురదృష్టకరం. ఈ విషయం గురించి వారే ఆలోచించి కార్మికుల పట్ల వారి వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని కోరుతున్నాను.

ఇక ఇంకో ముఖ్యమైన విషయం రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం గురించి మీ వైఖరి ఇన్‌కన్సిస్టెంట్‌గా ఉంది. మొదట్లో ఈ పథకాన్ని రద్దు చేస్తామన్నారు, ఇది కేవలం జనాకర్షణ పథకమన్నారు, ఇప్పుడేమో ఆ పథకాన్ని కంటిన్యూ చేస్తామంటున్నారు. ఇది కోటి కుటుంబాలకు సంబంధించింది, సంవత్సరాదాయం కేవలం ఆరు వేల రూపాయల లోపు గల పేదవారికి సంబంధించిన పథకం ఇది కాబట్టి ఈ పథకం విషయంలో మీ వైఖరి ఏమిటో దయచేసి తెల్పండి. ఈ ప్రభుత్వం అప్పుడే ప్రజల నోటిదగ్గర నుంచి 5 కిలోల బియ్యం తీసుకొందని నేను ఆరోపిస్తున్నాను. గోధుమలు ఇస్తామంటున్నారు. గతంలో ఎన్.ఆర్.ఇ.పి., ఆర్.ఎల్.ఇ.జి.పి. పథకాల క్రింద గోధుమలు ఇచ్చారు. కాని గోధుమలు బ్లాక్ మార్కెట్లోకి పోయాయి. అసలు మన రాష్ట్రంలో భోజనానికి గోధుమలు ఉపయోగిస్తారా ఆలోచించండి. గోధుమలు ఇస్తామని చెప్పడం, అలాగే ఈ పథకానికి 400 కోట్ల రూపాయలకు బదులు 330 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం చూస్తే

ఈ పథకం దానంతట అదే చచ్చిపోయే విధంగా చేశారని చెప్పకతప్పదు. ఇది సరైన విధానం కాదు. దీనిపై మీ వైఖరి స్పష్టంగా చెప్పాలి.

ఇక మురళీధర్‌రావు కమిషన్ రిపోర్టు విషయానికి వస్తే తెలుగుదేశం ప్రభుత్వ హయాములో పంచాయతీ రాజ్ వ్యవస్థలో వెనుకబడిన తరగతులవారికి 25 శాతం, స్త్రీలకు 8 శాతం, రిజర్వేషన్లు కల్పించడం జరిగింది; హరిజనులకు 14 నుంచి 15 శాతం, గిరిజనులకు 4.5 శాతం రాజకీయ రిజర్వేషన్లు పెట్టడం జరిగింది. ఇక మిగతా రిజర్వేషన్లకు సంబంధించి వెనుకబడిన తరగతులవారి పట్ల ప్రేమ వుంటే మురళీధర్‌రావు కమిషన్ రిపోర్టు అమలుచేస్తారా, మీ వైఖరి ఏమిటో తెలపండి.

మిస్టర్ స్పీకర్:- డిమాండ్స్‌పై మాట్లాడేటప్పుడు ఈ విషయాల గురించి మాట్లాడండి. దయచేసి సహకరించండి. మీరు అన్ని పాయింట్స్ కవర్ చేశారు. కొఆపరేట్ చేయకపోతే ఎట్లా?

శ్రీ కె. చంద్రశేఖరరావు:- పవర్ సెక్టారుకు సంబంధించి గతంలో లేనివిధంగా తెలుగుదేశం కాలంలో వ్యవసాయదారులకు సంవత్సరానికి లక్షా కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని నేను ఇంతకు ముందే మనవి చేశాను. మరి మీరు ఎన్ని కనెక్షన్లు ఇస్తున్నారు? మీ యొక్క నిజాయితీ ఏమిటి? రైతుల పట్ల మీకు ఉన్న అవగాహన ఏమిటి దయచేసి ప్రకటించాలని కోరుతున్నాను. ఒక ముఖ్యమైన విషయం - 380 మె. వా. విద్యుచ్ఛక్తి రాబోయే ఆర్థిక సంవత్సరంలో మనకు ఏడ్ అవుతుందని 5 ప్రాజెక్టులు పూర్తి చేయడం జరుగుతుందని ఆర్థికశాఖామంత్రిగారు వారి స్పీచ్‌లో చెప్పారు. నాకు డౌటు ఉంది. దయచేసి, వారికి ఉపయోగపడే విషయం చెప్పుతాను. యీ 5 ప్రాజెక్టులు కంప్లీట్ కావడానికి రు. 360 కోట్లు ఖర్చు అవుతుందని గతంలో ఉన్న లెక్కల వల్ల తెలుస్తున్నది. మీరు ఎలోకేట్ చేసింది రు. 72.8 కోట్లు మాత్రమే. 5 ప్రాజెక్టులు చెప్పారు. వాటిని రు. 72.8 కోట్లతో ఏ విధంగా పూర్తి చేస్తారు దయచేసి దానిని కూడా వివరించాలని కోరుతున్నాను. మైనారిటీస్ గురించి ఒక విషయం చెప్పాలి. గతంలో శ్రీ జానీగారు ఇక్కడ ఉండి - కేరళలో మాదిరిగా వక్ఫు కార్పొరేషన్ కావాలని చాలా తీవ్రంగా డిమాండు చేశారు. ఈనాడు వారు వక్ఫు శాఖామంత్రిగా వచ్చారు. కార్పొరేషన్‌ను వారు ఏర్పాటు చేయబోతున్నారు? ... మైనారిటీస్ ఫైనాన్సు కార్పొరేషన్ గురించి ఏమాత్రం చెప్పలేదు. మైనారిటీస్ పట్ల ఉన్న ప్రేమ ఇదా అని అడుగుతున్నాను? ఉర్దూ భాష మీకు చాలా ప్రేమ ఉన్న భాష. ఎన్నో ఉద్యమాలు చేశారు. బాగారెడ్డిగారు ఉర్దూ కవిత్వం వినిపించారు. గతంలో కొంత మంది ఉర్దూ ఉపాధ్యాయులను ఎప్పాయింటు చేయడం జరిగింది. 100 పాఠశాలలను పెట్టడం జరిగింది. ఉర్దూ భాష పట్ల మీరు ఏమి చేశారు? ఎక్కడా బడ్జెట్‌లో ప్రస్తావించలేదు. దాని వైఖరి చెప్పాలని కోరుతున్నాను. తెలంగాణా, రాయలసీమ ప్రాంతం అనకుండా వెనుకబడిన ప్రాంతానికి మేము ప్రత్యేకమైన శ్రద్ధతో కృషి చేస్తామని చెప్పారు. ఎవరు చెప్పినా చెప్పకపోయినా మనముందు ఉన్న నగ్నసత్యం ఏమిటంటే, రాయలసీమ ఎంతో వెనుకబడి ఉన్న ప్రాంతం. అందరికి తెలుసు. అప్లాండు ఏరియా, రంగారెడ్డి జిల్లాలో కొంత భాగం, మెదక్ జిల్లాలో కొంత భాగం, అదిలాబాదు, మహబూబునగర్ జిల్లాలో కొంత భాగం ఎంతో దుర్భిక్ష ప్రాంతం అని తెలుసు. ఈనాడు

బడ్జెట్‌లో ఏమి చేశారు? గతంలో రాయలసీమ గురించి అప్పుడు శ్రీ మైసూరారెడ్డిగారు, శ్రీ రాజశేఖరరెడ్డిగారు గ్లిసరిన్ పెట్టుకుని ఏడ్చారు. ఎంతో ఉద్యమం చేశారు. ఈనాడు ఏమయింది? ప్రత్యేక ప్రాధాన్యత ఏమి ఇచ్చారని అడుగుతున్నాను. గొంతులు ఎందుకు మూగపోయాయి? ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణాకు, అదేవిధంగా ఆంధ్రప్రాంతంలో కూడా ఏదైనా వెనుకబడిన ప్రాంతం ఉంటే వాటి గురించి మీ కార్యక్రమం ఏదని అడుగుతున్నాను. ఈ విధంగా వారిని సూటిగా కొన్ని ప్రశ్నలు అడగడం జరిగింది; దయచేసి వారి యొక్క సమాధానంలో చెప్పాలని కోరుతూ నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె రోశయ్య:- అధ్యక్షా, 1990-91 వార్షిక బడ్జెటు మీద ఇప్పటివరకు కూడా చాలా మంది గౌరవనీయ సభ్యులు మాట్లాడారు. ఈ పది మంది కాకుండా ఇంకా ఎంతో మంది మాట్లాడనటువంటివారు, ఉత్సాహం ఉన్నవారు కూడా స్టడీచేసి సూచనలు ప్రభుత్వానికి అందించాలనే ఆలోచన చేసినవారు ఉన్నారు. కాని వారికి సమయం యివ్వలేక పోయినందువల్ల 10 మందికిమాత్రం మినహాయించడం జరిగింది. గౌరవనీయులు పి. ఇంద్రారెడ్డిగారు ప్రారంభించారు. పి. వెంకటేశ్వరరావు, టి. వెంకటేశ్వరరావు, పి. నాగేశ్వరరావు, సిహెచ్. విద్యాసాగరరావు, సి. నర్సిరెడ్డిగారు, అమానుల్లాఖాన్, ఓంకార్‌గారు యీ రోజున రాంభూపాల్ చౌదరిగారు, శ్రీ చంద్రశేఖరరావుగారు మొత్తం 10 మంది మాట్లాడారు. వారందరు కూడా చాలా మంచి సూచనలు చేశారు. మాట్లాడుతున్నప్పుడు 'ఇంత మంచి బడ్జెట్' అని లోపల అనిపిస్తున్నప్పటికీ కూడా పాపం హర్షించలేకుండా పోయారు. వారి ధోరణిలోవారు మాట్లాడినటువంటివారు ఉన్నారు. వారికి, మాట్లాడనటువంటివారికి కూడా నా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఎందుకంటే, మంచిని చెప్పాలంటే బాగా స్టడీ చేసి రావాలి. లేదా, మంచిదాన్ని కూడా మంచి అనకుండా దాన్ని ఏదైనా పెడదారి పట్టించాలంటే చాలాపెద్ద ఎక్సర్‌సైజ్ చేయాలి. అలాంటి ఎక్సర్‌సైజ్ చేశారు. వారు పడినటువంటి శ్రమకు నా ధన్యవాదాలు. అధ్యక్షా, ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని యీ బడ్జెట్‌ను ఆడంబరాలకు పోకుండా ఆకాశాన్నంటే వాగ్దానాలకు తలపెట్టకుండా తయారుచేయడం జరిగింది. మాకు ఏది చేతనౌతుంది, అది సాధ్యం అవుతుందా? సాధ్యం కాదా అని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అయ్యా, ఇక ఉన్నటువంటి నిధులను మేము ఈ ధోరణిలో చర్చించి, ఆలోచించి పంపిణీ చేశాము. ప్రాధాన్యతా రంగాలకు అనగా విద్యుచ్ఛక్తికి, నీటిపారుదలకు యీ విధంగా ఇచ్చాము. మిగిలిన శాఖలకు కూడా ఇంత ఇంత ఇచ్చామని చెప్పడం జరిగింది. తమకు కూడా తెలుసు- చాలాకాలం నుంచి నేను కూడా యీ రాష్ట్రంలో ప్రభుత్వాలు కేటాయిస్తున్నటువంటి బడ్జెటును కూడా చూశాను. విద్యుచ్ఛక్తి రంగానికి నీటిపారుదల కంటే కూడా హెచ్చుగా కేటాయించిన సందర్భం గతంలో ఎక్కడా లేదు. కాని, ఎందుకు చేయాల్సివచ్చింది అంటే, యీ రాష్ట్రంలో ఉన్న ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని గత 7 సంవత్సరాలుగా యీ రాష్ట్రం అన్ని అభివృద్ధి కార్యక్రమాలను విస్మరించడం జరిగింది. దాన్ని బాగుచేయాలి మార్పు చేయాలి అనే పట్టుదలతో చేసిన ప్రయత్నంగా మాత్రం నేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ప్లానింగు కమీషన్ వారు 1990-91 వార్షిక ప్రణాళికను వారు రు. 1300 కోట్లకు ఆమోదం తెలిపారని నేను ప్రత్యేకంగా మనవి చేయనవసరం లేదు. గిరిజన ప్రాంతాలలో వారి అభివృద్ధి కోసం ఒక ప్రత్యేకమైన కార్యక్రమానికి రు. 65 కోట్లు

ఇవ్వడానికి అంగీకరించారు. వారు పెద్ద మనసుతో యీ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి కృషిని హృదయపూర్వకంగా అభినందించారు. గౌరవనీయులైన ప్లానింగు కమీషన్ సభ్యులు కూడా రాష్ట్రప్రభుత్వ కృషిని, శ్రద్ధను అభినందిస్తూ, వారు ఒక మాట అన్నారు.

(ఉప సభాపతిగారు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

రు. 65 కోట్లు మేము 100 పర్సెంటు ఎసిస్టెన్సు ఇవ్వడానికి తయారుగా ఉన్నామని, దీన్ని మీరు ఒక సంవత్సరంలో ఖర్చు చేయవలసిన శక్తి, ఆలోచన ఉందాయని, ఉంటే, ఆ కార్యక్రమం చేస్తే మేము అంగీకరిస్తాము. రెండు ఏళ్ళు చేస్తారా మీ ఇష్టం. మూడు ఏళ్ళు పడుతుంది మీరు ఆలోచన చేయండి అనే మాట కూడా కేంద్రప్రభుత్వం దగ్గర నుంచి ప్లానింగు కమీషన్ ద్వారా తెలియపరచడం జరిగింది. అయినప్పటికి కూడా అధ్యక్షా, మితిమించిన ఆశకుపోకుండా ప్రాక్టికల్‌గా ఆలోచించి, ఆ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలను ఆలోచన చేసి, 1990-91 వార్షిక ప్రణాళికలో రు. 23 కోట్లు మాత్రమే మనం ఖర్చు చేస్తామని ప్రాథమిక అంచనా చేసి మెషినరీని గేర్‌అప్ చేయడం జరిగింది. రు. 23 కోట్లకు పెంచింది సంతోషం. ఏ పరిస్థితుల్లోనూ ఇంతకు తక్కువ పెట్టలేమనే భావంతో చేసినందువల్ల ప్లానింగు కమీషనరువారు రు. 1300 కోట్లు మరియు 25 కోట్లు కలిపి రు. 1325 కోట్లు ఆమోదం అదివరకే వచ్చినప్పటికీ ఇక్కడికి వచ్చిన తరువాత రాష్ట్ర అవసరాలను అంచనావేసుకుని ఎంతవరకు పోగలము ప్లానింగు కమీషన్ ఆమోదం మేరకు కాకుండా ఇంకా అదనంగా ఏమైనా చేస్తామాయని ఆలోచన చేసి ఉన్న వనరులను సమీకరణ చేసి శ్రద్ధతో ఆలోచించి ప్రాధాన్యతను కూడా మేము ఏర్పాటుచేసుకుని 1445 కోట్లు రూపాయలకు మనం యీ రాష్ట్రప్రణాళికలో ఖర్చుచేయడానికిగాను మనం పథకాలు సిద్ధం చేశాము. అంతేకాదు - మరొక 172 కోట్లు రూపాయలు ప్రస్తుత సంవత్సరం అంటే, 1989-90 సంవత్సరం పనుల్లో వార్షిక ప్రణాళికలో మిగిలిపోయినటువంటి వాటికి రు. 172 కోట్లు ఉందని సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇట్ యీజ్ ఎ కమిటెడ్ ఎక్స్‌పెండిచరు - ఇది నెక్స్ట ఇయర్ వచ్చేసరికి రూ. 172 కోట్లకు కూడా టెక్నికల్ నాన్ ప్లానుకు అడిగాము. 172 కోట్లు కలిపితే మొత్తం రు. 1617 కోట్లు అని చెప్పాలి. ఎందుకు అనేది తమ ద్వారా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఇది ఏడవ పంచవర్ష ప్రణాళిక ఆఖరు సంవత్సరం. ప్లానింగ్ కమీషన్ వారి నార్మ్స ప్రకారం కూడా, ఒక పంచవర్ష ప్రణాళిక కాలంలో చివరి సంవత్సరం మిగిలిపోయే పనులు, ప్లాన్ వర్క్స ఏవయితే వుంటాయో, దాని తరువాత వచ్చే పంచవర్ష ప్రణాళిక కాలంలోని మొదటి సంవత్సరం నాన్ ప్లాన్ వర్క్సగా ట్రీట్ చేయాలే తప్ప మరొక రకంగా ట్రీట్ చేయడానికి వీలులేదు. ఉదాహరణకు 7వ పంచవర్ష ప్రణాళిక కాలంలోని రెండవ సంవత్సరంలో మిగిలిన వర్క్స మూడవ సంవత్సరానికి వస్తే ప్లాన్ ఐటమ్స గానే ట్రీట్ చేయవచ్చు. ఒక పంచవర్ష ప్రణాళిక అంతానికి వచ్చి, 1-4-90 నుండి 8వ పంచవర్ష ప్రణాళిక ఆరంభం కాబోతున్న తరుణంలో, ప్రస్తుత సంవత్సరం తాలూకు మిగిలిపోయిన ప్లాన్ వర్క్స, కమిటెడ్ ఎక్స్‌పెండిచర్ రూ. 172 కోట్లు వుంది. ఈ రెండూ కలిపితే, రూ. 1617 కోట్లు రాబోయే సంవత్సరానికి వార్షిక ప్రణాళికగా మనం అర్థం చేసుకోవాలి. దీనిలో అంకెల గారడీ, మెస్మరిజం, ఏమీ లేవు. తలక్రిందులు చేసే కూడికలు, హెచ్చవేతలు, తీసివేతలు తేడా లేదు. ఇది స్పటికంలాంటి సత్యం. దీన్ని కాదనే ఆర్థికశాస్త్రవేత్తలు ఏవరూవుండరని నాకు తెలుసు.

గౌరవ ప్రతిపక్ష నాయకులు అంతా, 'మీరు అనుకున్నది కాదు. మేము అనుకున్నది అయిపోతుంది. గతంలో అనుకున్న దానికంటే ఎక్కువే చేశాము' అని చెప్పడం జరిగింది. అది అట్లాగే వొదిలి పెడతాను. ఎంతవరకు చేయగలరు. ఈ ప్రభుత్వం ఎంతకాలం చేయ గలుగుతుంది; చెప్పే మాటలకు, చేసే కార్యక్రమాలకు పొంతన వుంటుందా అనేది, ఈ మూడు నెలల్లో కాదు – కొంతకాలం తరువాత ఆంధ్రప్రజలు తప్పక అర్థం చేసుకోవడానికి ఆలోచన చేస్తారు. డిస్టింక్షన్ డ్రా చేస్తారని వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. 1989–90 సంవత్సరంలో రూ. 1400 కోట్లకుగాను, ప్లానింగ్ కమిషన్ రూ. 1300 కోట్లకే ఆమోదం యిచ్చినప్పుడు, రూ. 1400 కోట్లు ప్రణాళికా వ్యయంగా ఈ ప్రభుత్వం నిర్ధారణ చేసింది. అధ్యక్షా, పరిస్థితులు, వనరులు అన్నీ చూసుకున్న తరువాత చేయవలసి వుంటుంది. ఇదేదో మేము చేసిన ఎసెస్‌మెంట్ కాదు. చెన్నారెడ్డిగారి నాయకత్వంలో మా ప్రభుత్వం కూర్చొని రూ. 1250 కోట్లకు కుదించి వుంటే అక్కడ (ప్రతిపక్షంలో) కూర్చున్న మా మిత్రులు అంతా 'మీరు కావాలని తగ్గించారు' అని ఆరోపణ చేయడానికి ఆస్కారం వుండేది. ఇది మేము చేసిన ఎక్సర్‌సైజు మాత్రమే కాదు. ప్లాన్‌కు సంబంధించిన డిస్కషన్‌కు వెళ్లినప్పుడు ప్లానింగ్ కమిషన్ ఎక్స్‌పర్ట్సు అందరూ కూడా కూర్చొని, మన వనరులు, రిసోర్సెస్ అన్నీ లెక్క వేసి వారు రూ. 1251 కోట్లుగా ఫిక్స్ చేయడం జరిగింది. ఇంతకు మించి రాష్ట్ర ప్రభుత్వ వనరులు లేవు. 1990 మార్చి 31కి అంతమయ్యే సంవత్సరంలో రూ. 1251 కోట్లుగానే నిర్ధారణ చేయడం జరిగింది. అందువల్ల మాపైన నింద వేయడానికి లేదు. డబ్బు వుంటే ఖర్చు చేయడానికి ప్రయత్నం చేస్తాము. కావాలని తగ్గించడం అనేది లేదు. నేను మనవి చేసేది ఏమంటే 1989–90 వార్షిక ప్రణాళిక కాలంలో యాక్చువల్‌గా ఖర్చు పెట్టిన ఏమవుంట్ రూ. 1251 కోట్లు. రాబోయే సంవత్సరం, అంటే 1990–91 వార్షిక ప్రణాళికకైన ఈ రాష్ట్రప్రభుత్వం ఖర్చు చేయడానికి చేసిన ఆలోచన రూ. 1617 కోట్లు. రూ. 1617 కోట్లలో రూ. 1251 కోట్లు తీసివేస్తే అదనంగా ఎంత వస్తుందనేది మిత్రులను లెక్కవేయవలసిందిగా కోరుతున్నాను. అంటే గత సంవత్సరం వార్షిక ప్రణాళిక కంటే రూ. 366 కోట్లు అదనంగా వుంది. ప్రస్తుత వార్షిక ప్రణాళిక కంటే, రాబోయే వార్షిక ప్రణాళికలో ఎక్కువ ఖర్చు చేయబోతున్నాము. ఇందులో పర్సెంటేజీని కూడా వర్క్ అవుట్ చేద్దాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, రోశయ్యగారు ప్రయత్నం చేస్తున్నారు. మాటల గారడీతో రూ. 1617 కోట్లు, 1251 కోట్లు అంటున్నారు. ఆ ఏమవుంట్ వారికయినా యాడ్ అయ్యేదే. కలిపి చదవకుండా తేడా చూపుతున్నారు.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నేను వివరాలు యిస్తున్నానే తప్ప వారికీ, వీరికీ పంపిణీ చేయడం లేదు. ఉన్న వివరాలు చెబుతున్నాను. 29 శాతం ఎక్స్‌ట్రా అవుతుంది. అంతే కాకుండా కొంచెం వెనక్కు పోయి వివరాలను పరిశీలన చేద్దాం. నేను గత ప్రభుత్వాన్ని విమర్శించే ప్రయత్నం చేయడం లేదు. ఉన్న స్టాటిస్టిక్స్‌ను ఒకసారి గుర్తుకు తెచ్చుకోవలసిందిగా వారిని కోరుతున్నాను. 1989–90 సంవత్సరంలో రివైజ్డ్ ఎస్టిమేట్స్ రూ. 1251 కోట్ల 22 లక్షలు వున్నాయి. ఇది 1988–89 వార్షిక ప్రణాళిక పోలిస్తే మైనస్ 7.2 పర్సెంట్ అని గుర్తుపెట్టుకోవలసిందిగా కోరుతున్నాను. 1988–89 సంవత్సరంలో

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో పరిపాలన చేసింది. రూ. 1347 కోట్ల 18 లక్షలు వారు ఖర్చుపెట్టారు. ప్లాన్ స్కేల్ చూసినా, ఎక్స్‌పెండిచర్ స్కేల్ చూసినా 1988-89 కంటే, 1989-90లో మైనస్ 7.2 పర్సెంట్ ప్లాన్ స్కేలు తగ్గిందనే మాట దయచేసి అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. అంతకంటే ఒక సంవత్సరం ముందుకు పోయి 1987-88 సంవత్సరంలో చూసినట్లయితే రూ. 1136 కోట్ల 88 లక్షలు ఖర్చు చేశారు. 1986-87 సంవత్సరంలో పెట్టిన ఖర్చుతో పోలిస్తే మైనస్ 7.37 పర్సంట్ ప్లాన్ స్కేలు తగ్గింది. 1986-87 సంవత్సరంలో రూ. 1227 కోట్ల 29 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. 1987-88 సంవత్సరంలో రూ. 1136 కోట్ల 88 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. ఎడిషన్స్ కూడా చెబుతున్నాను. 1988-89 సంవత్సరానికి వస్తే 1987-88 సంవత్సరానికి మించి, మధ్యలో ప్లస్ 18.50 పర్సెంట్ ఖర్చు చేశారు. నేను మనవి చేయ దలచుకున్నది ఒకటే. ప్లాన్ అనేది స్టెడీ డెవలప్‌మెంట్‌గా వుండాలి. ఏ రాష్ట్రం అయినా ఒక క్రమపద్ధతిలో అభివృద్ధి చెందే అవకాశం వుండాలి.

శ్రీ యం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, వారు చెప్పింది ఏమిటండీ? పర్సెంట్ తగ్గిందనా?

(ఇంటరప్షన్స్)

దయచేసి మాట్లాడడానికి అవకాశం యివ్వండి. విపరీతమైన కరువు కాటకాలు వచ్చినందు వల్ల తగ్గిందా, లేక వేరే కారణాలా అనేది తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- గౌరవ సభ్యులు మధ్యలో అడిగినా చెప్పడానికి సందేహించను. నా దగ్గర మెటీరియల్ లేకపోలేదు. వారికి యింకొక ఉప ప్రశ్న వేయడానికి అవకాశం రాకుండా జవాబు చెప్పగలను. టైమ్ ఎక్కువ తీసుకుంటుంది, కనుక దయచేసి సహకరించ వలసిందిగా కోరుతున్నాను. రఘుమారెడ్డిగారు తగ్గింపు ఎందుకు వచ్చిందనేది చెప్ప వలసిందిగా కోరారు. నేను చెప్పాలనే అనుకున్నాను. గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు వుండడం, దానికి తోడు, దుర్భిక్ష పరిస్థితుల్లో కూడా వున్న డబ్బును జాగ్రత్తగా ఖర్చు పెట్టే పద్ధతి, ఆ విధంగా ఆలోచన చేయకపోవడం కొంత కారణం కావచ్చు. ఏది ఏమయినా ఎవరికి వున్న ప్రియారిటీస్ వారికి వున్నాయి. ఆ జోలికి నేను వెళ్లదలచుకోలేదు. ఒకటి ఖాయం. ప్లాన్ స్కేలు. ప్లాన్ ఎక్స్‌పెండిచర్ చూస్తే చాలా ఎరాటిక్‌గా ఎగుడు దిగుడుగా వచ్చినట్లు తెలుస్తుంది. చెన్నారెడ్డిగారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్టెడీ గ్రోత్‌ను చూపిస్తుంది. రాష్ట్రాన్ని పురోభివృద్ధి లోనికి తీసుకు వెళ్లడానికి, ప్రణాళికా వ్యయం మేము జాగ్రత్తగా పెంచుకుంటూ పోతాము. మిగిలిన ఖర్చులను తగ్గించుకుంటామని, అంతే తప్ప ప్రణాళికలకు అటు, ఇటు చేయమని తమ ద్వారా సభకు హామీ యిస్తున్నాను. ఈ సందర్భంగా మరొక మాట కూడా చెప్పాలి. బడ్జెట్ ప్రవేశపెట్టే సందర్భంలో నేను అనుకున్నాను, గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు మెచ్చుకుంటారని. వారిలో చాలామంది నన్ను విడిగా కలిసినప్పుడు "రోశయ్య, యు హావ్ డన్ లాట్ ఆఫ్ ఎక్సర్‌సైజ్, వుయ్ కంగ్రాట్యులేట్." అని చెప్పడం జరిగింది.

(నవ్వులు)

(శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు, శ్రీ పి. నాగేశ్వరరావు మొదలగు వారు మేము అలా చెప్పలేదు అనడం వినిపించింది)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- వారు కల కంటున్నట్లు వుంది.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వారికి నేను పేర్లు చెబుతానని భయం. నేను వాగ్దానం చేస్తున్నాను - చస్తే పేర్లు చెప్పను.

(నవ్వులు)

అధ్యక్షా, బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంలో, ప్రతిపక్ష నాయకులు మాట్లాడేటప్పుడు తప్పనిసరిగా ఒక మాట అయినా అభినందిస్తూ మాట్లాడతారని, మంచి సూచనలు చేస్తారని అనుకున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, నేను మాట్లాడినప్పుడు వారు లేరు. మంచి కూడా చెప్పాము. మా హర్షం కూడా ప్రకటించాము.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, విద్యుచ్ఛక్తికి ఎక్కువ కేటాయించినందుకు గౌరవ సభ్యులు కొందరు అభినందించడం కూడా జరిగింది.

లేదు, లేదూ, ఇదంతా అంకెల గారడీ - అదేదో అట్లా పెట్టారూ, ఇదేదో ఇట్లా పెట్టారూ అని చెప్పిన వాళ్ళు కూడా ఉన్నారు. ఆ జోలికి తరువాత వస్తాను. కానీ ఒకటి మాత్రం వాస్తవం. ఏ స్థానయినా కూడా ఇవ్వాళ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా, నిన్నటి వరకూ తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నా, లేదు మరొకరు ఎప్పుడయినా ఎవరయినా బాధ్యత తీసుకొన్నా, మన దగ్గర ఉన్న ఆదాయం ఎంతో, ఈ ఆదాయాన్ని దేనిపైన ఖర్చు పెట్టాలీ అని కేటాయింపులు చేయడమే పెద్ద ఎక్సర్‌సైజ్ తప్ప మరొకటి కాదు. లేనటువంటి డబ్బును ఉన్నట్లుగా ఊహించుకొని, ఉన్నటువంటి డబ్బు మర్చిపోయి, ఈ కేటాయింపు తక్కువా, ఈ కేటాయింపు తక్కువా, ఈ కేటాయింపు తక్కువా, దీనికి 100 దానికి 100 అంటే, మొత్తం ఉన్న దానిలో అధ్యక్షా, దేనికి ఎంత తగ్గించాలని చెప్పి ఉంటే నేను చాలా సంతోష పడేవాడిని. ఎక్కడా, ఏ ఒక్కరూ - కూడా - తమరు కూడా రికలెక్టు చేయకోండి - అందరూ స్నేహితులూ, గౌరవనీయులూ చాలా జాగ్రత్తగా చెప్పారు. వాళ్ళు కూడా మళ్ళీ బయటకు, వాళ్ళ కాన్‌స్టిట్యుయన్సీకి వెళ్ళి జనాన్ని చూడాలి కాబట్టి, తగ్గించమంటే వారికి కూడా కష్టం. ఇంత తక్కువ ఉంది. ఎక్కడ నుంచీ తెచ్చి పెట్టమంటారు? ఉన్నదే అది కదా? అధ్యక్షా, ఈ కేటాయింపులు చేయడంలో కూడా ఇందాక మిత్రులు చెప్పారు. మీరు రు. 196 కోట్లు మైనస్ చూపించారూ, దానిని ఎలా చేస్తారు అన్నారు. నేను ఒక మాట స్పష్టంగా ఆంధ్ర ప్రజలకు చెబుతున్నాను. ఇలాంటి గ్యాప్‌లు ఫిలప్ చేయగలిగే అనుభవం, ఆలోచనా, గుండె నిబ్బరం, ఆత్మవిశ్వాసం కాంగ్రెసు పార్టీకి ఉంది. ఇది పెద్ద విశేషం కాదు. తప్పని సరిగా పూర్తి చేస్తాము, అన్న మాట చెబుతున్నాను.

(అధికారపక్ష సభ్యుల నుంచీ చప్పట్లు)

(అంతరాయం)

అధ్యక్షా, మిత్రులు పన్నులు వేయకుండానా అన్నారు. నేను ఒక నోట్ పెట్టుకొని రేపు వాళ్ల దగ్గరే కూర్చొని, ఏ రకంగా ఎట్లా చేయవచ్చు అని వారి సలహాలనే తీసుకొంటాను. ఎందుకు తీసుకోను?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పన్నులు లేని బడ్జెటు అని చెబుతున్నారు. మరలా సలహాలు అడుగుతారట.

శ్రీ కె. రోశయ్య:- డెఫినెట్‌గా - గౌరవమిత్రులు వారికి ప్రత్యక్షంగా భాగస్వామ్యం కలిగిన వారు కొందరయితే కేంద్ర ప్రభుత్వంలో - ప్రత్యక్ష సంబంధం లేకుండా పరోక్షంగా మద్దతు ఇచ్చేవారు మరి కొందరు కూడా ఉన్నారు. ఆ మిత్రులను నేను వినయ పూర్వకంగా కోరుతున్నాను. రెండు బడ్జెటులూ మీ దగ్గర పెట్టుకొని - కలర్డ్ గ్లాసెస్ కాకుండా - తెల్ల అద్దాలు పెట్టుకొని జాగ్రత్తగా చూసుకొని మీ గుండె మీద చేయి వేసుకొని, దేనికంటే కంపేరిటివ్‌గా - ఇది పాప్యులర్ బడ్జెటూ బాగా డెవలప్‌మెంట్ ఓరియంటెడ్ బడ్జెటూ అని మీకే అనిపిస్తే చాలు. మీరు చెప్పవద్దు. మీకు చెప్పడం కష్టం కూడా. నేను ఒక మాట చెబుతున్నాను. గౌరవనీయులు నాగేశ్వరరావుగారూ, రాఘవరెడ్డి గారూ ప్రత్యేకంగా వినాలని కోరుతున్నాను. అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం మొన్న ....

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, ఇంత పెద్ద హౌసులో రాఘవరెడ్డిగారూ, నాగేశ్వరరావుగారేనా వినాలి. మిగతా వారు వినకూడదూ అనడం చాలా అన్యాయం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు తరువాత చెబుదురు కానీ కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య:- నేను వాళ్ల కిద్దరికీ కూడా సహాయం చేయడానికే ప్రయత్నం చేస్తున్నాను. ఆ సహాయాన్ని కూడా నిరాకరిస్తే ఎట్లా? పాపం మీరు కూడా వారిలో ఉన్నారు. మీరు నిజం చెప్పలేరు, మీరు ఇబ్బంది పడతారని మిమ్మలను మినహాయించి వారిని ఇద్దరినే వినమని .....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మాకూ, మాకూ డిఫరెన్సెస్ పెట్టాలని అనుకొంటున్నారా, ఏమిటీ, తెలియడం లేదు.

శ్రీ కె. రోశయ్య:- డిఫరెన్సెస్ అనేవి ఒకళ్ళు పెడితే వచ్చేవి కాదు. మేము పెడితే వస్తాయా? మేము అంత పిచ్చివాళ్లమా? మేము అట్లా ఆలోచన చేయము. మీకు ఏదయినా ఇబ్బంది వచ్చినప్పుడు సర్దుబాటు చేసి కలిసి కొట్టుకొటోకండి అని చెబుతాము తప్ప - మేము మీకు ఎందుకు చెబుతాము.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, బడ్జెటులో అంకెలు చూపించాలి కానీ మాటల చాతుర్యం ఏమిటి? అంకెల చాతుర్యం కావాలి.

శ్రీ కె. రోశయ్య:- దయచేసి ఇంటరెప్టు చేయకుండా ఉంటే కొంచెం బిజినెస్ మాట్లాడము. మొన్న కేంద్రప్రభుత్వం టాక్సెస్ ఎంత వేసింది? ఎడా పెడా కనపడిన వాడి తలకాయ పగులగొట్టి వదిలి పెడితే రు. 1790 కోట్లు పన్నులు వేసారు. నేను పన్నులు

వేయవద్దు అని చెప్పను. వేయండి. మంచిదే. మిత్రులు నాతో అన్నారు. రేపు మీరేం చేస్తారో మేమూ చూస్తాము అన్నారు. నేను చెప్పాను కదా – మీ దగ్గరే సలహా తీసుకొంటాను, అని చెప్పి, అది తరువాత ఆలోచిద్దాం. నేను పేషెన్సుగా విన్నాను. దయచేసి నేను చెప్పేది కూడా వినండి. రు. 1790 కోట్లు పన్నులు వేయడంలో కూడా ఎంత తెలివి తేటలు గలవాళ్లో? రు. 1790 కోట్లు డైరెక్టుగా కేంద్ర ప్రభుత్వానికి చెందే మొత్తంలో ఏ రాష్ట్రానికీ కూడా ఒక్క పైసా కూడా డివైడ్ కాకుండా, డివిజనల్ పూల్‌లో కాకుండా రు. 1787 కోట్లు వారి దగ్గరే పెట్టుకొన్నారు. ఈ దేశంలో కన్యాకుమారి నుంచి కాశ్మీరు వరకూ కూడా ఉన్న రాష్ట్రాల్లో, వీరందరికీ కలిపి రు. 3 కోట్లు పంచి తలో రెండు పైసలూ పంచుకోమన్నారు. 1989–90 సంవత్సరంలో చూడాలని నా మిత్రులకు మనవి చేస్తున్నాను. 1989–90 కి రు. 1287 కోట్లు ప్రభుత్వం పన్నులు విధించింది. రూ. 1287 కోట్లు వేస్తే మీరు ఏమేమి మాట్లాడారో నేను గుర్తు చేయక్కర్లేదు. ఒక నాయకుడు చెప్పారు. పెట్రోలు 60 పైసలు పెరిగిపోయిందీ ఇక కారు ఎక్కే ప్రశ్నే లేదు నేను ఆటోలోనో, గుర్రపు బండిలోనో వెళ్లవలసిందే అన్నారు. నేను అవన్నీ రిపీట్ చేయడం లేదు. కానీ నేను మనవి చేసేది ఒక్కటే. 1989–90 లో రు. 1287 కోట్లు కేంద్ర ప్రభుత్వం పన్నులు వేస్తే రాష్ట్రాలకు అందులోనుంచి రు. 384 కోట్లు పంపిణీ చేసారు. ఆ రకంగా పన్నుల విధానం ఉంటే, ఇవ్వాళ మొత్తం పన్నులు రు. 1790 కోట్లు వేసారు రాష్ట్రాలకు రు. 384 కాదు, 85 కాదు 300 కాదూ, 200 కాదూ అధ్యక్షా రు. 3 కోట్లు పంచుకు చావండి, మిగతావి నేను అట్టిపెట్టుకొంటానూ అనడం ఏమాత్రం ధర్మమో మీరు కూడా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం బడ్జెటు ఎలా ఉంది? అది బాగా లేదు కాబట్టి మీ బడ్జెటు బాగా లేదంటే, అంగీకరించే దానికీ, చెప్పే దానికి తయారుగా లేను. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించినటువంటి బడ్జెటు రాష్ట్ర ప్రగతికి దోహదం కలిగించేటువంటి బడ్జెటని మరొకసారి స్పష్టంగా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, దీనిలో మీకు తెలుసు. పవర్‌కి సంబంధించినంత వరకూ మేము కేటాయించిన డబ్బు రు. 436 కోట్లు. అంతేకాకుండా యాక్స్యుయల్స్‌కు వస్తే శ్రీశైలం మరొక రు. 10 కోట్లు. విద్యుత్తుత్పాదన కోసం పవర్ ప్రాజెక్టు కాబట్టి అది కూడా కలుపుకొంటే రు. 446 కోట్లు అవుతుంది. కొందరు మిత్రులు మాట్లాడుతూ చెప్పారు. అంకెలయితే పెద్దగా చెప్పారు కానీ మీరు ఇస్తున్నదేమిటీ, మీ రాష్ట్ర బడ్జెటు నుంచి ప్రొవైడ్ చేస్తున్నది ఏమిటీ అన్నారు. ఏ.పి.ఎస్.ఇ.బి. రిసోర్సెస్ నుంచి తీసుకువచ్చామూ, వారు బారోయింగ్స్ తీసుకువచ్చి ఇతరత్రా అప్పులు చేస్తే అవి కూడా తెచ్చి మీరు కొప్పు పెట్టుకొంటున్నారూ, రు. 430 కోట్లు ఇచ్చామనీ చెబుతున్నారూ అంటున్నారు. ఇది పద్ధతి కాదు. ఇన్ రియాలిటీ మీరు ఇచ్చింది కేవలం రు. 199.60 కోట్లు అని మాట్లాడిన మిత్రులు చెప్పి ఉన్నారు. అధ్యక్షా, గౌరవనీయ మిత్రులకు ఒకసారి మనవి చేస్తున్నాను. గత 4.5 సంవత్సరాల కాలంలో మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు బడ్జెటులో కానీ, బడ్జెటు ప్రొవిజన్‌లో గానీ, ప్లాన్‌లో గానీ, బడ్జెటు ప్రసంగంలో కానీ What was the practice అన్నది మీరు ఆలోచన చేసి మాట్లాడమని మాత్రం కోరుతున్నాను. వారు 6 1/2 సంవత్సరాలు పరిపాలన చేశారు. ఆ 6 1/2 సంవత్సరాల కాలంలో వారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బడ్జెట్ కేటాయింపు వేరు. ఓవరాల్‌గా బడ్జెట్ స్పీచ్‌లో మనం మొత్తం కలిపి మేము ఇస్తున్నది ఇంత, ఎ.పి.ఎస్.ఇ.బి. రెసోర్సెస్ నుంచి ఇంత, ఇతరత్రా ఫైనాన్సియల్ ఇన్‌స్టిట్యూషన్స్ నుంచి ఇంత, అన్నీ కలుపుకొనే పద్ధతి చాలా కాలంగా వస్తున్నది.

అందువలన 436 కోట్ల రూపాయల అంకెను చాలా పెద్ద అంకెగా చెప్పి మేము ప్రయత్నం చేసే దానికి ప్రయత్నించలేదు. అధ్యక్షా, కొంచెము వెనక్కు వెళ్లి చూస్తే 1983-84వ సంవత్సరంలో ప్లాన్ ఔట్ లేలో విద్యుత్ కోసం 183 కోట్ల రూపాయలు పెట్టారు. దానిలో బడ్జెట్ ప్రొవిజన్ కేవలం 19 కోట్ల రూపాయలే. ఇన్‌టర్‌నల్ రిసోర్సెస్ ఇన్‌క్లూడింగ్ బారోయింగ్స్ 89 కోట్ల రూపాయలు. దయచేసి నోటు చేసుకోవలసిందిగా కోరుతున్నాను. 1984-85వ సంవత్సరంలో ప్లాన్ ఔట్ లే 162 కోట్ల రూపాయలు అయితే స్టేట్ బడ్జెట్‌లో ప్రొవైడ్ చేసింది 7.37 కోట్ల రూపాయలు. దయచేసి గుర్తు పెట్టుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. ఏ రాష్ట్రంలో దేశంలో అయినా 360 రోజులలో మామూలుగా నెలకు ఒక అమావాస్య వస్తుంది. కానీ 162 కోట్ల రూపాయలు ప్లాన్ ఔట్ లేలో రాష్ట్ర ప్రభుత్వం తన బడ్జెట్‌లో 7 కోట్ల, 37 లక్షల రూపాయలు అంటే ఒక రకంగా చెప్పాలంటే ఇప్పుడు పెట్టే మామూలు ఖర్చులలో - దిక్కుమాలిన పనులకు సగం కంటే తక్కువగా పెట్టి, అధ్యక్షా, 154.63 కోట్ల రూపాయలు ఎ.పి.ఎస్.ఇ.బి. రిసోర్సెస్ బారోయింగ్స్ పెట్టారు. అలాగే 1985-86వ సంవత్సరంలో 170 కోట్ల రూపాయలు ప్లాన్ ఔట్ లే అయితే బడ్జెట్ ప్రొవిజన్ మాత్రం 21.05 కోట్ల రూపాయలు. అలాగే 1986-87వ సంవత్సరంలో 170 కోట్ల రూపాయలే పెట్టారు. కానీ బడ్జెట్‌లో మాత్రం 47 కోట్ల 13 లక్షల రూపాయలు కేటాయించారు. 1987-88వ సంవత్సరంలో 250 కోట్ల రూపాయలు ప్లాన్ ఔట్ లే లో చూపించారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఎ.పి.ఎస్.ఇ.బి.కి 75 కోట్ల రూపాయల నుంచి 175 కోట్ల రూపాయలకు పెట్టారు. 1988-89వ సంవత్సరంలో ప్లాన్ ఔట్ లే లో 199.65 కోట్లు చూపించారు. కానీ బడ్జెట్‌లో ప్రొవైడ్ చేసింది 85.76 కోట్ల రూపాయలు. ఈ రకంగా 1989-90వ సంవత్సరంలో 220 కోట్ల రూపాయలకు గాను 119.21 లక్షల రూపాయలు ఇచ్చారు. 1990-91వ సంవత్సరంలో 436 ప్లస్ 10 కలిపి 446 అయినా 10 తీసి వేసిన 436 కోట్ల రూపాయలను మేము ప్లాన్ ఔట్ లే లో చూపిస్తూ 199.60 కోట్ల రూపాయలను బడ్జెట్‌లో ప్రొవైడ్ చేసాము. అధ్యక్షా, వాళ్ళ ఇంటర్‌నల్ రిసోర్సెస్ నుంచి 236.40 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. విద్యుచ్ఛక్తికి సంబంధించినంత వరకు మేము ఆలోచించింది ఒక్కటే. ఈ రాష్ట్రం గత కొద్ది సంవత్సరాలుగా అంధకార బంధురం అయిపోయింది. 'అయ్యా, మీరు అనుసరిస్తున్న పద్ధతి రాష్ట్రానికి అరిష్టదాయకం, రాష్ట్రం 360 రోజులు అమావాస్య అవుతుంది. 1994-95వ సంవత్సరం వచ్చేసరికి కూడా ఈ పద్ధతి కొనసాగిస్తే - మీ కేటాయింపులలో విద్యుచ్ఛక్తికి తగినంత ప్రాధాన్యత యివ్వకుండా మీ ఇష్టం వచ్చిన రీతిలో మీ రాష్ట్ర ప్రభుత్వం నడక సాగిస్తే ముందు వున్నది ముసళ్ళ పండుగ, చాలా ఇబ్బందుల పాలు అవుతారని ప్లానింగ్ కమీషన్‌లో వున్న ఎక్స్‌పర్ట్స్ (పొలిటీషియన్స్ కాదు) చెబుతూ వస్తే కూడా చెవులలో దూది పెట్టుకొని, ఆ దూది గట్టిగా వుంటుందో, వుండదో అని పుల్లతో గట్టిగా పొడిచి పెట్టుకొని ఒక మాట కూడా వినకుండా వుంటే ఈ రాష్ట్ర అంధకార బంధురం గాక మరి ఏమి అవుతుంది? అందుకని అందరి సహకారంతో అందరి ముందుకు వచ్చి బడ్జెట్‌లో 436 కోట్ల రూపాయలను కేటాయించాము. మిగిలిన రంగాలకు ఇవ్వాలని మనసు వున్నంత మేరకు ఇవ్వలేకపోతున్నాము. కొన్ని కేటాయింపులలో కొంచెము కుదించ వచ్చు. తగ్గవచ్చు. మేము అనుకొన్నంత యివ్వలేకపోవచ్చు. కానీ దానిని కూడా సాధంతా సహృదయంతో అర్థం చేసుకొని మాకు సూచనలు యివ్వండని అంటే అధ్యక్షా, అంతా

బాగానే వుంది అంటారు కానీ మిగతా వాటికి తక్కువ అంటారు. ఎక్కడి నుంచి వస్తుంది? చెప్పండి అధ్యక్షా! అలాగే ఇరిగేషన్ విషయంలో అంతే. 7వ పంచవర్ష ప్రణాళిక మొత్తం మీద కూడా విద్యుచ్ఛక్తి రంగానికి 11 వందల 6 కోట్ల రూపాయలను కేటాయించి ఖర్చు పెట్టాలని మనం ప్రణాళికను సిద్ధం చేసుకొన్నాము. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక మొత్తం కాదు, మేము అదనంగా ఖర్చు పెడతామని మేము ఈ రోజున ఏ రకంగా అయితే రు. 13 వందల 25 కోట్లు, 14 వందల కోట్ల పై చిలుకు ఖర్చు పెడతామని మేము ప్రజలకు వాగ్దానం చేశామో, మేము ప్రొవైడ్ చేస్తాము ప్రణాళిక కోసం అని చెప్పామో అదే రకంగా అప్పుడున్న తెలుగుదేశ ప్రభుత్వం 7వ పంచవర్ష ప్రణాళిక మొత్తానికి 11 వందల 6 కోట్ల రూపాయలు ఆమోదించినా మేము మాత్రం 15 వందల 2 కోట్ల రూపాయలు ఖర్చు పెడతామని ప్లాన్‌లో అలాగే చూపించారు. అధ్యక్షా, ఇన్ రియాలిటీ లెక్కలు తీసి చూస్తే ఎంతో తెలుసు. ప్రణాళికా సంఘం ఆమోదించిన 11 వందల 6 కోట్ల రూపాయలు లేవు. వారు చేసిన పెద్ద వాగ్దానం 15 వందల 2 కోట్ల రూపాయలు అసలే లేవు. యాక్చువల్ ఎక్స్‌పెండిచర్ 9 వందల 95 కోట్లు. అంటే 7వ పంచవర్ష ప్రణాళికలో ఆమోదించిన ప్రకారం వారు వ్యవహరించారు కాబట్టి, డైవర్ట్ చేశారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్నది. అలాగే వ్యవసాయక రాష్ట్రంగా ఈ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కంటే కూడా హెచ్చుగా నిన్న మొన్నటి వరకు కూడా మనం నీటిపారుదల సౌకర్యాల కోసం, మురుగుపారుదల సౌకర్యాల కోసం రెండవ ప్రాధాన్యత ఇస్తూ వచ్చాము. ఇరిగేషన్ రంగాన్ని కూడా గత ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యం చేయడం జరిగింది. కానీ మాకు సంబంధించినంతవరకు మేము ప్రొవైడ్ చేసిన డబ్బును కేవలం ప్రొవిజన్ చూపించి ఖర్చు పెట్టకుండా డైవర్ట్ చేసే ఆలోచన మాత్రం ఈ ప్రభుత్వానికి లేదని నేను స్పష్టంగా హామీ ఇస్తున్నాను. మేము ఈ వార్షిక బడ్జెట్‌లో చూపించిన మేరకు ఆఖరు ఉపాయం వరకు కూడా నీటిపారుదల సౌకర్యాల కోసం ఖర్చు పెడతామని వాగ్దానం చేస్తున్నాను. అధ్యక్షా, ఒక మాట తమరికి చెబితే అర్థం అవుతుంది. 1987-88వ సంవత్సరంలో అనాటి ప్రభుత్వం శ్రీ శైలం బ్యాంక్ కెనాల్‌కు బడ్జెట్‌లో 100 కోట్ల రూపాయలు చూపించింది. అప్పుడు అందరు చప్పట్లు కొట్టారు. హర్షామోదం తెలిపారు బాగుందనుకొన్నారు. కానీ అధ్యక్షా, సంవత్సరాంతానికి ఆడిట్‌లో లెక్కలు చూస్తే రు. 100 కోట్లకు గాను రు. 8 కోట్ల 85 లక్షలు ఖర్చు పెట్టింది. ఇంక ఏమి చెప్పమంటారు ఇది ఏమయినా గౌరవ ప్రదమయినదేనా? నేను కూడా అలాగే చెప్పాలంటే రు. 358 కోట్లు అని ఎందుకు చెప్పాలి. అవీ, ఇవీ – ఇందాక వారు అన్నారే, నేను ఏదో అంకెల గారడీ చేసానన్నారే ఆ గారడీ చేయాలంటే ఆ గారడీ చేసే మనుషులం అయితే రు. 350 కోట్లు కాదు మా ఇష్టం వచ్చినంత పెట్టి చివరకు వచ్చేసరికి వారి లాగానే రు. 100 కోట్లకు రు. 8 కోట్లే ఖర్చు పెట్టి ఇంతే రామ్, రామ్ ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల ఖర్మ అని చెప్పి వుండే వాడిని. కానీ నేను అలా ప్రిపేర్ కాలేదు. మేము ఏ కమిట్‌మెంట్ చేస్తున్నామో, డబ్బు కేటాయిస్తున్నామో అది ఆఖరు ఉపాయం వరకు కూడా ఖర్చు పెట్టాలనే చిత్తశుద్ధితోనే వున్నామని మనవి చేస్తున్నాను. దానికి కావలసిన పద్ధతిలో – ఎక్కడి నుంచి వస్తుంది, ఏమిటి అనేది ఆలోచన చేసి, అధికారులతో తర్జన భర్జన చేసి నిర్ధారణ చేసుకొని, ఒక ఆలోచనకు వచ్చిన తరువాతనే నేను సభ ముందుకు వచ్చానని మనవిచేస్తున్నాను. ఇరిగేషన్ వ్యవహారాలలో చూస్తే ఫైవ్ ఇయర్ ప్లాన్‌లో ఎప్రూవల్ ఏంత వరకు వచ్చిందంటే రు. 14 వందల 88 కోట్లకు

వచ్చింది. దయచేసి నోటు చేసుకోవాలి నా స్నేహితులు, పెద్దలు. సెవెంత్ ఫైవ్ ఇయర్ ప్లాన్‌లో ఇరిగేషన్ పద్దు క్రింద ప్రణాళిక సంఘం ఆమోదం రు. 14 వందల 88 కోట్లకు ఎక్కింది. మన రాష్ట్రంలో మాత్రం ఒక్క గావు కేక వేసినా ఆ ఏమి రు. 14 వందల 88 కోట్లనా మేము రు. 2 వేల 50 కోట్లు పెడతామన్నారు. అంటే నిజమే అనుకొన్నాము.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- పిచ్చికుక్క కరిచినట్లుగా అంతగా ఎందుకు అరిచారు. యాంటీ రాబీస్ ఇంజక్షన్ వేయాలేమో. మాకు భయమేస్తున్నది అధ్యక్షా.

శ్రీ సి. నర్సిరెడ్డి:- గౌరవనీయులైన ఆర్థికశాఖామాత్యుల వారికి ఏమి అయిందో. డాక్టర్‌ను పిలిపిస్తే బాగుంటుంది.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను వేసిన కేక అన్నానికి ఆకలితో వేసిన గావు కేక. బాగా కడుపు నిండా తిని వుంటే ఇంతకన్నా గట్టిగా కేక వేసి వుండే వాడినో అంత కేక పెట్టారు ఆ రోజున. అధ్యక్షా, రు. 2 వేల 50 కోట్లు ఖర్చు పెడతామన్నారు. చివరకు సంవత్సరాంతానికి 7వ పంచవర్ష ప్రణాళికాంతానికి లెక్కలు చూస్తే రు. 14 వందల 88 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు. ఇక రు. 2 వేల 50 కోట్ల సంగతి నేను చెప్పనక్కర లేదు. అసలు వుడనే వుండదని నాకు తెలుసు. ఖర్చు ఎంతో తెలుసు, కేవలం రు. 1413 కోట్లు మాత్రమే. ప్లానింగు కమీషను ఆమోదించిన దాని కంటే కూడా రమారమి 75 కోట్లు తక్కువ పెట్టి ఇరిగేషనును కూడ విస్మరించడం జరిగిందనే మాట మనవి చేస్తున్నాను. పోతే ప్రణాళికా, ప్లాన్ ఎక్స్‌పెండిచర్, రాష్ట్రాభివృద్ధి గాకుండా మరి కొన్ని ప్రధానమైనటువంటి విషయాలు యీ సందర్భములో మనవి చేయాలి. గౌరవనీయులైనటువంటి పెద్దలు, మిత్రులందరు కూడ మాట్లాడారు. ఇందిరారెడ్డిగారి నుండి మొదలు పెడితే నాగేశ్వరరావుగారు మిగతా స్నేహితులు మాట్లాడారు. ఇందాక మనవి చేసినట్లు, మాట్లాడడానికి అవకాశం రాకుండా వున్నవారు, బయట మాట్లాడిన వారు వున్నారు.

శ్రీ యం. రఘుమారెడ్డి:- సోషల్ సర్వీసెస్ మీద పెట్టింది చెబితే బాగుంటుంది.

శ్రీ కె. రోశయ్య:- నేను కొంత లేనియంట్‌గా వుంటే మీరు అన్యాయముగా వున్నారు, ఐ యామ్ ఆన్ మై లెగ్స్. మీరు మాట్లాడేప్పుడు, మీరు ఏమి మాట్లాడినా నేను ఒక్క మాట మాట్లాడలేదు. దయచేసి కొంత ఓపిగ్గా వుండాలని మనవి చేస్తున్నాను. ఒక ప్రధానమైనటువంటి విషయం యీ సభలో, బయట కూడా తీసుకురావడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అధికారపూర్వకంగా 1990 జనవరిలో ఒక వైట్ పేపరును సభకు సమర్పించింది. ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజల ముందు వుంచింది. దానిలో వున్న అంకెలు వేరు, బడ్జెటులో వున్న అంకెలు వేరు, దానిలో, దీనిలో వేరియేషన్ వుంది అని ఆరోపణలు చేయడమే గాకుండా కొన్ని వుదాహారణలు యివ్వడం జరిగింది. ఒక మాట చెబుతాను. మేము వైట్ పేపరు ఏదైతే ప్రజెంట్ చేశామో - గతములో చెప్పాను, తిరిగి యీ రోజు సభలో వాగ్దానం చేస్తున్నాను. I stand by every word; every letter and figure. దానికి అథారిటీ, నేను ఏదో స్వంతంగా వ్రాసింది కాదు. నేను ఒక రచయితగా వ్రాసిన గ్రంథంకాదు.

Sri K. Vidyadhara Rao:- There is discrepancy in the figures of white paper and what he says now.

Sri K. Rosaiah:- I will clarify everything.

శ్రీ కె. విద్యాధరరావు:- అరిస్తే కూర్చునే వాడిని కాదు.

శ్రీ కె. రోశయ్య:- దానిలో పొందుపరిచినటువంటి ప్రతి అంకె ఏ సోర్స్ నుండి తీసుకురావడం జరిగిందనేది వ్రాయడం జరిగింది. మరొకసారి మనవి చేస్తున్నాను. గతంలో చెప్పాను, ఇవాళ చెబుతున్నాను, రేపు కూడ. ఏదో గత ప్రభుత్వం అన్నంత మాత్రాన వారి మీద బురద చల్లాలని కాని, వారు మంచి చేస్తే విస్మరించి, చెడు మాత్రమే ఆంధ్ర ప్రజానీకానికి చెప్పాలని కాదు. మాకు ఆ శ్రమ ఎందుకు? మాకు అక్కర లేదు. ఉన్నది ఏదో, మంచిది వుంటే మంచిది అని చెబుతాము, చెడు వుంటే చెడు అని చెబుతాము. మరొకసారి వైట్ పేపరును శ్రద్ధగా అలకించండి. అభివృద్ధి ఎక్కడ వుందో, మెరుగు ఎక్కడ వుందో, దానిని దాపరికం లేకుండా చెప్పడం జరిగింది. ఈ వైట్ పేపరుకు సంబంధించినంతవరకు మూడు నాలుగు ప్రధానమైనటువంటి అంశాలు రేజ్ చేయడం జరిగింది. ఒక పాయింటు - 5వ పేజీలో వైట్‌పేపరులో రెవిన్యూ సర్‌ప్లస్ అండ్ డిఫిసిట్ అనే టేబుల్‌లో 1988-89 రివైజ్డు ఎస్టిమేట్సు క్రింద మైనస్ రు. 71.70 కోట్లు చూపించారు, కాని బడ్జెటుకు వచ్చేసరికి ప్లస్ 33 కోట్లు చూపించారు. యిది వేరియేషను, దీనికి ఏమి సమాధానం అని అడిగారు. వారు అడిగిన మాట - పుస్తకాలలో వున్న అంకెలే వారు చెప్పింది - దయచేసి వారు ఒక పాయింటు నోటు చేసుకోవాలని కోరుతున్నాను. మేము వైట్ పేపరు ప్రజంట్ చేసే రోజు, దానిలో షెడ్యూల్ క్రింద వ్రాశాము సోర్స్ - బడ్జెటు డాక్యుమెంట్సు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అని. వారందరు నాకంటే హెచ్చు అనుభవం గల వారు. లెక్కలు మూడు రకాలు ఉన్నవి. ఒకటి, బడ్జెటులో ప్రొవైడ్ చేసినవి బడ్జెటు ఫిగర్సు అవుతాయి. కొంత కాలము నడిచిన తరువాత సర్దుబాటు చేసి మనము తరువాత కేటాయించింది ఎక్కడైనా వ్యత్యాసము వస్తే, చూపించేది రివైజ్డు ఎస్టిమేట్సు అవుతుంది, అది రెండవది. ఇక మూడవది, ఆడిటు అయిపోయిన తరువాత బేస్డ్ ఆన్ ఎక్కౌంట్సు ఏవైతే వుంటుందో, అది ఖచ్చితంగా ఎకౌంట్సు అని అంటారు. ఈ మూడుపద్ధతులలో మేము తీసుకున్నటువంటిది మూడమని కోరుతున్నాను బడ్జెటు డాక్యుమెంట్సు ఆఫ్ ఎ.పి.లో రివైజ్డు ఎస్టిమేట్సు అనాటికి మావద్ద వున్నవి. 1988-89 రివైజ్డు ఎస్టిమేట్సుకు మైనస్ 71.70 తక్కువ వుందనే మాట చెప్పాము. మాకు దురుద్దేశం వుంటే - బడ్జెటు ప్రజంట్ చేసేప్పుడు మళ్ళీ అవే అంకెలు వ్రాయమంటారా?

Sri.K. Vidyadhara Rao:- Do you accept, that the figures in white paper are wrong.

Sri K. Rosaiah:- It is not fair (to disturb me).

మీకు ఏమైనా సందేహాలు వుంటే ప్రతి సందేహానికి జవాబు చెప్పడానికి తయారుగా ఉన్నాను. అంత యింపేషంట్ అయితే కష్టం. 71.70 మైనస్ వుందని చెప్పి బడ్జెటు వచ్చే సరికి బేస్డ్ అన్ అడిటెడ్ ఎకౌంట్స్ యాజ్ రిపోర్టెడ్ బై ఎ.జి. మిగులు వుంది, మిగులు

అని చెప్పాము. అంతేగాకుండా, 1989-90 లో కూడ రివైజ్డు ఎస్టిమేట్సు కాదు, బడ్జెటు ఎస్టిమేట్సు చూపించాము. మైనస్ 146.28 వుంది. ఆనాడు కూడ రివైజ్డు ఎస్టిమేట్స్ మావద్ద వుండి వుంటే 357 కోట్ల 90 లక్షలు రివైజ్డు ఎస్టిమేట్సు ప్రకారం మైనస్ వుంది, దయచేసి అర్థం చేసుకోవాలని పెద్దలను కోరుతున్నాను. మాకు దురుద్దేశము వుండి వుంటే 146.28 మైనస్ అని ఎందుకు చూపించాలి? రు. 357 కోట్ల 90 లక్షలు మైనస్ అని చూపించే వారము. దయచేసి బడ్జెటు చూడండి. ఇది రివైజ్డు ఎస్టిమేట్స్ - 357.90 వుంది, కాని మేము ఆనాడు చెప్పింది ఆనాడున్న ఇన్ఫర్మేషన్‌ను బేస్ చేసుకొని ఎప్పుడైనా సహజంగా ఒక సాంప్రదాయం వుంది. బడ్జెటు ప్రజంటేషను వచ్చేసరికి గత సంవత్సరము లెక్కలు ఆడిటు అయి, ఆడిటు రిపోర్టు ఫిగర్సు పొందుపరచడం జరుగుతుంది. మిగతా సందర్భములలో రివైజ్డు ఎస్టిమేట్సు వాడుకుంటూ వుంటాము. లేకపోతే, మైనస్ 71.70, 1988-89 లో చూపించాలని చెప్పి, 1989-90 వచ్చేసరికి మైనస్ 146.28 అని చెబితే మాకు వచ్చేది ఏమిటి? నేను రిపీటెడ్‌గా చెబుతూ వచ్చాను. ఇవి డాక్యుమెంటులో వున్న ఫిగర్స్ అని. నేను సోర్స్ చెప్పకుండా వుంటే, మీరు ఏదైనా ఎట్రిబ్యూట్ చేయడానికి గాను నేను సమాధానం చెప్పవలసిన అవసరం గాని వుండేది. గౌరవనీయ నాగేశ్వరరావుగారు ఒక రిలవంట్ పాయింటును రేజ్ చేశారు. పేజి 9 లో స్టేట్ డెట్ గురించి The outstanding State debt for the years 1982-83 and 1989-90, is Rs. 2,780.16 crores and Rs. 5,222.68 crores respectively. అనే మాట దీనిలో వైట్ పేపరులో చెప్పారు, కాని మీరు బడ్జెటులో చూపించినటువంటి డెట్ చూస్తే రు. 5,357 కోట్ల 30 లక్షలు వుంది, దీనిలో రు. 5,222 చూపించారు, ఏమిటి వ్యత్యాసము అని అడిగారు. ఇక్కడ విద్యాధరరావుగారు వినాలని కోరుతున్నాను. స్టేటు డెట్ రు. 5,222 గానే చూపించారు, యిక్కడ తక్కువ ఎందుకు అంటారు. బడ్జెటులో చూపించింది 5,222 అంటే పెరిగింది గదా. మాకు దురుద్దేశము వుంటే 5,222 ఎందుకు చూపించాలి? ఏదో కంకాక్టెడ్ ఫిగరు పెట్టేవారము గదా. కనుక దయచేసి అర్థం చేసుకోవలసింది, ఆనాడు మావద్ద వున్న సమాచారము ప్రకారము, స్టేట్ డెట్ డెఫినెట్‌గా యింత వుంటుందని తెలియదు. ఉదాహరణకు స్మాల్ సేవింగ్స్‌ద్వారా కొంత వస్తుందనుకున్నాము. కాని దానికి మించినటువంటిది వస్తుంది, కొంత అదనంగా పెరుగుతుంది. అది కూడ - 5,357.30 కూడా - యాజ్ ఆన్ 31 మార్చి లెక్కలు కంప్లీట్ అయితే తప్ప యింత డెట్ అని చెప్పలేము. కాని ఉన్నటువంటి అంచనా ప్రకారం, మన దగ్గర ఉన్నటువంటి ఆధారాల ప్రకారం ఆనాడు రు. 522.68 కోట్లు అని లెక్కకు అందింది. ఈనాడు ఉన్నటువంటి లెక్క ప్రకారంగా రు. 5357.30 కోట్లు. అందువల్ల దీనిలో దురుద్దేశం కాని మభ్య పెట్టాలనేటటువంటి ప్రమేయం, ప్రసక్తి కాని లేదనే మాట మనవిచేస్తున్నాను. ఇంకొక మాట కూడా మనవిచేస్తున్నాను. వైట్ పేపరులోని మొదటి పేజి తీసుకుంటే 1980-81 నుంచి 1987-88 వరకు కూడా నెట్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్టు ఆఫ్ ఎ.పి. 2.1. అలాగే నెట్ నేషనల్ ప్రొడక్టు 4.6. ఉంది. అధ్యక్షా, దయచేసి కొంచెము శ్రద్ధగా పుస్తకం దగ్గర పెట్టుకొని చూడాలని మిత్రులందరినీ కోరుతున్నాను. 1987-88 చూడండి, 1988-89 కాదు. ఈ వేళ బడ్జెటు స్పీచ్‌లో చెప్పినటువంటి మాట, బడ్జెటు డాక్యుమెంటులో ప్రెజంటు చేసినటువంటి మాట 1988-89 లో 12.6 గ్రోత్ ఉన్నదనే మాట చెప్పాము. ఈ రెండింటినీ కూడా కంపారిటీవ్‌గా ఇచ్చే రోజున

2·1· మన రాష్ట్రంలో ఉన్నటువంటి ఫిగర్, నేషనల్ ఫిగర్ ఇచ్చాము· ఇంకొక మాట కూడా చెప్పాలి· ఇది నేషనల్ ఫిగర్ కన్నా మీరు ఏదో తక్కువగా ఉన్నారనే మాట కాదు· నేషనల్ ఫిగర్ 1987–88 వరకు మన దగ్గర ఎవైలబుల్‌గా ఉన్నాయి· దీనిలో కూడా సోర్సు స్పష్టంగా చెప్పాము·

"Source:- 8th Five Year Plan of Andhra Pradesh Implications of alternative growth rates - A paper of Bureau of Economics and Statistics. November, 1989."

మేము ఇది ప్రెజంటు చేసింది 1990 జనవరిలో· 1989 నవంబరులో వారు ప్రభుత్వంలో ఉండగా వారు అధికారపూర్వకంగా ప్రచురించినటువంటి డాక్యుమెంటును ఆధారం చేసుకొని చెప్పాము· మేము ప్రత్యేకంగా తయారుచేసిన డాక్యుమెంటు కాదు· 2·1 ఎ·పి· స్టేట్‌లో డొమెస్టిక్ ప్రొడక్టు ఉంటే నేషనల్ వైడ్‌గా 4·6 ఉంది· కంపారిటివ్‌గా మనం తక్కువ ఉన్నామనే మాట అర్థం చేసుకోవాలి తప్ప కావాలని తగ్గించి చెప్పడం కాదు· నిన్న చెప్పినటువంటి బడ్జెటు ఫిగరులో స్పష్టంగా చెప్పాము· 12·6 శాతం ఉంది· అది 1987–88 కన్నా 1988–89 కి పెరిగిందని చెప్పాము· ఇంకొక మాట చెప్పాలి· ఇందాక గౌరవసభ్యులు శ్రీ రఘుమారెడ్డిగారు అడిగారు· ఎందుకని మనప్లాన్ ఎత్తుపల్లాలుగా, ఒడుదుడుకులుగా నడుస్తూ వచ్చింది, ఇది దుర్భిక్షంవల్ల కాదా అనే మాట అడిగారు· ఈ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్టులో – దేశం మొత్తం మీద అనేకమైన రాష్ట్రాలలో దుర్భిక్ష పరిస్థితులు ఉన్నాయి· అలాగే మన రాష్ట్రం కూడా దానినుంచి మినహాయింపు కాదు· మనం కూడా అటువంటి పరిస్థితులను ఎదుర్కొన్నాము· దానివల్ల కూడా గ్రోత్ రేటు తక్కువగా ఉంటుందనే మాట నేను కాదని చెప్పడానికి వీలులేదు· కాని 1988–89 వచ్చేసరికి అదృష్టవశాత్తు పంటలు అన్నీ సక్రమంగా పండాయి, అభివృద్ధి బాగున్నది· మనం రెండు సంవత్సరాలు వరుసగా మంచి పంట పొందామనే సంతోషాన్ని కూడా పొందుతున్నాము· 1987–88 కన్నా 1988–89 వచ్చేసరికి 12·6 పెరుగుదల ఉందనే మాట చెప్పాము· కనుక దీనిలో దురుద్దేశం కాని పెడార్థం కాని తీయవలసినఅవసరం ఏమీ లేదని మనవిచేస్తున్నాను· పేజి 3లో కంజ్యూమర్ ప్రయిస్ ఇండెక్సును గురించి ఉంది· కంజ్యూమర్ ప్రయిస్ ఇండెక్సు వచ్చేసరికి – 1989లో ఇండస్ట్రియల్ వర్కర్సు 796, అర్బన్ నాన్‌మాన్యువల్ ఎంప్లాయీస్ 780· అది ఆంధ్రప్రదేశ్‌లో 780 అయితే ఆల్ ఇండియాలో 734 ఉంది· అధ్యక్షా, తమరు ఒకసారి చూడాలని కోరుతున్నాను· 1989లో అర్బన్ నాన్‌మాన్యువల్ ఎంప్లాయీస్ ఆంధ్రప్రదేశ్‌లో 780 ఉంటే ఆల్ ఇండియాలో 734 ఉంది· ఇది బహుశా గౌరవనీయులైన శ్రీ విద్యాధరరావుగారు, మిత్రులు శ్రీ చంద్రబాబునాయుడుగారు – మీరు ఇచ్చిన స్టేట్‌మెంటు అని అనుకుంటున్నా – ఇది మా స్టేట్‌మెంటు కాదని అంటే నేను ఏమీ మాట్లాడను· ఇది మీ స్టేట్‌మెంటు అని అంటే నేను దానికి జవాబు చెబుతాను·

శ్రీ కె· విద్యాధరరావు:– ఆ విధంగా అనవలసిన దౌర్భాగ్యపు స్థితి మాకు లేదు· మాదే ఆ స్టేట్‌మెంటు·

శ్రీ కె· రోశయ్య:– సంతోషం· మా మిత్రులు ఏది పెద్దది అనుకుంటే అది చూసి సంబరపడాలని అనుకొంటున్నారు· నేను వారికి క్రెడిట్ ఇచ్చే నిమిత్తం – ప్రయిస్ ఇండెక్సు

పెరిగితే ప్రజలమీద భారం పడుతుంది. ఈ రాష్ట్రంలో 780 ఉంటే ఆల్ ఇండియాలో 734 ఏ ఉంది. వారి స్టేట్మెంటులో, వారు చేస్తున్న విమర్శలో చెప్పారు. చూసారా, మా శక్తి, భారతదేశం కన్నా కూడా మా రాష్ట్రంలో ప్రయిస్ రైజ్ బాగా పెరిగిందని అంటున్నారు. ఇది ఎక్కడి విడ్డూరమో నాకు తెలియదు. what I nattated in this is - it is clear. Source; Economic Trends in Andhra Pradesh - 1990, అనేటటువంటి మాట చెప్పాను. దీనిలో ఉన్నటువంటి అంకెలు తప్పు కాదు. ఇంటర్ప్రిటేషన్ అంటారా అది వారి ఇష్టం వచ్చినట్లు చేసుకొనడానికి ప్రయత్నం చేసారు. నేను దానిని తప్పు పట్టడానికి తయారుగా లేను. ప్రయిస్ ఇండెక్సు అఖిల భారత స్థాయికన్నా మా రాష్ట్రంలో పెరిగింది, ఇది కూడా అభివృద్ధి, చూడండి అని గౌరవసభ్యులు చెప్పడానికి పూనుకుంటే ప్రజల అర్థం చేసుకుంటారు. బాగా ధరలు పెరిగితే ఎలాగ అభివృద్ధి అనుకుంటారో, ఏమిటో అనే మాట కూడా నేను మనవిచేస్తున్నాను. ఈ వేరియేషన్సు ప్రధానంగా - ఇవి ఉద్దేశపూర్వకంగా కాని - ఉన్నటువంటి డేటాను యాజ్ ఇట్ ఈజ్గా ప్రెజంటు చేయడానికి ఇవ్వడం జరిగింది. దీనిలో అపార్థాలకు, పెడార్థాలకు తావు లేదనే మాట నేను వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. అంతేగాకుండా మిగిలినటువంటి గౌరవ సభ్యులు మాట్లాడుతూ - ప్రత్యేకంగా వెండింగు అఫ్లో గౌరవనీయులైన శ్రీ చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ స్పష్టంగా కొన్ని పద్దులు చెప్పి గత ప్రభుత్వం చేసిన కేటాయింపులు కన్నా మీరు తక్కువ చేసారు, మీరు ఏమి సమాధానం చెబుతారని అన్నారు. నేను రెండు మూడు ఉదాహరణలు చెబితే మిగిలినవాటిని వారు కంపేర్ చేసుకోవాలని కోరుతున్నాను. నేను ఇందాక మనవిచేసాను. ప్రస్తుత వార్షిక ప్రణాళికలో స్పిల్ ఓవర్ వర్క్సు ఏవైతే ఉన్నాయో - ప్లాన్ వర్క్సు 172 కోట్ల రూపాయల వర్క్సు ఉన్నాయో అవి నెక్స్ట్ ఇయర్కు నాన్ప్లాన్గా ఉంటాయని, బట్ ఇట్ ఈజ్ ఎ కమిటెడ్ ఎక్స్పెండిచరు అనే మాట చెప్పారు. అలాగ చూసినప్పుడు జనరల్ ఎడ్యుకేషనులో 1989-90లో వారు ప్లాన్లో చూపించింది 92.12 కోట్ల రూపాయలు; 1990-91లో ఆర్థికశాఖామాత్యులు కేవలం 47.30 కోట్లు చూపించారు, ఇది ఎలాగ సరిపోతుంది, ఇది పురోగమనం కాదు, ఇది తిరోగమనం అనే మాట అన్నారు. అయ్యా, మీరు చెబుతూ, చెబుతూ స్పిల్ ఓవర్ క్రింద వదిలింది ఎడ్యుకేషనులో తీసుకుంటే రు. 51.38 కోట్లు. ఈ సంవత్సరం మిగిలిపోయి కమిటెడ్ ఎక్స్పెండిచరుగా కలుస్తుంది. కనుక ఎడ్యుకేషను మీద లెక్క వేసుకున్నా నెక్స్ట్ ఇయర్ అంటే 1990-91లో టోటల్గా ఈ రెండు ఫిగర్సు రు. 47.30 కోట్లు, రు. 51.38 కోట్లు కలిపితే రు. 98.68 కోట్లు కాని 1989-90లో మీరు ప్రొవైడ్ చేసింది రు. 92.19 కోట్లు, దానికన్నా కూడా - మాకు అనేకమైన ప్రయారిటీస్ ఉన్నప్పటికీ విద్యకు కూడా తక్కువ కాదు, తగినటువంటి శ్రద్ధ చూపించాము. రు. 6 కోట్ల 49 లక్షలు అదనంగా ప్రొవైడ్ చేయడం జరిగిందనేమాట మనవిచేస్తున్నాను. అలాగే మెడికల్ అండ్ పబ్లిక్ హెల్తు తీసుకుంటే 1989-90లో రు. 34 కోట్ల 90 లక్షలు ప్రొవైడ్ చేసారు. మీరు ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేసారు, కేవలం 19 కోట్ల రూపాయలు ప్రొవైడ్ చేసారనే మాట వారు చెప్పారు. కాని ఇప్పుడు నేను చెప్పిన ఈ బాపతు రు. 27 కోట్ల 59 లక్షలు కూడా కలిపితే వచ్చే సంవత్సరం 46 కోట్ల 59 లక్షల రూపాయలు పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ మీద ఖర్చు పెట్టవలసిన అవసరం వస్తుంది. రు. 46 కోట్ల 59 లక్షలు అంటే తమరు లెక్కవేయండి. 34 కోట్లు తీసివేస్తే

12 కోట్ల 31 లక్షల రూపాయలు అదనంగా నెక్స్టు ఇయర్ ఖర్చు పెట్టబోతున్నాము. అలాగే వెల్ఫేర్ ఆఫ్ ఎస్.సి. అండ్ ఎస్.టి.లు అది చూస్తే కూడా 1989-90 లో 80 కోట్ల 60 లక్షల రూపాయలు ప్రొవైడ్ చేసారు. కాని ఈ సంవత్సరం అంటే 1990-91 లో మేము ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెటులో రు. 55 కోట్లు పెట్టారు, ఇది తగ్గింపు కాదా అనే మాట అడిగారు. కానీ స్పిల్ ఓవర్ క్రింద 47 కోట్ల 17 లక్షల రూపాయలు కూడా కలిపితే - రెండూ కలిపినప్పుడు 102 కోట్ల 17 లక్షల రూపాయలు అవుతుంది - అంటే 80 కోట్ల 60 వేల కంటే కూడా - 102 కోట్ల 17 లక్షలు అంటే 82 కోట్ల రూపాయల పైచిలుక అదనంగా ఉంటుందనే మాట నేను మనవి చేస్తున్నాను. అంతేకాకుండా వారు ఒక మాట చెప్పారు - 1985 ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఓవర్ డ్రాఫ్టు లేకుండా చేసింది, రాష్ట్రాలను ఇబ్బందుల్లో పడేసింది అని చెప్పారు. 1985లో ఈ రెగ్యులేషన్ ఏదైతే మార్చారో, ఈ నిబంధన ఏదైతే పెట్టారో - ఆనాడు ఆర్థిక మంత్రిగా ఉన్నవారు నేడు ప్రధాన మంత్రిగా ఉన్న వి.పి. సింగుగారు, రాజీవ్‌గాంధీగారు కాదు. ఆనాడు పెట్టిన నిబంధన ఆంధ్ర రాష్ట్రానికి మాత్రమే కాదు, ఈ సీలింగ్ ఏదైతే పెట్టారో నో ఓవర్ డ్రాఫ్టు అనే మాట ఈ రాష్ట్రానికి మాత్రమే పెట్టలేదు, దేశంలోని అన్ని రాష్ట్రాలకు, ఆనాటి కాంగ్రెసు ప్రభుత్వాలకు, కాంగ్రెసేతర ప్రభుత్వాలకు అన్నిటికి అన్వయించేట్లుగా దేశ వ్యాపితంగా ఒక నిర్ణయం తీసుకున్నారు. మన రాష్ట్రానికే ప్రత్యేకమైన ఇబ్బంది కరమైన పరిస్థితి కలిగించాలనే ఉద్దేశంతో ఫయినాన్సు మినిస్టర్‌గా ఉన్న పెద్దలు చేశారనే ఆరోపణ నేను చేయడం లేదు - వారు ఉన్నారని చెపుతున్నాను తప్ప, వారికి ఏదకమైన దురుద్దేశం అంటకట్టే ప్రయత్నం చేయడం లేదు. మైనారిటీస్ విషయంలో ఈ ప్రభుత్వం ఎలాంటి శ్రద్ధ చేయడం లేదని అంటున్నారు .....

శ్రీ సి. నర్సిరెడ్డి:- స్పిల్ ఓవర్ అంటూ చెప్పారు - క్రిందటి సంవత్సరం ఖర్చు కానివి ఈ బడ్జెటులో చేర్చామని చెపుతున్నారా?

శ్రీ కె. రోశయ్య:- ఖర్చు కాకుండా కాదు - It is a committed expenditure. ప్రస్తుత సంవత్సరానికి 1400 కోట్ల రూపాయలు ప్రణాళిక మీద ఖర్చు పెడతామని చెప్పడం జరిగింది. వర్క్సు గ్రౌండ్ చేశాము - కమిటెడ్ ఎక్స్‌పెండెచర్ ఇది. దీనిలో ఖర్చుపెట్టినటువంటిది పోను, మిగిలినటువంటిది నార్మల్‌గా అయితే, ఒకే ప్లానులో ఒక సంవత్సరం నుంచి ఇంకొక సంవత్సరానికి మార్చవలసి వస్తే it will be part of the Plan expenditure. ఒక ప్రణాళిక అంతమై మరొక పంచవర్ష ప్రణాళికలో కాలుపెట్టేప్పుడు అది నెక్స్టు ఇయర్‌కి ప్లాన్ ఐటమ్ క్రింద రాదు, వచ్చే ప్రణాళిక వచ్చేప్పటికి అవన్నీ మైంటినెన్సు క్రింద వస్తాయి తప్ప. ఇది ప్లానింగ్ కమీషన్‌లో అన్ని కాలాలలో అన్ని రాష్ట్రాలకు వర్తించే సూత్రం - అంతే తప్ప మన రాష్ట్రానికి ప్రత్యేకం కాదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- బడ్జెటు ఎలొకేషన్ క్రిందికి తీసుకోడానికి వీలులేదు కదా?

శ్రీ కె. రోశయ్య:- మేము ఉన్నా, రామారావుగారు ప్రభుత్వంలో ఉన్నా, దేశంలో వచ్చినట్లు ఎప్పుడైనా పొరబాటున నర్సిరెడ్డిగారు వచ్చినా ఈ రాష్ట్రంలో - మీరైనా ఖర్చు

పెట్టాల్సిందే - It is a committed expenditure. మీరు కాదనడానికి నేను కాదనడానికి వీలులేదు - ఖర్చు పెట్టాల్సిందే - It is an expenditure to be incurred by the Government. కాబట్టి ప్లాన్ కాక ఏమవుతుంది? ప్లాన్ అనే పేరు మార్చి, అయిదు సంవత్సరాల ప్లాను అయిపోయింది కాబట్టి వచ్చే సంవత్సరం నాన్ ప్లాన్ అని అంటారు. మైనారిటీస్‌కు సంబంధించినంత వరకు ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం శ్రద్ధలేదని చెప్పారు - అమానుల్లాఖాన్‌గారు చెప్పారు. వారు కూడా మా పైన అప్పుడప్పుడు ఆగ్రహిస్తూ ఉంటారు. ఈ ప్రభుత్వానికి మైనారిటీస్ పట్ల ఒక సదవగాహన, శ్రద్ధ ఉంది. మైనారటీస్‌ను ఎప్పుడు నిర్లక్ష్యం చేయడం జరగదు. ప్రభుత్వం సీరియస్‌గా వక్ఫ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అనే దానిని ఏర్పాటు చేయాలని, అది మైనారిటీస్ సంక్షేమానికి, వారి ఇతోధికమైన అభివృద్ధికి తోడ్పడుతుందని ఆలోచన చేస్తున్నాము. గత ప్రభుత్వం 1989-90లో మైనారిటీస్ కోసం ప్లానులో ఒక కోటి ఇరవై లక్షల రూపాయలు చూపించడం జరిగింది. మేము దానిని అదే రకంగా మైంటైన్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ సంవత్సరం మైనారిటీస్ కోసం బడ్జెటులో 11 లక్షల రూపాయలు మైనారిటీస్ కమీషన్ కోసం ప్రత్యేకంగా కేటాయించడం జరిగింది. దీనికి తోడుగా - మస్కతీగారికి తెలుసు - ఓల్డ్ సిటీ డెవలప్‌మెంట్ కోసం నాలుగునర్న కోట్ల రూపాయలు 1990-91లో ప్రత్యేకంగా ఖర్చుపెట్టడానికి బడ్జెటులో పెట్టడం జరిగింది. ఒక వంద అదనంగా ప్రయిమరీ స్కూలు టీచర్ పోస్టులు క్రియేట్ చేసి - వారికి ఇంతో అంతో - ఉన్న కోర్కెలన్నీ ఒకేసారి తీర్చగలమని గాని లేదా పెద్ద పెద్ద వాగ్దానాలు చేయడం నా విధానం కాదు - ఉన్నంతలో సర్దుబాటు చేయడానికి అధికమైన శ్రద్ధ తీసుకున్నాము. ఎంతవరకు సాధ్యమవుతుందో అంతవరకు శ్రద్ధ తీసుకుని చేశామని మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం - అంటే ఇవాళ్ల కేంద్ర ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఎన్నికల ముందు దేశం మొత్తం మీద రైతాంగానికి పది వేల రూపాయల లోపు రుణాలు ఉంటే మాఫీ చేస్తామని చెప్పారు - మేము అధికారంలోకి వస్తే మాఫీ చేస్తామని చెప్పారు. మేము కూడా మంచిది అనుకొన్నాము. దానిని తప్పు పట్టే విధంగా ప్రభుత్వంలో ఉన్న వారు ఎవరూ చెప్పలేదు. ఉన్న చిక్కల్లా - మేము వాగ్దానం చేశాము, దీనిని రాష్ట్రాలు అమలుపర్చాలి అంటే - దేశం మొత్తం మీద ఒక రఫ్ ఎస్టిమేట్‌గా 14 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వ బడ్జెటులో పెట్టాలి. మొన్న కేంద్ర ప్రభుత్వ బడ్జెటులో పెట్టింది, వెయ్యి కోట్ల రూపాయలు పెట్టి అందులో కూడా ఎలాంటి పద్ధతి పెట్టారంటే షెడ్యూల్ బ్యాంక్స్‌లో తీసుకున్న రుణాలు చెల్లించే పద్ధతిలోనే పెట్టారంటే, అదెలా ఉందంటే - ఒక సామెతలా ఉంది - ఒక నక్క, కొంగ విందు చేసుకుందామనుకున్నాయి. నక్క కొంగను విందుకు పిలిచింది. ఒక పళ్లెంలో పోసి, విందు ఆరగించమంటే, పొడవైన ముక్కుతో అది ఆరగించే ప్రశ్నే లేదు. పది వేల రూపాయల లోపు రుణాలు రద్దు చేస్తామని చెప్పాము, మీ వాపు మీరు చావండి అంటే, ఎక్కడ నుంచి తెమ్మంటారు వారిని చెప్పమనండి. 1400 కోట్ల రూపాయలు అవుతుందని దివాకర్‌రెడ్డిగారు చెప్పారు - అంత ఆర్థిక పరిస్థితి రాష్ట్రానికి ఉంటే - ఈ రాష్ట్ర ప్రభుత్వం సంతోషంగా - మీ సలహాలు, సూచనలు లేకుండానే - ఇందాక చెప్పారు భుజాలు ఎగురవేసుకుని అని చెప్పారు - అలాంటి ఆర్థిక పరిస్థితే ఉంటే నిజంగా భుజాలు ఎగురవేసుకునే వాళ్ళం. మన బడ్జెటు పరిస్థితి ఏమిటి? మనకు ఉన్న కమిట్‌మెంట్స్ ఏమిటి? మన ప్రయారిటీస్ ఏమిటి? ప్రతి రూపాయి కోసం నిరంతరం

శ్రమ పడ్డా, ప్రతి పైసా పొదుపు చేసుకుంటూ, దుబారా తగ్గించుకుంటూ మనం ముందుకు నడవవలసి ఉన్నప్పుడు, ఇంత పెద్ద భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించాలని వారు చెప్పడం న్యాయం కాదు. నేనూ, దివాకర్‌రెడ్డిగారు కూడా చెప్పాము – కేంద్ర ప్రభుత్వానికి చెప్పాము – 1350 కోట్ల రూపాయల వరకు మా రాష్ట్రంలో ఉంది, ఆ డబ్బు ఎప్పుడు పంపితే అప్పుడు ఆలస్యం చేయకుండా, ప్రతి రూపాయి రైతాంగానికి చెల్లించి రుణాలు రద్దు చేస్తామని చెప్పాము. కనుక ఈ భారాన్ని ఈరోజు కేంద్ర ప్రభుత్వంలో పాలకపక్షంగా ఉన్న వారు రాష్ట్రాలే భరించండి అనడం న్యాయం కాదు – బహుశ: వారు అంటారని కూడా అనుకోను – వారి తరఫున ఇక్కడ ఉన్న వారు కూడా అంటారనుకోను. మిత్రులు చెప్పారు – పట్టా పాస్ బుక్ చాలా అవసరం, ఇది కూడా చేయలేదు అన్నారు. వారు ఆలోచించుకోవాలి – ఆరున్నర సంవత్సరాలు మీరు పెత్తనం చేశారు, ఎవరమన్నా పాస్ బుక్స్ ఇవ్వవద్దని చెప్పామా? 90 రోజులు అయ్యేప్పటికి ఇప్పుడు రోశయ్యా పాస్ బుక్స్ ఇస్తావా. చస్తావా అంటే ఎలా? ప్రాక్టికల్‌గా ఆలోచించి మీ సూచనలు, సలహాలు ఇవ్వమని మనవి చేస్తున్నాను. బడ్జెటు మీద గౌరవ మిత్రులు పది మంది వరకు మాట్లాడారు. వారు మాట్లాడిన ప్రతి మాట వ్రాసుకోవడం జరిగింది. వాటికి సమాధానాలు కూడా తెప్పించడానికి ప్రయత్నం చేశాను. ఇంకో రెండు గంటలు కూర్చుంటే తప్ప వారందరికి సమాధానాలు రావు. I am prepared if the House permits to reply everybody's querries. లేదంటే – వారు లేవనెత్తిన విషయాలు, ప్రధానమైన సమస్యలు, ప్రభుత్వం నుంచి సమాధానం రావాలని ప్రస్తావన చేశారు కాబట్టి ప్రతి పాయింటుకు ఆ శాఖకు సంబంధించిన మంత్రి చేత గౌరవ సభ్యులకు జవాబులు వ్రాయిస్తాను – ఇంకా ఏమన్నా మిగిలి ఉంటే కూడా ఫలానాది మిగిలి ఉందంటే ప్రభుత్వం నుంచి జవాబు చెప్పేందుకు ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను. అందుకని నేను మనవిచేసేదేమిటంటే యిప్పటికే గం. 3–50 లు అయింది. వీటికి సంబంధించిన సమాధానాలు ఆయా శాఖలకు సంబంధించిన మంత్రుల చేత వారు అంగీకరిస్తే పంపించేటట్లు చేస్తాను. లేకపోతే యిప్పుడే సమాధానం చెప్పాలంటే నాకు అభ్యంతరం లేదు. I leave it to the Chair.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, .....

మిస్టర్ స్పీకర్:– నాగేశ్వరరావుగారూ, నా సలహా యేమిటంటే యీ ఓట్ ఆన్ ఎక్కౌంటు మోషన్‌ను మువ్ చేయనివ్వండి. తర్వాత అడగవచ్చును. వారు ఒక రిజల్యూషను చదువుతారు.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, యింకా నేను ఏమోమో చెప్పాలని అనుకున్నాను. కానీ సమయం లేదు. వారికి కూడా విసుగు వస్తుంది అనుకుంటున్నాను. ఏమైనా కాని మనకు స్టేట్యూటరీ ఆబ్లిగేషన్ ఒకటి ఉంది. నేను యీ బడ్జెటును సభ ముందు ప్రవేశ పెట్టి దీనిని ఆమోదించవలసినదిగా కోరుతూ దానికంటే ముందుగా ఎక్స్‌పెన్‌డిచర్ బుక్ చేసే దానికి కొంత శాంక్షను కూడా అడిగాను, తమ పర్మిషన్‌తో.

BUDGET FOR 1990-91 (Vote on Acount)

Sri K. Rosaiah:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 959,61,40,000 in advance in respect of the essential expenditure for a part of the financial year 1990-91 as per the heads of Demands shown in the Notice, dated 14th March, 1990."

Mr. Speaker:- Motion moved.

Now the question is:

"That the Government be granted a sum not exceeding Rs. 959,61,40,000 in advance in respect of the essential expenditure for a part of the financial year 1990-91 as per the heads of Demands shown in the Notice, dated 14th March, 1990."

(PAUSE)

The motion was carried and the amount was granted.

Notice : 14th March, 1990.

THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEMANDS FOR GRANTS FOR THE YEAR, 1990-91

On the recommendation of the Governor, the following Demands for Grants will be made:

| | | Rs. |
|---|---|---|
| DEMAND - I<br>State Legislature | The Minister in-charge of Revenue will move that the Government be granted a sum not exceeding | 4,65,57,000 |
| DEMAND - II<br>Governor and Council of Ministers | The Chief Minister will move that the Government be granted a sum not exceeding | 1,91,94,000 |
| DEMAND - III<br>Administration of Justice | The Minister in-charge of Revenue will move that the Government be granted a sum not exceeding | 32,93,50,000 |
| DEMAND - IV<br>Elections | The Chief Minister will move that the Government be granted a sum not exceeding | 1,47,80,000 |
| DEMAND - V<br>Revenue and District Administration | The Minister in-charge of Revenue will move that the Government be granted a sum not exceeding | 98,96,78,000 |
| DEMAND - VI<br>Stamps and Registration | The Minister in-charge of Revenue will move that the Government be granted a sum not exceeding | 11,60,18,000 |
| DEMAND - VII<br>Excise Administration | The Minister in-charge of Civil Supplies will move that the Government be granted a sum not exceeding | 77,95,52,000 |
| DEMAND - VIII<br>Commercial Taxes Administration | The Minister in-charge of Endowments will move that the Government be granted a sum not exceeding | 73,84,35,000 |
| DEMAND - IX<br>Transport Department | The Minister in-charge of Transport will move that the Government be granted a sum not exceeding | 6,75,25,000 |
| DEMAND - X<br>Treasury, Accounts and Other Fiscal Services | The Minister in-charge of Finance and Power will move that the Government be granted a sum not exceeding | 29,31,33,000 |
| DEMAND - XI<br>Secretariat and Other Miscellaneous Administrative Services | The Chief Minister will move that the Government be granted a sum not exceeding | 32,92,48,000 |

2

| | | Rs. |
|---|---|---|
| DEMAND - XII<br>Police Administration | The Chief Minister will move that the Government be granted a sum not exceeding | 241,93,31,000 |
| DEMAND - XIII<br>Jails Administration | The Chief Minister will move that the Government be granted a sum not exceeding | 12,71,99,000 |
| DEMAND - XIV<br>Stationery and Printing Department | The Minister in-charge of Youth Affairs and Sports will move that the Government be granted a sum not exceeding | 24,47,60,000 |
| DEMAND - XV<br>Public Works | The Minister in-charge of Roads, Buildings and Mines will move that the Government be granted a sum not exceeding | 56,22,96,000 |
| DEMAND - XVI<br>Fire Services | The Chief Minister will move that the Government be granted a sum not exceeding | 10,23,08,000 |
| DEMAND - XVII<br>Pensions | The Minister in-charge of Finance and Power will move that the Government be granted a sum not exceeding | 377,91,83,000 |
| DEMAND - XVIII<br>General Education, Sports, Art and Culture | The Minister in-charge of Women and Child Welfare will move that the Government be granted a sum not exceeding | 1092,76,92,000 |
| DEMAND - XIX<br>Technical Education | The Minister in-charge of Technical Education will move that the Government be granted a sum not exceeding | 45,73,34,000 |
| DEMAND - XX<br>Medical and Health Services | The Minister in-charge of Roads, Buildings and Mines will move that the Government be granted a sum not exceeding | [illegible] |
| DEMAND - XXI<br>Urban Development | The Minister in-charge of Panchayati Raj and Rural Development will move that the Government be granted a sum not exceeding | [illegible] |
| DEMAND - XXII<br>Information and Publicity | The Minister in-charge of Co-operation will move that the Government be granted a sum not exceeding | [illegible] |
| DEMAND - XXIII<br>Labour and Employment | The Minister in-charge of Labour and Employment will move that the Government be granted a sum not exceeding | 12,21,50,000 |

3

| | | Rs. |
|---|---|---|
| DEMAND - XXIV<br>Social Welfare | The Minister in-charge of Social Welfare will move that the Government be granted a sum not exceeding | 372,79,52,000 |
| DEMAND-XXV<br>Tribal Welfare | The Minister in-charge of Social Welfare will move that the Government be granted a sum not exceeding | 96,47,52,000 |
| DEMAND-XXVI<br>Tribal Sub-Plan | The Minister in-charge of Social Welfare will move that the Government be granted a sum not exceeding | 26,89,41,000 |
| DEMAND -XXVII<br>Women and Child Welfare | The Minister in-charge of Women and Child Welfare will move that the Government be granted a sum not exceeding | 40,13,44,000 |
| DEMAND - XXVIII<br>Relief and Rehabilitation | The Minister in-charge of Revenue will move that the Government be granted a sum not exceeding | 4,70,95,000 |
| DEMAND -XXIX<br>Relief on Account of Natural Calamities | The Minister in-charge of Revenue will move that the Government be granted a sum not exceeding | 22,64,00,000 |
| DEMAND - XXX<br>Administration of Religious Endowments | The Minister in-charge of Endowments will move that the Government be granted a sum not exceeding | 2,90,17,000 |
| DEMAND - XXXI<br>Agriculture | The Minister in -charge of Agriculture will move that the Government be granted a sum not exceeding | 111,26,69,000 |
| DEMAND - XXXII<br>Animal Husbandry and Dairy Development | The Minister in-charge of Animal Husbandry will move that the Government be granted a sum not exceeding | 48,12,57,000 |
| DEMAND - XXXIII<br>Fisheries | The Chief Minister will move that the Government be granted a sum not exceeding | 11,89,02,000 |
| DEMAND - XXXIV<br>Forests | The Minister in-charge of Agriculture will move that the Government be granted a sum not exceeding | 59,15,28,000 |
| DEMAND - XXXV<br>Co-operation | The Minister in-charge of Co-operation will move that the Government be granted a sum not exceeding | 55,86,57,000 |

| | | |
|---|---|---|
| DEMAND - XXXVI<br>Rural Development | The Minister in-charge of Panchayati Raj and Rural Development will move that the Government be granted a sum not exceeding | 380,59,47,000 |
| DEMAND - XXXVII<br>Irrigation | The Chief Minister will move that the Government be granted a sum not exceeding | 759,71,92,000 |
| DEMAND-XXXVIII<br>Minor Irrigation. | The Minister in-charge of Panchayati Raj and Rural Development will move that the Government be granted a sum not exceeding | 80,45,81,000 |
| DEMAND-XXXIX<br>Power Development | The Minister in-charge of Finance and Power will move that the Government be granted a sum not exceeding | 258,96,74,000 |
| DEMAND-XL<br>Village and Small Industries | The Minister in-charge of Wakfs and Urdu Academy will move that the Government be granted a sum not exceeding | 55,26,74,000 |
| DEMAND - XLI<br>Industries | The Chief Minister will move that the Government be granted a sum not exceeding | 54,60,74,000 |
| DEMAND - XLII<br>Mines and Minerals | The Minister in-charge of Roads, Buildings and Mines will move that the Government be granted a sum not exceeding | 12,50,98,000 |
| DEMAND - XLIII<br>Minor Port Development | The Minister in-charge of Roads, Buildings and Mines will move that the Government be granted a sum not exceeding | 8,15,17,000 |
| DEMAND - XLIV<br>Roads and Bridges | The Minister in-charge of Roads, Buildings and Mines will move that the Government be granted a sum not exceeding | 169,33,78,000 |
| DEMAND - XLV<br>Science, Technology and Environment | The Chief Minister will move that the Government be granted a sum not exceeding | 2,26,45,000 |
| DEMAND - XLVI<br>Survey and Statistics | The Chief Minister will move that the Government be granted a sum not exceeding | 6,89,63,000 |
| DEMAND - XLVII<br>Tourism | The Minister in-charge of Labour and Employment will move that the Government be granted a sum not exceeding | 95,18,000 |

5

| | | |
|---|---|---|
| DEMAND - XLVIII Civil Supplies Administration | The Minister in-charge of Civil Supplies will move that the Government be granted a sum not exceeding | 347,22,88,000 |
| DEMAND - XLIX Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions | The Minister in-charge of Panchayati Raj and Rural Development will move that the Government be granted a sum not exceeding | 9,03,53,000 |
| DEMAND - L Loans to Government Servants and Other Miscellaneous Loans. | The Minister in-charge of Finance and Power will move that the Government be granted a sum not exceeding | 35,34,65,000 |
| | Total: | 5757,78,80,000 |

A.V.G. Krishnamurthy,
*Secretary, Legislature*

## ప్రకటనలు

### (1) సమావేశపు గణాంక వివరములు

Mr. Speaker:- I am to announce to the House that the following Business was transacted in the Andhra Pradesh Legislative Assembly from 14th to 23rd March, 1990.

The Assembly met for 8 days and was in session for about 38 hours and 30 minutes so far.

During the above period the Assembly had adopted 5 condolence motions on the death of Ex-Legislators.

The Assembly has adopted a Resolution moved by Dr. M. Channa Reddy, Chief Minister on the attainment of independence by Namibia.

The Assembly has passed two Government Bills during the above period.

The Budget for 1990-91 was presented to the Assembly 16-3-1990 and the Supplementary Estimates of Expenditure 23-3-1990.

The following Members have participated in the Gener Discussion on the Budget.

1. Sri P. Indra Reddy (T.D.P.)
2. Sri Paladugu Venkat Rao (Congress)
3. Sri P. Nageswara Rao (C.P.I.)
4. Sri B. Venkateswara Rao (C.P.I. (M))
5. Sri Ch. Vidyasagar Rao (BJP)
6. Sri C. Narsi Reddy (J.D.)
7. Sri Mohd. Amanullah Khan (AIMIM)
8. Sri M. Omkar (M.C.P.I.)

Two House Committees have been constituted to go in the following matters.

1. Unauthorised constructions in twin cities.
2. Exemptions given to certain Industries includi Kesoram Cement Factory by APSEB.

Now with regard to Questions, the following is t statement.

STATEMENT SHOWING THE PARTY-WISE NUMBER OF STARRED; UNSTARRED; SNQs AND NOTICES UNDER RULE 70 (HALF-AN-HOUR DISCUSSIONS) RULE 74 (CALLING ATTENTION NOTICES); RULE 304 (MATTER OF PUBLIC IMPORTANCE); LISTED IN THE AGENDA AND ANSWERED/ STATEMENTS MADE BY THE MINISTERS DURING THE PERIOD FROM 14-3-1990 TO 23-3-1990. (Number of working days-8)

| Sl. No. | Name of the Party | Starred Questions | | | No.of Written answers placed on the Table of the House (Un.Starred) | S.NO.Qs. | | | Notices U/r.70 (Half-an-Hour discussion) | | | Notices U/r.74 (Calling Attentions) | | | Notices U/r. 304 (Urgent matter of Public importance) | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Listed in the Agenda | Answered | Postponed | | Admitted | Answered | Pending | Admitted | Discussed | Adjourned to next date | Admitted | Discussed | Postponed | Admitted | Raised | Postponed |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) | (12) | (13) | (14) | (15) | (16) | (17) | (18) |
| 1. | I.N.C.I. | 40 | 39 | 1 | 10 | 9 | 1 | 8 | - | - | - | 3 | - | 3 | 5 | 4 | 1 |
| 2. | T.D.P. | 24 | 24 | - | 2 | 4 | - | 4 | - | - | - | - | - | - | 2 | 1 | 1 |
| 3. | C.P.I. | 8 | 7 | 1 | - | - | - | - | - | - | - | 1 | - | 1 | 1 | 1 | - |
| 4. | C.P.M. | 5 | 4 | 1 | - | 2 | - | 2 | - | - | - | - | - | - | 1 | 1 | - |
| 5. | B.J.P. | 8 | 6 | 2 | 2 | 1 | - | 1 | 1 | - | 1 | 1 | - | 1 | - | - | - |
| 6. | M.I.M. | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | 1 | 1 | - |
| 7. | JANATADAL | 2 | 2 | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - |
| 8. | M.C.P.I. | 2 | 2 | - | - | - | - | - | - | - | - | 1 | - | 1 | 1 | - | 1 |
| 9. | P.D.F. | 8 | 8 | - | 6 | 1 | - | 1 | - | - | - | - | - | - | - | - | - |

## (2) సదుపాయముల కమిటీ

Mr. Speaker:- I am to announce to the House that under Rule 241 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I nominate the following Members to be on the Committee on Amenities for the year 1990-91:

1. Sri D.K. Samarasimha Reddy
   Minister for Legislative Affairs
2. Sri K. Rosaiah,
   Minister for Finance
3. Sri Subash Chandra Bose
4. Sri M. Raghuma Reddy
5. Sri P. Nageshwara Rao
6. Sri B. Venkateshwar Rao
7. Sri Ch. Vidyasagar Rao

Speaker is the Chairman.

## సభాకార్యక్రమము

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, తమరు చెప్పింది 2 హౌవుస్ కమిటీలు. అది కరక్టు కాదు. 23 తర్వాత యీ రోజున యిట్ యీజ్ త్రీ కమిటీస్. దయచేసి ఆ రికార్డు రెక్టిఫై చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker:- I have not constituted the third Committee. I have constituted only two Committees.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మంత్రిగారిని 2,3 క్లారిఫికేషన్స్ అడగాలి. 1. మీరు 1988-89 రెవెన్యూ ఎక్స్‌పెన్‌డిచర్ పైన శ్వేత పత్రం శాసన సభలో ప్రవేశ పెట్టినప్పటికి మీ దగ్గర ఆడిటెడ్ ఎకౌంట్స్ ఉన్నాయా? లేవా? ప్రభుత్వానికి వచ్చినవా? లేవా? సోషల్ సర్వీసెస్ పైన అగ్రికల్చరల్ అల్లైడ్ సర్వీసెస్ పైన సెవెన్త్ ప్లాన్‌లో మంజూరు యెంత? ఖర్చు యెంత?

శ్రీ కె. రోశయ్య:- మొదటి యీ వైట్ పేపర్ ప్రవేశపెట్టే రోజున మీ దగ్గర ఆడిటెడ్ ఎకౌంట్స్ ఉన్నాయా? లేవా? అన్నారు. I will check up and inform the Hon'ble members. నా దగ్గర ఉన్న సోర్స్ ఆఫ్ యిన్ఫర్మేషన్ ప్రకారం స్పష్టంగా చెప్పినాను రెండవ ప్రశ్న అగ్రికల్చర్‌కు సంబంధించినంతవరకు ....

శ్రీ కె. విద్యాధరరావు:- యింత చర్చ జరిగి మేము ప్రివిలేజ్ నోటీసు యిచ్చి మా స్టేటుమెంటు కూడా తీసుకుని వచ్చి విద్యాధరరావు, చంద్రబాబునాయుడు దీనిని అంగీకరిస్తారా? లేదా అని చెబుతూ కూడా యిక్కడ "నా దగ్గర యిన్ఫర్మేషన్" లేదని మంత్రిగారు దీనిని దాటవేస్తున్నారంటే వారి తెలివికి జోహార్లు. నేను అడిగిన ప్రశ్న ...

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను ఉన్నది లేదని చెప్పడం లేదు. లేనిది ఉన్నదని ఊహించి ఆకాశానికి నిచ్చెన వేయడం లేదు. నా దగ్గర ఉన్న సమాచారం బట్టి చెబుతున్నాను.

Sri K. Vidyadhara Rao:- I have asked a very pertinent question. Finance Minister is supposed to be herewith the information when he has made the allegation. He is only misleading the House. నేను స్పష్టంగా అడుగుతున్నాను. 1988-89 కి రెవెన్యూ ఎక్స్‌పెన్‌డిచర్ మీద మీరు శ్వేత పత్రంలో రివైజ్డ్ ఎస్టిమేటు ముద్రించి మీ దగ్గర ఆడిటెడ్ ఎక్కౌంట్స్ ఉన్నాయా? లేవా? తర్వాత 7వ పంచవర్ష ప్రణాళికలో సోషల్ సర్వీసెస్ పైన ప్లానింగ్ కమీషన్ యిచ్చిన మొత్తం యెంత? ఖర్చు పెట్టింది యెంత? అగ్రికల్చరల్ ఎలైడ్ సర్వీసెస్ పైన ప్రభుత్వం ఖర్చు పెట్టింది యెంత?

శ్రీ కె. రోశయ్య:- అగ్రికల్చర్, సోషల్ సర్వీసెస్ ఎలైడ్ సర్వీసెస్ పైన ప్లానింగు కమీషన్ యిచ్చిన మొత్తం యెంత? ఖర్చుపెట్టింది యెంత అన్నది నేను లెక్కవేసి రేపు తప్పనిసరిగా వారికి యిస్తాను. ఎందుచేతనంటే నేను ప్రతీ దానిమీద లెక్క వేయలేదు. నాకు కావలసిన 3,4 పద్దుల మీద లెక్క వేసినాను. వారికి కావలసినది వారి దగ్గర ఉన్నది చెప్ప మనండి. నేను అది నిజమా? కాదా చెబుతాను. నేను కరక్టు అయిన సమాచారం యిస్తాను. I will find out and tell. There is no secrecy in it.

శ్రీ కె. విద్యాధరరావు:- వారు ప్రకటించి చెప్పడానికి అది చెప్పడానికి వెనక్కు పోతున్నారంటే వారి తెలివికి జోహార్లు.

శ్రీ కె. రోశయ్య:- నేను యిందాక చెప్పినాను. 1988-89 తాలూకు ఆడిటెడ్ ఎక్కౌంట్స్ మీ దగ్గర ఉన్నాయా? లేవా? అంటే ఉంటే ఉన్నాయని చెబుతాము. లేకపోతే లేవు అని చెబుతాను.

Sri K. Vidyadhara Rao:- When he has come prepared to discuss the statement, he must be ready with figures also.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఆర్థిక శాఖామాత్యులు పర్పస్‌ఫుల్‌గా ఒమిట్ చేసినవి కొన్ని ఉన్నాయి. లాండ్ రిఫార్మ్స్ గురించి, మినిమమ్ వేజస్ గురించి మూతపడిన సిక్ మిల్స్ గురించి టచ్ చేయలేదు. వాటి గురించి యేమి చేస్తారు? పార్ట్‌టైము టీచర్స్ పార్ట్‌టైము లెక్చరర్స్, 180 రోజులు సమ్మె చేసిన వెయిడ్ సెక్రటరీ గురించి మీరు కావాలని ఒమిట్ చేశారు. నేను ఎలిగేషన్ తెచ్చినాము. You have not answered it. Lakhs of people are waiting outside to hear your reply.

శ్రీ కె. రోశయ్య:- నేను యిందాక మనవిచేసినాను. మీరు రెయిజ్ చేసిన ప్రతి పాయింట్ నోట్ చేసుకొని వాటికి జవాబులు తెప్పించినాను. నా రిప్లయిలో సమయం లేక చెప్పలేదు తప్ప మరొకటి కాదు. రేపటి నుంచి జరిగే డిమాండ్సులో ......

మిష్టర్ స్పీకర్:- డిమాండ్సు వచ్చినప్పుడు చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:- తప్పకుండా చెబుతాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- గౌ. నాగేశ్వరరావుగారు చెప్పినారు. భూసంస్కరణల గురించి ఒక మాట కూడా చెప్పలేదు. పదే పదే నొక్కి చెప్పినాను. మంత్రిగారు ఆ సందర్భంలో లేరు. మీరు దీనిని గురించి యేమి చేయబోతున్నారు? దీనిని మీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి చెప్పినారు. మినిమమ్ వేజస్ వ్యవసాయ కార్మికుల గురించి తీర్మానం గత శాసన సభలో అనధికారికంగా యేకగ్రీవంగా పాస్ చేయడం జరిగింది. ఆ విషయం గురించి యేమీ లేదు. దీనిని గురించి మంత్రిగారు పర్పస్‌ఫుల్‌గా ఒమిట్ చేసినారన్నది నా అభిప్రాయం. అట్లాగే యితర వృత్తి పనుల వారు చేనేత పారిశ్రామికులు గురించి యేమి చెబుతారు?

శ్రీ కె. రోశయ్య :- నాగేశ్వరరావుగారు పార్ట్‌టైమ్ లెక్చరర్స్ గురించి మెన్షన్ చేయడం జరిగింది. We have prepared a Cabinet note. It is going to the Cabinet. The matter is under examination. A decision will be taken very shortly. శ్రీ బి. వెంకటేశ్వరరావు గారు, శ్రీ పి. నాగేశ్వర రావు గారు లాండు రిఫార్మ్సు గురించి ఏమీ చెప్పలేదు మంత్రిగారు అన్నారు. కాంగ్రెసు పార్టీ లాండు రిఫార్మ్ గురించి ముందున్నటువంటి స్పష్టమైన కమిట్‌మెంట్ గురించి రాష్ట్ర ప్రజలందరికి తెలుసు. ఆ చట్టములో లొసుగులు ఉన్నాయని సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు దృష్ట్యా ఆ లొసుగులు సవరించడానికి చట్టానికి సవరణ తెస్తామని గత ప్రభుత్వము చెప్పిన విషయం గుర్తు చేస్తున్నాను. కాంగ్రెసు పార్టీ లాండు రిఫార్మ్సు గురించి శ్రద్ధతో ఆలోచిస్తున్నదని, లాండు రిఫార్మ్ విషయంలో ఆ పార్టీ కమిట్ అయిన దని తెలియచేస్తున్నాను. There is no question of going back. స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంటు చేసే దానికి సిద్ధముగా ఉన్నాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- నా రెండవ ప్రశ్నకు సమాధానం రాలేదు.

మిస్టర్ స్పీకర్ :- .......ఎప్రోప్రియేషను బిల్లు మీద చర్చ జరుగుతుంది. అప్పుడు అడగండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- వ్యవసాయ కూలీల కనీస వేతనాల గురించి చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:- అది కూడా పరిశీలనలో ఉంది. డ్రాఫ్టు నోటిఫికేషను ఇస్యూ అయినది. ఫైనల్ నోటిఫికేషను ఇస్యూ కావాలి. మినిమమ్ వేజెస్ కమీషను బోర్డు ఫైనల్ నోటిఫికేషను ఇస్యూ చేస్తారు. చేనేత కార్మికుల విషయంలో వారికున్న సమస్యలు ప్రభుత్వ

ప్రభుత్వానికి తెలుసు. వారి సమస్యలు సాధ్యమైనంత మేరకు పరిష్కారం చేయాలనే భావముతోనే కొన్ని యిప్పటికే కొత్త చర్యలు తీసుకోవడం జరిగింది.

MR. SPEAKER :- The remaining points you can ask while discussing the Appropriation Bill.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసము నేను సలహాలు, సూచనలు యిస్తే వాటి గురించి ఏమీ కూడా మంత్రిగారు జవాబు చెప్పలేదు. కేవలం తీసివేతలు, కూడికలు, భాగహారములు తప్ప వారి ప్రసంగంలో ఏమీ కన్పించలేదు. రుణాల మాఫీ గురించి కేంద్రప్రభుత్వము చాలా స్పష్టముగా చెబుతున్నది. వారు కొన్ని రాయితీలు కల్పించారు. కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు పార్టీ రుణాలు మాఫీ చేస్తామని కమిట్ అయినది. కాంగ్రెసు పార్టీ రుణాలు మాఫీ చేస్తామని ప్రకటనలు ఎలక్షన్సు ముందు చేయడం జరిగింది. ఆ విధముగా వారు రుణాలు మాఫీ చేయవలసిన నైతిక బాధ్యత వారిపైన ఉంది అని గుర్తించాలి. మొత్తం రుణాలు మాఫీ చేసినట్లయితే కోఆపరేటివ్ లోన్సు రు. 600 కోట్ల వరకు ఉంది. కేంద్రము విషయంలో చూస్తే 3000 కోట్ల రూపాయల వరకు భారము పడుతుంది. అందుకోసము కేంద్ర ప్రభుత్వము ఏ విధముగా ముందుకు వచ్చిందో — అదే విధముగా రాష్ట్ర ప్రభుత్వము కూడా ముందుకు రావాలి. కేంద్ర ప్రభుత్వానికి భారము ఎక్కువగా ఉంది.

శ్రీ కె. రోశయ్య:- కాంగ్రెసు పార్టీ చెప్పినది లనే మాట వారు అన్నారు. కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు పార్టీ అట్లాంటి వాగ్దానాలు చేసి ఉంటే చేసి ఉండవచ్చు. Let me correct it. ఎన్నికల ముందు మేము ఎవరిని వంచింపలేదు. అట్లాంటి మాటలు చెప్పలేదు. మా ఆర్థిక పరిస్థితి సంతోషంగా ఉంటే ఆలోచించదగినటువంటిదే. రాష్ట్ర ప్రభుత్వం యిప్పటికే అనేక సమస్యలతో నడ్డి వంగి — వంకర టింకరలతో యింత భారము మోయలేని పరిస్థితిలో ఉంది. శ్రీ వి.పి. సింగ్ గారు ఎట్లాగు నడవాలన్నా ముందు మీ వైపు చూస్తూ ఉంటారు కాబట్టి — విద్యాసాగర రావు గారు వారికి చెప్పి నట్లయితే — వారు డబ్బు దివాకరరెడ్డి గారికి నాబార్డు ద్వారా పంపించినట్లయితే ఆ డబ్బు వెంటనే పంపిణీ చేసి ప్రతి పైసా మరల లెక్క చెబుతామని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఆర్థిక శాఖామాత్యులు గొప్పగా ఉపన్యాసంలో చెప్పారు. యిది ప్రగతిశీలకమైన బడ్జెట్ అని వారు చెబుతున్నారు. వారు డెవలప్మెంటల్ ఏక్టివిటీస్ గురించి బడ్జెట్‌లో కేటాయించినది చూసినట్లయితే అందుబాటులో ఉన్న లెక్కల ప్రకారం 69 శాతము ఉందని చెప్పారు. యిది వరకు 74-టు 75 శాతము ఉండేది. యీ విధముగా చూసినట్లయితే డెవలప్మెంటల్ ఏక్టివిటీస్ గురించి కేటాయించినది తగ్గిపోయినది. నాన్ డెవలప్మెంటల్ ఏక్టివిటీస్ గురించి 25 పర్సెంటు ఉండేది 30 పర్సంటుకు పెంచారు. అటువంటప్పుడు యిది ఏ విధమైన డెవలప్మెంటల్ బడ్జెట్ అని అడుగుతున్నాము. ముఖ్యమైన కమిట్మెంట్ వారు చేసినది ఏమిటంటే రాష్ట్రములో వర్షపాతము లేని ఏరియాలలో అసమానతలు తొలగించడానికి ప్రత్యేక పథకాలు చేస్తున్నామని వారు చెప్పారు. మీరు ఏ పథకాలు చేపడుతున్నారో చెబితే బాగుంటుంది.

శ్రీ కె. రోశయ్య:- గౌరవనీయులైన నర్సిరెడ్డిగారు బడ్జెట్ లెక్కలు గురించి చెబుతూ 72 పర్సెంటు వరకే పెట్టిందనే మాట చెప్పారు. గతములో వేసిన లెక్కల ప్రకారం సబ్జక్టు టు వెరిఫికేషను - అప్పట్లో రెండు రూపాయలు కిలో బియ్యం పథకం డెవలప్ మెంటల్ ఏక్టివిటీస్ క్రింద లెక్క పెట్టినట్లుగా ఉంది. యిప్పుడు కూడా అది కనుక వస్తే తగ్గేది ఏమీ లేదు. గత ప్రభుత్వం వరుసగా పెన్షను యివ్వవలసిన వారికి మూడు సంవత్సరాలు వరుసగా మినిమం చేసినది యివ్వకుండా ఉన్నందున ఒకసారి యీ ప్రభుత్వం ఆ బరువు మోయవలసి వచ్చింది.

శ్రీ యం. రఘుమారెడ్డి:- యింతవరకు ఏమి జరిగింది చెప్పకుండా యిదివరకు జరిగినదంతా ప్రసంగము ఎందుకు? ఎందుకు పర్సెంటేజ్ తగ్గిందో చెబితే సరిపోతుంది.

శ్రీ కె. రోశయ్య:- బడ్జెట్ మీద ఓటింగు అయిపోయిన తరువాత నేను వెళ్ళకుండా కూర్చుని వారు అడిగిన దానికి వివరణ యిస్తూ ఉంటే - నాకు లెక్క చెప్పలేదు అంటారేమిటి?

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రములో వర్షపాతము లేని ఏరియాలలో ఉన్నటువంటి అసమానతలు తొలగించడాని చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాని బడ్జెట్‌లో మీరు ఏవిధంగాను డబ్బు కేటాయించి చూపించలేదు.

శ్రీ కె. రోశయ్య:- అది మాకున్నటువంటి ఆలోచన. చాలా పట్టుదలతో చేయాలని ఉంది. ఈ బడ్జెట్‌లో చూపలేదు. ఈ ప్రాబ్లెము ఎట్లాగు టాకిల్ చేయాలనే ఆలోచన చాలా శ్రద్ధతో ఈ ప్రభుత్వము చేస్తున్నది.

శ్రీ యం. ఓంకార్:- ఉద్యోగాల నియామకం మీద ఉన్నటువంటి నిషేదాన్ని యీ ప్రభుత్వము ఎప్పుడు తొలగిస్తున్నారు. 1990-91 సంవత్సరములో ఆ రంగములో ఎంత మందికి కొత్త ఉద్యోగాలు కల్పిస్తారు?

శ్రీ కె. రోశయ్య:- దీని మీద ఉన్నటువంటి నిషేదాన్ని సాధ్యమైనంత త్వరలో తొలగించాలని ప్రభుత్వానికి ఆలోచన ఉంది. ఈ రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య 30 లక్షల పై చిలుకు ఉంది. వీరి అందరికి ఉద్యోగాలు కల్పిస్తామనే నమ్మకం లేకుండా ఉంది. బాన్ లిఫ్టు చేసి కొంతమంది ఉద్యోగాలు కల్పించినా - స్వయం ఉపాధి పథకం ద్వారా చాలా వరకు సాధ్యం అయ్యేటట్లు చూడగలము కాని అందరికి ఉద్యోగావకాశాలు కల్పించలేము.

శ్రీ యం. ఓంకార్:- బాన్ ఎప్పుడు ఎత్తి వేస్తారు? మార్చిలో ఎత్తి వేస్తారా? ఎప్పుడు ఎత్తి వేస్తారు?

మిస్టర్-స్పీకర్:-ఆ విషయాలు-ఎప్రోప్రియేషను-బిల్లు మీద చర్చ జరిగినప్పుడు అడగండి.

శ్రీ పి. శ్రీరామమూర్తి:- 87 వేల హెక్టార్లలో అడిషనల్‌గా వ్యవసాయానికి నీరు సదుపాయం చేసే ప్రాజెక్టుద్వారా అనేటటువంటిది ఇందులో మెన్షన్ చేశారు. అయితే

శ్రీకాకుళం జిల్లాలో వంశధార లింక్ చానెల్ 8 సంవత్సరాల క్రిందట కోటి రూపాయలు ఖర్చు పెట్టితే, అది అలాగే నిలిచిపోయింది. స్పిల్‌ఓవర్ వర్క్ – రైపేరియస్ రైట్స్ వున్నాయి. 27 వేల ఎకరాలకు నీరు రాని పరిస్థితి వుంది. పూర్వం నుండి అయకట్‌దార్లు ఈ ప్రాజెక్టును కట్టినందువల్ల రైపేరియస్ రైట్స్ దెబ్బతిని వున్నారు. ఆ స్కీమును ఈ ఎమౌంట్‌లో పూర్తి చేస్తారా అనేది ఒకటి ప్రశ్నగా వుంది. ఎప్పటిలోగా చేస్తారు? కేంద్ర ప్రభుత్వము వ్యవసాయదారులకు రుణాలు మాఫీ అనేది చేసిన తరువాత, రైతాంగము ఎటువంటి బాకీలను తీర్చలేదు. వడ్డీలు విపరీతంగా పెరిగాయి. కేంద్ర ప్రభుత్వము కోపరేటివ్ లోన్సు 10 వేల లోపల రద్దు చేసే ప్రసక్తి కనిపించడం లేదు. మంచి అభిప్రాయంతో ఆర్థిక మంత్రిగారు కనీసం ఈ రోజు వరకు కట్టవలసిన వడ్డీ మాయితీ అయినా ఇస్తారా?

మిస్టర్ స్పీకర్:– నెంబర్ వన్ వంశధార ప్రాజెక్టును అడిగారు. చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:– మొన్న డా. చెన్నారెడ్డిగారు ఆ ప్రాంతానికి వెళ్ళినప్పుడు వారూ గౌరవ శాసనసభ్యులు కూడా ప్రజలకు చెప్పడం జరిగింది. తప్పకుండా చూస్తాము. కేంద్ర ప్రభుత్వము చేసిన వాగ్దానాల మేరకు వాళ్ళు అమలుపరచే పరిస్థితి లేదు అనేది వారంగీకరిస్తున్నారు.

(ఇంటరప్షన్)

డా.ఎం.వి. మైసూరారెడ్డి:– గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ ముఖ్య మంత్రి డా. చెన్నారెడ్డి గారు వెనుకబడిన ప్రాంతాలకు ముఖ్యంగా రాయలసీమ ప్రాంత అభివృద్ధికి ఎంతయినా దోహదం చేయడానికి ఈ ప్రభుత్వముంటుందని ఎంత మేరకంటే, రొట్టెలో సగభాగమైనా ఇచ్చి, ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాము, అప్పుడే నేషనల్ ఇంటిగ్రేషన్ వుంటుందని చెప్పారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని, ఇప్పుడయినా రాయలసీమను అభివృద్ధి చేయడానికి ఎక్స్ట్రా డబ్బులు కేటాయించారా? తరువాత తెలుగు గంగకు కేటాయించిన 50 కోట్ల రూపాయలు కేవలం అది మన బడ్జెటు నుండేనా లేక మద్రాసు వారిచ్చినది కలుపుకొని వుందా? 3వది బడ్జెటు లీక్ గురించి విచారణ జరిపి, దోషులను నిర్ణయిస్తామని చెప్పారు. ఆ దోషులు ఎవరో తేలినారా?

మిస్టర్ స్పీకర్:– వెనుకబడిన రాయలసీమ కొరకు ఫండ్సు కేటాయించారా అని అడిగారు?

శ్రీ కె. రోశయ్య:– ఇప్పుడున్న పరిస్థితులలో ప్రొవయిడ్ చేసింది కాక, మా ప్రభుత్వ కృషి, మా ప్రభుత్వ ఆలోచన అంతా రాయలసీమ, అలాగే మిగిలిన ప్రాంతాలలో వున్న వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసము ఏ మేరకు అదనపు నిధులు కేటాయించ గలిగితే, ఆ మేరకు కేటాయించాలనే ఆలోచన ఎప్పుడూ చేస్తూ వుంటామనేది చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– తెలుగు గంగకు ~~తమిళనాడు~~ ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కలిసి కంబయిన్స్ ఫిగరా అని అడుగుతున్నారు?

శ్రీ కె. రోశయ్య:– కాదు, మనము ప్రొవయిడ్ చేస్తున్నాము. బడ్జెటు లీక్ గురించి అడిగారు.

మిస్టర్ స్పీకర్:– నాట్ రిలెవెంట్.

శ్రీ డి. చిన్నమల్లయ్య:– మన బడ్జెటు ఆమోదము రాజ్యాంగములోని 266, 267 (2) సెక్షన్లకు అనుకూలంగా, కన్సొలిడేటెడ్ బడ్జెటు, రివ్యెజుడు బడ్జెటు, కంటిన్జెన్సీ ఫండ్సు, పబ్లిక్ ఎకౌంట్స్ ఖాతాలకు సంబంధించిన బడ్జెటును ఏ.జీ. వారు సవరించమని ఆదేశాలిచ్చారు. ఏ మేరకు ఆమోదించారు? ఆ పద్దులు ఎంతవరకున్నాయి? ఏ మేరకున్నాయి? అవి ఆమోదము పొందినాయా? లేదా?

మిస్టర్ స్పీకర్:– రేపు అడగండి. అది కాంప్లికేటెడ్ క్వశ్చన్ అది. రేపు ఎలా చేస్తాను.

శ్రీ డి. చిన్నమల్లయ్య:– మహిళలకు సంబంధించిన బడ్జెటులో కోటి ఐదు లక్షల రూపాయలు మాత్రమే కేటాయింపు చేశారు. ఇప్పటికైనా జిల్లాకు కోటిన్నర రూపాయలు ఖర్చుపెట్టగలిగేటట్లు డబ్బు కేటాయించి, దానికి ఇప్పుడే సభ ఆమోదాన్ని-పొందగలుగుతారా?

మిస్టర్ స్పీకర్:– వుమెన్ వెల్ఫేర్ .....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ప్రతిదానికి రేపు రేపు అని అంటున్నారు. అసలు బడ్జెటులోనే లేకపోతే ..... రైతులకు ఎన్ని విద్యుచ్ఛక్తి కనెక్షన్స్ ఇస్తారో మంత్రిగారు ఇంతవరకు చెప్పలేదు. ఈ సంవత్సరానికి ఎన్ని ఇస్తారు? రెండవది ఇప్పటివరకు ప్రాథమిక పాఠశాలలకు పంతుళ్లను ఇస్తామని చెప్పారు. అప్పర్ ప్రయిమరీ స్కూళ్లకు తెలుగు పండితులను వున్న వాళ్లను వూడబెరికారు. అట్లాగే పి.ఇ.టి.లను రెగులర్వైజ్ చేసి, వాళ్లను యింకోచోటకు వేశారు. 5 వేల టీచర్ పోస్టులను ఖాళీగా వున్నటువంటివి భర్తీ చేస్తారా? తెలుగు పండితులు ముగ్గురు టీచర్లతో ఏడు తరగతులు బ్రహ్మాండంగా నడుస్తున్నాయి. అక్కడ చదువు కాదు కొనసాగేది. బందెల దొడ్లో బర్రెలను కాస్తున్నారు. నీటి తీరువా తగ్గిస్తామని మీరు ఎన్నికల ప్రణాళికలో వాగ్దానము చేశారు. ఒక మాట కూడా పొరపాటున ఎక్కడ చెప్పలేదు. అక్కడ చెవులు వడబెట్టి వసూలు చేస్తున్నారు. దయచేసి మంత్రిగారిని చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్య:– గౌరవ సభ్యులు రాఘవరెడ్డిగారు వారు అంతా బాగా తెలిసిన వారు. విద్యుచ్ఛక్తి ఏ పరిస్థితిలో – 10 లక్షల 34 వేల పంపుసెట్లకు ఈవాళ పంట నాశనము కాకుండా కాపాడడం కోసము – తల క్రిందకు పెట్టి, కాళ్లు పైకి పెట్టి తపస్సు చేస్తున్నా, ఇబ్బందుల పాలవుతున్నాము. మనము తప్పనిసరి పరిస్థితిలో వున్నాము. అందువల్ల, వున్న పరిస్థితులను దయచేసి అప్రిసియేట్ చేయండి. ఎంత మేరకు ఇవ్వగలుగుతాము అనేటటువంటిది–మరల వర్షాలు పడి కొంచెము పరిస్థితి మెరుగు అయితే తప్ప – ఇప్పటికయినా ఈ మేరకు ఇవ్వబోతున్నామని వాగ్దానము చేసి, మభ్యపరచడం న్యాయం కాదు. దయచేసి పరిస్థితిని అప్రిసియేట్ చేస్తారని ఆశిస్తున్నాను. మిగిలిన పోస్టుల గురించి చెప్పారు. అవి రేపు చెబుతాను.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:- ఆర్థికశాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటులో స్త్రీ సంక్షేమం గురించి ఒక విషయం కూడా దీనిలో లేదు. విడో పెన్షన్ గాని, వృద్ధాప్య పెన్షన్ కాని, ఒక విషయం కూడా బడ్జెటులో పొందుపరచలేదు. మురికివాడలలో నివశించే పిల్లల విషయంలో గత ప్రభుత్వము పాల ధరను సగం రేటుకు చేసి పంపిణీ చేసేవారు. ఆ విషయం ఈ బడ్జెటులో ప్రవేశపెట్టలేదు. నీటి తీరువా విషయంలో మంత్రివర్యులు ఆన్సర్ ఇవ్వాలని కోరుతున్నాను. మండలానికి ఒక వృత్తి విద్యా కేంద్రాన్ని పెడతారని వారు ఇది వరకే చెప్పడం జరిగింది. పేపరులో స్టేట్‌మెంట్ కూడా వచ్చింది. ఇపుడది బడ్జెటులో ఏమీ పొందుపరచలేదు. ఈ రెండు విషయాలకు మంత్రివర్యులు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- మహిళల సంక్షేమం పట్ల ఈ ప్రభుత్వానికి వున్న శ్రద్ధ విషయంలో దయచేసి శంకించవద్దని మనవి చేస్తున్నాను. ఇందాకా మాట్లాడిన ప్రతి యొక్కరికి మొట్టమొదటేనే చెప్పాను. వున్నటువంటి డబ్బు ఇది మేము చేసిన కేటాయింపు ఇది. ఇది కాదని అంటే దేన్ని తగ్గించమని అంటారో, దేన్ని పెంచమని అంటారో చెబితే నేను కూర్చొని రివ్యూ చేస్తాను. వున్నవి అనుభవించండి. నాకు కొంత, నాకు కొంత .......

Mr. Speaker:- The House is adjourned to meet at 8.30 a.m. tomorrow.

(The House then adjourned at 4.20 p.m. to meet at 8.30 a.m. on Thursday the 29th March, 1990.)